11-08Pg1exHMNWJQEBPR:Layout 1 1/1/02 7:24 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

11-8-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 192, పేజీలు : 10+6 వెల : 6.50

మణిపూర్‌లో మరో దారుణంపై పోలీసులకు మహిళ ఫిర్యాదు 5లో

యుద్ధానికి సిద్ధంకండి: సైన్యానికి కిమ్ ఆదేశం

# వీగిన 'అవిశ్వాసం'



● లోక్‌సభలో విపక్ష సభ్యులు ప్రవేశపెట్టిన 'అవిశ్వాస పరీక్ష'లో ఎన్‌డిఎ ప్రభుత్వం విజయం ● మణిపూర్ శాంతికి నా హామీ: ప్రధాని మోడీ ● కాంగ్రెస్ రాజకీయంవల్లే ఈశాన్య రాష్ట్రం నలిగిపోతోందన్న ప్రధాని

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** లోక్‌సభలో విపక్ష కూటమి ఇండియా ప్రధానిమోడీప్రభుత్వంపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. లోక్‌సభలో ఈతీర్మానాన్ని అధికారపక్షం ఓడించింది. అంతే కాకుండా లోక్‌సభలో ప్రతిపక్షనేత ఆధిర్‌రంజన్ చౌదరిని సభనుంచి సస్పెండ్‌చేసారు. బిజెపి ఎంపి వీరేంద్రసింగ్, కాంగ్రెస్ నేత ఆధిర్‌రంజన్ చౌదరిల ప్రవర్తన సభసాంప్రదాయాలకు అను గుణంగా లేదని స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తంచేసారు. బిజెపి ఎంపిని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్‌జోషి సమర్ధించి ఆయన సభాసాంప్రదాయాలను పాటించారని చెపుతూ ఆధిర్‌రంజన్ చౌదరిని సస్పెండ్ చేయాలని తీర్మానం ప్రవేశపెట్టడంతో సభ ఆమోదించింది. దీనితో స్పీకర్ ఆధిర్‌ను సభనుంచి సస్పెండ్‌చేస్తున్నట్లు ప్రకటించారు. మూజువాణి ఓటుతో ఎన్‌డిఎ ప్రభుత్వంపై ప్రవేశపెట్టిన తీర్మానం ఓడిపోయినట్లు స్పీకర్‌ప్రకటించారు. ప్రధానిమోడీ తీర్మానంపై జరిగిన చర్చలో సుదీర్ఘ ప్రసంగం చేస్తుండగానే ప్రతిపక్ష

≫6

# రైతులు, మహిళలకు ఆర్థిక చేయూత



గురువారం సహకారబ్యాంకుల లక్ష్యాలు, పురోగతి నివేదిక ప్రతిని ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

## వారు బలీయంగా ఉంటేనే గ్రామీణ వ్యవస్థ పటిష్టం

## రైతు భరోసా కేంద్రం ఉంటే ఆప్కాబ్ డిసిసిబి ఉన్నట్లే: సిఎం

**విజయవాడ,ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:**మహిళలు, రైతులు ఆర్థికంగా బలీయంగా ఉన్నప్పుడే గ్రామీణ వ్యవస్థ పటిష్టంగా ఉంటుందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రైతులు, మహిళల ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చేదిశలో ప్రభుత్వం శక్తివంతమైన కార్యాచరణను అమలు చేస్తోందన్నారు. సహకార, ఆప్కాబ్, మార్కెటింగ్ వ్యవస్థలపై గురువారం తన మజిలీ కార్యాలయంలో సిఎం జగన్ సమీక్షను నిర్వహించారు. సహకారబ్యాంకుల లక్ష్యాలు, పురోగతికి నివేదిక ప్రతిని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎపి వ్యవసాయాధిరత రాష్ట్రమన్న విషయాన్ని ఎప్పుడు గుర్తుపెట్టుకోవాలన్నారు. వ్యవసాయ కార్యక్రమాలకు, మహిళల స్వయం ఉపాధి కార్యక్రమాలకు తక్కువ వడ్డీకే రుణాలు అందించాలన్నారు. తద్వారా వారినిచేయిపట్టుకుని నడిపించగలుగుతామన్నారు. ఈ లక్ష్యసాధనల ఆప్కాబ్, జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు, పిఎసిఎస్‌లు, ఆర్బీకేలు భాగస్వామ్యం

≫2

## గవర్నర్ కోటాలో ఇద్దరు ఎమ్మెల్సీలు

**విజయవాడ,ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:**శాసన మండలిలో గవర్నరు కోటాలో ఖాళీగా ఉన్న రెండు ఎంఎల్‌సీ స్థానాలను భర్తీ చేస్తూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, ప్రభుత్వ ఎక్స్‌అఫిషియో ప్రిన్సిఫల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా గురువారం ఉత్తర్వులు జారీ చేసారు. రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌చే నామినేట్ చేయబడిన కర్రిపద్మశ్రీ, డాక్టర్ కుంభా రవిబాబులను ఆ ఖాళీ స్థానాల్లో శాసన మండలి సభ్యులుగా నియమిస్తూ జీఓఎంఎస్ సంఖ్య 87ను

≫2

# సర్పంచ్‌ల ఆత్మహత్యలకు ప్రభుత్వానిదే బాధ్యత

## బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

**ఒంగోలు కార్పొరేషన్, ఆగస్టు 10, ప్రభాతవార్త :** గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని అపహాస్యం పాలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం తీరు, రాజ్యాంగ బద్ధంగా ఏర్పడిన సర్పంచ్ వ్యవస్థను నీరుగారుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చి చోద్యం చూస్తున్న రాష్ట్రప్రభుత్వం, మిత్రపక్షమైన జనసేనతో కలిసి సర్పంచ్‌లకు జరుగుతున్న అన్యాయాలను ఎదిరిస్తూ రాష్ట్ర ప్రభుత్వంపై పోరు కొనసాగిస్తామని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. సర్పంచ్‌ల అధికారాలను నిర్వీర్యం చేసి గ్రామాల అభివృద్ధిని కాలరాస్తూ పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న రాష్ట్ర వైఎస్సార్సీ ప్రభుత్వ వైఖరికి నిరసనగా బిజెపి జనసేన ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా ప్రధాన కేంద్రాలు కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా గురువారం ఉదయం ఒంగోలు కలెక్టరేట్ ప్రకాశం భవనం ధర్నాస్థలి వద్ద బిజెపి జిల్లా అధ్యక్షులు పివి శివారెడ్డి నేతృత్వంలో జరిగిన ధర్నా కార్యక్రమానికి విచ్చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి మాట్లాడుతూ గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు, జీవనాడులు, దేశ సమగ్రతను సజీవంగా ఉంచుతూ దాదాపు 80శాతం ప్రజలు గ్రామాల్లో నివసిస్తున్నారని, అక్కడి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి రాజ్యాంగం స్పష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసిందని, ఆ వ్యవస్థకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేస్తూ గ్రామాభివృద్ధికి తోడ్పడే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఉన్నా ప్రస్తుతం రాష్ట్రంలోని జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య మంత్రిగా వారి పాలన పంచాయతీ రాజ్ వ్యవస్థను శూన్యం

≫2

# నేడు సిఎం జగన్ అమలాపురం రాక

## వైఎస్సార్ సున్నా వడ్డీకి బటన్ నొక్కి పంచనున్న సిఎం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 10, ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తొలిసారిగా నేడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం వస్తున్నారు. ప్రభుత్వ షెడ్యూల్ ప్రకారం ఉదయం 9.45 నిమిషాలకు పోలీస్ క్వార్టర్‌లో ఏర్పాటు చేసిన సభావేదిక వద్దకు చేరుకుంటారు. అనంతరం పది నిమిషాలు ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తారు. 11 గంటల నుండి 11.20 వరకు ఉన్నతాధికారులు, మంత్రులు ప్రసంగిస్తారు. 11.25 నుండి మధ్యాహ్నం 12గంటల వరకు సిఎం జగన్ మహిళలను ఉద్దేశించి మాట్లాడతారు. అనంతరం వైఎస్‌ఆర్ సున్నా వడ్డీ పథకానికి బటన్ నొక్కి ప్రారంభిస్తారు. కార్యక్రమం అనంతరం సిఎం జగన్ తిరిగిహెలిప్యాడ్‌వద్దకు చేరు

≫2





గురువారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో ప్రసంగిస్తున్న రాష్ట్ర బీజెపి చీఫ్ పురందేశ్వరి

# ప్రభుత్వానిదే బాధ్యత

≫ చేస్తున్నారని, సర్పంచ్‌లకు ప్రత్యేకమైన ఖాతాలు ఏర్పాటు చేసిన నిధులు పంపించాల్సి ఉందని, కేంద్ర ప్రభుత్వం నిధులు పంపిస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను సర్పంచ్‌ల ప్రమేయం లేకుండానే దారి మళ్లీస్తుందని, నిధుల లేమితో సర్పంచ్‌లు తాము ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడానికి బయట నుంచి అప్పు సొమ్ము చేసి ఆ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వాని తాలూకా బిల్స్ కూడా సరైన సమయానికి పాస్ చేయకుండా వారిని ప్రభుత్వం అభద్రత భావంలోకి నెట్టేసిందని, సర్పంచ్‌లను ఆత్మహత్యలకు పాల్పడేలా రాష్ట్ర ప్రభుత్వం తీరు ఉందన్నారు.

మహాత్మగాంధీ రూరల్ డవలప్‌మెంట్ గ్యారెంట్ యాక్ట్ ద్వారా రూ.8629 కోట్లు వస్తే వానిని సంపద సృష్టికి ఖర్చు చేయకుండా గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలనిర్మాణానికి ఉపయోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాభివృద్ధిపై సీతకన్ను వేసిందని, రాజ్యాంగబద్ధమైన సర్పంచ్ వ్యవస్థను అవమాన పరుస్తూ అవస్థలు పాలు చేస్తుందని, గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యాన్ని నిర్వీర్యం చేస్తూ గాంధీని అవమాన పరుస్తున్నారని సర్పంచ్‌గా ఎన్నికై కూడా గ్రామాభివృద్ధి సాధించలేక చేసిన పనుల బిల్స్ ప్రభుత్వం అందించకపోవడం వల్ల దర్శిలో బాదం ధనలక్ష్మీ, పల్నాడులో వెంకటేశ్వర్లు, విజయనగరం తదితర జిల్లాల్లో ఒకటి ఎండు ఆతన్మత్యలు పత్రిక కథనాల్లో మనం చూస్తున్నామని తెలిపారు. వీరి మరణాలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు.

వైఎస్సార్సీ అధికారిక ట్విట్టర్ అకౌంట్లో 85శాతం సర్పంచ్‌లు మా వైఎస్సార్సీ వారే ఉన్నారని, మరి మా సర్పంచ్‌లకు అన్యాయం ఎలా చేస్తామని పోస్ట్ పెట్టుకున్నారని, మరి మరణించిన వైఎస్సార్సీ సర్పంచ్‌లకు ఎలాంటి, ఎవరు సమాధానం చెప్తారని వారికి న్యాయం ఎవరు చేస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వాటా నిధులను పంచాయతీలకు సకాలంలో చెల్లించాలని, ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలకు ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలు తక్షణం చెల్లించాలని, సర్పంచ్‌లు అప్పులు చేసి పంచాయతీల అభివృద్ధి కోసం పెట్టిన వ్యయం వెంటనే విడుదల చేయాలన్నారు.

గ్రామ పంచాయతీల ఆదీనంలోనే వాలంటీర్లు, గ్రామ సచివాలయాలు, కార్యకలాపాలు నిర్వర్తించాలని, ఇప్పటి వరకు పంచాయతీల కోసం ఖర్చు చేసిన కాంట్రాక్టర్ల బిల్లులు తక్షణం చెల్లించాలనే డిమాండ్లతో జాయింట్ కలెక్టర్‌కు విజ్ఞాపనపత్రం అందించారు.

ధర్నా కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు డి.పురందేశ్వరి, రాష్ట్ర స్పోక్స్ పర్సన్ లంకాదినకర్, జిల్లా అధ్యక్షులు పివి శివారెడ్డి, మాజీ ఎమ్మెల్యే దారా సాంబయ్య, ఈదర హరిబాబు, జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్, సర్పంచ్‌లు, బిజెపి జనసేన కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.


# మహిళలకు ఆర్థిక చేయూత

≫ కావాలన్నారు. అందుకే వీటి నెట్‌వర్క్‌ను కుడా విస్తృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు రైతు భరోసా కేంద్రాల రూపంలో ప్రతి గ్రామంలో కుడా ఆప్కాబ్, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు శాఖలు ఉన్నట్లే అన్నారు. రైతు భరోసా(ఆర్బీకె)ల స్థాయిలోనే రైతులకు రుణాలు అందించే దిశలో ప్రభుత్వం కార్యచరణ చేపట్టినట్లు వివరించారు. రైతులకు వ్యవసాయపెట్టుబడులకు సమీపంలోనే రుణాలందించాలనే నిర్ణయంతో పలు సంస్కరణలు అమలులోకి వచ్చాయన్నారు. రైతు భరోసా కేంద్రాలంటే గ్రామాల్లో బహుళ ప్రయోజన కరమైనవి ఉండాలన్నదే ఆశయమన్నారుమరే ఇతర బ్యాంకు లేని అవకాశం సహకార బ్యాంకులకు మాత్రమే ఉందన్నారు. వీటి ద్వారా కార్యకలాపాలను మరింత ముమ్మరం చేయాలన్నారు. ఈ లక్ష్యందిశగా పిఏసిఎస్ (ప్యాక్స్), డిసిసిబి, డిసిఎంఎస్, ఆప్కాబ్‌లు వాటి కార్యకలపాలు పెంచాలన్నారు. ఆప్కాబ్‌లో గతంలో చూడని పురోగతి కనిపిస్తోంది. ఆప్కాబ్ మన బ్యాంకు, దీన్ని మరింత ముందుకు తీసుకు వెళ్లాలన్నారు. సహకార రంగంలో మనం తీసుకున్న కీలక మార్పులు ఫలితంగాపూ డిసిసిబిలు నష్టాల నుంచి బయటపడి లాభాల బాటన ప్రయాణం చేస్తున్నాయన్నారు. సహకార బ్యాంకులు కమర్షియల్ బ్యాంకులతో పోటీ పడుతున్నాయన్నారు, సహకార రంగంలో రాష్ట్రంలో కొత్త నిర్ణయాలు ఆచరిస్తున్నామన్నారు. దేశం అనుసరిస్తుందన్నారు. ఆప్కాబ్ నిలబడిన పరిస్థితి చూస్తే గర్వంగా ఉందన్నారు. ఆప్కాబ్ కార్యకలాపాల్లో పాలుపంచుకుంటున్న వారందరికి ధన్యవాదాలు, చిన్న, సన్నకారు రైతుల అభ్యున్నతికి ఆప్కాబ్ కృషి చేస్తోందన్నారు. ఆప్కాబ్ రైతులకు ఇస్తున్న చేయూత ఎనలేనిదన్నారు. విప్లవాత్మక మార్పులు ఆప్కాబ్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయన్నారు. ఆప్కాబ్ తోనే రైతులకు బ్యాంకింగ్ వ్యవస్థ చేరువైందన్నారు. 2019 నాటికి ఆప్కాబ్ టర్నోవర్ కేవలం రూ.13, 322 కోట్లు టర్నోవర్‌కు పరిమితమైందన్నారు. ఈ నాలుగేళ్లలో రెండు సార్లు జాతీయ అవార్డులను ఆప్కాబ్ సాధించిందన్నారు. 2023 నాటికి మార్చి నాటికి ఆప్కాబ్ 36,732.,43 కోట్లు ఆప్కాబ్ ఆర్థిక కార్యకలపాలు పెరిగాయన్నారు. ఈ నాలుగేళ్లలో 175శాతం వృద్దిరేటు పెరిగింద న్నారు. 50శాతానికి నిరర్ధక ఆస్తులు తగ్గాయన్నారు. చేయూత ద్వారా మహిళల స్వయం శక్తి సంఘాల ఉపాధికి ఆప్కాబ్ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గుర్తించిన లబ్దిదారునకు వరుసగా నాలుగేళ్ళ పాటు ప్రభుత్వం ఆ మహిళ చేతిలో డబ్బులు పెడుతుందన్నారు. దీన్ని స్వయం ఉపాధి మార్గం దిశగా నడిపించేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలోను ఆర్బీకె, ప్యాక్స్‌కు అనుంధానం కంప్యూటరైజేషన్, డిజిటలైజెషన్, అక్కడ నుంచి డీసీసీబీ, అక్కడ నుంచి ఆప్కాబ్‌కు అనుసంధానం ఈ రకమైన భారీనెట్‌వర్క్ ఏ బ్యాంకుకు లేదన్నారు. వీటన్నింటికి తోడు ఆర్బీకెల్లోను బ్యాంకింగ్ కరస్పాండెంట్లు ఉన్నారు. దీనివల్ల రాబోయే రోజుల్లో విపరీతమైన మార్పులు చోటు చేసుకుంటాయన్నారు. ప్రతి గ్రామంలోను డిజిటల్ లైబ్రరీలు తయారవుతున్నాయి. గ్రామ స్థాయిలోనే ఫైబర్ గ్రిడ్ చేరుకుంటుందన్నారు. ఇవన్ని రాబోయే రోజుల్లో మంచి మార్పులకు నాందిఅన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు, రైతు భరోసా కేంద్రాలను ఒక దానితో ఒకటి అనుసంధానం చేసామన్నారు. ప్రతి పాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోకి 3 నుంచి 4 రైతు భరోసా కేంద్రాలను తీసుకుని వచ్చామన్నారు. క్రెడిట్, నాన్ క్రెడిట్ సేవలు పిఎసిఎలు ఆర్బీకేలు ద్వారా అందిస్తున్నాయి.

రుణాలకు సంబంధించి దరఖాస్తుల ఆర్బీకేలు ద్వారా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు స్వీకరిస్తాయన్నారు. ప్రైమరీ, సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ వ్యవస్థలు డిసిఎంఎస్‌ల ద్వారా ఇంటిగ్రేడ్ కావాలని పేర్కొన్నారు. వీటన్నింటి మీద సమూల అధ్యయనం చేసి చర్యల కోసం తగిన నివేదిక ఇవ్వాలన సిఎం జగన్ అధికారులను కోరారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల్లో ప్రొఫెషనలిజం పెంచామని సిఎం జగన్ తెలిపారు. పిఎసిఎస్‌లు, డీసీఎంఎస్‌లోను ప్రొఫెషనలిజం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. పిఎసిఎస్‌ల ద్వారా రైతులకు అందించే ఎరువులు, మిగిలిన వాటిలో నాణ్యత చాలా ముఖ్యమని, కల్తీలకు ఆస్కారం లేకుండాచూడాలని సీఎం జగన్ చెప్పారు. నవంబర నాటికి పిఎసిఎస్‌లలో పూర్తి స్థాయి కంప్యూటరీకరణ రావాలని తెలిపారు. పిఎసిఎస్‌ల కింద నడిచే పెట్రోలు బంకుల్లో ఎలక్ట్రిక్ వాహనాలకు చార్జింగ్ యూనిట్లు కుడా ఏర్పాటు చేయాలని సిఎం జగన్ అన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పిఎసిఎస్‌లు కీలకపాత్ర పోషించాలన్నారు, వెబ్‌ల్యాండ్స్, రెవెన్యూ రికార్డులనును పూర్తి అప్‌డేట్ చేయాలన్నారు. కమర్షియల్ బాంకులకన్నా, తక్కువ వడ్డీలకే రైతులకు, మహిళలకు వడ్డీలు ఇవ్వాలని సీఎం జగన్ అధికారలకు సూచించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పిఎసిఎస్‌లు కీలక పాత్ర వహించాలని సిఎం జగన్ పదే, పదే సమావేశంలో ప్రస్తావించారు. ఆప్కాబ్‌లో వ్యవసాయ, మార్కెటింగ్, సహకారశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, వ్యవసాయం, సహకార శాఖ ముఖ్యకార్యదర్శి చిరంజీవి చౌదరి, ఆర్థికశాఖ కార్యదర్శి కెవీవీ సత్యనారాయణ తదితరులు హాజరయ్యారు,



జూలై 14న ల్యాండర్ ఇమేజ్ కెమెరా చిత్రీకరించిన భూమి ఫొటో



ఆగస్టు 6న ఎల్‌హెచ్‌విసి కెమెరా తీసిన చంద్రుని ఫొటో

# దూసుకు వెళ్తున్న చంద్రయాన్

## విడుదలవుతున్న జాబిల్లి చిత్రాలు

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 10 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చంద్రయాన్ అద్భుత పనితీరును ఆస్వాదిస్తోంది. గత నెల 14న శ్రీహరికోట నుంచి ప్రయోగించిన చంద్రయాన్-3 ఉపగ్రహం ఇప్పటికే పలు మార్లు ఫొటోలు తీసి భూకేంద్రాలకు పంపించి ఉంది. అయితే తాజాగా ఇస్రో మరో రెండు అత్యద్భుత ఛాయాచిత్రాలను విడుదల చేసింది. ఇందులో ఒకటి రాకెట్ ప్రయోగం జరిగిన రోజు అందులోని ఆన్‌బోర్డు కెమెరా ఒక చిత్రాన్ని తీసి భద్రపరిచి ఇప్పుడు పంపించింది. వెళుతూ వెళుతూ ఎల్‌విఎం3 బాహుబలి రాకెట్‌లో అమర్చిన ల్యాండర్ ఇమేజర్ కెమెరా తీసిన భూమి ఫొటో ఇది. ఆ తర్వాత ఈ నెల 6న చంద్రయాన్-3 చంద్రుని చుట్టూ పరిభ్రమిస్తున్నప్పుడు చంద్రుని ఇంకో భాగాన్ని చిత్రించి పంపించింది. చంద్రయాన్-3లో ప్రవేశపెట్టిన అత్యంత శక్తివంతమైన ల్యాండర్ హారిజంటల్ వెలాసిటి కెమెరా (ఎల్‌హెచ్‌విసి) ఈ ఛాయాచిత్రం తీసింది. ప్రస్తుతం ఇస్రో వీటిని అధికారికంగా ప్రకటించింది.

# అమలాపురం రాక

≫ కుంటారు. హెలిప్యాడ్ వద్ద మధ్యాహ్నం 12.30 గంటల నుండి 1గంట వరకు అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని వైఎస్సార్సీ నాయకులతో ముఖాముఖి మాట్లాడతారు. అనంతరం హెలికాప్టర్‌లో తాడేపల్లి ఆయన నివాసానికి బయలుదేరతారు. ప్రతిపక్షంలో ఉండగా పాదయాత్రలో అమలాపురం వచ్చిన జగన్ మరల అధికారంలోకి వచ్చాక సిఎం హోదాలో మొట్ట మొదటిసారిటా అమలాపురం వస్తున్నందున ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు చేశారు. సీఎం జగన్ సభకు లక్ష మంది జనాన్ని తీసుకువచ్చేలా కూడా అధికార యంత్రాంగం సిద్ధమైంది. అందుకు ఆర్టీసీ, ప్రైవేట్ బస్సులు, ఆటోలను వినియోగిస్తున్నారు. సభా వేదిక వద్ద సుమారు 45వేల మంది కూర్చునేలా 32 గ్యాలరీలు ఏర్పాటు చేశారు. క్రింది స్థాయి నుండి ఉన్నతాధికారుల వరకు సిఎం జగన్ సభ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఆర్డీఓ బి వసంత రాయుడు ఉపాధ్యాయునిలా అవతారమెత్తారు. విధులకు హాజరయ్యేందుకు వచ్చిన అధికారులకు అటెండెన్స్ వేసి వారికి కేటాయించిన బాధ్యతలను అప్పగించారు. తహసీల్దార్ పరమట శ్రీ పల్లవి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, అధికారులకు కావాల్సిన ఏర్పాట్లు చేస్తున్నారు. తొలిసారిగా అమలాపురం వస్తున్న సీఎం జగన్‌కు ఘనస్వాగతం పలికేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ స్పష్టం చేశారు.

సిఎం సభ ఏర్పాట్లను మంత్రి విశ్వరూప్, ఎంపి చింతా అనురాధ, ఎమ్మెల్యేలు పొన్నాడ సతీష్ కుమార్, రాపాక వరప్రసాద్, ఎమ్మెల్సీలు తలశీల రఘురాం, బొమ్మి ఇజ్రాయిల్, మంత్రి తనయుడు డాక్టర్ పినిపే శ్రీకాంత్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ప్రజాప్రతినిధులు, అధికారులు పర్యవేక్షించారు. అదేవిధంగా పోలీసు శాఖ పరంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:10/08/23

DAY - SINGAM SERIES Dr No:199
1st Prize Rs.100000/- 396352
2nd Prize Rs.7000/- 83913
3rd Prize Rs.3500/-
00519 02467 08545 22899 29169
38286 43267 86462 91522 93049
4th Prize Rs.200/-
0502 1393 2538 2697 4051 4117 5347
6182 6792 8828
5th Prize Rs.100/-
0488 1007 1399 2022 2288 4608 5789
8342 9070 9302
6th Prize Rs.50/-
0019 1402 3261 4466 5881 7187 8341
0114 1536 3286 4482 5914 7234 8436
0233 1600 3368 4486 5926 7524 8505
0422 1617 3414 4543 6298 7599 8771
0513 1655 3554 4677 6302 7612 8874
0536 1735 3753 4867 6325 7740 8981
0585 1887 3773 4993 6491 7788 9251
0669 1959 4017 5139 6562 7790 9801
0980 2186 4022 5162 6808 7792 9834
1034 2430 4125 5261 6868 7803 9874
1063 2521 4165 5308 6889 7860
1183 2596 4233 5388 6897 7949
1196 2856 4247 5433 6937 8250
1312 3034 4408 5487 7051 8259
1381 3244 4452 5640 7103 8322

DAY - KUIL SERIES Dr No:199
1st Prize Rs.100000/- 578573
2nd Prize Rs.7000/- 58093
3rd Prize Rs.3500/-
00751 00807 09399 23630 45989
62650 71930 75879 95330 97400
4th Prize Rs.200/-
1629 3535 3834 3999 4900 4921 5772
6501 7005 9001
5th Prize Rs.100/-
0132 2681 2856 3552 3720 3914 3941
4766 5815 8775
6th Prize Rs.50/-
0057 1726 2343 3802 5585 6792 8937
0102 1741 2412 3957 5677 6815 9060
0117 1755 2419 4071 5749 6859 9093
0180 1787 2479 4190 5756 7676 9284
0245 1802 2582 4207 6000 7780 9387
0328 1857 2596 4379 6066 7846 9423
0370 1886 2859 4394 6094 7937 9490
0382 1945 2951 4489 6115 8037 9628
0452 2223 2956 4671 6119 8058 9637
0671 2254 3080 4770 6134 8102 9649
1245 2262 3122 4824 6147 8111
1448 2264 3353 4924 6189 8489
1489 2276 3520 5000 6229 8767
1572 2304 3563 5201 6601 8813
1677 2337 3726 5399 6675 8876

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:10/08/23

DAY - ROSA SERIES Dr No:199
1st Prize Rs.100000/- 721149
2nd Prize Rs.7000/- 63653
3rd Prize Rs.3500/-
07960 09631 13760 22097 48359
62732 65938 80513 98172 99481
4th Prize Rs.200/-
1536 4241 4350 5951 5967 6005 7102
7640 8508 9811
5th Prize Rs.100/-
1483 3187 4179 4603 5725 6210 6484
6928 8467 9371
6th Prize Rs.50/-
0012 1395 2981 4540 5862 7476 8770
0252 1410 3113 4619 5890 7624 8869
0308 1457 3246 4761 6094 7882 8889
0318 1501 3338 4907 6246 7933 8978
0511 1634 3487 5021 6263 7952 9106
0519 1710 3738 5273 6357 8053 9542
0573 1721 3849 5335 6611 8147 9570
0587 1762 3924 5348 6638 8324 9581
0596 1898 3929 5364 6964 8436 9758
0751 2055 4084 5440 7191 8464 9926
0932 2194 4123 5441 7203 8523
0978 2319 4147 5548 7221 8560
1181 2410 4178 5620 7255 8683
1207 2594 4188 5730 7370 8696
1383 2679 4333 5781 7474 8708

DAY - DEAR SERIES Dr No:199
1st Prize Rs.100000/- 785190
2nd Prize Rs.7000/- 18100
3rd Prize Rs.3500/-
09576 18828 31003 32165 49733
57639 61608 65389 70777 95346
4th Prize Rs.200/-
0669 1349 1489 1623 5417 5846 6937
7781 7983 8237
5th Prize Rs.100/-
2004 2366 4023 4141 4373 5582 5619
6230 6975 8742
6th Prize Rs.50/-
0407 2631 4031 5105 6729 8062 9451
0602 2783 4096 5334 6746 8145 9513
0709 2847 4238 5402 6760 8327 9599
0814 2891 4397 5407 6768 8453 9680
1058 3053 4409 5489 7060 8616 9734
1278 3181 4414 5509 7203 8719 9754
1468 3192 4505 5556 7428 8741 9898
1515 3381 4515 5796 7540 8895 9913
1654 3393 4612 6027 7623 8949 9961
1690 3442 4625 6085 7694 9046 9966
2029 3471 4661 6163 7751 9211
2081 3569 4855 6295 7854 9227
2368 3817 4888 6349 7939 9267
2408 3885 5048 6423 8046 9358
2630 3934 5066 6686 8048 9376

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:10/08/23

DAY - THANGAM SERIES Dr No:199
1st Prize Rs.100000/- 615687
2nd Prize Rs.7000/- 41024
3rd Prize Rs.3500/-
05335 09665 15810 30479 32822
36903 40617 69037 77437 96819
4th Prize Rs.200/-
0368 3293 4487 5751 6625 6798 7021
7848 7959 8303
5th Prize Rs.100/-
1414 1537 1570 1918 2604 3524 3780
6708 7002 9619
6th Prize Rs.50/-
0196 1635 3102 4658 6042 7198 8753
0313 2190 3103 4694 6046 7494 8963
0327 2301 3219 4858 6218 7715 9303
0392 2318 3395 4977 6315 7748 9345
0505 2331 3461 5033 6354 7836 9589
0591 2396 3541 5371 6371 7874 9759
0677 2471 3658 5464 6401 7898 9763
0692 2489 3689 5526 6463 7935 9765
0868 2578 3766 5774 6530 8015 9786
1064 2581 3771 5832 6647 8206 9788
1086 2727 4160 5833 6652 8276
1170 2807 4328 5898 6937 8284
1268 2850 4442 5966 6962 8439
1358 2969 4492 5972 7010 8480
1459 2993 4591 5987 7081 8535

DAY - VAIRAM SERIES Dr No:58
1st Prize Rs.50000/- 598634
2nd Prize Rs.7000/- 77546
3rd Prize Rs.3500/-
36993 37542 55307 57269 69587
80539 85517 87167 88685 99828
4th Prize Rs.200/-
0396 0701 1580 2611 2797 2826 4689
5322 6900 8001
5th Prize Rs.100/-
0414 1306 2911 2943 2992 3538 3768
3969 5406 9679
6th Prize Rs.50/-
0013 1171 2610 4420 6094 7986 9092
0132 1240 2626 4464 6510 8023 9156
0171 1244 2849 4510 6690 8184 9222
0416 1400 2853 4556 6725 8539 9243
0594 1427 2991 4587 6847 8553 9310
0646 1429 3078 4624 7006 8567 9343
0737 1529 3362 4634 7265 8646 9507
0744 1753 3525 4841 7274 8658 9534
0791 1814 3695 4940 7320 8738 9695
0819 1995 3873 5111 7465 8804 9866
0835 2052 4023 5488 7477 8851
0907 2356 4099 5678 7479 8877
1023 2545 4100 5800 7506 8889
1069 2579 4202 5930 7537 8993
1090 2587 4410 5955 7702 9055

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:10/08/23

DAY - NALLANERAM SERIES Dr No:199
1st Prize Rs.50000/- 822914
2nd Prize Rs.7000/- 71034
3rd Prize Rs.3500/-
15437 15627 34648 44112 64312
68334 72161 88266 95224 96256
4th Prize Rs.200/-
1331 1717 1946 2096 4179 5768 7103
7236 7536 9066
5th Prize Rs.100/-
0662 2790 3257 4120 6722 7499 7679
8905 9382 9639
6th Prize Rs.50/-
0012 1000 2970 4191 5791 6636 9074
0017 1221 2977 4537 5845 6647 9083
0113 1440 3146 4557 5916 6831 9296
0293 1744 3164 4596 5924 7183 9354
0345 1763 3181 4668 6002 7193 9397
0468 1854 3239 4775 6141 7353 9469
0497 1908 3482 4900 6203 7742 9535
0595 2103 3537 4986 6212 8076 9595
0601 2106 3557 5116 6233 8216 9601
0742 2149 3670 5214 6307 8407 9891
0817 2158 3685 5286 6342 8594
0834 2254 3729 5487 6346 8619
0854 2347 3807 5498 6371 8657
0930 2850 3928 5612 6469 8683
0998 2858 4168 5683 6580 8825

DAY - MANI SERIES Dr No:58
1st Prize Rs.50000/- 735316
2nd Prize Rs.7000/- 85970
3rd Prize Rs.3500/-
09390 29484 43210 43471 45605
50795 51314 59037 74441 87761
4th Prize Rs.200/-
0552 2581 4005 5132 5767 8555 8904
8916 9678 9822
5th Prize Rs.100/-
0591 0662 1264 1367 3149 3343 5075
5331 8004 9188
6th Prize Rs.50/-
0158 2529 3653 5367 6543 7825 8853
0167 2575 4030 5432 6577 7853 8878
0352 2641 4190 5825 6647 7909 9112
0830 2669 4336 5905 6713 8014 9218
1136 2704 4368 5971 6733 8195 9222
1287 2801 4495 6335 6764 8265 9331
1303 2852 4581 6337 6809 8277 9357
1638 2904 4632 6362 7114 8351 9362
1680 2927 4673 6363 7134 8394 9755
1754 3008 4711 6479 7180 8400 9915
1800 3126 4801 6480 7282 8406
1921 3191 5109 6485 7396 8455
2348 3208 5202 6515 7686 8506
2513 3302 5354 6537 7784 8523
2521 3619 5363 6539 7798 8540

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:10/08/23

DAY - KUMARAN SERIES Dr No:199
1st Prize Rs.50000/- 324928
2nd Prize Rs.7000/- 43148
3rd Prize Rs.3500/-
03014 06578 15335 35877 63513
67435 71066 72949 85380 92947
4th Prize Rs.200/-
0769 1037 3609 3677 4528 4659 5082
8218 8311 8499
5th Prize Rs.100/-
1829 2262 2648 2972 3740 4390 4626
5428 8059 8775
6th Prize Rs.50/-
0470 1469 3189 4870 6335 7830 9133
0531 1733 3202 4936 6402 7921 9209
0649 1779 3213 4986 6414 7934 9309
0701 1850 3276 5300 6434 8023 9321
0798 2075 3370 5616 6472 8082 9387
0851 2117 3509 5656 6504 8086 9500
0870 2120 3750 5830 6671 8441 9511
1029 2182 3991 5851 6703 8500 9833
1038 2252 4020 5861 7021 8619 9898
1049 2391 4092 5916 7291 8758 9983
1053 2486 4127 5947 7293 8804
1190 2617 4239 5964 7368 8870
1360 2697 4255 6225 7381 8918
1393 2944 4609 6267 7397 8957
1448 3089 4749 6268 7727 9009

DAY - VISHNU SERIES Dr No:199
1st Prize Rs.50000/- 532123
2nd Prize Rs.7000/- 63739
3rd Prize Rs.3500/-
04208 05963 09599 15357 50025
66933 73379 86905 96726 97336
4th Prize Rs.200/-
0092 1052 1338 1704 2345 2810 3132
5403 7298 7350
5th Prize Rs.100/-
1365 1545 2088 2301 4306 7106 8024
8644 9653 9804
6th Prize Rs.50/-
0040 1649 2492 5016 6821 7864 9252
0183 1678 2590 5124 6875 7870 9392
0196 1708 2668 5384 7059 7974 9505
0497 1760 2874 5437 7062 7983 9632
0506 1854 3022 5464 7189 8115 9671
0784 1862 3047 5514 7248 8309 9723
0823 1923 3352 5683 7314 8316 9774
0848 2051 3991 6064 7335 8389 9853
0936 2063 4121 6084 7418 8417 9858
1042 2180 4450 6184 7483 8488 9922
1073 2198 4599 6319 7568 8705
1145 2229 4646 6407 7604 8790
1357 2266 4745 6424 7657 8905
1405 2335 4870 6522 7668 8959
1514 2431 4961 6564 7717 8995

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:10/08/23

SWARNALAXMI SERIES Dr No:199
1st Prize Rs.50000/- 913716
2nd Prize Rs.7000/- 35120
3rd Prize Rs.3500/-
13124 24237 35306 46539 57444
68305 68713 79638 81588 92717
4th Prize Rs.200/-
0332 1331 1635 1775 2664 3113 3582
3621 3823 9384
5th Prize Rs.100/-
1308 2036 2370 3217 3798 6055 8014
8409 8483 9476
6th Prize Rs.50/-
0066 1999 3017 4108 5665 7433 8864
0194 2011 3020 4308 5689 7513 8912
0515 2053 3030 4345 5695 7607 8930
0732 2085 3094 4558 5730 7800 9011
0797 2188 3170 4736 5959 7852 9041
0806 2278 3238 4801 6249 7920 9150
0926 2421 3291 4839 6316 8017 9333
1223 2473 3316 4869 6382 8068 9360
1243 2539 3522 4929 6522 8224 9951
1343 2642 3585 5121 6580 8356 9987
1429 2725 3613 5378 6591 8475
1483 2735 3734 5455 6852 8497
1526 2754 3802 5508 6997 8771
1564 2797 3862 5522 7040 8844
1927 2817 4091 5564 7264 8851

DAY - LION SERIES Dr No:58
1st Prize Rs.50000/- 523740
2nd Prize Rs.7000/- 67916
3rd Prize Rs.3500/-
12341 23280 34382 34943 45913
56696 67296 78408 89318 91333
4th Prize Rs.200/-
0703 2058 2164 2292 3942 4214 4500
5384 7317 9716
5th Prize Rs.100/-
2052 2375 3091 3625 6302 6331 6811
7941 8816 8868
6th Prize Rs.50/-
0054 2077 3337 5327 6814 8186 9307
0173 2089 3449 5521 6831 8280 9327
0220 2109 3585 5551 6853 8358 9458
0349 2171 3633 5663 6916 8388 9510
0493 2208 3658 5792 7192 8447 9518
0720 2263 3900 6113 7229 8536 9621
0721 2270 3946 6324 7244 8545 9657
1054 2353 4059 6334 7510 8787 9704
1077 2471 4324 6348 7514 8814 9890
1443 2476 4482 6426 7699 8908 9987
1528 2656 4485 6491 7768 9033
1684 3127 4520 6494 7804 9056
1841 3156 4665 6635 7817 9133
1977 3229 4815 6724 7984 9176
2005 3245 4847 6780 8135 9259

# వైద్య, ఆరోగ్యంలో మరో విప్లవం

## కేన్సర్ రోగులకు అత్యాధునిక వైద్య సదుపాయం

## ఆరోగ్య ఆసరాకింద సహాయం పొందే కేన్సర్ రోగులకు ఉచిత బస్ ప్రయాణం: సిఎం జగన్

**విజయవాడ, ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పరిధిలో ఉన్న అన్ని ఆస్పత్రుల్లో క్యాన్సర్ రోగుల పాలియేటివ్ కేర్ కోసం 5శాతం పడకలను కచ్చితంగా కేటాయించే విధంగా చర్యలు తీసుకున్నారు. సీఎం జగన్ ఈ విషయంలో ప్రత్యేకంగా శ్రద్ద చూపించాలని ఆరోగ్యశ్రీ పరిధిలోని ప్రతికా ్యన్సర్ ఆస్పత్రిలో ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. అంతేకాకుండా ఆరోగ్యశ్రీ క్యాన్సర్ ఆస్పత్రులను హోమిబాబా క్యాన్సర్ ఆస్పత్రుల్లో నడుస్తున్న క్యాన్సర్ గ్రిడ్‌కు అనుసంధానం చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. ఐబ్రెస్ట్ స్క్రీనింగ్‌ను పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. రూ.10వేల ఆసరా ఫింఛను పొందుతున్న వారికి ఉచిత బస్ ప్రయాణానికి పాస్‌లు అందజేయాలని సిఎం జగన్ అధికారులకు ఆదేశించారు. ఆ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉద్దానం మంచి నీటి ప్రాజెక్టుతో పాటు, పలాసలో కిడ్నికేర్ సెంటర్‌ను త్వరలో అందుబాటులోకి తెస్తామన్నారు. పిడుగురాళ్ల, పులివెందులలో ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రారంభించనున్న క్రమంలో ఆయాచోట్ల టీచింగ్ ఆస్పత్రుల నిర్మాణం వేగంగా పూర్తిచేయాలన్నారు. సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా వైద్య ఆరోగ్య శాఖా మంత్రి విడదలరజనీఆధ్వర్యంలో ఇందుకు సంబంధించి వివిధ రంగాల ప్రభుత్వ వైద్యశాఖాధిపతులతో సమీక్షించి, సంబంధిత నివేదికను సిఎం జగన్‌కు అందజేసారు. నివేదికను పరిశీలించిన సిఎం జగన్ అందుకు సంబం ధించి అధికారులకు కీలకాదేశాలు ఇచ్చారు.

ఇదే సమయంలో ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్యసేవలు పటిష్టంగా అమలు చేసే క్రమంలో తీసుకుని వచ్చిన ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ మంచి ఫలితాలను ఇస్తోందన్నారు. గ్రామీణ వైద్యఆరోగ్య వ్యవస్థలో ప్రభుత్వం కీలక మార్పులు, సంస్కరణలు తీసుకుని వస్తోంది. గ్రామాల్లో రెండువేల మందికి ఒక వైద్యకేంద్రం అందుబాటులోకి తీసుకుని వస్తోంది. గ్రామంలోనే సాధారణ వ్యాధులతో పాటుగా దీర్ఘకాలిక, సంక్లిష్ట వ్యాధులకు మందులను వైద్యసేవలను అందుబాటులోకి తెస్తోంది. సిఎం జగన్మోహనరెడ్డి గ్రామాల్లోనే ప్రభుత్వరంగ వ్యవస్థల ద్వారా ఆధునీక వైద్యం అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో విలేజీ క్లినిక్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో 11వేల వరకు విలేజీ క్లినిక్కులకు శాశ్వత భవనాలను రూ.నాలుగువేల కోట్లతో ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో పాటు, సుమారు 200ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు భవన సదుపాయాలతో పాటు, ఆధునీక వైద్యసేవలను కొత్తగా అందుబాటులోకి తీసుకుని వచ్చే ప్రయత్నం చేస్తుంది. వీటిలో అత్యధిక భాగం కొత్తగా ఏర్పాటవుతున్నాయి. పట్టణ ప్రాంతాల్లోను ప్రజలకు వైద్యసేవలు అందు



బాటులో ఉండే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 560 పట్టణ ఆరోగ్యకేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. వీటిలో ఇప్పటికే పిపిపి పద్ధతిలో పనిచేస్తున్న 259 కేంద్రాల గడువు ముగిసిన దశలో ప్రభుత్వమే వీటి నిర్వాహణా బాధ్యతలను చేపట్టింది. ప్రతి వార్డుకు రెండు కిలో మీటర్లదూరంలో అర్బన్ హెల్త్‌క్లినిక్కు ఉంటుంది.

ఇక్కడకు ప్రజలు వైద్య అవసరాల నిమిత్తం 15 నిమిషాల్లో నడిచి వెళ్ళే విధంగా ఏర్పాట్లు చేసింది. 110 మున్సిపాలిటీల్లో ఇప్పటికే అర్బన్ హెల్త్ కేంద్రాలు ఏర్పాటుకు అనువుగా మ్యాపింగ్ చేసారు. పట్టణాల్లో 215 ఆరోగ్య కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలున్నాయి. 355 ఆస్పత్రుల్లో సొంత భవనాల నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే స్థలాలను గుర్తించింది. వీటిలో నిర్మాణ పనులను ఈ ఏడాది చివరికల్లా ప్రారంభించాలన్న ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలకు అనుగుణంగా వైద్యఆరోగ్యశాఖ చర్యలను చేపట్టింది. గతంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో డాక్టరు, నర్సు మాత్రమే అందుబాటులో వున్నారు. సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వ తాజాగా తీసుకున్న నిర్ణయాన్ని అనుసరించి ప్రతి కేంద్రంలో ఇద్దరు డాక్టర్లు, ముగ్గురు స్టాఫ్ నర్సులు సేవలందిస్తారు. అదే విధంగా ప్రస్తుతం ప్రతి వైద్యకేంద్రంలోను ఒక ఫార్మసిస్టు, ల్యాబ్ టక్నిషియన్ అందుబాటులో ఉంటారు. గతంలో ఈ కేంద్రాల్లో ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం అయిదుగంటల వరకు మాత్రమే వైద్యసేవలను అందించే వారు. అయితే ప్రభుత్వం ఈ వేళలను మార్చింది. ఈ ఆరోగ్యకేంద్రాలు ఉదయం 8గంటలనుంచి రాత్రి 8గంటలవరకు అందుబాటులో ఉంటాయి. ఈ వైద్యకేంద్రాల్లో కొన్నింటిని 24గంటల పాటు వైద్యసేవలను అందించే దిశలో తీర్చిదిద్దుతున్నారు. ఈ కేంద్రాల్లో అందుబాటులో ఉంటే ల్యాబ్‌ల్లో 60 రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉంటాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు రక్తపరీక్షలను ఇక్కడ అందుబాటులో ఉంచుతారు. గ్రామీణప్రజలకు విద్యా, వైద్య అందిస్తే వారి ప్రాథమిక అవసరాల్లో ఎదురవుతున్న అనేక సమస్యలు పరిష్కారం అవుతాయని ముఖ్యమంత్రి జగన్ తరచు అభిప్రాయపడుతుంటారు.

# ఇద్దరు ఎమ్మెల్సీలు

≫ జారీ చేసారు. గతంలో గవర్నరు కోటాలో శాసనమండలి సభ్యులుగా నియమించబడిన చాదిపిరాళ్ల శివనాథరెడ్డి, ఎన్ఎండి ఫరూక్ పదవీ కాలం గత నెల 20వ తేదితో ముగిసిన నేపథ్యంలో ఆ ఖాళీస్థానాల్లో నూతనంగా వీరిరువురిని నియమిస్తూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, ప్రభుత్వ ఎక్స్‌అఫిషియో ప్రిన్సిఫల్ సెక్రటరీ ముకేష్‌కుమార్ మీనా ఉత్తర్వులను జారీ చేసారు.

## వారం - వర్జ్యం

**11-8-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె ఆశ్లేష
దశమి ఉ.07-20; రోహిణి ఉ.07-12
వర్జ్యం మ.01-02 ల 02-42
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** శత్రువుల బాధలు సమసిపోతాయి. రుణాలు తీరుస్తారు.

**వృషభం:** క్రయ-విక్రయాలు సామాన్యం. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**మిథునం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆకస్మిక ధన ప్రాప్తి.

**కర్కాటకం:** సంయమనంతో వ్యవహరించండి. విద్యార్థులకు విజయం.

**సింహం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కన్య:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. వృత్తి వ్యాపారులకు బాగుంటుంది.

**తుల:** వివాదాలకు దూరంగా వుంటే మంచిది. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి.

**వృశ్చికం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. సమస్యలు తీరుతాయి.

**ధనుస్సు:** క్రయ-విక్రయాలు యథాతథం. శుభ వార్తలు వింటారు.

**మకరం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**కుంభం:** మీ శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఖర్చులధికం.

**మీనం:** వృత్తి వ్యాపారులకు బాగుంటుంది. అన్ని వ్యవహారాల్లో మీదే విజయం.

**- పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

11-08Pg3exHMNWJQERf:Layout 1 1/1/02 7:31 AM Page 1



# స్వామి సేవకులకు సేవకుడిని!

## ధనవంతుల సేవలో తరించేవాడిని కాదు

## హిందూ ధార్మికతను ప్రపంచవ్యాప్తం చేస్తాం

### టిటిడి నూతన ధర్మకర్తలమండలి ఛైర్మన్ భూమన



ఛైర్మన్‌గా ప్రమాణస్వీకారం అనంతరం కరుణాకర్‌రెడ్డికి శ్రీవారి ప్రసాదాలు అందజేస్తున్న టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల, ఆగస్టు 10ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం వచ్చే స్వామివారి సేవకులకు తాను సేవకుడిగా పనిచేస్తానని, ధనవంతుల సేవలో తరించేవాడిని కాదని టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం మరింత సంతృప్తికరంగా చేయించడానికే ప్రాధాన్యతనిస్తానని అన్నారు. ధనవంతులు, విఐపిలు దర్శనాల గురించి తాపత్రయపడితే స్వామివారి ఆశీస్సులు లభించవనే వాస్తవం గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. మనం ఎంతసేపు స్వామివారిని దర్శించుకున్నామనేది ముఖ్యంకాదని, క్షణకాలంపాటు మనల్ని భగవంతుడు చూస్తున్నాడనేది విఐపిలు గుర్తుంచుకోవాలన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి నూతన ఛైర్మన్‌గా గురువారం ఉదయం 11.44గంటలకు తిరుమల ఆలయంలోని రంగనాయకుల మండపంలో భూమన కరుణాకర్ రెడ్డి చేత టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. కుటుంబసభ్యులు, అనుచరులు, అధికారులతో కలసి నూతన ఛైర్మన్ హోదాలో కరుణాకర్‌రెడ్డి ఏడుకొండల వెంకన్న దర్శనం చేసుకుని ఆశీస్సులందుకున్నారు. అనంతరం అన్నమయ్య భవనంలో మీడియాప్రతినిధుల సమావేశంలో టిటిడి ఛైర్మన్ హోదాలో మాట్లాడారు. లక్షలమంది ఛైర్మన్ పదవికోసం పోటీపడినా ...తనకు ఆ స్వామివారి ఆశీస్సులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంచి ఆలోచనతో సామాన్యుడైన తనకు రెండవసారి ఛైర్మన్ పదవి లభించిందని చెప్పారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసినా పట్టించుకోనన్నారు. ఆలయ అభివృద్ధితో బాటు సామాన్యభక్తులకు ఏ ఇబ్బంది లేకుండా సులభతరంగా దర్శనం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంతటి అదృష్టం ఇచ్చిన స్వామివారికి, మరోసారి పనిచేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. 2006 నుండి 2008వ సంవత్సరం వరకు ధర్మకర్తలమండలి ఛైర్మన్‌గా పనిచేసిన సమయంలో ఒకవైపు సనాతన హిందూ ధర్మాన్ని దేశవ్యాప్తంగా విస్తృత ప్రచారం చేస్తూనే, సామాన్యభక్తులకు అవసరమైన వసతలు కల్పనకు అనేక నిర్ణయాలు తీసుకుని అమలుచేశామన్నారు.

ఎందరో ధర్మకర్తలమండలి అధ్యక్షులు, ఇఒలు, కార్యనిర్వాహక అధికారులు, ఉద్యోగుల కృషి, స్వామివారి పట్ల అచంచల భక్తి విశ్వాసంతో పని చేయడంతోనే టిటిడిలో మంచి వ్యవస్థ ఏర్పడిందన్నారు. దీన్ని మరింతగా ముందుకు తీసుకెళ్లి సనాతన హిందూ ధర్మాన్ని విశ్వవ్యాప్తంగా ప్రచారం చేయడంతోబాటు సామాజిక కార్యక్రమాలు నిర్వహించేలా తమ ధర్మకర్తల మండలి పని చేస్తుందన్నారు.

**ప్రపంచంలోని హిందువులను ఏకతాటిపైకి:**

సామాన్యభక్తులకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చేలా, ఇంకా ఏలాంటి కార్యాచరణ అమలుచేస్తే బావుంటుందనేది ఆలోచన చేస్తామన్నారు. స్వామివారి వైభవాన్ని ప్రజల హృదయాల్లో ఆధ్యాత్మిక వెలుగులు నింపుతామని చెప్పారు. హోదా, అధికారం, తాము ముఖ్యలమనే భావనతో దేవుని దగ్గరకు వచ్చే వారిని ఆయన క్షణకాలమైనా చూడకపోతే ఉపయోగం లేదన్నారు. దేశవిదేశాల్లోని హిందువులందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి హిందూధర్మాన్ని ప్రచారం చేసేలా టిటిడి నాయకత్వం వహిస్తుందని భూమన తెలిపారు. స్వామివారిని భక్తుల చెంతకే తీసుకెళ్లి భక్తిప్రసాదం పంచుతామని ఉద్ఘాటించారు.

గతంలో టిటిడి ఛైర్మన్‌గా ఉన్నసమయంలో దళితగోవిందం, శ్రీనివాసకల్యాణాలు, కళ్యాణమస్తు, అందరికీ అన్నప్రసాదం, నాలుగుమాడవీధుల్లో పాదరక్షల నిషేధం, చంటిబిడ్డ తల్లులకు మహా ద్వారం పక్కనుండి ఆలయ ప్రవేశం, పౌర్ణమి గరుడసేవ, ఎస్వీబిసి, వేదవిశ్వవిద్యాలయం, 108అడుగుల అన్నమయ్యవిగ్రహం, ఎస్సీఎస్టీలకు అర్చక శిక్షణ, ఉద్యోగులకు ఇంటిస్థలాలు మంజూరు వంటి కార్యక్రమాలు అమలుచేసిన ఘనత మా పాలకమండలిదేనని కరుణాకర్‌రెడ్డి మరోసారి వెల్లడించారు.

ఈ మీడియాసమావేశంలో చంద్రగిరి ఎమ్మెల్యే, తుడ ఛైర్మన్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మాం, సిఇ నాగేశ్వరరావు, డిప్యూటీ ఇఒలు పి.హరీంద్రనాథ్, భాస్కర్, ఓఎస్‌డి రామకృష్ణ. పిఆర్‌ఒ డాక్టర్ తలారిరవి తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబరు నుంచి రేషన్‌గా ఫోర్టిఫైడ్ బియ్యం

### మంత్రి కారుమూరి నాగేశ్వరరావు



**విజయవాడ, ఆగస్టు10, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో సెప్టెంబరు నుంచి రేషన్‌గా ఫోర్టిఫైడ్ బియ్యంను అందజేయనున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖామాత్యులు కారుమూరి వెంకట నాగేశ్వరరావు తెలిపారు. గురువారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఫోర్టిఫైడ్ బియ్యంలో ఐరన్, ఫోలిక్‌యాసిడ్, బి12 ఉంటాయని తెలిపారు. వీటి వలన ఐరన్ రక్తహీనతను నిరోధిస్తుందని వివరించారు. ఫోలిక్ యాసిడ్ రక్తం ఏర్పడటానికి సహాయపడుతుందన్నారు. బి12 విటమిన్‌తో నాడీ వ్యవస్థ పనితీరు మెరుగుపడుతుందని వివరించారు. ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్‌ను సాధారణ బియ్యంలో 1:100 నిష్పత్తిలో కలపటం వలన పోషిక బియ్యంతయారవుతుందన్నారు. ఈ బియ్యం గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఫోర్టిఫైడ్ బియ్యం వండటానికి నీళ్లలో కలిపినప్పుడు అవి నీటిపై తేలటంతో ప్లాస్టిక్ అని అవగాహనలేని కొందర అపోహపడుతున్నారన్నారు. మరి కొంత మంది కావాలని ప్రభుత్వం ప్లాస్టిక్ బియ్యం సరఫరా చేస్తుందని సామాజిక మాధ్యమాల్లో ట్రోలింగ్ చేస్తున్నారన్నారు. ఇది మంచి పద్ధతి కాదన్నారు. ఫోర్టిఫైడ్ బియ్యంపై అనుమానం వస్తే మెడికల్‌షాపులోకి వెళ్లి అయోడిన్ తీసుకుని వచ్చి పోస్తే నీలంగా మారతాయన్నారు. అదే ప్లాస్టిక్ బియ్యం అయితే రంగుమారవన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మహోన్నత ఆశయంతో రాష్ట్ర ప్రజలకు ఆరోగ్యం చేకూర్చటానికి ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే పైలెట్ ప్రాజెక్ట్‌గా ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో పంపిణీచేస్తుండగా ఇకపై రాష్ట్ర వ్యాప్తంగా పిడిఎస్, ఎండిఎం, ఐసిడిఎస్ ద్వారా అందించనున్నట్లు చెప్పారు.

దేశంలో ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీ చేస్తున్న రాష్ట్రాల్లో మన రాష్ట్రం మొదటి స్థానంలో ఉందన్నారు. ఈ నెల నుంచి ఐసీడీఎస్ ద్వారా గర్భిణీలకు, బాలింతలకచు మూడు కేజీల పోషక బియ్యం ప్యాకెట్లును ఇంటికే రేషన్ పథకం కింద పంపిణీ చేస్తున్నామన్నారు. రాయలసీమ జిల్లాల్లో రేషన్ పంపిణీలో బియ్యంతో పాటు రాగులు, జొన్నలు అందిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే రాగులు జొన్నలు పంపిణీ చేస్తామన్నారు. వచ్చే తరుణంలో 50లక్షల ధాన్యం సేకరిస్తామన్నారు.

# రాజకీయాల్లో క్రియాశీలకమవుతున్న వంగవీటి రాధా

### విజయవాడలో ముఖ్య అనుచరులతో కీలక సమావేశం



**విజయవాడ,ఆగస్టు 10,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ మాజీ ఎంఎల్ఏ వంగవీటి రాధాకృష్ణ (రాధా) తన భవిష్యత్తు కార్యచరణపై కీలక నిర్ణయం తీసుకొనున్నారు. ప్రస్తుతం తెలుగుదేశంలో ఉన్న వంగవీటి రాధా ఆ పార్టీలో క్రియాశీలకంగా ఉండటం లేదు. ఈ క్రమంలో మరి కొద్ది నెలల్లో శాసనసభ ఎన్నికలు దగ్గర పడుతున్నాయి. దీంతో వంగవీటి రాధా రాజకీయాల్లో క్రియాశీలకమవుతున్నారు. దివంగత నేత వంగవీటి మోహనరంగా తనయునిగా రాధాకు ఒక సామాజిక వర్గంలో గుర్తింపు ఉంది. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాధా అసెంబ్లీకి పోటీ చేయాలనుకుంటున్నారు. ఈ క్రమంలో ఆయన తన ముఖ్య అనుచరులతో ఈ రోజు సమావేశమయ్యారు, సమావేశ అనంతరం ఆయన ఒక కీలక ప్రకటన చేసే అవకాశం ఉంది. రాధా టిడిపిలో కొనసాగాలంటే తనకు సెంట్రల్ నియోజకవర్గం అభ్యర్థిత్వం కేటాయించాలని కోరినట్లు సమాచారం. ఈ విషయంలో చంద్రబాబు స్పష్టత ఇవ్వడం లేదంటున్నారు. ఈ పరిస్థితు పార్టీ మారాలని రాధా నిర్ణయం తీసుకున్నారంటున్నారు. గతంలో వైకాంగ్రెస్‌లో ఉన్న రాధా అప్పట్లో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టిక్కెట్లును అడిగి భంగపడ్డారు. దాంతో పార్టీ నుంచి బయటకు వచ్చి టిడిపిలో చేరారు.

దేవినేని అవినాష్ వైకాంగ్రెస్‌లో ఉన్నందున ఆయన అటుగా అడుగు వేసే అవకాశం లేదు. పైగా అవినాష్ సెంట్రల్ నియోజకవర్గ ఇన్‌చార్జీగా ఉన్నరు. అయితే వైఎస్సార్సీ ఎంఎల్ఏలు కొడాలినాని, వల్లభనేని వంశీలతో సాన్నిహిత సంబంధాలున్నాయి. వారి ద్వారా రాధా తిరిగి వైఎస్సార్సీలో అడుగుపెట్టే అవకాశాలు లేక పోలేదు. ఇప్పటికి అందిన సమాచారం ప్రకారం ఆయన జనసేన వైపుకు మొగ్గుచూపేందుకు అవకాశం ఉంది.

# సామాన్యభక్తుడే నా మొదటి ప్రాధాన్యత

### అనేకసార్లు సామాన్యభక్తుడిలా మహాలఘులో దర్శనం చేసుకున్నా

### టిటిడి ధర్మకర్త మండలి నూతన అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి

**తిరుమల,ఆగస్టు 10ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చే సామాన్యభక్తుడికి మెరుగైన సేవలందించడమే నా మొదటిప్రాధాన్యత అని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి వెల్లడించారు. గత నాలుగేళ్లలో టిటిడి పాలకమండలిలో సభ్యుడిగా ఉన్నా నాలుగుసార్లు కూడా విఐపి బ్రేక్ దర్శనానికి వెళ్లలేదన్నారు. సామాన్యభక్తుడిలాగే స్వామివారిని మహాలఘులో అనేకసార్లు దర్శించుకున్నానని ఉద్ఘాటించారు. టిటిడి ఛైర్మన్‌గా పెద్దలకు విజ్ఞప్తి చేస్తున్నానని, ఎక్కువ సమయం స్వామివారిని దర్శించుకోవాలన్న కోరిక సమంజసం కాదన్నారు. భక్తుల వద్దకే ఆధ్యాత్మిక కార్యక్రమాలను తీసుకువెళతామన్నారు. చిన్నసమస్య కూడా లేకుండా రోజుకు 85వేలమందికి భక్తులకు దర్శనం చేయిస్తున్న ఆలయం తిరుమల ఒక్కటేనన్నారు. తానే దర్శనాలు చేసుకోవడానికి, చేయించడానికి అధ్యక్షుడుని కాదన్నారు. సామాన్యభక్తులకు మేలుచేసేలా మా ధర్మకర్తలమండలి నిర్ణయాలు తీసుకుంటుందన్నారు.

టిటిడి ధర్మకర్త మండలి అధ్యక్షుడిగా భూమన కరుణాకర్ రెడ్డి చేత గురువారం ఉదయం శ్రీవారి ఆలయంలో గరుడాళ్వార్ సన్నిధిలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు. అంతకుముందు వైకుంఠం క్యూకాంప్లెక్స్-1 ద్వారా వచ్చిన ఆయనకు మహాద్వారం వద్ద ఇఒ ధర్మారెడ్డి, తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, అర్చకులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం కుటుంబసభ్యులతో కలిసి ఆనందనిలయుడిని, వకుళమాత, విమాన వేంకటేశ్వరస్వామిని, సబేర, భాష్యకార్ల సన్నిధి, యోగ నరసింహస్వామిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు శ్రీవారి తీర్థప్రసాదాలు, చిత్రపటం అందించారు. అంతకుముందు ఆయన తిరుపతిలో తాళ్లపాక గంగమ్మను దర్శించుకున్నారు. అలిపిరిలోని సప్తగోప్రదక్షిణ మందిరాన్ని దర్శించి గోపూజలో పాల్గొని పాదాల మండపంలోని వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగరపాలకసంస్థ మేయర్ డాక్టర్ శిరీష, రాష్ట్రమంత్రులు రోజా, అంబటి రాంబాబు, ఎమ్మెల్యేలు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, జంగాలపల్లి శ్రీనివాసులు, జిల్లాపరిషత్ ఛైర్మన్ శ్రీనివాసులు, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మాం, తిరుపతి కమిషనర్ హరిత, సిఇ నాగేశ్వరరావు, పిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి, వైసిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా కార్తీకేయని రథోత్సవం పులకించిన భక్త జనం

**శ్రీకాళహస్తి, ఆగస్టు 10 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా వెలసిన కుమారస్వామితిప్ప, ఆలయంలోని చెంగల్వరాయ స్వామి ఆలయంలో జరుగుతున్న మహోత్సవాలు, బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం 'రథోత్సవం'ను అంగరంగవైభవంగా నిర్వహించారు. ఆలయంలోని అలంకార మండపంలో అలంకార గురుకుల్ రాజేష్, సూరిలు చక్కగా ముస్తాబు చేసారు. బోయిలు మోసుకుంటూ శివయ్య గోపురం, రాజగోపురం మార్గాల ద్వారా వాహనాల మండపం వద్దకు చేర్చారు. అక్కడ రథంలో ప్రతిష్టించారు. ముందుగా ఆలంకార మండపంలో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హారతులిచ్చి గ్రామోత్సవానికి శ్రీకారం చుట్టారు. ఉత్సవాల నిర్వహణలో సమయపాలనకు సంబంధించి ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు సూచ నలతో సిబ్బంది నిర్వహిస్తున్నారు. ఉత్సవాల ఇన్‌చార్జిగా ఆలయ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్ నాగభూషణంలకి బాధ్యతలు అప్పగించారు. వారు ఉత్సవాల్ని సమయం ప్రకారం తీసుకురావటంలో కృషి చేశారు. అలంకార గురుకుల్స్‌తో సమ న్వయంతో ప్రణాళిక రూపకల్పన చేసుకు న్నారు. బోయిలతో పనులు చేయించటంలో ఆయన సఫలీకృతులయ్యారు. రథోత్సవం సంద ర్భంగా రథాన్ని చక్కగా పూలతో అలంకరించారు. ఉత్సవంతో పాటు ఆర్చకులు షణ్ముగం పాల్గొన్నారు.

# ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు విజయవంతం

### ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 10 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న ఉత్సవాలు ప్రజల మనోభావాలకు అనుగుణంగా నిర్వహిస్తూ విజయవంతం చేస్తున్నామని ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. గురువారం సమావేశంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వారం రోజులుగా నిర్వహిస్తున్న ఆడికృత్తిక మహోత్సవాల ప్రదాన ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగాయన్నారు. ఉత్సవాలను విజయవంతం చేయటానికి ఆలయ ద్వితీయ శ్రేణి నాయకులు, సిబ్బంది సహకారం అద్వితీయమన్నారు. అంతేకాక మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు, డివైయస్‌పి బీమారావు, శానిటరి శాఖకు చెందిన శ్రీనివాసులు, సిఐలు విక్రమ్, అజయ్ కుమార్‌లు వారి సిబ్బంది ఎంతోచక్కగా సహకరించారన్నారు. వారి సహకారం తోనే ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించగల్గుతున్నామని వివరించారు.

ఆడికృత్తిక సందర్భంగా బుధవారం వేకువ జాము నుంచి గురువారం ఉదయం వరకు సుమారు 60వేల మంది భక్తులు దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించుకున్నారన్నారు. ఈ ఏడాది కొత్తగా క్యూలైన్లు ఏర్పాటు చేసామని విఐపిల కోసం ఏర్పాటు చేసిన క్యూలైన్లలో కొందరు నియమనిబంధనలు పాటించనందువల్ల కొంత ఇబ్బంది కల్గిందన్నారు. అయితే వచ్చిన భక్తులు స్వామి వారిని సుదర్శనం చేసుకున్నారన్నారు.

**రూ.3కోట్లతో అభివృద్ధి**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న కుమారస్వామి కొండపై రాబోవు రోజుల్లో భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సూచనలతో రూ.3కోట్లతో అభివృద్ధి పరచుటకు చర్యలు తీసుకున్నామన్నారు. ఈ నేపధ్యంలో కొండపై భాగాన వెలసిన స్వామి సన్నిధి చుట్టూ 30 అడుగుల పాటు ప్లాట్‌ఫారాన్ని పెంచనున్నట్లు ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. గత ఏడాది దుర్గాంబకొండపై ఆధునీకరించామన్నారు. ఊరందూరు గ్రామంలోని నీలకంఠేశ్వరాలయాన్ని 30 సంవత్సరాలుగా నియోజకవర్గాన్ని పరిపాలించిన తెలుగుదేశం నాయకులు పట్టించుకోక పోగా తాము రూ.40లక్షలతో జీర్ణోద్ధారణ గావించామన్నారు. తాము ధర్మకర్తల మండలి ఛైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత పురాతన ఆలయాలకు పూర్వ వైభవం తీసుకురావటానికి కృషి చేసామన్నారు. ఉత్సవాలను విజయవంతం చేయటానికి వివిధ శాఖల సమన్వయంతో విజయవంతం చేస్తున్నామని అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు.

# రాజకీయంగా నా మద్దతు పవన్‌కే: రేణుదేశాయ్

### పవన్ డబ్బులకు అమ్ముడు పోయే వ్యక్తికాదు



**విజయవాడ,ఆగస్టు 10,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాజీ భార్య రేణుదేశాయ్ సంచలన వ్యాఖ్యలు చేసారు. తమ కుటుంబ విషయాలను రాజకీయాల్లో తీసుకుని రావొద్దని ఆమె విడుదల చేసిన ఓ వీడియోలోను, ప్రకటనలోను విజ్ఞప్తి చేసారు. ప్రతి కుటుంబంలోను సమస్యలుంటాయన్నారు. అవి అంతరంగిక అంశాలన్నారు. పవన్‌కల్యాణ్ డబ్బులు కోసమో, ప్యాకేజీల కోసమో రాజకీయాల్లోకి రాలేదన్నారు. ఆయన డబ్బులకు అమ్ముడు పోయేవారు కారన్నారు. ఒకరికి సహాయం చేసారేగాని, ద్రోహం చేయలేదన్నారు. ఆయనకు సమాజం పట్ల అవగాహన ఉందన్నారు. ప్రజలకు సేవ చేయాలని. వ్యవస్థలో మార్పుతేవాలనే తపన ఉందన్నారు. డబ్బు పట్ల ఆయనకు వ్యామోహం లేదన్నారు. చిత్తశుద్ధితో అంకిత భావంతో ప్రజల మధ్యకు వచ్చారన్నారు. కుటుంబ జీవనంలో కొన్ని పొరపాట్లు ఉండవచ్చునన్నారు. తన విషయంలో తప్పే చేసి వుండవచ్చునన్నారు. ఇవి తమ సొంత విషయాలన్నారు. ఆయనకు మూడు పెళ్లిళ్లు అయ్యాయనో, మరొకటనో రాజకీయాల్లో కీలకాంశం చేయడం సరికాదన్నారు. తమ పిల్లలను రాజకీయాల్లో లాగవద్దన్నారు. బ్రో సినిమా వివాదం సందర్భంలో తాను విదేశాల్లో ఉన్నానన్నారు. శ్యాంబాబు పాత్రను ఎందుకు వివాదం చేసుకుంటున్నారో వారికే తెలియాలన్నారు. సినిమాల్లో వ్యంగ్యాస్త్రాలు, పాత్రలుండటం సహజమన్నారు. పవన్ వ్యక్తిత్వం తెలియకుండా ఆయనపై విమర్శలు చేయడం, మాట్లాడితే కుటుంబ వ్యవహారాలను రొడ్డుపైకి తేవడం సరికాదన్నారు. ఉన్నత ఆశయాలతో రాజకీయాల్లో మార్పుకు పవన్ ప్రయత్నం చేస్తున్నారు.

రాజకీయంగా ఆయనకు తాను అండగా ఉంటానని రేణుదేశాయ్ స్పష్టం చేసారు. రాజకీయాలంటే హుందాతనంతో ఉండాలి తప్పించి, ఇటువంటి చిల్లరితనంతో ఉండకూడదన్నారు. పవన్ తన కుటుంబ జీవితంలో చేసిన తప్పులను ప్రస్తావించి రాజకీయాలు చేయడం అంత మంచిది కాదన్నారు. ఇది బహిరంగ రహస్యం అన్నారు. ప్రజలందరికి తెలిసిందన్నారు. ఈ విషయాన్ని రాద్ధాంతం చేయడం సరికాదన్నారు.

# శిద్దాపై శుభాకాంక్షల జల్లు



పుట్టినరోజు సందర్భంగా బియ్యం పంపిణీచేస్తు శిద్దా రాఘవరావు దంపతులు

### అట్టహాసంగా మాజీమంత్రి పుట్టినరోజు వేడుకలు

### ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు

**ఒంగోలు, ప్రభాతవార్త:** ప్రజల ఆశీస్సులు.. అనుచరుల ఆప్యా యత.. అభిమానుల ఆనందోత్సవాలు.. ఎటుచూసిన అభిమానంతో ప్రజా నీరాజనం..తమ అభిమాన నేత నిండునూరేళ్ళ అష్టైశ్యర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలనే ఆకాంక్ష.. ఎటుచూసిన సంబరాలు, శుభాకాంక్షల నీరాజనాలతో.. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు జన్మదిన వేడుకలు ఉమ్మడి ప్రకాశంజిల్లాలో అట్టహాసంగా జరిగాయి. ఉదయం నుండి శిద్దా రాఘవరావు ఇంటి వద్ద జన సందోహంగా ఆ పరిసరాలు మారిపోయాయి. జిల్లాలోని ప్రముఖులు అక్కడికి చేరుకుని శిద్దా రాఘవరావుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శిద్దా రాఘవరావు చీమకుర్తి శ్రీ హరిహరక్షేత్రంలో అభిమానులు ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ వేడుకలలో పాల్గొని కేక్ కట్‌చేశారు. అనంతరం జ్యోతి గ్రానైట్ ఆధ్వర్యంలో ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌కు వీల్ ఛైర్స్ బహుకరణ కార్యక్రమంలోపాల్గొని మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దివ్యాంగులకు వీల్‌ఛైర్స్‌ను అందజేశారు. పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన పలు కార్యక్రమంలో శిద్దా రాఘవరావు పాల్గొని ప్రజలకు అభివాదం చేశారు.

మాజీమంత్రి శిద్దా రాఘవరావు జన్మదిన వేడుకలు ఉమ్మతి ప్రకాశం జిల్లాలోని 56 మండలాల్లోని ఆర్యవైశ్యులు ముఖ్యులు, వాసవి సత్రాల నిర్వహకుల ఆధ్వర్యంలోఅట్టహాసంగా నిర్వహించారు. ఒంగోలు ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలోని ఆర్యవైశ్య భవన్‌లో జిల్లా ఆర్యవైశ్య మిత్రలు ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ ఆద్యాంతం అత్యంత ఘనంగా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య అధ్యక్షులు రావూరి జనార్ధన్, ప్రధానకార్యదర్శి జలదంకి కృష్ణారావు, ట్రెజరర్ కొత్తూరి రంగనాయకులు, కుప్పంప్రసాద్, దేవకివెంకటేశ్వర్లు, ఇమిడిశెట్టి సుబ్బారావు, పల్లపోతువెంకటేశ్వర్లు, కనమర్లపూడి హరి పాల్గొన్నారు.

మాజీమంత్రి శిద్దా రాఘవరావు ఆధ్వర్యంలో చీమకుర్తిలో సేవా, సామాజిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. లార్డ్ కృష్ణా బ్యాట్మింటన్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ వేడుకలలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు పాల్గొన్నారు. అక్కడ కేక్ కట్‌చేయడంతో పాటు శిద్దా రాఘవరావును ఘనంగా అభిమానులు, నిర్వహకులు సన్మానించారు. ఈ వేడుకల్లో వైకాపా జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం, రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ పానుగంటి చైతన్య, అద్దంకి పరిశీలకులు మారం వెంకారెడ్డి, చీరాల ఇంచార్జి కరణం వెంకటేష్, చలువాది బదిరి నారాయణ, డాక్టర్ జవహర్, పెద్దిరెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డి, జ్యోతి ఎక్స్‌పోర్ట్స్ సిఈవో శివరాం, గోల్డెన్‌గ్రానైట్ మేనేజరగిరి, తదితరులు పాల్గొన్నారు.



పుట్టినరోజు సందర్భంగా స్కూలు పిల్లలకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న శిద్దా రాఘవరావు

# బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ అవగాహన సదస్సు



వేదికపై మాట్లాడుతున్న విజయవాడ శాఖ సీనియర్ డైరెక్టర్ ఎంఎజె వినోద్

**విజయవాడ, ఆగస్టు 10, ప్రభాతవార్త :** వస్తు ప్రమాణాల ప్రాముఖ్యతను వివరించే అవగాహన సదస్సు ఆంధ్రప్రదేశ్ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ విజయవాడ శాఖ ఆధ్వర్యంలో రెండు రోజులు నిర్వహిస్తున్నట్లు జాయింట్ డైరెక్టర్ టి.సుజాత మీడియా సమావేశంలో తెలిపారు. మొగల్రాజపురంలోని ప్రముఖ హోటల్లో ఆగష్టు 10, 11 తేదీల్లో నిర్వహిస్తున్న కార్యక్రమానికి విజయవాడ శాఖ సీనియర్ డైరెక్టర్ ఎంఎజె వినోద్ మరియు జాయింట్ డైరెక్టర్ వి సాయికుమార్ హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎజె వినోద్ మాట్లాడుతూ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) యొక్క ముఖ్య ఉద్దేశం ప్రోడక్ట్ స్టాండర్డ్స్ గురించి అవగాహన మరియు మనకున్న సైన్స్ అండ్ టెక్నాలజీకి అనుగుణంగా స్టాండర్డ్‌గా ఎలా తయారు చేయాలో అనే అంశంపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. దేశ భవిష్యత్తు గొప్పతనం స్టాండర్డ్స్‌గా ఉండే ప్రోడక్ట్స్ పైనే కొంతమేర ఆధారపడి ఉంటుందన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి సుమారు 80మంది ప్రభుత్వ ఉపాధ్యాయుల, కాలేజీ అధ్యాపకులతో పాటు కార్యక్రమానికి స్టూడెంట్స్ క్లబ్స్ కూడా హాజరయ్యారన్నారు. బంగారం స్టాండర్డ్స్ తెలుసుకోవాలంటే హాల్‌మార్క్ ఎలా ఉంటుందో, ఏదైనా ప్రోడక్ట్ గొప్పతనం, స్టాండర్డ్‌పైనే ఆధారపడితేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని, నాణ్యత తెలుసుకోవాలంటే ఎలా అనేది ఈ కార్యక్రమం ద్వారా వివరిస్తున్నామని, అందుకనుగుణంగా సైన్స్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న టీచర్లను, 15 నుండి 50 మంది స్టూడెంట్స్‌ను మెంటర్లగా తీసుకోవడం జరిగిందని, వీరి ద్వారా సమాజానికి స్టాండర్డ్స్ వివరణను సమాజానికి చేరుస్తున్నామన్నారు.

11-8Pg4 :Layout 1 1/1/02 7:32 AM Page 1



వార్త

భయం, స్వలాభం అనేవి రెండూ మనుషులను నడిపిస్తాయి.

-నెపోలియన్

# చేజారుతున్న ధరల నియంత్రణ!


సన్నాయినొక్కులే కానీ సంగీతం లేనట్టుగా ఉంది ధరల విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. అదుపుఆజ్ఞ లేకుండా పెరిగిపోతున్న ధరలను నియంత్రిస్తాం, నల్ల బజారు వ్యాపారులపై ఉక్కుపాదం మోపుతామని పాలకులు పదేపదేమాటలు చెప్తున్నారే కానీ ఆచరణలోమాత్రం చేయలేకపోతున్నారు. అధికారంలోకి ఎవరు వచ్చినా ఇదే పరిస్థితి. స్వరం మారుతున్నదే తప్ప పాటమాత్రం పాతదన్నట్లుగా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరల విషయంలో ఆవేదన, ఆందోళన వ్యక్తంచేసి, రోడ్ల పైకి వచ్చి ఉద్యమాలు చేపట్టిన పెద్దలే అధికారంలోకి రాగానే మారిపోతున్నారేమోననిపిస్తున్నది. ఇటీవల అదుపు లేకుండా పెరిగిపోతున్న నిత్యావసర ధరలతో సామాన్యులు విలవిల్లాడిపోతున్నారు. ప్రజా అవసరాలను ముందుగానే పసిగట్టి కృత్రిమ కొరత సృష్టించి ఇష్టానుసారంగా ధరలు పెంచుకుంటున్నారు. ఒక రోజు ఉన్నధర మరుసటి రోజు ఉండడం లేదు. ఒక పట్టణంలో ఉన్నధర మరొక నగరంలో ఉండడం లేదు. ధరలు ఇలా కొండెక్కడానికి కారకులు ఎవరు?కారణాలు ఏమిటో? ఎవరికి చెప్పుకోవాలో? చర్యలు ఎవరు తీసుకుంటారో దిక్కుతోచక సన్నజనంతోపాటు మధ్యతరగతి కుటుంబాలు కూడా కొట్టుమిట్టాడుతున్నాయి. పోని ఉత్పత్తి చేస్తున్న రైతులకు గిట్టుబాటు ధర వస్తున్నదంటే అదీ లేదు. అక్కడ పెట్టుబడులు పెరుగుతున్నాయి. పండించిన పంటలకు ధరలు తగ్గిపోతున్నాయి. గిట్టుబాటు ధరలురాక అన్నదాతలు అల్లాడిపోతున్నారు. రైతుల వద్ద పంటలు ఉన్నప్పుడు వాటి ధరలు పాతాళాన్ని తాకుతున్నాయి. వారి వద్ద నుంచి ప్రైవేట్ వ్యక్తుల గోదాముల్లోకి చేరుకోగానే అందుకోలేనంతగా ఆకాశానికి పెరిగిపోతున్నాయి. ఇదేదో ఇప్పుడు వచ్చిందని చెప్పడం లేదు. ఎప్పటి నుంచో జరుగుతున్నది. రాను రాను పెరిగిపోతున్నది. ఈ విషయాలన్నీ పాలకులకు తెలియనివి కావు. కొందరు దళారులు కమిషన్ల రూపంలో కోట్లాది రూపాయలు భోంచేస్తున్నారు. చట్టప్రకారం లైసెన్సులు పొందినా నిబంధనలను అతిక్రమించి అటు రైతులను ఇటు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. ఇలా దోపిడీకి గురికాకుండా నివారించి రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించి అటు వినియోగదారులకు సరైన ధరలకు నిత్యావసర వస్తువులను అందించడంలో కీలక పాత్ర వహించాల్సిన మార్కెట్ కమిటీలు ఇటు రైతులకు అటు వినియోగదారులకు భక్షక కంపెనీలుగా రూపాంతరం చెందాయనే ఆరోపణలను తోసిపుచ్చలేం. దళారులను అదుపు చేయలేకపోగా కొన్ని ప్రాంతాల్లో వారితోనే కుమ్మక్కైపోతున్నారు.ఇందుకు ప్రధాన కారణం ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ వేదికలెక్కి అరిచే పెద్దలే మార్కెట్ కమిటీల విషయంలో ఇదే ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేశారు. నామినేషన్‌పద్ధతి ఎప్పుడు ఎవరు ప్రవేశపెట్టారో కానీ ఈ మార్కెట్ కమిటీలు రైతుల పాలిట శాపాలుగా పరిణమించాయి. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక కావాల్సిన రైతు ప్రతినిధికి బదులు నేతల బంధుమిత్రులకు, తమ అనుచరులను ఈ కమిటీల్లో నియమించుకుంటున్నారు. మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా రూపాంతరం చెందాయి. ఇందులో ప్రజలచే తిరస్కరించబడినవారు, ఎన్నికల్లో పోటీ చేసేసత్తా లేనివారు, ప్రజాసేవ అంటే ఏమిటో తెలియని వారిని సైతం ఈ కమిటీల్లో చొప్పిస్తున్నారు. పాలకుల దయాదాక్షిణ్యాల మీద ఎంపికైన పాలకమండళ్ల ఉనికి నామమాత్రమే కాదు కొన్ని ప్రాంతాల్లో దళారులతో కుమ్మక్కైపోతున్నారు. రైతుల నుంచి వచ్చే సరుకుల ధరలను నియంత్రిస్తున్నారు. అవసరం అనుకుంటే పోటీగా ఇతర ప్రాంతాల నుంచి సరుకులను తెప్పించి స్థానిక రైతులను దెబ్బతీస్తున్నారు. టమోటనే తీసుకుందాం. గతంలో ఎన్నడూలేని విధంగా కిలో రెండువందల రూపాయలకుపైగా ధర పెరిగింది. రెండు,మూడు నెలల క్రితం వరకు యాభై నుంచి డెబ్భై రూపాయల వరకు ఉండేది. రైతులకు ఆశాజనకంగా ఉండడంతో టమోట సాగువైపు మొగ్గుచూపారు. కానీ వారి పంటలు వచ్చేసరికి పొరుగు రాష్ట్రాల నుంచి లారీల కొద్దీ టమోటాలు తెప్పించి పదిరూపాయలకు కిలో అమ్మడం ప్రారంభించారు. ఇది కేవలం రైతులను దెబ్బతీసే కుట్రలో భాగమనే ఆరోపణలు కూడావచ్చాయి.ఒక దశలో కిలో రూపాయివరకు వచ్చేసింది. పంట పెట్టుబడి సంగతి దేవుడెరుగు. కనీసం కోసిన కూళ్లు, రవాణా ఖర్చులు కూడా ఎల్లక రైతులు ట్రాక్టర్ల కొద్దీ టమోటాలను రోడ్లపై పోశారు. ఆ నష్టాలను భరించలేక రైతులు టమోట సాగును తగ్గించుకున్నారు. మళ్లీ ఇప్పుడు ఒక్కసారిగా రెండు వందలకుపైగా చేరుకున్నది. టమోటసాగు మళ్లీ ఊపందుకుంది. మరో నెలరోజుల్లో రైతుల టమోట పంట మార్కెట్లోకి వచ్చే అవకాశం ఉంది.ఆ పంట వచ్చేసరికి ఏ ఇరవై,ముప్పై రూపాయలకు చేరుకుంటుందోననే అంచనాలు వెలువడుతున్నాయి. ఈ భాగోతమంతా బహిరంగంగా జరుగుతున్నా అటు రైతులు, ఇటు ప్రజలు అల్లాడుతున్నా అధికార యంత్రాంగం సమీక్షలు, సమావేశాలతో కాలం గడుపుతున్నారే తప్పఏమీ చేయలేకపోతున్నారు. ఒక్క విషయం మాత్రం వాస్తవం. అదుపు లేకుండా పెరిగిపోతున్న ఈ ధరలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. బడుగు, పేదవర్గాలే కాదు మధ్యతరగతి ప్రజలు అల్లాడిపోతున్నారు. పరిమితిలేని ఆదాయం గల వారి గురించిచింతలేదుకానీ రెక్కాడితే కానీ డొక్కాడని ప్రజలు, నెలసరి జీతగాళ్లు, పరిమితి ఆదాయం గలవారి పరిస్థితి అయోమయంగా తయారైంది. రానురాను ఈ వర్గాల్లో అసంతృప్తి పెరిగిపోతున్నది. ఈ ధరల పెరుగుదల సమస్యను ఇలాగే నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో పాలకులు భారీ మూల్యం చెల్లించక తప్పదు.

ఆశ ఉత్తర ధృవం, విధి దక్షిణ ధృవం ఈ రెండింటి మధ్య ఎగిరిపడే ప్రహసనమే మానవుడు.



బాలగంగాధర్ తిలక్

ప్రపంచంలో అనేక అద్భుతాలున్నాయి. కాని మనిషి కన్నా అద్భుతమైనది ఏమీలేదు.



సోఫోక్లీస్

## ప్రజావాక్కు



### రైతు మెచ్చే పాలన కావాలి

రైతుగా జన్మించినందుకు గర్వపడుతున్నాను అని ప్రజలు అనుకునే స్థాయిలో ఆయాప్రభుత్వాలు ఒక మంచి సుపరిపాలనను అన్నదాతలకు అందించాలి. ఈ దేశానికి, ఈ ప్రపంచానికి తన కష్టార్జితంతో ఎలాంటి మోసాలకు పాల్పడకుండా, నీతి నిజాయితీలతో పట్టెడు అన్నం పెట్టే రైతన్న మన దృష్టిలో నిజమైన పోరాటయోధుడు,ఆత్మాభిమానం గలవాడు. ఎన్ని కష్టనష్టాలూ,ఆటుపోట్లు ఎదురైనా దీటుగా ఎదుర్కొంటాడు.కానీ దేహీ అంటూ ఇతరుల ముందుచేయిచాచాడు. తలవంచడు. చివరకు ఎటుపాలుపోనిపరిస్థితుల్లో భూమితల్లి తనకు భారమైనప్పుడు ప్రాణత్యాగానికైనా సిద్ధమే గాని అవమాన భారాన్ని మాత్రం ఎలాంటి పరిస్థితుల్లో సహించడు. ఒక విధంగా చెప్పాలంటే రైతు అనేవారు ఈ దేశానికి వెన్నెముక లాంటి వారు. రైతు లేనిదే ఏ రాజ్యం, దేశం మనుగడ సాగించలేదు. రైతు మంచి పాడిపంటలతో పది కాలాలపాటు సుభిక్షంగా ఉంటేనే ఏ దేశమైన, రాష్ట్రమైన, సుఖ, సంతోషాలతో వర్ధిల్లుతుంది.

-బి.మధుపాళి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### వికలాంగులకు రిజర్వేషన్లు కల్పించాలి

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు, గృహలక్ష్మి, సంక్షేమ పథకాలలో దళిత వికలాంగులకు రిజర్వేషన్ ప్రకారంగా ప్రతి వంద నియామకాలలో ఐదు శాతం వికలాంగులు, వారి కుటుంబాలు లబ్ధి పొందే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేసే విధంగా ఆదేశాలు జారీ చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

### బెట్టింగ్ మత్తులో యువత

క్రికెట్ క్రీడలో అసామాన్యమయిన క్రీడాకారులను గుర్తించి దేశానికి అందించడమే కాకుండా వారిలోని నైపుణ్యానికి పదును పెట్టి వారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచిందని చెప్పడంలో అతిశయోక్తిలేదు. అయితే ఇది నాణానికి ఒకవైపు మాత్రమే. ఫ్రాంచైజ్‌ల తరపున ఆడుతున్న కొంతమంది ఆటగాళ్లు కొన్ని సందర్భాల్లో గెలుపుకోసం ఆరాటంలోఒకరిపై ఒకరు రాగద్వేషాలను ప్రదర్శిస్తూ తమ మధ్య దూరాన్ని పెంచుకుంటున్నారు. దేశం కోసం కలిసికట్టుగా ఆడే అంతర్జాతీయ మ్యాచ్‌లలో ఈ పరిస్థితి కొనసాగితే చాలా ప్రమాదం. అంతేకాకుండా మితిమీరిన క్రికెట్ ఆడడం వలన క్రీడాకారులు ఫిట్నెస్ కోల్పోయే ప్రమాదం లేకపోలేదు. ఈ అంశాలను ప్రభుత్వం పరిశీలించవలసిన అవసరం ఉన్నది.

-రత్నాల ప్రకాశరావు, విశాఖపట్నం

### ఫీజుల దందా

కార్పొరేట్ స్కూళ్లలో ఫీజుల దందా శృతిమించి రాగాన పడుతోంది. సాధారణ ఫీజులతోపాటు విహార యాత్రలు, ప్రాజెక్ట్ వర్కులు, కంప్యూటర్ కోర్సుల పేరిట ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. అయితే ఫీజులు ఒకపక్క పెరుగుతుంటే మరొకపక్క విద్యార్థులపై అనవసరపు ఒత్తిడిని ఈ విద్యా సంస్థలు మోపుతున్నాయి.ఫీజుబారెడు, చదువుమూరెడు, హోంవర్కు బండెడు అన్న చందాన నేటి చదువులు సాగుతున్నాయి. ఎంత ఎక్కువ ఫీజు వసూలు చేస్తే, ఎంత ఎక్కువ హోంవర్క్ ఇస్తే అంత ఆ స్కూల్ అత్యుత్తమైనదన్న సిద్ధాంతం నేడు కొనసాగుతోంది. ఫలితంగా ఆభారం విద్యార్థులపై పడుతోంది. విద్యావిధానం మార్పు పేరుతో హద్దుమీరిన హోంవర్క్ నేడు విద్యార్థుల పాలిట శాపంగా మారింది. ఈ హోంవర్క్ కారణంగా విద్యార్థులు మానసిక ఆందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వకేంద్రీయ విద్యాలయాల్లో బయట పాఠశాలలకన్నా విద్యార్థులకు బోధన భిన్నంగా సాగుతూ కేవలం రెండు రోజులు మాత్రమే విద్యార్థులకు హోంవర్కు ఉంటుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఎస్సీ,ఎస్టీ చట్టాలు

భారత రాజ్యాంగంలోని ఎస్సీ,ఎస్టీ చట్టాలపై పోలీసుశాఖ ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గంలో మండలకేంద్రాలలో ఎస్సీ,ఎస్టీ ఉన్నత విద్యావంతుల,రచయితల,సామాజిక కార్యకర్తల, దళిత సంఘాల ఆధ్వర్యంలోఎస్సీ,ఎస్టీ చట్టాలపై అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలి. ఎస్సీ,ఎస్టీ అభివృద్ధి కమిటీలను, అట్రాసిటీ నూతన కమిటీలను ఏర్పాటుచేయాలి. వివిధ యూనివర్సిటీలలో డాక్టరేట్ పట్టాపొందిన ఎస్సీఎస్టీ విద్యావంతులను సన్మానించాలి. ఇది ప్రతి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించాలి.

-రాపాక రవీందర్, జనగాం

### హోటళ్లలో నాణ్యతాలోపం

రాష్ట్రంలో చాలా హోటళ్లలో నాణ్యత ఉండటం లేదు. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఆహార పదార్థాల నాణ్యత ఉండేలా చూడాల్సిన అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారు. పట్టించుకునే నాథుడే లేడనే ధీమాతో హోటల్ యాజమాన్యం యథావిధిగా నాణ్యత పాటించడం లేదు.ప్రభుత్వ నియమం ప్రకారం హోటల్‌యజమానులు వారుఅందించే ఉత్పత్తులుసేవ, మెనూ, ధర ట్యాగ్‌ను పోస్ట్ చేయాలి. అయినప్పటికీ ఇది సక్రమంగా అమలు చేయబడటం లేదు.చాలా మంది ప్రయాణికులు గత్యంతరం లేక హోటళ్లకు వెళుతున్నారు.

-పి.శివసాయి, నల్గొండజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సాంకేతిక నైపుణ్యాలే యువత భవితకు అస్త్రాలు!

**మహిళా విద్యావంతుల్లో ఆధునిక టెక్నాలజీకి సంబంధించిన నైపుణ్యాలు, పటిష్టమైన శిక్షణలు, ఔత్సాహిక వ్యాపారవేత్తలకు మార్కెట్ అనుసంధానం చేయడం, స్టార్టప్‌లకు బాసటగా నిలవడం జరగాలి. కార్పొరేట్, పారిశ్రామిక రంగాలు ఆశిస్తున్న ఆధునిక నైపుణ్యాలకు విశ్వవిద్యాలయాలు బోధిస్తున్న నైపుణ్యాలకు చాలా వ్యత్యాసాలు ఉన్నాయని, వీటి మధ్య గ్యాప్‌ను తగ్గిస్తేనే అధిక శాతం భారతీయ నైపుణ్య యువతకు అర్హతకు తగిన ఉద్యోగాలు దొరుకుతాయని విశ్లేషణలు వివరిస్తున్నాయి. ఈ విషయంలో మన ఉన్నత విద్యాసంస్థలు శ్రద్ధ వహించి అత్యాధునిక అవసర నైపుణ్యాలను బోధిస్తూ యువ భారతాన్ని ప్రపంచ వేదికపై నిలపాలని కోరుతున్నారు.**

డా.బుర్ర మధుసూదన్ రెడ్డి

ఇటీవల మెర్సర్స్ అండ్ మెటిల్ సంస్థ విడుదల చేసిన భారతీయ గ్రాడ్యుయేట్స్ నైపుణ్య సూచిక (ఇండియాస్ గ్రాడ్యుయేట్స్ స్కిల్ ఇండెక్స్) 2033 నివేదికతోపాటు వీబాక్స్ విడుదల చేసిన 'ఇండియా స్కిల్ రిపోర్ట్ -2023 నివేదిక కూడా పలు ఆశాజనక యువనైపుణ్య సామర్థ్య అంశాలకు సంబంధించిన ఆసక్తికర అధ్యయన ఫలితాలను వెల్లడించాయి. భారతీయ గ్రాడ్యుయేట్ యువతలో 45 శాతం మందికి ఆధునిక ఉద్యోగ సాధన నైపుణ్యాలు ఉన్నాయని తాజా నివేదిక స్పష్టం చేస్తున్నది. మెర్సర్స్ సంస్థ నిర్వహించిన అధ్యయనంలో 2,500 క్యాంపస్‌లు, 4,40,000 గ్రాడ్యుయేట్ యువత అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నారు. నాన్-టెక్నికల్ రంగాల్లో 53 శాతం ,టెక్నికల్ రంగాల్లో 44 శాతం మంది యువతకు ఉద్యోగ సాధన నైపుణ్యాలు ఉన్నట్లు తేలింది. భారతీయ గ్రాడ్యుయేట్స్‌లో 48 శాతం యువత ఏఐ (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్) ఎంఎల్ (మెషిన్ లెర్నింగ్) రంగాల్లో ఉద్యోగాలు పొందగల నైపుణ్యాలను సొంతం చేసుకున్నట్లు నివేదిక స్పష్టం చేస్తున్నది. బ్యాకెండ్ డెవలప్‌మెంట్, డాటా సైన్స్, డాటా అనాలిసిస్, క్యూఏ ఆటోమేషన్ రంగాల్లో కూడా 39శాతం యువత నైపుణ్య అర్హతలు కలిగి ఉన్నట్లు తేలింది. అప్లైడ్ మ్యాథమెటిక్స్ రంగ యువతలో అత్యధికంగా 72 శాతం యువత ఆధునిక నైపుణ్యాలను కలిగి ఉద్యోగాలు పొందగలుగుతున్నట్లు స్పష్టం అవుతున్నది. డాటా సైన్స్, మైఎస్‌క్యూఎల్ యువతకు 57 శాతం, ఒరకిల్ ఎస్‌క్యూఎల్ రంగాల యువతకు 54 శాతం, ఎంఎస్ ఆఫీస్‌లో 61 శాతం, అకౌంటింగ్‌లో 60 శాతం, న్యూమారికల్ ఎబిలిటీలో 57 శాతం యువత ఉద్యోగాలు పొందగలుగుతున్నారని వివరించబడిఇంది. యూత్ డెవలపర్స్‌కు 36 శాతం, సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ రంగంలో 42 శాతం, ఫ్రంట్ ఎండ్ డెవలపర్స్‌కు 40 శాతం, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యువతకు కనిష్టంగా 23 శాతం మంది ఉద్యోగాలు పొందగలుగుతున్నారు. నాన్ టెక్నికల్ రంగాల్లో ఫైనాన్సియల్ అనలిస్టులకు 45 శాతం,హుమర్ రిసోర్స్ అసోసియేట్స్‌కు 44 శాతం, బిజినెస్ అనలిస్టులకు 45 శాతం ఉద్యోగాలు పొందగలిగిన నైపుణ్యాలు ఉన్నాయని పేర్కొనబడింది. ఉద్యోగ క్షేత్రాలకు అవసరమైన సమస్యల పరిష్కార నైపుణ్యాలు, సృజనశీల నైపుణ్యాలు నేటి గ్రాడ్యుయేట్ యువతలో గణనీయంగా పెరగడం గమనించారు. భారతీయ కళాశాలలో విద్యనాణ్యత, బోధన, నైపుణ్యవికాస విధానాలను బట్టి టైయర్-1, టైయర్ -2, టైయర్-3 అనబడే మూడు రకాల కళాశాలలుగా విభజించారు. ఉన్నత ప్రమాణాలు కలిగిన టైయర్-1 కళాశాలల యువతలో 46 శాతం, టైయర్-2 కళాశాలల యువతలో 44 శాతం, టైయర్-3 కళాశాలల యువతలో 43 శాతం మంది ఉద్యోగాలు పొందగలుగుతున్నట్లు తేలింది. టెక్నికల్ స్కిల్స్‌తో పోల్చితే నాన్-టెక్నికల్ స్కిల్స్ పొందడంలో యువత ముందున్నారని కూడా తెలుస్తున్నది. ఇండియాస్ గ్రాడ్యుయేట్స్ స్కిల్స్ ఇండెక్స్-2023 ప్రకారం యూపీ, మహారాష్ట్ర, ఢిల్లీ ప్రాంతాల్లో యువతకు నైపుణ్యాలు అధికంగా ఉన్నాయని పేర్కొనబడింది. బిటెక్, ఎంబిఏ, బికామ్ కోర్సులకు



ఉద్యోగ సాధన సులభంగా జరుగుతున్నట్లు తేలింది. అంతేకాకుండా ముంబయి, లక్నో, మంగళూరు నగరాల్లో యువతకు ఉద్యోగ సాధన నైపుణ్యాలు మెండుగా ఉండడం గమనించారు. ఇతర భారతీయ మహానగరాలతో పోల్చితే బెంగళూరు, మంగుళూరు, ఢిల్లీ, చెన్నై మహానగరాల్లో ఉద్యోగాలకు యువత ప్రాధాన్యం ఇస్తున్నారని విశ్లేషించబడింది. 2023-2030 మధ్యకాలంలో రిటైల్, పునరుత్పాదక శక్తి రంగాలు అధిక ప్రాధాన్యాలను పొందుతాయని తేలింది. జీరో కార్బన్ ఎమిషన్, అధికశక్తి తలసరి వినియోగాలు పెరుగుట వలన దేశ సుస్థిరాభివృద్ధి, ఇన్‌క్లూజివ్ గ్రోత్‌లను దృష్టిలో పెట్టుకొని భారీ పెట్టుబడులు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం/ నైపుణ్యాలు కలిగిన యువతకు ఎక్కువ ఉద్యోగ అవకాశాలు కల్పించబడుతున్నాయి. 2030 నాటికి రిటైల్ మార్కెట్ రంగంలో 1.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు,25 మిలియన్ల కొత్త ఉద్యోగాలు కావలసి వస్తుందని అంచనా. మాన్యుఫ్యాక్చరింగ్ రంగంలో 27.3 మిలియన్లు, వ్యవసాయేతర రంగాల్లో 90 మిలియన్లు, హెల్త్‌రంగంలో 12 మిలియన్ల నూతన ఉద్యోగాలు కల్పించబడుతున్నాయి. సిఐఐ, ఎఐసిటిఈ, ఎకనమిక్ టైమ్స్ లాంటి ప్రముఖ సంస్థల సహకారంతో చేసిన వీబాక్స్ అధ్యయనంలో కూడా భారతీయ నైపుణ్య నివేదిక 2023 పేరున విడుదలైన నివేదిక ప్రకారం గత యేడాది 46.2 శాతం యువత ఉద్యోగాలు పొందితే, ఈ యేడాది 50.3 శాతం నైపుణ్యయువత ఉద్యోగాలకు ఎంపిక అవుతున్నట్లు ఆశాజనక అంశాలను వెల్లడించింది. మహిళా యువ విద్యావేత్తల్లో 52.8 శాతం, పురుషుల్లో 47.2 శాతం ఉద్యోగ సాధన నైపుణ్యాలను సొంతం చేసుకున్నట్లు తెలుస్తున్నది. 2047 నాటికి శతవసంతాల స్వతంత్ర భారత ఉత్సవాల వరకు భారతం ప్రపంచానికే నైపుణ్య దారిదీపం కావాలని, ఆ దిశలో ఉన్నత విద్యాసంస్థలు తమ బోధన, శిక్షణాంశాలకు పదును పెట్టాలని కోరుకుందాం. ఇండియా స్కిల్ రిపోర్టు -2023 వెల్లడించిన నివేదికలో భారతీయ గ్రాడ్యుయేట్లలో ఉద్యోగ సాధన నైపుణ్యాల్లో సానుకూల అభివృద్ధి సాధించాయని, మహిళల ఉద్యోగ సాధనలో 52.8 శాతం,పురుషుల్లో 47.2 శాతం సఫలం అవుతున్నారని తేలింది. ఇదే క్రమంలో నైపుణ్య యువత నిర్మించబడినప్పుడు 2030 నాటికి భారత ఆర్థిక వ్యవస్థ గణనీయ వృద్ధి రేటును నమోదు చేసుకొంటుందని వివరించబడింది. మహిళా విద్యావంతుల్లో ఆధునిక టెక్నాలజీకి సంబంధించిన నైపుణ్యాలు, పటిష్టమైన శిక్షణలు, ఔత్సాహిక వ్యాపారవేత్తలకు మార్కెట్ అనుసంధానం చేయడం, స్టార్టప్‌లకు బాసటగా నిలవడం జరగాలి. కార్పొరేట్, పారిశ్రామిక రంగాలు ఆశిస్తున్న ఆధునిక నైపుణ్యాలకు విశ్వవిద్యాలయాలు బోధిస్తున్న నైపుణ్యాలకు చాలా వ్యత్యాసాలు ఉన్నాయని, వీటి మధ్య గ్యాప్‌ను తగ్గిస్తేనే అధిక శాతం భారతీయ నైపుణ్య యువతకు అర్హతకు తగిన ఉద్యోగాలు దొరుకుతాయని విశ్లేషణలు వివరిస్తున్నాయి. ఈ విషయంలో మన ఉన్నత విద్యాసంస్థలు శ్రద్ధ వహించి అత్యాధునిక అవసర నైపుణ్యాలను బోధిస్తూ యువ భారతాన్ని ప్రపంచ వేదికపై నిలపాలని కోరుతున్నారు. టెక్నికల్/నాక్ టెక్నికల్ నైపుణ్యాలను నేర్పకుండా ప్రదానం చేసే డిగ్రీ, పీజీ, పిహెచ్‌డి పట్టాలు నిష్ప్రయోజనం అని మన అనుభవాలు స్పష్టం చేస్తున్నాయి. టైయర్-2, టైయర్-3 కళాశాలల యువతలో కూడా నైపుణ్యాలను పెంచుతూ అన్నింటినీ టైయర్-1 కళాశాలలుగా మార్చడానికి పటిష్టమైన ప్రణాళికలు వేస్తూ అంకితభావంతో అమలులోకి తేవాలని నేటి భారత యువ సమాజం కోరుకుంటున్నది. ●

# ప్రభుత్వ ఉద్యోగులుగా మారిన ఆర్టీసీ కార్మికులు

లకావత్ చిరంజీవి నాయక్

తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ ఆర్టీసీ కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ శుభవార్త చెప్పగానే కార్మికులు ఆనందోత్సవాలు, సంబరాలు చేసుకున్నారు. నిత్యం ప్రజలతో మమేకమయ్యే ఆర్టీసీ కార్మికులకు ముఖ్యమంత్రి కెసిఆర్ ఉద్యోగ భద్రత కల్పించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన మొట్టమొదటి తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ ఆర్టీసీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ సర్కారు నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మక నిర్ణయం. తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఆర్టీసీ నష్టాలను పూడ్చుకుంటూ క్రమంగా లాభాల్లోకి తెచ్చే క్రమంలో కరోనా వల్ల ఇబ్బందులు ఎదురయ్యాయి. అయినా కెసిఆర్ వెనుకడుగు వేయలేదు. వేలాది మంది ఉద్యోగుల జీవితాలతో ముడిపడి ఉన్నందున ఆర్టీసీని ఆదుకోవాలని కెసిఆర్ నిర్ణయించారు. లక్షలాది మంది ప్రజలను వారి గమ్యస్థానాలకు చేరుస్తూ జనాల హృదయాల్లో ఆత్మీయ చిరునామాగా నిలిచిన ఆర్టీసీకి అండదండలు అందించారు. తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో ఆర్టీసీ కుటుంబాలు ఎన్ని ఇబ్బందులు పడినా ఉద్యమానికి ఊపిరులుదారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇవ్వని విధంగా ఆర్టీసీ ఉద్యోగులకు 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చి వేతనాలు పెంచారు. ఇతరత్రా సదుపాయాలు కల్పించారు. ఆర్టీసీ మనుగడకు వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించి భరోసా కల్పించారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల్లోకి తీసుకురావడం చిన్న విషయం కాకున్నా కార్మికుల సంక్షేమం కోసం ఏ చిన్న అవకాశం వచ్చినా వదులుకోకుండా ఆర్టీసీకి పునర్వైభవం తీసుకువచ్చేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకున్నది. ఆర్టీసీ సంస్థ, ఉద్యోగుల బాగోగుల పట్ల కెసిఆర్ ఒక నిబద్ధతతో వ్యవహరించారు. ప్రయాణికులను పలు ఆఫర్లతో ఆకట్టుకోవడంతోపాటు మారుమూల గ్రామాలకు కూడా ఆర్టీసీ సేవలు అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆర్టీసీ ప్రయాణమే సురక్షితమని ప్రచారం చేయడం ద్వారా ప్రయాణికులను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. కొత్త బస్సులను ప్రవేశపెట్టి ప్రయాణికులకు మరింత సుఖవంతమైన ప్రయాణాన్ని అందిస్తున్నారు. దీంతో ప్రయాణికులకు ఆర్టీసీ పట్ల మరింత నమ్మకం పెరిగింది. ఆర్టీసీలో ప్రస్తుతం 9200 బస్సులున్నాయి. అందులో 2800 అద్దె బస్సులు. కొత్తగా ఏర్పడిన జిల్లా కేంద్రాల్లో ఆధునిక సౌకర్యాలతో బస్టాండ్‌లు, నూతన బస్‌డిపోలు నిర్మించడం ద్వారా ప్రయాణికులకు ఆర్టీసీ మరింత చేరువైంది. అలాంటి ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడం ద్వారా ఉద్యోగులకు పూర్తిస్థాయిలోభరోసా ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో కెసిఆర్ రవాణాశాఖ మంత్రిగా పని చేసిన సమయంలో ఉద్యోగుల సమస్యలను ప్రత్యక్షంగా చూశారు. తెలంగాణ వచ్చాక ఆర్టీసీ స్థితిగతులను పూర్తిగా అధ్యయనం చేసి సంస్థను ఒక తోవలోపెట్టి ఉద్యోగులకు పూర్తి భరోసా ఇచ్చారు. చాలా క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్న సంస్థను నిలబెట్టి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించారు.కార్మికులు అనే పదాన్ని తీసివేసి ఉద్యోగులుగా వారిగౌరవాన్ని మరింత పెంచారు.కరోనా సమయంలో కూడా ఆర్టీసీని ఆదుకున్నారు. ఇప్పుడు ఏకంగా ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారు. రాష్ట్ర ఉద్యమ సమ్మె సమయంలో కెసిఆర్ పిలుపు ఇస్తే బస్సులు రోడ్డు మీదకు రాలేదు. ఉద్యమంలో ఆర్టీసీ కార్మికులు ముందు వరసలో ఉండేవారు. ఏ ఒక్కబస్సు కూడా కదలలేదు. సమైక్య రాష్ట్రంలో అరకొర జీతాలతో నెట్టుకొచ్చిన ఆర్టీసీ కార్మి కులకు ఇది తీపి కబురని చెప్పొచ్చు. ఆర్టీసీ సంస్థలో 43,373 మంది కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులుగామారుస్తూ విధివిధానాలను రూపొందించాలని ఒక కమిటీ ఏర్పాటుచేశారు. కానీ నాలుగేళ్ల క్రితం కార్మికులు ఈ డిమాండ్ లేవనెత్తినప్పుడే తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకొని ఉంటే 47 రోజుల పాటు సమ్మె చేయాల్సిన అవసరం ఉండేది కాదు. సుమారు 50 మందికిపైగా కార్మికులు ప్రాణాలు పోకుండా దక్కేవి. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ సిఎం కెసిఆర్ నిర్ణయం తీసుకోవడం ఆనందంగా ఆశ్చర్యంగా ఉంది. ప్రతిపక్షాలు కొన్ని యూనియన్లు ఆర్టీసీని ప్రైవేట్‌పరం చేస్తారని, ఆస్తులు అమ్మేస్తారని ప్రచారం చేశారు.వారి ప్రచారాన్ని పటాపంచలు చేస్తూ సంస్థను ప్రభుత్వపరం చేస్తూ కెసిఆర్ నిర్ణయం తీసుకున్నారు. కార్పొరేషన్ వల్ల ఎన్నో కష్టాలు పడ్డాం, ఈ నిర్ణయం వల్ల మా కష్టాలు తీరాయని కార్మికుల కుటుంబ సభ్యులు, కార్మికులు ఆనందపడ్డారు. గతంలో ఉన్న ఏ నాయకుడు తీసుకోలేని నిర్ణయం కెసిఆర్ తీసుకోవడం అభినందనీయం. ఈ నిర్ణయంతో వేలాది మంది ఉద్యోగులకు దారి చూపి చరిత్రలో నిలిచిపోయారు. ●



# మణిపూర్ కల్లోలానికి అంతం లేదా?

డాక్టర్ సంగని మల్లేశ్వర్

దేశంలో ఏదో ఒకచోట ఏదో ఒక ఆరనిచిచ్చు రగులుకుంటూనే ఉండాలని భావించే వారు పాకిస్థాన్, కాశ్మీర్ సమస్యలతో ఇక లాభం లేదని ఆదివాసీల చిచ్చు రగిలిస్తున్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తామే అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కూడా హింసను రెచ్చగొడుతున్నారు. మే నెలలో మణిపూర్ మైదాన ప్రాంతంలో మెజారిటీగా ఉండే మైతి జాతికి ఆదివాసీ హోదా కల్పిస్తామన్న హామీ ఇచ్చివారికి, అడవి ప్రాంతాలలో ఉండే కుకీ, నాగా జాతి ఆదివాసీల మధ్య వైష్యమాలను రెచ్చగొట్టారు. అప్పటి నుంచి మణిపూర్‌ని ఆరని జ్వాలలా మండిస్తూనే ఉన్నారు. అక్కడున్న తెగల మధ్య విద్వేషపూరిత ఘర్షణలను పెంచి పోషిస్తున్నారు. భారత రాజ్యాంగంలోని 371 సి, మణిపూర్ భూసంస్కరణల చట్టం 1960లోని సెక్షన్ 158 ప్రకారం గిరిజనులకే చెందుతాయని, మైతీలతోపాటు గిరిజనేతరులకు బదలీ చేయకూడదనే సింగల్ పాయింట్ అజెండాతో కుకీ తెగ వ్యతిరేకిస్తూ వస్తోంది. మరోవైపు బ్రిటిష్ ప్రభుత్వం 1901 గిరిజనులుగా గుర్తించింది. తిరిగి 1931లో హిందూ గిరిజనులుగా గుర్తించారు. కానీ 1950 నుంచి వాళ్లను గిరిజనులుగా పరిగణించడం లేదు. ఇదే అంశంపై మణిపూర్ హైకోర్టును ఆశ్రయించగా మైతీలను గిరిజనుల్లో చేర్చే అంశాన్ని నాలుగు వారాల్లోగా పరిశీలించాలని, కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలని హైకోర్టు ఆదేశించింది. గొడవలకు కారణం అయింది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఇలాగే వుంటే ఈ ఘటనను సుమోటోగా తీసుకుంటామని సుప్రీం కోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. గిరిజన బిడ్డలపై జరుగుతున్న అఘాయిత్యాలపై ఆదివాసీ మహిళగా రాష్ట్రపతిగారు మాత్రంఇంకా స్పందించకపోవడం గమనార్హం. మణిపూర్‌లో మహిళలపై సాగుతున్న అఘాయిత్యాలు ఈ ఘటనతో వెలుగులోకి వచ్చాయి. ఈ ఘటనలో ఆ మహిళలపై సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. ఆ మహిళల కుటుంబ సభ్యులను హత్యలు చేసినట్లుగా కూడా వార్తలొస్తున్నాయి. భయభ్రాంతులకు గురి చేయడానికి తీసిన వీడియో వెలుగులోకి రాకుండా బాహ్యప్రపంచానికి తెలియకుండా ఇంటర్నెట్, సౌకర్యం తొలగించి జాగ్రత్తలు పడ్డారు. సరిగ్గా రెండు నెలల తర్వాత జుగుప్సాకరమైన అమానవీయమైన సంఘటన వెలుగులోకి వచ్చింది. అందులో కార్గిల్ యుద్ధ సమయంలో ముందు వరుసలో ఉండి పోరాటం చేసినా నా భార్యను రక్షించుకోలేకపోయాయని సైనికుడు ఆర్తనాదాలు అందరిని కలిచివేసింది. రోజుకో మారణహోమం చూస్తుంటే హత్యలు, మానభంగాలు, ఇళ్లకు నిప్పుతో అల్లరిమూకల దుశ్చర్యలు మితిమీరడానికి డబుల్ ఇంజన్ సర్కార్ చేతగాని తనానికి పరాకాష్ఠ. డబుల్ ఇంజన్



సర్కార్‌తో రాష్ట్రాల అభివృద్ధి జరుగుతుందని ప్రభుత్వం పాలిస్తున్నా అన్ని రాష్ట్రాల్లో మతమౌఢ్యంపై ఊరేగుతున్నది. మణిపూర్ మారణకాండ మతమౌఢ్యం ప్రేరేపణ ప్రధాన కారణం అయింది. ఈ మారణహోమంపై ఇన్నాళ్లు స్పందించని ప్రధాని 79వ రోజు ఏం తెలియదన్నట్లుగా నిందితులు దొరికితే ఉరితీయాలంటున్నారు. రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్లు ఉంది. స్వాతంత్ర్యం అంటే మహిళలకు అర్ధరాత్రి తిరిగే పరిస్థితి ఏమోకానీ, ఈ రోజుల్లో మహిళలు పట్టపగలు దౌర్జన్యంగా, నగ్నంగా ఊరేగించబడరో అప్పుడే మనకు స్వాతంత్ర్యం వచ్చినట్లు అని భావించే పరిస్థితి కోసం ఎదురుచూడాల్సి వస్తుంది. మానవత్వం మంటగలిపే విధంగా మహిళలను నగ్నంగా ఊరేగిస్తున్న క్రమంలో ఒక మహిళ ఈ అమానుషానికి పోలీసులు కారణంగా భావించి పక్కన ఉన్న జవాన్ కర్రలాక్కొని ఆ క్రోశంతో వెంబడిస్తే దిగజారి వక్రీకరించి కుకీ జాతి గిరిజన జాతి మహిళలు నగ్నంగా పోలీసులను రెచ్చగొట్టినట్లు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. మహిళలను నగ్నంగా ఊరేగించడం ఎంతటి హేయమైన చర్యను ఖండించకుండా భరతమాత తలదించుకునే విధంగా మహిళను పదేపదే చూపెడుతున్నారు. వాస్తవాలను వక్రీకరిస్తూ వాట్సాప్, ఫేస్‌బుక్‌లో అబద్ధపు వార్తలను వైరల్ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ కనుసన్నుల్లో దర్యాప్తు సంస్థలు, మిల్ట్రీ బలగాలు, పాలనా యంత్రాంగాలు అన్నీ ప్రజల కోసం పనిచేయకుండా విద్వేషాలను రెచ్చగొట్టడానికి లొంగ దీసుకోవడానికి వాడుకుంటున్నారనే విమర్శ ఉంది. మణిపూర్‌లో మతాల మధ్య గొడవలకు ఆజ్యం పోసింది అక్కడి ప్రభుత్వమే. మైతీలకు ప్రభుత్వం దొంగచాటుగా ఆయుధాలు అందచేసింది. మిలిటరీ, పోలీసు బెటాలియన్స్‌ల ఆయుధగారాలను బార్ల తెరించింది. అక్కడున్న సిబ్బందికి మైతీలు దోచుకునేలా వెసులుబాటు కల్పించాల్సిందిగా ఆదేశాలు వెళ్లాయనే విమర్శ ఉంది. అధికారిక లెక్కల ప్రకారం యాభైవేల తుపాకులు, బస్తాల కొద్దీ బుల్లెట్లు, గ్రానేడ్లు, అత్యాధునిక ఆయుధాలు మైతీల చేతుల్లోకి చేరాయి. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించుకొని ఉంటే ఈ మారణహోమం మొదటి రెండు రోజుల్లోనే ఆగిపోయేవి. అమాయకుల మానప్రాణాలు క్షేమంగా ఉండేవి. డబుల్ ఇంజన్ చేతగాని తనం కారణంగా ఇప్పటివరకు 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోవలసి వచ్చింది. పార్లమెంట్ ప్రారంభమైన నుంచి విపక్షాలు వరుసగా మణిపూర్ అంశంలో లోక్‌సభలో నిలదీసిన అధికార పార్టీ చర్చ చేయకుండా భీష్మించుకుని ప్రతిపక్షాలకు చర్చ జరపడం ఇష్టంలేదని ఎదురుదాడి చేస్తుంది. మణిపూర్‌శాంతి స్థాపనకు డబుల్ ఇంజన్ సర్కార్‌చిత్తశుద్ధి ఏ విధంగా ఉందో తేటతెల్లమవుతుంది. విపక్ష(ఇండియా)అధికార(ఎన్డీయే) పక్షాల పుణ్యమాని కలతచెంది స్పీకర్ సభకు రాలేదంటే అతిశ యోక్తికాదు. మణిపూర్‌లో జరిగిన అమానుష సంఘటనను అత్యంత క్రూరమైన, భయంకరమైన ఘటనగా అగ్రరాజ్యం అమెరికా అభివర్ణించింది. మణిపూర్ ప్రజల మధ్య జాతుల చిచ్చురగిలితే ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు ప్రవర్తించడమే కాకుండా ఇలాంటి సంఘటనలు కోకొల్లలు అంటూ చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా చేస్తున్నాయి. అక్కడి ప్రభుత్వం తన కర్తవ్యాన్ని సరిగ్గా నిర్వర్తించి ఉంటే ఈ రోజు మనం ఈ ఘోరాలను చూసి ఉండేవారం కాదని ప్రజాస్వామ్యవాదులు అభిప్రాయపడ్డారు. ●

11-08Pg5:Layout 1 1/1/02 7:35 AM Page 1



# హవాయి ద్వీపంలో కార్చిచ్చు
## 36 మంది మృతి



**వాషింగ్టన్, ఆగస్టు 10:** హవాయి ద్వీపంలో భీకర కార్చిచ్చు వ్యాపించింది. లహైనా రిసార్టు నగరంలో భీభత్సం సృష్టించింది. ఈ విపత్తులో కనీసం 36 మంది ప్రాణాలు కోల్పోయినట్లు మౌయి కౌంటీ వెల్లడించింది. హరికేన్ ప్రభావంతో బలమైన గాలులు వీస్తున్నాయి. దీంతో కార్చిచ్చు వేగంగా వ్యాపిస్తోందని అధికారులు తెలిపారు. మంటల ధాటికి అనేక భవనాలు దెబ్బతిన్నాయి. కార్లు బూడిదయ్యాయి. వీధుల్లో దట్టమైన పొగ అలుముకుంది. నలువైపుల నుంచిమంటలు చుట్టుముట్టడంతో ఈ ద్వీపంలోని పశ్చిమ భాగానికి ఇతర ప్రాంతాలతో దాదాపు సంబంధాలు తెగిపోయాయి. 16 రోడ్లను మూసివేశారు. కేవలం ఒకే ఒక్క హైవే మాత్రమే అందుబాటులో ఉంది. దీంతో ఆ మార్గంలోనే వేలాది మందిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. పొగ, మంటల బారి నుంచి తప్పించుకునేందుకు కొందరు పసిఫిక్ సముద్రంలోకి దూకి పారిపోతున్నారు. ఇప్పటివరకు 217 భవనాలు ధ్వంసమవగా కనీసం 36 మంది మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. అనేక మంది గాయపడ్డారు. ఇంకా పలువురు కార్లు, భవనాల్లో చిక్కుకుని ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో మృతులసంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. మంటలను అదుపుచేసేందుకు సహాయక సిబ్బంది శ్రమిస్తున్నారు.

# ఈశాన్య భారత్‌ను ప్రపంచానికి అనుసంధానం చేసిన మోడీ
## అవిశ్వాసంపై చర్చలో కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా



**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** ప్రధానిమోడీ, ఎన్డీయే ప్రభుత్వంపై అవిశ్వాసం ప్రవేశపెట్టిన ఇండియా కూటమిపై కేంద్ర పౌరవిమానయాన మంత్రి జ్యోతిరాదిత్య సింధియా పార్లమెంటులో ధ్వజమెత్తారు. గురువారం అవిశ్వాసంపై జరిగిన చర్చలో అధికార పార్టీ తరపున మాట్లాడుతూ ఎవరైతే అవిశ్వాసం ప్రవేశపెట్టారో వారికే ఈ ప్రతిపాదనపై విశ్వాసం లేదని ఎద్దేవాచేసారు. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ప్రధానిమోడీపై చేసిన వ్యాఖ్యలపట్ల ఆయన మండిపడ్డారు. మణిపూర్ భారత్‌లో భాగం కాదని ప్రధాని భావిస్తారని రాహుల్ అన్నారని, ఈశాన్య భారత్‌ను ప్రపంచానికి అనుసంధానం చేసిందే ప్రధాని మోడీ అని ఈశాన్యంతో ఆయనకు మంచి సంబందాలున్నాయని భారత్‌ను చీల్చారన్న సిద్ధాంతం మీదేనని మాదికాదని సింధియా ఘాటుగా జవాబిచ్చారు. ఒకప్పుడు రాహుల్ గాంధీకి అత్యంత సన్నిహితుడిగా మెలిగిన సింధియా బిజెపిలో చేరి కేంద్ర మంత్రి అయిన సంగతి తెలిసిందే. తాను 20 ఏళ్లపాటు పార్లమెంటులో ఉన్నానని, ఇలాంటిపరిస్థితి ఎప్పుడూ చూడలేదన్నారు. 140 కోట్లమంది భారతీయుల మనస్సుల్లో నిలిచిన వ్యక్తిప్రధాని మోడీ అని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలకు ప్రతిపక్షనేతలు 140 కోట్లమంది భారతీయులకు క్షమాపణలు చెప్పాలని, పార్లమెంటుకు కాదని సింధియా అన్నారు. ఈ అవిశ్వాసం మిణిపూర్‌కోసం ప్రవేశపెట్టిందికాదని, ముందస్తు కుట్రతో వారి రాజకీయ లబ్ధికోసం ప్రవేశపెట్టినదని అన్నారు. పార్లమెంటు బయట ప్రధానిమోడీ ఇప్పటికే ప్రకటనచేసారని, విపక్షాలు మాత్రం ఆయన పార్లమెంటులో మాట్లాడాలని అనుచిత వైఖరితో ఉన్నారన్నారు. హోంమంత్రిఅమిత్‌షా ఇప్పటికే పార్లమెంటులో సుదీర్ఘ వివరణ ఇచ్చారని, కానీ ప్రతిపక్షం మాత్రం 17 రోజులుగా పార్లమెంటు సమావేశాలకు అంతరాయం కలిగిస్తూనే ఉందని అన్నారు. ప్రధాన మంత్రులుగా పివినరసింహారావు, డా.మన్మోహన్‌సింగ్‌ల హయాంలో ఎందుకు మౌనంగా ఉన్నారని, 1993, 2011 సంవత్సరాల్లోకూడా భారీ ఎత్తున మణిపూర్‌లో విధ్వంసం జరిగిందని ఆనాడు ఈ ప్రతిపక్షం ఏమయిందని సింధియా ప్రశ్నించారు. ఆర్జేడీ ఎంపి మనోజ్‌కుమార్ ఝాపైనా ఆయన విమర్శలుచేసారు. ఇండియా కూటమిలో ఒక ప్రొఫెసర్ నైతిక విలువలగురించి మాట్లాడారని, కానీ ఆయన పార్టీ మాత్రం అవినీతిలో రికార్డులు సృష్టిస్తోందన్నారు. అదీ విపక్షనేతల వైఖరి అని ఎద్దేవాచేసారు. ఈదశలో ప్రతిపక్షసభ్యులు వాకౌట్ చేసేందుకు ప్రారంభం అవుతుండగా మళ్లీ సింధియా జోక్యంచేసకుని దేశ ప్రజలు ఇప్పటికే వారికి బయటికి దారిచూపించారని, ఇపుడు వారు పార్లమెంటునుసైతం విడిచి వెళుతున్నారన్నారు. ఆప్ పార్టీపై మాట్లాడుతూ యుపిఎహయాంలో అవినీతి వ్యతిరేక ఉద్యమం నుంచి పుట్టిన పార్టీ అని ఇపుడు అవినీతి కేసుల్లో చిక్కుకుందన్నారు. లోక్‌సభలో కాంగ్రెస్‌నేత అధిర్ రంజన్ చౌదరిపై మాట్లాడుతూ లోక్‌సభలో టిఎంసిని విమర్శిస్తారని రాజకీయ హింస, అవినీతి అంటూ మాట్లాడతారని, కానీ ఇపుడు కాంగ్రెస్, టిఎంసి, వామపక్షాలు చేతులు కలిపాయని ఇదీ వారి వాస్తవరూపమని ఆయన అన్నారు.

నితీష్‌కుమార్‌జెడియు, ఆర్జేడిలు ఒక్కటికావడంపై మాట్లాడుతూ వారు రాజ్యాంగపరిరక్షణకోసం కలిసామని చెపుతున్నారరని, కనీసం వారి సిద్ధాంతాలనయినా పరిరక్షించుకోగలరా లేదా అనేది చెప్పాలని, వారి పార్టీలు కలిసి పనిచేస్తున్నా వారి మనసులు వేరువేరుగానే ఉంటాయని జ్యోతిరాదిత్య సింధియా దెప్పిపొడిచారు.



# తుపాకీ గురిపెట్టి కంపెనీ సిఇఓ కిడ్నాప్

**ముంబై, ఆగస్టు 10:** మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఓ కంపెనీ సిఇఓను పట్టపగలే కిడ్నాప్ చేయడం తీవ్ర కలకలం రేపింది. ఆఫీసులోకి చొరబడిన కొందరు వ్యక్తులు సిఇఓ తుపాకీతో బెదిరింది. బలవంతంగా తీసుకెళ్లారు. సినీ ఫక్కీలో జరిగిన ఈ ఘటనలో పోలీసులు ఛేజ్ చేసి బాధితుడిని రక్షించారు. బుధవారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం, ముంబైలో శివారులోని గోరేగావ్ ప్రాంతంలో గల చింతామణి క్లాసిక్ కాంప్లెక్స్‌లో ఓ మ్యూజిక్ కంపెనీ ఉంది. ఈ కంపెనీ సిఇఓ రాజ్ కుమార్ సింగ్‌కు మరో మ్యూజిక్ కంపెనీ యజమాని మనోజ్ మిశ్రాతో కొంతకాలంగా ఆర్థిక వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే స్థానిక శివసేన ఎమ్మెల్యే ప్రకాశ్ సుర్వే అండగా రాజ్ కుమార్ సింగ్‌పై మనోజ్ బెదిరింపులకు పాల్పడ్డాడు. ఈ క్రమంలోనే బుధవారం మధ్యాహ్నం రాజ్‌కుమార్‌కు తన ప్రత్యర్థులకు ఫోన్ చేసిన ఎమ్మెల్యే సుర్వే ఆఫీసుకు రావాలని బెదిరించారు. అయితే ఇప్పుడు తనకు కుదరదని, శనివారం వస్తానని రాజ్ చెప్పారు. ఆ తర్వాత కొద్దిసేపటికే 10-12మంది వ్యక్తులు రాజ్ ఆఫీసులోకి చొరబడి అతడిపై దాడిచేశారు. తుపాకీతో బెదిరించి బలవంతంగా కారులో ఎక్కించుకుని తీసుకెళ్లారు. రాజ్ ఆఫీసులో పనిచేసే సిబ్బంది ఒకరు వెంటనే పోలీసులకు ఫోన్ చేసి సమాచారమిచ్చారు. అప్రమత్తమైన పోలీసులు కారు నంబరు ఆధారంగా ట్రాకింగ్ చేపట్టారు. నిందితుల కార్లను గుర్తించి వాటిని వెంబడించి రాజ్‌కుమార్‌ను రక్షించారు. అయితే అప్పటికే నిందితులు అక్కడి నుంచి పారిపోయినట్లు తెలిపారు. దీంతో బాధితుడి నుంచి పోలీసులు వివరాలను సేకరించారు. తనను కిడ్నాప్ చేసి ఎమ్మెల్యే ఆఫీసుకు తీసుకెళ్లినట్లు రాజ్‌కుమార్ సింగ్ తెలిపారు. అక్కడ ఎమ్మెల్యే కుమారుడు రాజ్ సుర్వే తనను బెదిరించి కొన్ని స్టాంప్ పేపర్లపై సంతకాలు చేయించుకున్నారని ఆరోపించారు. మనోజ్ మిశ్రాకు చెందిన ఆదిశక్తి ఫిల్మ్స్‌కు రాజ్‌కుమార్ రూ.8 కోట్లు అప్పుగా ఇచ్చారు. ఆడబ్బు తిరిగి ఇవ్వకుండా ఇలా ఎమ్మెల్యే కుమారుడితో కలిసి తనను అపహరించినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో ఎమ్మెల్యే కుమారుడు రాజ్ సుర్వే, మనోజ్ మిశ్రాతో పాటు మరో 10 మందికిపై పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

# యూపిఎ ఒక దశాబ్దాన్ని వృధా చేసింది
## లోక్‌సభలో సీతారామన్ వ్యాఖ్య

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** విపక్షాల కూటమి సభ్యులు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ప్రసంగించారు. మూడోరోజు జరుగుతోన్న చర్చలో భాగంగా ఆమె మాట్లాడారు. ఈ క్రమంలో ఆమె తొలుత భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి గురించి ప్రస్తావించారు. అలాగే యూపిఎ ఒక దశాబ్దకాలాన్ని వృధా చేసిందని, అప్పటి సంక్షోభాలన్నీ ఇప్పుడు



సంస్కరణలుగా మారాయని ఆమె వ్యాఖ్యానించారు. 2013లో మోర్గాన్ స్టాన్లీ భారత్‌ను అయిదు బలహీన ఆర్థిక వ్యవస్థల జాబితాలో చేర్చింది. భారత్‌ను బలహీన ఆర్థిక వ్యవస్థగా ప్రకటించింది. అదే సంస్థ ఇప్పుడు భారత్ రేటింగ్‌ను పెంచింది. మెరుగైన రేటింగ్‌ను ఇచ్చింది. కొవిడ్‌వంటి అవాంతరాలు వచ్చినప్పటికీ ప్రభుత్వం అనుసరిస్తోన్న విధానాల వల్ల ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతోంది. ఈ రోజు మనం ఆశాజనకంగా ఉండే ఒక అరుదైన స్థితిలో ఉంది అని అన్నారు. అలాగే తమ ప్రభుత్వం సాధించిన విజయాలను ఆమె వివరించారు. అవినీతి, ఆశ్రిత పక్షపాతం కారణంగా యూపిఎ ఒక దశాబ్దకాలాన్ని వృధా చేసింది. కానీ ఇప్పుడు ప్రతి సంక్షోభం ఒక అవకాశంగా, సంస్కరణగా మారింది. 2014, 2019లో ప్రజలు యూపిఎను గుర్తుంచుకున్నారు. 2024లో కూడా ప్రజలు యూపిఎపై విశ్వాసం చూపరు అని విమర్శలు గుప్పించారు. అలాగే ఢిల్లీలోని మొహల్లా క్లినిక్‌ల గురించి మాట్లాడారు. కర్ణాటక ఆరోగ్యమంత్రి ఢిల్లీలోని మొహల్లా క్లినిక్‌లు చూడటానికి వచ్చారు. వాటిని చూసిన మంత్రి అక్కడ ప్రత్యేకత ఏమీ లేదని చెప్పారు అని విమర్శించారు. అలాగే విపక్ష కూటమిలోని పార్టీల భాగస్వామ్యాన్ని ఎద్దేవా చేశారు. పంజాబ్‌లో ఆప్, కాంగ్రెస్‌పోరాడటాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ రెండు పార్టీలు విపక్ష ఇండియా కూటమిలో ఉన్నాయి. సీతారామన్ మాట్లాడుతున్న సమయంలో విపక్ష ఎంపిలు సభ నుంచి వాకౌట్ చేశారు. ఆమె సభను పక్కదోవపట్టిస్తున్నారంటూ ఆరోపించారు.

# అమెరికా లాటరీలో రూ.13 వేల కోట్ల జాక్‌పాట్!

**ఫ్లోరిడా, ఆగస్టు 10:** అమెరికాలో ఫ్లోరిడా మెగా మిలియన్స్ లాటరీలో ఓ వ్యక్తి 1.58 బిలియన్ డాలర్ల జాక్‌పాట్ కొట్టాడు. విజేత వివరాలు తెలియలేదు. నెప్ట్యూన్ బీచ్‌లోని పబ్లిక్స్ స్టోర్ విక్రేత ఈ టికెట్‌ను విక్రయించారు. లాటరీ నిర్వాహకులు డ్రా తీశారు. అందులో 13,19,20, 32,33,14 నంబరు టికెట్‌కు జాక్‌పాట్ దక్కినట్లు ప్రకటించారు. అమెరికా చరిత్రలో మూడో అతి పెద్ద లాటరీ ప్రైజ్‌మనీ ఇదేనని అక్కడి మీడియా వర్గాలు వెల్లడించాయి. డ్రాలో గెలుపొందిన వ్యక్తికి ఈ 1.58




బిలియన్ డాలర్ల నగదును ఏడాదికి కొంత మొత్తం చొప్పున 30 ఏళ్ల పాటు చెల్లిస్తారు. అలా కాకుండా ఒకేసారి ఈ మొత్తాన్ని పొందాలంటే అతనికి సుమారు 783.3 మిలియన్ డాలర్లుమాత్రమే వస్తాయి.



# మూసేవాలా హత్య కేసు
## అమెరికాలో చిక్కిన నిందితుడు

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** ప్రముఖ పంజాబీ గాయకుడు, కాంగ్రెస్ నేత సిద్ధూ మూసేవాలా హత్య కేసులో మరో కీలక నిందితుడిని అమెరికాలో అదుపులోకి తీసుకున్నారు. సిద్ధూ హత్యకు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు ధర్మ్‌జోత్ సింగ్ అనే వ్యక్తి ఆయుధాలు సరఫరాచేసినట్లు గుర్తించిన పోలీసులు ప్రత్యేక ఆపరేషన్ ద్వారా నిందితుడిని పట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం, ధర్మ్‌జోత్ సింగ్ కహ్లోన్ అనే వ్యక్తి ఆయుధాలను సరఫరా చేస్తుంటాడు. సిద్ధూను హత్య చేసేందుకు లారెన్స్ గ్యాంగ్‌కి ఆయుధాలను అందించాడు. ఈ హత్య కేసులో మరో కీలక నిందితుడు సచిన్ బిష్ణోయ్‌ను విచారించగా, ధర్మ్‌జోత్ వివరాలు బయటకొచ్చాయి. అతడు అమెరికాలో తలదాచుకున్నాడని తెలుసుకున్న పోలీసులు ఆపరేషన్‌కు ప్లాన్ చేశారు. పంజాబ్, ఢిల్లీ పోలీసు శాఖలు, జాతీయ దర్యాప్తు సంస్థ (ఎఎన్ఐ) సమష్టిగా నిందితుడిని పట్టుకునేందుకు పనిచేశాయి. కాలిఫోర్నియాలో కహ్లోన్‌ను అదుపులోకి తీసుకున్నారు. త్వరలో నిందితుడిని భారత్ తీసుకురానున్నట్లు తెలుస్తోంది. గతేడాది మే 29న సిద్ధూ మూసేవాలా దారుణ హత్యకు గురైన విషయం విదితమే. సిద్ధూ మాన్సా జిల్లాలోని ఇంటి నుంచి బయటకు వచ్చాక, కొందరు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన సిద్ధూ అక్కడికక్కడే మృతి చెందారు. వివిపి సంస్కృతికి తెరదించుతూ రాష్ట్రంలోని ప్రముఖులకు కేటాయించిన పోలీసు భద్రతను రాష్ట్రప్రభుత్వం ఉపసంహరించిన మరుసటి రోజే ఈ హత్య చోటు చేసుకున్న విషయం విదితమే. అతడి హత్య వెనుక గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ హస్తం ఉన్నట్లు పోలీసపులు తెలిపారు. ఈ కేసులో ఇప్పటి వరకు పలువురిని అరెస్టు చేశారు.

# మణిపూర్‌లో మరో దారుణం
## పోలీసులకు ఫిర్యాదుచేసిన మహిళ



**ఇంఫాల్, ఆగస్టు 10:** ఇద్దరు మహిళలను వివస్త్రలుచేసి ఊరేగించినసంఘటనను ప్రపంచం మరిచిపోకముందే మరో గగుర్పొడిచే సంఘటన మణిపూర్‌లో చోటుచేసుకుంది. జాతుల వైరం కాస్తా ఇపుడు మహిళలపై నిరంతర దాడులుగా మారుతోంది. రెండు జాతుల మధ్య రగలిన ఈహింసాకాండ రానురాను మహిళలను సమిధలుగా మార్చేస్తోంది. మేనెలలో జరిగిన సంఘటనపై విడియోలు వైరల్ అయి దేశవ్యాప్త నిరసనలకు దారితీసింది. అదేరోజు జరిగిన మరొక సంఘటనలో బాధితురాలు సహాయశిబిరంలో తలదాచుకుని పోలీసులకు ఫిర్యాదుచేసింది. మరింతగా మహిళలు మణిపూర్‌లో పోలీస్ స్టేషన్లకు వచ్చి ఫిర్యాదులుచేయడం గమనార్హం. అధికారులుసైతం వారు ఎదుర్కొన్న అరాచకాలను చెప్పాలని వారికి అండగా ఉంటామంటూ ప్రోత్సహిస్తున్నారు. తాజా కేసులో 37 ఏళ్ల మణిపూర్‌లోనిచురచంద్‌పూర్ జిల్లాకు చెందిన ఈమె ఒక గ్రూప్ పురుషులమధ్య చిక్కుకుపోయింది. తగలబడిపోతున్న తన ఇంటినుంచి ఆమె ఇద్దరు కుమారులతోను, మేనకోడలు, వదిలతో కలిసి పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా గడచిన మే 3వ తేదీ తనపై సామూహిక అత్యాచారంచేసారని వెల్లడించారు. ఈసంఘటనపై తాను ధైర్యం కూడగట్టుకుని పోలీసులకు ఫిర్యాదుచేసానని, తనతోటి మహిళలు కూడా తమకు ఎదురైన అనుభవాలుపోలీసులకు చెపుతున్నారని తెలిసి తానుసైతం వెళ్లానన్నారు. తన కుటుంబ గౌరవం కోసం ఈసంఘటనను ఇప్పటివరకూ చెప్పలేదని, సామాజిక మచ్చ పడకూడదనే ఇప్పటివరకూ మౌనంగా ఉన్నానని చెప్పారు. సంఘంలో అవమానం జరుగుతుందన్న భయంతోనే ఇప్పటివరకూ ఫిర్యాదుచేయాలని, తనను తాను అంతంచేసుకోవాలనికూడా భావించానని ఆ మహిళ వాపోయింది. ఆమె ఫిర్యాదును జీరో ఎఫ్ఐఆర్‌గా తీసుకుని బిష్ణుపూర్‌పోలీస్ స్టేషన్‌లో నమోదుచేసారు. నిరాశ్రయులయిన వారికోసం నిర్వహిస్తున్న సహాయ శిబిరాల్లో ఆమె ప్రస్తుతం తలదాచుకుంది. ఐపిసి సెక్షన్ 376డి, 354, 120బి, 34లకింద కేసునమోదుచేసారు. మే 3వ తేదీ దుండగులు ఈ వమిళ ఇంటితోపాటు తన పొరుగువాసి ఇంటిని కూడా తగులబెట్టారని, దీనితో తన ఇద్దరుకొడుకులు, మేనకోడలు, వదినతోకలిసి పరుగులు తీసినట్లు ఆమె వివరించింది. తనమేనకోడలిని తాను వీపు వెనుక పట్టుకుని పరుగులుతీసానని, తన ఇద్దరు కొడుకులను పట్టుకుని పరుగులు పెట్టానన్నారు. తన వదినకూడా తన వీపున ఒక చిన్న పిల్లను కట్టుకుని పరుగులుతీసిందని, హటాత్తుగా తాను రోడ్డుపై పడిపోయానని, లేచేందుకు నిస్సత్తువ ఆవహించిందని, తన వదిన కూడా వెనుకనే పరుగులుతీస్తూ తనవద్దకు వచ్చి తన మేనకోడలిని తీసుకుని పరుగులుతీసిందన్నారు. శక్తిని కూడదీసుకుని పైకిలేచానని, ఐదారుగురు దుండగడులు తనన పట్టుకుని దూషిస్తూ, తనను హింసించారన్నారు. తాను ప్రతిఘటిస్తుండటంతో తనన బలవంతంగా కిందికి తోసేసారని, తనపై ఒకరిపైఒకరు అత్యాచారంచేసారని మహిళ వివరించింది. తనపై దాడిచేసి లైంగిక హింసకు పాల్పడిన అల్లరమూకను కఠినంగా శిక్షించాల్సిందేనని ఆ మహిళ వేడుకుంది. సంఘటనలపై పోలీసులు స్పందిస్తూ కేసులు వేలాదిగా నమోదుచేసామని, జీరో ఎఫ్ఐఆర్‌లే అధికంగా ఉన్నాయన్నారు. అరాచకం, దోపిడీ, స్థిరాస్తుల ధ్వంసం, ప్రభుత్వ ఆస్తులకు నష్టంకలుగచేసిన కేసులు అధికంగా ఉన్నాయి. ప్రభుత్వ ఆస్తులకేసులు 584, దోపిడీ 4148,అరాచకానికి సంబంధించి 4454, ఇళ్లు ధ్వంసంకేసులు 4694 ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

# రాజ్యాంగపరిధిని అతిక్రమిస్తున్న బెంగాల్ గవర్నర్
## ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ధ్వజం

**బెంగాల్, ఆగస్టు 10:** రాష్ట్ర గవర్నర్ ఆనంద్‌బోస్ రాజ్యాంగపరిమితులను సైతం ఉల్లంఘిస్తున్నారనిముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. వర్సిటీల్లో వైస్‌ఛాన్సలర్ల నియామకాలకు సంబంధించిన ప్రక్రియకు సంబంధించిన ఫైలుపై గవర్నర్ సంతకం చేయకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తంచేసారు. గవర్నర్ కూడా ముఖ్యమంత్రి తరహాలోనే విధులు నిర్వర్తించాలని భావిస్తున్నారని, అలా అయితే ఆనంద్‌బోస్ ఒక రాజకీయ పార్టీని ఏర్పాటుచేసుకుని ఎన్నికల్లో పోటీచేసి గెలవాలని ఆమె సవాల్‌చేసారు. రాష్ట్రాన్ని పాలించాలన్న భావనే కనుక ఉంటే బిజెపిలో చేరడం మంచిదని ఆమె సలహా ఇచ్చారు. విద్యార్థులకు పిలుపునిచ్చి వారిని అవినీతి, దాడులపట్ల రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. గవర్నర్ పదవి అనేది రాజ్యాంగబద్ధమైనదని, ఆయన పరిధి, విధులు రాజ్యాంగంలో స్పష్టంగా పొందుపరిచారని ఆమె గుర్తుచేసారు. అయితే ప్రస్తుత గవర్నర్ ఆనంద్‌బోస్ తన పరిధిని దాటి వ్యవహరిస్తున్నారని ఆమె విమర్శించారు. కండబలంతో రాష్ట్రాన్ని కొనుగోలు చేయలేరని ఆమె గుర్తుచేసారు. మీరుకనుక ఎన్నికల్లో పోటీచేసి గెలవాలని భావిస్తే రాజకీయ పార్టీ పెట్టుకోండి లేదా బిజెపి టికెట్‌పై పోటీచేయాలని సూచించారు. వందేళ్లు గడిచినా ఆయన విజయవంతం కాలేరని ఆమె పేర్కొన్నారు. మూడుపేర్లు వైస్‌ఛాన్సలర్‌పదవికిసూచించాల్సి ఉందని, మీకు ధైర్యం ఉంటే మీరు అసెంబ్లీలో ఆమోదించిన బిల్లుపై సంతకంచేసి ముఖ్యమంత్రి ఛాన్సలర్‌గా వ్యవహరించేందుకు సానుకూలం కావాని ఆమె సూచించారు. బ్రిటిష్‌కాలంలో కేవలం మూడే మూడు యూనివర్సిటీలున్నాయని, ఇపుడు మనకు 44నుంచి 45 యూనివర్సిటీలు వచ్చాయన్నారు. గవర్నర్ స్వయంగా ఈవర్సిటీలన్నింటికీ వైస్‌ఛాన్సలర్లను నియమిస్తారా అని బెనర్జీ ప్రశ్నించారు. ఇటీవలికాలంలో గవర్నర్‌ఆనందబోస్



వివిధయూనివర్సిటీలకు వైస్‌ఛాన్సలర్లుగా పలువురిని ఎంపిక చేయడంపై ఆమె ధ్వజమెత్తారు. ఝార్‌గ్రామ్ వర్సిటీ ఏర్పాటయిందని, కానీ ఇప్పటివరకూ రిజిస్ట్రారు, వైస్ ఛాన్సలర్లు లేరని ఆమె పేర్కొన్నారు. మేం ఎవరిపేరును పంపించినా వారిని కాదని ఆయన బిజెపి సానుభూతిపరులను నియమిస్తున్నారని, తమ ప్రధాన కార్యదర్శికి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలిస్తామని, ఈ కార్యక్రమం అంతా ఉన్నత విద్యాశాఖ పరిధిలోనిదని, రిజిస్ట్రార్‌ను సత్వరమే నియమించాల్సి ఉందని ఆమె సూచించారు. ప్రస్తుత గవర్నర్ బిజెపి కనుసన్నల్లోనే నడుస్తున్నారని ఆవైఖరిని ఎంతమాత్రం సహించబోమని ఆమె వెల్లడించారు. కేరళనుంచి రప్పించి వారిని విసిలుగా నియమిస్తున్నారని, మాస్నేహితులు కూడా కేరళనుంచి వచ్చి ఇక్కడ ఉంటున్నారని, పదేళ్ల బోధనానుభవం ఖచ్చితంగా ఉండాలని, అయితే ఆలియా వర్సిటీకి కేరళకు చెందిన విద్యాశాఖలో ఎలాంటి సంబంధంలేని ఒక ఐపిఎస్‌ను నియమించారని మమతా బెనర్జీ ఆరోపించారు.

# సిఇసి,ఇసి నియామక ప్యానెల్ నుంచి చీఫ్‌జస్టిస్ మినహాయింపు
## కొత్త బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టిన కేంద్రం

**న్యూఢిల్లీ,ఆగస్టు 10:** దేశ అత్యున్నతస్థాయి ఎన్నికల సంఘంలో కమిషనర్ల నియామక ప్రక్రియలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని మినహాయించే చట్టాన్ని కేంద్రం తీసుకువచ్చింది. ఈ కొత్త బిల్లుతో ఇపుడు ప్రభుత్వం, న్యాయవ్యవస్థలమధ్య మరింతగా అగాధం పెరిగిపోతుంది.ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకం, సేవల నిబంధనలు, కాలపరిమితికి సంబంధించిన 2023 బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఉన్నతస్థాయి ఎన్నికల సంఘం అధికారులను రాష్ట్రపతి నియమిస్తారని, ఇందుకు సంబంధించి ఒక ప్యానెల్ ఉంటుందని, అందులోప్రధానమంత్రి, ప్రతిపక్షనేత, కేంద్ర కేబినెట్ మంత్రులు మాత్రమే సభ్యులుగా ఉంటారన్నారు. సుప్రీంకోర్టు 2023 మార్చినెలలో ఇచ్చి, తీర్పును నిస్తేజపరిచేవిదంగా ఈ బిల్లు ఉందని న్యాయనిపుణులు చెపుతున్నారు. ఇప్పటివరకూ ప్యానెల్‌లో ప్రధానమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్షనేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులు సభ్యులుగా ఉండేవారు. ఒక స్పష్టమైన చట్టం వచ్చేంతవరకూ ఈ తీర్పు అమలులో ఉంటుందని కూడా ఆనాడు సుప్రీంతీర్పులో ప్రస్తావించింది. ఇపుడు ప్రవేశపెట్టిన బిల్లులో సెర్చికమిటీ ఐదుగురి పేర్లను పరిశీలిస్తుందని, ప్రధాని ఆధ్వర్యంలోని ప్యానెల్‌లో కేబినెట్ కార్యదర్శి, మరో ఇద్దరు కేంద్ర కార్యదర్శులు ఉంటారన్నారు. చీఫ్ ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్లకు సంబంధించి అర్హతలు వారు కేంద్ర సర్వీసుల్లో సెక్రటరీ స్థాయిలోపనిచేసి ఉండాలి. ఆసక్తికరమైన అంశం ఏమిటంటే ఢిల్లీ స్పెషల్‌పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం కూడా ఇదేవిధంగా సుప్రీంకోర్టు రూలింగ్ ఇచ్చింది. 2014లో ఇచ్చిన ఈరూలింగ్‌లో సిబిఐ డైరెక్టర్ నియామకానికి సంబంధించి సుప్రీంకోర్టు చీఫ్‌జస్టిస్ ప్యానెల్‌లో కొనసాగాలని సూచించింది. ఇపుడు కేంద్రం సుప్రీం చీఫ్‌జస్టిస్‌ను మినహాయిస్తూ తెచ్చిన బిల్లువల్ల మరో వివాదం చెలరేగనున్నది. జడ్జిల నియామకాలనుంచి వివాదాస్పద చట్టాలు ఢిల్లీ సేవల చట్టంపరంగా కేంద్రం, సుప్రీంకోర్టులమధ్య వివాదం నడుస్తూనే ఉంది. రాజ్యాంగానికి ఒక మౌలిక ప్రాథమిక పరిధి ఉందని, ఆ పరిధిని పార్లమెంటు కూడా మార్చడానికి వీలులేదని సుప్రీం న్యాయవ్యవస్థ భావిస్తోంది.

# యుద్ధానికి సిద్ధంకండి.. సైన్యానికి కిమ్ ఆదేశాలు!

**ప్యాంగ్యాంగ్, ఆగస్టు 10:** ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ సైన్యాన్ని యుద్ధానికి సిద్ధం చేస్తున్నట్లు ఆ దేశం వెల్లడించింది. ఇందులో భాగంగా ప్రస్తుతం ఉన్న ఓ కీలక సైనిక జనరల్‌ను తొలగించి ఆయన స్థానంలో కొత్త వ్యక్తిని నియమించినట్లు వెల్లడించింది. అలాగే ఆయుధాల ఉత్పత్తిని పెంచాలని, సైనిక సన్నాహాలను వేగవంతం చేయాలని



సూచించినట్లు తెలిపింది. గురువారం జరిగిన సెంట్రల్ మిలిటరీ కమిషన్ సమావేశంలో పాల్గొన్న కిమ్, శత్రువులపై దాడి చేసేందుకు సిద్ధంగా ఉండాలని సైనికాధికారులను ఆదేశించినట్లు సమాచారం. ప్రస్తుతం సైనిక జనరల్‌గా ఉన్న పాక్-సు-ఇల్ స్థానంలో కొత్త జనరల్‌గా రి యాంగ్ గిల్‌ను నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఈ నెల 21 వరకు అమెరికా, దక్షిణ కొరియా చేపట్టబోయే సంయుక్త సైనిక విన్యాసాలపై కిమ్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు ఆ దేశ మీడియా పేర్కొంది. అమెరికా, దక్షిణ కొరియా సైనిక విన్యాసాలకు ప్రతిగా ఉత్తరకొరియాలో తయారైన కొత్త ఆయుధాలతో యుద్ధ విన్యాసాలు చేపట్టాలని, దళాలను సిద్ధం చేయాలని సైన్యాన్ని ఆదేశించినట్లు తెలిపింది. గత వారం ఆయుధ కర్మాగారాలను సందర్శించిన కిమ్ క్రూజ్ క్షిపణి ఇంజిన్లు, మానవరహిత గగనతల వాహనాల నిర్మాణాలను త్వరితం చేయాలని అధికారులకు సూచించారు. అలాగే భారీ దాడులకు ఉపయోగించే రాకెట్లను, కొత్తగా అందుబాటులోకి తెచ్చిన ఖండాంతర బాలిస్టిక్ క్షిపణినీ ఆయన పరిశీలించారు. వాటితోపాటు ఆయుధ కర్మాగారాల్లో రైఫిళ్ల పనితీరును కిమ్ స్వయంగా పరిశీలించిన ఫోటోలను ఆ దేశ మీడియా విడుదల చేసింది. మరోవైపు ఉక్రెయిన్‌పై దాడికి రష్యాకు ఉత్తర కొరియా ఆయుధాలు, సరఫరాలు చేస్తోందని అమెరికా ఆరోపించింది. ఈ ఆరోపణలను రష్యా, ఉత్తర కొరియాలు కొట్టిపారేశాయి. రష్యాతో ఆయుధ సహకార ఒప్పందాల కోసమే కిమ్ ఆయుధ కర్మాగారాలను సందర్శించారని నిపుణులు చెబుతున్నారు.

# పాకిస్థాన్ పార్లమెంటు రద్దుకు షరీఫ్‌ప్రభుత్వం సిఫారసు
## ఆపద్ధర్మ ప్రభుత్వం ఏర్పాటుకు రాష్ట్రపతి ఆదేశం

**ఇస్లామాబాద్, ఆగస్టు 10:** పాకిస్థాన్‌లో ముదిరిన రాజకీయ సంక్షోభంలో ప్రస్తుత షెహబాజ్‌షరీఫ్‌ప్రభుత్వం పార్లమెంటును రద్దుచేసింది. నేషనల్ అసెంబ్లీగా పిలిచే పార్లమెంట్‌ను రద్దుచేసి ఆపద్ధర్మ ప్రభుత్వ ఏర్పాటుకు కసరత్తులుచేస్తోంది. సార్వత్రిక ఎన్నికలకోసమే ప్రధాని షరీఫ్ పార్లమెటు రద్దుకు సిఫారసుచేసినట్లుప్రకటించారు. అప్పటివరకూ కేర్‌టేకర్ ప్రభుత్వం ఏర్పాటవుతుంది. అయితే వచ్చే ఎన్నికల్లో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ పోటీచేసేందుకు అర్హత కోల్పోయారు. అయనపై ఐదేళ్లపాటు నిషేధం విధిస్తూ ఎన్నికల సంఘంప్రకటించింది. ఖాన్‌ను అవినీతికి సంబంధించిన కేసులో జైలుకు పంపించిన సంగతి తెలిసిందే. 2022నుంచి ఆయన పదవీచ్యుతి జరిగిన తర్వాత ఆయనపై 141 కేసులు నమోదయ్యాయి. ఇక సార్వత్రిక ఎన్నికలకోసం సిద్ధం అవుతున్న పాక్‌లో రానున్న 90 రోజులకుగాను తాత్కాలికప్రధానిని



నియమించేందుకు పాకిస్థాన్ అధ్యక్షుడు ప్రస్తుత ప్రభుత్వానికి గడువు ఇచ్చారు. అయితే ప్రభుత్వం మాత్రం చ్చే ఏడాదివరకూ ఎన్నికలు జాప్యం జరుగుతాయని చెపుతోంది. పాకిస్థాన్‌ప్రభుత్వం ఎన్నికలు వాయిదాకే ప్రాధాన్యతనిస్తోంది. భద్రత, రాజకీయ సవాళ్లు, ఆర్థిక సంక్షోభం వంటివి ప్రభుత్వాన్ని మరింత నిర్వీర్యంచేసాయని వాదిస్తోంది. పాకిస్థాన్‌లో నెలకొన్న ఈ అనిశ్చితి అగ్రరాజ్యం అమెరికాను అప్రమత్తంచేసింది. పాకిస్థాన్‌లో సత్సంబంధాలున్నాయని, ప్రస్తుత అనిశ్చితి ఎంతమాత్రం ఉపేక్షించకూడదని, రెండుదేశాలమధ్య ఉగ్రవాదంపై పోరాటంలో భావసారూప్యత ఉన్నదని శ్వేతసౌధం అధికారి జాన్‌కిర్బీ పేర్కొన్నారు. కాగా 2018లో ఎక్కువ సీట్లను గెలిచిన పాకిస్థాన్‌తెహ్రీక్ ఇనాస్ఫ్ పార్టీ ఈసారి ఎన్నికల్లో అదృశ్యం అవుతుందని అధికార పార్టీ చెపుతోంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మరోవైపు మిలిటరీ కూడా తన కార్యాచరణను అమలుసిద్ధం అవుతున్నట్లు సమాచారం. 1947లో స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాతనుంచి పాకిస్థాన్‌లో మూడుసార్లు ఆర్మీతిరుగుబాటుజరిగింది. మరోసారి దేశంపై ఈ తిరుగుబాటుజరిగే ప్రమాదం ఉందన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంకోసం జనసేనకు పట్టం కట్టండి

- విశాఖ ప్రజలకు పవన్ కళ్యాణ్ పిలుపు
- వారాహి విజయయాత్ర బహిరంగ సభ
- అధిక సంఖ్యలో పాల్గొన్న జనసమూహం



**విశాఖపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కారానికి జనసేనకు పట్టం కట్టాలని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ పిలుపునిచ్చారు. గురువారం విశాఖలోని జగదాంబ జంక్షన్‌లో జరిగిన వారాణి విజయ యాత్ర బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 3వ విడత కార్యక్రమంలో పాల్గొనడానికి గురువారం విశాఖ వచ్చిన నేపథ్యంలో ఆయనకు జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విశాఖ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం మధ్యాహ్నం నగరంలోని ఒక ప్రముఖ హోటల్ నందు జనసేన పార్టీలు చేరికల కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ సమక్షంలో పార్టీలోకి మాజీ మంత్రి పడాల అరుణ చేరారు. పవన్‌కళ్యాణ్ స్వయంగా ఆయన చేతుల మీదుగా కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తన పార్టీలోకి ఎవరు వచ్చిన ఆహ్వానిస్తూ గౌరవిస్తామని ఆయన తెలిపారు. పవన్‌కళ్యాణ్ వారాహి విజయయాత్ర షెడ్యూల్ ప్రకారం గురువారం సాయం త్రం జగదాంబ జంక్షన్ వద్ద ప్రారంభమైంది. ఈ సందర్భంగా పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ ముందుగా విశాఖ ప్రజలకు అభివాదం చేశారు అనంతరం ఆయన ప్రసంగించారు. విశాఖపట్నం తనకు ఓనమాలు నేర్పించిందని విశాఖను కొనియాడారు. ముందుగా వైసీపీ నాయకులపై ధ్వజం ఎత్తారు. వైసీపీని విమర్శిస్తున్న నేపథ్యంలో వైసీపీ నాయకులు తన గొంతు నులిపేద్దాం అని ఎదురు చేస్తున్నారని మండిపడ్డారు. విశాఖ చాలా ప్రశాంత నగరం విశాఖ అని అన్నారు. భూమిని అడ్డగోలుగా దోచుకుంటున్నారు. దౌర్జన్యం చేసే వైసీపీని ఆంధ్ర నుంచి తన్ని తగిలే వరకు ఉత్తరాంధ్ర నుంచి జనసేన నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. గత ఎన్నికలలో నేను చెప్పాను వైసీపీకి ఓటు వేయకండి అని చెప్పాను. ఐదు సంవత్సరాలు భరించాల్సి వుంటుందన్నారు. వీళ్ల వర్గం తెలంగాణలో భూములను దోచుకున్నారు. రుషికొండ ఎందుకు వుంది సునామీ, తుఫాన్ వచ్చిన అది అడ్డుగోడగా పనిచేస్తుందని కానీ ఈరోజు దోచేస్తున్నారు. మీరు ఒకసారి జనసేన వైపు చూడండి నావంక చూడండి అని కోరారు. ఇసుక విషయంలో కూడా దౌర్జన్యం చేస్తున్నారు. జనసేన పార్టీకి ప్రజలే అండాదండా అని మీరు పెట్టిన పరీక్షకు ఓడిపోతే మీరు నను న్న గుండెల్లో పెట్టుకున్నారన్నారు. ఏ విషయం అవగాహన లేకుండా మాట్లాడనూ అధ్యయనం చేసి మాట్లాడుతాను. కేంద్రం నుంచి రిపోర్టు తీసుకుంటూను 30 వేల మంది అమ్మాయిలు మిస్ అయ్యారు కానీ 150 మంది ఎక్కువగా విశాఖ నుంచి మాయమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడపిల్లల భద్రత నాకు చాలా ముఖ్యమైన అని, మహిళలు రాజకీయాలలోకి రావాలని ఆ మూలాలు విశాఖ నుంచి రావాలి అని కోరారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ నాయకులు ఎక్కువగా తిట్టండి బాగా బలపడతాను అని అన్నారు. నేను ఏమి చెప్పిన అధ్యయనం చేసి మాట్లాడుతాను. పెందుర్తి వాలంటీర్లు గురించి మాట్లాడాను వారంతా నా సోదరులు సోదరీమణులను అని తెలిపారు. వాలంటీరీ వ్యవస్థ అంటే గౌరవ అని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మీ చేత తప్పులు చేయిస్తున్నారు. వాలంటీర్లు సేకరించిన డాటా ఎక్కడికి వెళుతుందో తెలుసా మీకు హైదరాబాద్‌లో వున్న ఒక సంస్థకు వెళ్తుంది. నేను వ్యవస్థలను బలోపేతం చేయడానికి వున్నాను అని తెలిపారు. ఇక్కడ ఎవరో కూర్చుని ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పరిపాలించుకుంటాం అంటే కుదరదు వారి ఆటలు సాగనివ్వ ను అని తెలిపారు. మీరు ఎలాంటి వ్యక్తిని గద్దినెక్కించారు దోచుకునే వ్యక్తికి మీరు ఓటు వేశారని ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని దోచుకునే వ్యక్తికి గద్దినెక్కించారు. అనేక హామీలను తుంగలో తొక్కారు, తెలంగాణా నుంచి వారిని తన్నితగిలేశారని వివరించారు. ఏయూను ప్రక్షాలన చేస్తాము అని తెలిపారు. సహజ వనరులు మన ఉమ్మడి సొత్తు ఒక్క జగన్ కోసం ఇవ్వలేదు ఎమ్మెల్యేలు కోసం ఇవ్వలేదు అని అన్నారు. ఇసుక వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నట్లు తనను భవననిరా్మణ వ్యక్తులు కలిశారని తెలిపారు. విశాఖ రుణం తీర్చుకోలేదని తెలిపారు. ఓడిపోయినా విశాఖ ప్రజలు తనను గుండెల్లో పెట్టుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఇంతమంది వుండి ఏమి చేయగలుగుతున్నాము అని ప్రశ్నించారు. జనసేనకు ఓటు వేయండి పవన్ కళ్యాణ్ వంక చూడండి అని తెలిపారు. విశాఖ ఏయూలోని వున్న సమస్యలను ఏకరవు పెట్టారు వీసీని సూటిగా ప్రశ్నించారు. మీ మీద కేంద్రానికి రిపోర్టు చేస్తాను అని హెచ్చరించారు. దీనిని వైఎస్ జగన్ ఏయూను భ్రష్టుపట్టించారు. జగన్ మీద జగన్ ఎమ్మెల్యేల మీద కాంట్రాక్టర్స్‌పై సంబంధిత ఫైల్ కేంద్రం దగ్గర వుందని తెలిపారు విశాఖలో చాలా అవకతవకలు జరుగుతున్నాయని తెలిపారు. అమ్మఒడికి విచిత్రమైన అర్ధం చెప్పారు. టీచర్స్‌కి జీతాలు ఇవ్వరు, వివిధ ప్రాంతాలలో 125 ఎకరాలు తాకట్టు పెట్టింది ఈ ప్రభుత్వం. రాష్ట్ర ముఖ్యమంత్రిని వ్యాపారవేత్తగా అభివర్ణించారు. డబ్బు పిచ్చి ఎక్కువ అని ముఖ్యమంత్రిపై మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరి వద్ద డబ్బు వుంటే చూడలేని మనస్తత్వం అని తెలిపారు. అనంతరం ప్రజా గాయకుడు గద్దర్‌కి ఘన నివాళులు అర్పించారు.

# జగ్గయ్యపేటలో దేవాదాయశాఖ నియంత్రణలోని 10 మఠం దుకాణాలు సీజ్

**జగ్గయ్యపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట జగ్గయ్యపేట పట్టణంలో దేవాదాయశాఖ నియంత్రణలోని పది మఠం దుకాణాలను ఉభయకృష్ణా జిల్లాల దేవాదాయశాఖ సహాయ కమిషనర్ కె శాంతి ఆధ్వర్యంలో అధికారులు సీజ్‌చేశారు. గురువారం దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్, కార్యనిర్వహణాధికారులతో మెరుపువేగంలో తనిఖీలు చేసేందుకు జగ్గయ్యపేట విచ్చేసిన ఏసి శాంతి శ్రీబ్రహ్మానందస్వామి మఠానికి సంబంధించిన దుకాణాలు నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తిస్తూ అప్పటికప్పుడే లీజుదారులను వారి సామాగ్రి సర్దుకునే అవకాశం కూడా ఇవ్వకుండా తాళాలువేసి సీజ్‌చేశారు. దీంతో ఆయా దుకాణాల్లో చేతివృత్తులు, చిరు పరిశ్రమలు నడుపుకునే వారు ఘొల్లుమన్నారు. అనంతరం బలుసుపాడు రోడ్‌లోగల స్వయంభూ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఆలయ పరిధిలోని దుకాణాలు, ఆలయ ప్రాంగణంలో శాఖాపరమైన నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించారు. దుకాణాల ద్వారా సమకూరే లీజును దాదాపు దశాబ్ధం కాలంగా ప్రభుత్వానికి చెల్లించ కుండా ఉన్న పరిస్థితుల గురించి అర్చకులు, ఇఓలను ప్రశ్నించి తెలుసుకున్నారు. ఆలయ ట్రస్టీలుగా కొనసాగిన చౌడవరపు వంశస్తులు ఆలయ నిర్వహణకు సంబంధించిన వివరాలు, లోపాల గురించి ఏసి శాంతికి వెల్లడించారు. అయితే అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలిస్తామని, తమకు అందవచ్చిన ఫిర్యాదులపై విచారణ జరిపేందుకే తాను వచ్చానని తెలిపారు. పట్టణంలోని ధనశైల శ్రీరామాలయం, శ్రీరంగనాయకస్వామి దేవాలయాలను కూడా సందర్శించి జరుగుతున్న పనుల గూర్చి విచారణ చేస్తామన్నారు. కాగా ఈకార్యక్రమంలో దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ఫణికుమార్, పలువురు కార్యనిర్వహణాధికారులు పాల్గొన్నారు.



దేవాదాయశాఖ నియంత్రణలోని మఠం దుకాణాలను సీజ్‌చేస్తున్న ఉభయకృష్ణా జిల్లాల దేవాదాయశాఖ సహాయ కమిషనర్ శాంతి, అధికారులు.

# ప్రపంచ బ్యాంకులో ఉద్యోగం సాధించిన తెలుగు అమ్మాయి కిలారు ఇందు




**విజయవాడ, ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:** మన రాష్ట్రానికి చెందిన కిలారు ఇందు పర్యావరణపై ప్రపంచస్థాయి గుర్తింపును తీసుకుని వచ్చింది.వాతావరణ కాలుష్యం పెరిగిపోతున్న భూతాపాన్ని నియంత్రించడం,మానవ జాతికి మేలు చేయాలన్న ఆకాంక్షతో ఆమె చేపట్టిన పరిశోధనలు,కార్యక్రమాలు వరల్డ్‌బ్యాంక్ దృష్టిని ఆకర్షించాయి.ఆమె ప్రతిభకు మెచ్చి ఏకంగా తమ ప్రధాన కార్యాలయంలోనే ఉదో్యగం చేసే అవకాశం ఇచ్చింది.దక్షిణాసియా విభాగ పర్యవేక్షకురాలిగా ఉద్యోగం కల్పించింది.కిలారు నీలిమ కృష్ణాజిల్లా పెనమలూరు ప్రాంతానికి చెందిన అచ్చమైన తెలుగు యువతి. ఆమె తల్లిదండ్రులు మాధవి, సత్యనారాయణ సామాన్య మధ్యతరగతి కుటుంబానికి చెందిన వారు,.సత్యనారాయణ గెస్ట్ లెక్కరర్‌గా పనిచేస్తున్నారు.ఆధ్యాత్మిక ప్రసంగాలు,యువతకు స్ఫూర్తి నిచ్చే అంశాలపై మార్గదర్శనం చేస్తారు.చిన్నప్పటి నుంచే సమాజ అభివృద్ధిపై కుమార్తెకు ఉన్న అబిరుచిని గమనించిన సత్యనారాయణ ఆ దిశగా కుమార్తెను ప్రోత్సహించారు.చిన్నతనం నుంచే చదువులో రాణించి ఇందు కంప్యూటరస సైన్స్ ఇంజినీరింగ్ పూర్తి చేసారు.పర్యావరణప పరిరక్షణపై తనకున్న ఆసక్తితో ఎంఎస్‌లో పబ్లిక్ పాలసీ కోర్సును ఎంచుకున్నారు.అమెరికాలోని యూనివర్శిటీ ఆఫ్ విస్కాన్సిన్ మాడిసన్‌లో చేరారు. ఎంఎస్ చదువుతున్నప్పుడే బ్యాటరీ వాహనాల వినియోగం,పర్యావరణానికి అవి చేస్తున్న మేలుపై పరిశోధనలు చేపట్టారు.బ్యాటరీ తయారు చేయడానికి వినియోగించే ముడిసరుకు సేకరణపై అధ్యయనం చేసారు.ఆమె ప్రతిభను చూసి మొదటి సెమిస్టరుల్లోనే విశ్వవిద్యాలయం రూ.65లక్షల స్కాలర్‌షిప్‌ను ఇచ్చింది.ఈ నేపథ్యంలో ఇందు పర్యావరణ పరిరక్షణలో ప్రపంచ ఖ్యాతిని గాంచిన టీమ్‌స్మీడింగ్ అనే ప్రొఫెసర వద్ద పనిచేస్తూ తన ప్రతిభకు మరింత మెరుగుపెట్టారు.రెండేళ్ళలో పర్యావరణ పరిరక్షణపై 25 పరిశోధనలు సమర్పించారు. యూనివర్శిటీ సా న్నతకోత్సవ సభలో తొలి ఫ్లాగ్‌బేరల్ అవకాశాన్ని దక్కించుకున్నారు.ఈ ఘనత సాధించిన తొలి విదేశీ విద్య ఇందు కావడం విశేషం.ఇందు ప్రతిభగాను అవుట్ స్టాండిగ్ స్టూడెంట్,బెస్ట్ స్టూ డెంట్ పాంప్లాయ్‌గా గోల్డెన్ బ్రిక్, బెస్ట పియోర్ ప్రైజ్ విన్నర్,బెస్టు పేపరు ఇన్ సైన్స్‌అండ్ పాలసీ ఇలా .పలు విభాగాలకు ఎంపికయ్యారు.ఆమె పరిశోధనలను మెచ్చిన ప్రపంచ బ్యాంక్ దక్షిణాసియా విభాగ ఎన్విరాన్‌మెంట్ కన్సల్టెంట్‌గా ఉద్యోగమిచ్చింది.జీ4 వీసాతో కొలువు దక్కించుకున్నారు.

# వీగిన 'అవిశ్వాసం'

≫ సభ్యులు సభనుంచి వాకౌట్‌చేసారు. ప్రధాని మోడీ తన ప్రసంగంలోమణిపూర్‌లో అల్లర్లపై చర్చించేందుకు కాదనిప్రతిపక్షాల రాజకీయ లబ్ధికోసమే అవిశ్వాసమని ఎండగట్టారు. అవిశ్వాసం ప్రకటించిన ప్రతిసారి తాము మరింత శక్తివంతం అవుతున్నామని, అవిశ్వాసం మాకు కలిసొస్తుందని చెప్పారు.

**మణిపూర్‌లో శాంతిస్థాపనకు నాది హామీ: ప్రధాని**

మణిపూర్ సోదరసోదరీమణులకు పార్లమెంటు మొత్తం అండగా నిలుస్తుందని, మణిపూర్ సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ప్రధాని నరేంద్రమోడీ లోక్‌సభలోప్రకటించారు. మణిపూర్‌లో జరుగుతున్న హింసాకాండ ఇపుడు తగ్గిందని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటున్నారన్నారు. అవసరమైన ప్రాంతాల్లో మరింత కఠినంగా వ్యవహరించక తప్పదన్నారు. మణిపూర్‌లో సాధారణపరిస్థితిని తీసుకువచ్చేందుకు ఇటు కేంద్రం అటు రాష్ట్రం రెండూ కూడా అవిరళ కృషిచేస్తున్నాయని, త్వరలోనే మణిపూర్‌ప్రజలు శాంతియుత వాతావరణంలో నివసిస్తారని ఆయన భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ రాజకీయాల కారణంగానే మణిపూర్‌లో ఈపరిస్థితి దాపురించిందని, ఆనాడు రామ్‌మనోహర్‌లోహియా సైతం స్వయంగా నాటిప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ ఈశాన్య విధానాలను విమర్శించారని, దీనివల్ల ఈశాన్య రాష్ట్రాల్లో వేర్పాటువాదం ఉద్యమాలుప్రారంభం అవుతాయని ఆనాడే హెచ్చరించారని పేర్కొన్నారు. అవిశ్వాసంపై జరిగిన చర్చలో సుమారు గంటన్నరకుపైగాప్రసంగించిన ప్రధానిమోడీ మణిపూర్‌పై హోంమంత్రి అమిత్‌షా ఇప్పటికే సోదాహరణంగా వివరించారని, ప్రతిపక్షం మాత్రం రాజకీయాలుచేస్తోందనిమండిపడ్డారు. కర్ణాటకలో ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాతనే ఆపార్టీనాయకులు యుపిఎకు సమాధికట్టేసారని, ఆనాడే తాను సంతాపం ప్రకటించానని, వారు సజీవంగా ఉండేందుకు ఇపుడు ఎన్‌డిఎ మద్దతు కూడా తీసుకున్నారని, అలవాటుప్రకారం ఎన్‌డిఎ పదం తస్కరించి రెండు ఐలనుచేర్చారని, ఒక ఐ వారి అహంకారానికి నిదర్శనం అయితే మరో ఐవారి అస్థిరతకు నిదర్శనమని పేర్కొన్నారు. అవిశ్వాస తీర్మానంప్రవేశపెట్టిన ఇండియా కూటమికి సభలో సంఖ్యాబలం గురించి కూడా తెలుసని, విపక్ష బలం లేదని గుర్తించినా వారు ప్రవేశపెట్టడం వారికి అలవాటుగా మారిందని అన్నారు.

# లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన కోటపాలెం విఆర్వో శ్రీనివాసరావు

**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), ఆగస్టు 10 ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లాలోని రణస్థలం మండలంలో కోటపాలేం గ్రామ రెవెన్యూ అధికారి పి శ్రీనివాసరావు కొత్తపేట (విజయనగరం)లో తన నివాసంలో రూ.20వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా అవినీతి నిరోధకశాఖ అధికారులకు పట్టుబడ్డాడు. గురువారం జరిగిన ఈ సంఘటన రణస్థలం తహసీల్దార్ కార్యాలయంలో కలకలం రేపింది. శ్రీకాకుళం ఏసీబీ డిఎస్పీ బివివిఎస్ రమణమూర్తి తెలిపిన వివరాల ప్రకారం గొర్లె వరలక్ష్మీ కుటుంబానికి కోటపాలేం గ్రామంలో భూములున్నాయి. ఆభూముల విషయంలో బంధువులతో కోర్టు వివాదాలున్నాయి. ఆభూములకు ఇరుపార్టీలు పట్టాదారు పాసుపుస్తకముల కోసం ధరఖాస్తు చేసుకున్నారు. విజయనగరంలో నివాసం ఉంటున్న వరలక్ష్మీ తనకు అన్యాయం జరుగుతోందని పట్టాదారు పాసుపుస్తకములు ఇవ్వకుండా బంధువులు అడ్డుపడుతున్నారని ఆమె ఇటీవల స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆ ధరఖాస్తు విఆర్వో శ్రీనివాసరావు వద్దకు చేరింది. దింతో ఆయన గొర్లె వరలక్ష్మిని రూ.30వేలు లంచం ఇస్తే స్పందన పిర్యాదుకు సంబంధించి అనుకూలంగా నివేధికను ఇస్తానని, అలాగే పట్టాదారు పాసుపుస్తకములు కూడా ఆమె పేరున ఇస్తానని,



లంచం ఇవ్వని పక్షంలో రిపోర్ట్ వ్యతిరేకంగా ఇవ్వడంతో పాటు ఆమె తరుపు బంధువులకు పాసుపుస్తకాలు ఇచేస్తామని బెదిరింపులకు పాల్ప డ్డారు. చివరికి రూ.20వేలు ఇవ్వా లని విఆర్వో డిమాండ్ ఆమెకు డిమాండ్ చేయడంతో ఆమె ఏసీబీ అధికారులకు పిర్యాదు చేశారు. ఆమె పిర్యాదు మేరకు ఏసీబీ అదికారులు విఆర్వోను తన నివాసంలో రూ.20 వేలు లంచం తీసు కుంటుండగా పట్టుకున్నారు. ఆయ నను అదుపు లోకి తీసుకున్నారు. అనంతరం ఏసీబీ అధికారులు రణస్థలం తహసీల్దార్ కార్యాయంలో కూడా విచారణ చేపట్టారు. ఏసీబీకి చిక్కిన విఆర్వో శ్రీనివాసరావును విశాఖ ఏసీబీ కోర్టులో హాజరుపరుస్తామని డీఎస్పీ రమణమూర్తి తెలిపారు. ఈదాడిలో సిఐలు కె భాస్కరరావు, బి హరి, సిబ్బంది పాల్గొన్నారు.

# 29న నాగార్జునవర్సిటీ స్నాతకోత్సవం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్టు 10, ప్రభాతవార్త :** వర్సిటీ స్నాతకోత స్వం ఈనెల 29న నిర్వహించనున్నట్లు విసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ వెల్లడించారు.39,40వ స్నాతకోత్స వాన్ని నిర్వహించేందుకు సంబంధిత ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించార.ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ వర్సిటీ చాన్సలర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వర్సిటీ స్నాతకోత్సవం నిర్వహించుకునేందుకు తేదిని ఖరారు చేశారని వివరించారు.ఈ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిధిగా నాక్ డైరెక్టర్ ఆచార్య గణేషన్ కన్నాభిరామ్ హాజరుకానున్నారు.వర్సిటీ అందించే గౌరవ డాక్టరేట్ ను పాలగుమ్మి సాయినాథ్ కు అందించనున్నట్లు విసీ తెలిపారు.వర్సిటీ ఇప్పటికే స్నాతకోత్సవానికి సంబంధించి పిహెచ్‌డిలు ఎంఫిల్ డిగ్రీలు,పోస్టు గ్రాడ్యుయేషన్ బంగారు పథకాలు,సర్టిఫికెట్‌లు అందుకునే వారి జాబితాను దాదాపు సిద్దం చేశారు.సా న్నతకోత్సవానికి సంబంధించి వర్సిటీ పలు కమిటీలను నియమించింది.ఈ కమిటీలు ఎప్పటికప్పుడు సమావేశమవుతూ స్నాతకోత్సవాన్ని విజయవంతం చేసేందుకు కృషిచేయాలని విసి సూచించారు.యూనివర్సిటీకి స్నాతకోత్సవం ఒక పండుగ లాంటిదని ఈ సందర్భంగా ఆయన వివరించారు.అలాగే వర్సిటీలో శుక్రవారం గాన గంధర్వ పద్మ విభూషణ్ డాక్టర్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం స్కూల్ ఆఫ్ ఫెర్ఫార్మింగ్ అండ్ ఫైన్ ఆర్ట్స్ కోర్స్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.బాలసుబ్రహ్మణ్యం కాంస్యవిగ్రహాన్ని కూడా ఏర్పాటుచేయనున్నారు.



## చేనేత కళా వైభవ పరిరక్షణ యువత బాధ్యత

- యువజనాభ్యుదయం, క్రీడలశాఖ ముఖ్యకార్యదర్శి వాణిమోహన్

**విజయవాడ,ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:** చేనేత హస్త కళా వైభవాన్ని పరిరక్షించు కోవలసి ఉందని,దేశంలో వ్యవసాయం తరువాత అత్యధికంగా ఈ రంగంపైనే ఆధారపడి జీవిస్తున్నారని యువజనాభ్యుదయం. క్రీడలు, పురావస్తు శాఖ ముఖ్యకార్యదర్శి, కమీషనరహ్ డాక్టర్ వాణిమోహన్ అన్నారు. ఇప్పటికే దేశంలో పురాతన కళలు కొన్ని అంతరించి పోయాయని, వారసత్వం సంపదగా చేనేత కళాకారుల, కళా నైపుణ్యానికి అదక్షం పడుతున్న చేనేత ఉత్పత్తులన ప్రోత్సహించాలన్నారు. నగరంలోని పటమట మెరిస్టెలా కాలేజీ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న చేనేత వస్త్ర ప్రదన్నన, విక్రయ కేంద్రాన్ని గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ యువతను ఆకర్పించే దిశలో చేనేత ఉత్పత్తులు ఉన్నాయన్నారు.

# కేంద్ర నిధులను దారి మళ్లిస్తున్న జగన్ సర్కార్

- సర్పంచ్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- బిజెపి రాష్ట్ర కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి



**తిరుపతిరూరల్, ఆగస్టు10 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని పంచాయతీలకు కేటాయించిన రూ.8కోట్ల రుపాయాలను జగన్మోహన్‌రెడ్డి సర్కార్ దారి మళ్ళించిందని బిజెపి రాష్ట్ర కార్యధర్శి విష్ణువర్ధన్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో జగన్ సర్కార్ రాష్ట్రంలో పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని ఆరోపిస్తూ గురువారం తిరుపతి ఆర్డీఓ కార్యాలయ ముందు బిజెపి, జనసేన పార్టీ శ్రేణులు పెద్దఎత్తున అందోళన చేపట్టారు. ఈ అందోళన కార్యక్రమంలో బిజెపి నేత విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ రాష్ట్రంలోని పంచాయతీల అభివృద్ధికి కేటాయించిన నిధులను పక్కదారి పట్టించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. స్వయం ప్రతిపత్తి కలిగిన గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా జగన్మోహన్‌రెడ్డి సర్కార్ ఎండగడుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. సి.ఎం. జగన్మోహన్‌రెడ్డి పంచాయతీ వ్యవస్థను గాలికొదిలేసి, సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలపై పడ్డారన్నారు. ప్రజలకు, రైతులకు సేవలు అందించడంతో పాటు గ్రామ పంచాయతీలను కూడా అభివృద్ధి చేయాలన్నారు. గ్రామ పంచాయతీలకు అన్యాయం చేస్తున్న వైకాపా తీరుకు నిరసనగా బిజెపి, జనసేనలతో కలిసి అందోళన చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 14,15వ ఆర్థిక సంఘం పంచాయతీలకు కేటాయించిన నిధులను ఆయా గ్రామ పంచాయతీ ఖాతాలలో జమ చేసే వరకు విశ్రమించం అన్నారు. ఆర్డీఓ కార్యాలయంపై ముందు రోడ్డుపై భైఠాయించి అందోళన చేపట్టిన బిజెపి, జనసేన పార్టీ శ్రేణులు పోలిసులు అరెస్ట్ చేసారు. కార్యకర్తలను అడ్డు తొలగించి, ట్రాఫిక్‌ను క్లియర్ చేసారు.

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కోలా ఆనంద్, సామంచి శ్రీనివాస్, అజయ్‌కుమార్, సుబ్రమణ్యం, విశ్వనాథ్, డాక్టర్ శ్రీహరి, కట్టమంచి చంద్రబాబు, జనసేన నాయకులు రాజారెడ్డి, సుభాషిణి, కీర్తన, బాబ్జి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సభకు పోటెత్తిన జనసంద్రం

-కొత్తూరు సభలో రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధిపై సవాల్ విసిరిన చంద్రబాబు

**శ్రీకాకుళం, ఆగస్టు 10 ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలిలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు బహిరంగ సభకు గురువారం పాతపట్నం నియోజకవర్గం నలుమూలల నుంచి జనం



పోటెత్తారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సభను ఉద్దేశించి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకుంటూ గతంలో ఎన్నిసార్లు కొత్తూరు వంటి మారుమూల మండలాలన్ని సందరిర్శంచానో అడిగి తెలుసుకున్నారు. వంశధార ప్రాజెక్టు అభివృద్ధి పూర్తిగా కుంటు పడిందపోయిందంటూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సాగునీటి ప్రాజక్టుల పరిస్థితి దయనీయ స్థితిలో ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తిగా ఆగిపోవడానికి పూర్తి బాధ్యత మన సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డే అన్నారు. తెలుగుదేశం పార్టీ హయాలంలో సాగునీటి ప్రాజెక్టులు కోసం ఐదేళ్లలో ఎంత ఖర్చు పెట్టాం ప్రస్తుతం వైకాపా ప్రభుత్వం నాలుగున్నరేళ్లుగా ఎంత ఖర్చు పెట్టిందో సభా ముఖంగా వైకాపా ముఖ్యమంత్రితో జగన్‌రెడ్డితో పాటు మంత్రులకు సవాల్ విసిరారు. అలాగే అన్ని రంగాల్లో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పన మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు లేక పక్కదారిపడుతున్నారని గుర్తు చేశారు. అధికారం కోసం ఎన్నికల సమయంలో అనేక వాగ్దానాలు పలికిన పనికిమాలిన సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎక్కడ నీ జాబ్ క్యాలెండర్, ఎంత మందికి ఉద్యోగ అవకాశాలు ఇచ్చావ్, ప్రజలకు ప్రజాక్షేత్రంలో సమాధానం చెప్పాలంటూ సవాళ్లు విసిరారు. ఏం సైకో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి రాష్ట్రానికి ఎన్ని పరిశ్రమలు తెచ్చావు, ఎంత మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించావో చెప్పాలంటూ చంద్రబాబు డిమాండ్ చేశారు. రైతులకు సాగునీరు అందించడంలో విఫలం డ్వాక్రా మహిళలకు నైపుణ్య శిక్షణలు అందించడంలో వైఫల్యం అంటూ తీవ్ర స్థాయిలో ఆయన మండిపడ్డారు. నిత్యావసర సరుకుల ధరల నియంత్రణ, పెట్రోల్ ధరలు, గ్యాస్ ధరలు పెంచడం అంటూ రాష్ట్ర ప్రజలపై బాదుడే బాదుడు అంటూ ప్రజలను ఉత్తేజపరుస్తూ ఆయన ప్రసంగం సాగడం విశేషం. అయ్యా సైకో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఇక చాలు ఈ అవనీతి పాలన ఇక రాష్ట్రంలో వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలన అంటే ఏమిటో నీకు చూపిస్తామంటూ ముఖ్యమంత్రిపై వ్యంగ్యంగా ఆయన చమత్కరించారు. చంద్రబాబు ప్రసంగం ముఖ్యంగా యువత మహిళల అభివృద్ధే ధ్యేయంగా సాగింది. వైకాపా ప్రభుత్వంపై మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విమర్శలు గుప్పిస్తున్న ప్రతిసారి సభకు హాజరైన జనం చప్పట్లతో హోరెత్తించారు. వీటితో పాటు రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం ఖాయమంటూ రాష్ట్రాభివృద్ధి కోసం అన్ని రంగాల అభివృద్ధి తెదేపా పార్టీ చేపట్టనున్న భవిష్యత్తు ప్రణాళిక గురించి ప్రజలకు ఆయన వివరించారు. చంద్రబాబు ఆద్యంతం యువత కేరింతలతో సాగడం శుపరిణామంగా రాజకీయ విశ్లేషకులు చెబుతుండడం విశేషమనే చెప్పాలి.

# బోళా శంకర్ టిక్కెట్లు పెంపునకుఅనుమతినివ్వని ఎపి ప్రభుత్వం

**విజయవాడ,ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:** చిరంజీవీ హీరోగా నటించిన బోళాశంకర్ చిత్రం టిక్కెటు ధరలు పెంపుపై ఏపీ రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతను ఇచ్చింది.తగిన డాక్యుమెంట్లు సమర్పించినందున టిక్కెట్లు పెంపుకు అనుమతినిచ్చేది లేదని తెల్చిచెప్పింది.ఇందుకు సంబంధించి ఫ్యాక్ట్ చెక్‌ను వెల్లడించింది. ప్రభుత్వ నిబంధనలను అనుసరించే బోళాశంకర్ పెంపుకు అనుమతినివ్వలేదని తెల్చిచెపి ంది,ఇందుకు రాజకీయ కారణాలు లేవని తెలిపింది.బోళాశంకర్ సినిమా టిక్కెట్టు ధరల పెంపుకు సంబంధించి చిత్ర యూనిట్ చేసుకున్న దరఖాస్తు అసంపూర్తిగా ఉందని,మరిన్ని అంశాలపై వివరాలు అందజయాలని ఏపీ రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు ఇప్పటికే ప్రకటించాయి.ఏపీలో 20శాతం చిత్రీకరనప, హీరో,హీరోయిన్ రెమ్యునరేషన్ కాకుండా సినిమా బడ్జెట్ రూ.100 కోట్ల వ్యయం తదితర వివరాలు దరఖాస్తులో జత చేయలేదని,వాటిని ఇవ్వాలని ప్రభుత్వం కోరింది.గురువారం మధ్యాహ్నం దాటిన తరువాత కుడా ఈ విషయంలో చిత్ర యూనిట్ ఇందుకు సంబంధించి తగిన వివరాలు ఇవ్వలేదని ప్రభుత్వం స్పష్టం చేసింది.ఈ పరిస్థితుల నేపథ్యంలో చిత్ర నిర్మాణ యూనిట్ ప్రభుత్వం అడిగిన వివరాలను ఇచ్చేందుకు సమాయత్తమైందంటున్నారు.ఇప్పటికే చిత్ర నిర్మాణానికి కథానాయక,నాయిక రెమ్యూనరేషన్ కాకుండా రూ.101కోట్లు వ్యయం అయినట్లు సమాచాం తెలిపామని,ఇతర వివరాలు అందిస్తామని చిత్రయూనిట్ ప్రభుత్వానికి తెలిపింది.లభించిన సమాచారాన్ని అనుసరించి బోళా శంకర్ సినిమా టిక్కెట్లు విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది.ఈ సినిమా ఈ నెల11న విడుదల కానున్నది.

# 2400 కి.మీ మైలురాయి చేరుకున్న 'యువగళం'

ఎత్తిపోతల పథకానికి శిలాఫలకం - మహాప్రభంజనం ఆనందంగా ఉంది: పాదయాత్రలో నారా లోకేష్

**అమరావతి, ఆగస్టు 10, ప్రభాతవార్త ప్రతినిధి:** సైకో పాలనపై సమరశంఖం పూరిస్తూ జనగళమే 'యువగళం'గా తాను ప్రారంభించిన చారిత్రాత్మక పాదయాత్ర మహాప్రభంజనమై సాగుతూ పెదకూరపాడు నియోజకవర్గం దొడ్లేరులో 2400 కిలోమీటర్ల మైలురాయిని చేరుకోవటం ఆనందంగా ఉందని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. ఈసందర్భంగా ఎత్తిపోతల పథకానికి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.. దీంతో పెదకూరపాడు నియోజకవర్గంలో సాగు, మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. అవ్వా,తాతల ఉసురుపోసుకుంటున్న జగన్మోసపురెడ్డి: రాష్ట్రంలో జగన్మోసపురెడ్డి అవ్వా, తాతల ఉసురు పోసుకుంటు న్నారని లోకేష్ విమర్శించారు. దొడ్లేరులో అనసూయమ్మ అనే అవ్వకు పెన్షన్ నిలిపివేశా రన్నారు. అధికారంలోకి వచ్చాక పెన్షన్‌ను రూ.3వేలకు పెంచుతానని చెప్పిన జగన్మో సపురెడ్డి ఆ పని చేయక పోగా, రాష్ట్రవ్యాప్తంగా 6 లక్షల మంది వృద్ధుల పెన్షన్లను కోసేశారని అన్నారు. అబద్ధాలు, మోసం, వంచనకు ప్రతిరూపమైన జగన్‌ను సాగనంపేందుకు ఇలాంటి లక్షలాది అవ్వతాతలు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారని లోకేష్ అన్నారు.



పల్నాడుజిల్లా తెదేపా ముఖ్యనేతలతో నారా లోకేష్

# ఆదివాసీ దినోత్సవం నాడు భూదాతకు ఘన సత్కారం



- గిరిజనుల అభ్యున్నతికి 20 ఎకరాల భూమిని దానం చేసిన మహోన్నత వ్యక్తి వంతల రామస్వామి - భూదాతను సత్కరించిన అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పాడేరు ఐటిడిఏ పీవో అభిషేక్ ఉమ్మడి జిల్లాపరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, పాడేరు నియోజక వర్గ శాసనసభ్యురాలు కొత్తగుల్లి భాగ్యలక్ష్మి, ట్రైకార్ చైర్మన్ శతకం బుల్లిబాబులు... జోలిపుట్టు పంచాయితీ సర్పంచ్‌గా 2001 నుంచి 2019 వరకు వరుసగా మూడుసార్లు పంచాయితీ సర్పంచ్ గాను రెండుసార్లు మండల పార్టీ ప్రెసిడెంట్‌గా మండలాన్ని ఏలిన హ్యాట్రిక్ సర్పంచ్ వంతాల రామస్వామి

11లో

# ప్రజా సమస్యల పరిష్కారానికి జనసేనకు పట్టం కట్టండి

- విశాఖ ప్రజలకు పవన్ కళ్యాణ్ పిలుపు - విశాఖలో వారాహి విజయ యాత్ర బహిరంగ సభ - అధిక సంఖ్యలో పాల్గొన్న జనసమూహం











విశాఖపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారానికి జనసేనకు పట్టం కట్టాలని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ పిలుపునిచ్చారు. గురువారం విశాఖలోని జగదాంబ జంక్షన్‌లో జరిగిన వారాణి విజయ యాత్ర బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 3వ విడత కార్యక్రమంలో పాల్గొనడానికి గురువారం విశాఖ వచ్చిన నేపథ్యంలో ఆయనకు జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విశాఖ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం మధ్యాహ్నాం నగరంలోని ఒక ప్రముఖ హోటల్ నందు జనసేన పార్టీలు చేరికల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ సమక్షంలో పార్టీలోకి మాజీ మంత్రి పడాల అరుణ చేరారు. పవన్‌కళ్యాణ్ స్వయంగా ఆయన చేతుల మీదుగా కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తన పార్టీలోకి ఎవరు వచ్చిన ఆహ్వానిస్తూ గౌరవిస్తామని ఆయన తెలిపారు. పవన్‌కళ్యాణ్ వారాహి విజయయాత్ర షెడ్యూల్ ప్రకారం గురువారం సాయం త్రం జగదాంబ జంక్షన్ వద్ద ప్రారంభమైంది. ఈ సందర్భంగా పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ ముందుగా విశాఖ ప్రజలకు అభివాదం చేశారు అనంతరం ఆయన మిగతా 11లో

## ఇంగ్లీషు పరిజ్ఞానంతో దక్షిణాది ప్రగతి

- ఆంగ్ల మాధ్యమం పాఠశాలల్లో ఆంధ్ర రాష్ట్రం ముందంజ

: ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త

భారతదేశంలో ఉత్తరాదితో పోల్చితే దక్షిణాధి రాష్ట్రాలు ఎక్కువ ప్రగతి సాధించాయని జాతీయ అంతర్జాతీయ నిపుణులు, మేధావులు చెబుతుంటారు వింధ్య పర్వతాలకు దిగువన ఉన్న రాష్ట్రాల్లో సర్వతోముఖ అభివృద్ధికి ప్రధాన కారణాల్లో ఒకటి బ్రిటిష్ వారి పాలన నుంచి పాలన నుంచి మంచి పనిముట్టుగా అందివచ్చిన ఇంగ్లీష్ భాష అనేది అందరూ అంగీకరించే విషయం ఈ అంశాన్ని గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో ఇంగ్లీషు మీడియం పాఠశాలల సంఖ్య పెంచడానికి నాలుగేళ్ల క్రితమే ప్రయత్నాలు ప్రారంభించింది. ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన విద్యార్థులు అన్ని విధాలా ఎదగడడానికి దోహదం చేస్తుంది 20వ శతాబ్ధంలో బ్రిటిష్ వారి పాలనలోనే దక్షిణాది సాధించాయి. ఈ వంద సంవత్సరాల్లో దక్షిణాది ప్రాంతం ఇండియాలోనే గాక ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధికి చిహ్నాంగా రూపుదిద్దుకుంది. ఇంగ్లీష్ భాష వలస పాలకుల నుంచి వారసత్వంగా వచ్చిన సంపద అని కొందరు విమర్శిస్తారు. రాష్ట్రంలో ఇవ్వకపోవడం వల్ల కొంత నష్టం జరిగింది. ఈ విషయం గుర్తించిన పాలకులు ఇప్పుడు ఆంగ్ల మాధ్యమంలో విద్యాభోదనకు మిగతా 11లో

## రీసర్వే ప్రక్రియ వేగవంతం చేయాలి

ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ ప్రధాన కమిషనర్ (సిసిఎల్ఎ) సిద్ధార్థ జైన్



విశాఖపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త

రీసర్వే ప్రక్రియ ప్రభుత్వ నిర్ధేశిత సమయంలోగా పూర్తి చేసేందుకు కృషి చేయాలని సిసిఎల్ఎ సిద్ధార్ధజైన్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం జిల్లాలో జరుగుతున్న రీసర్వే ప్రగతి గూర్చి అన్ని జిల్లాల కలెక్టర్లు జాయింట్ కలెక్టర్‌తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ సిద్ధార్ధజైన్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ధేశించిన గడువు అనగా ఆగస్టు 2023 నెలాఖరులోగా రీసర్వే పనులు పూర్తి చేయాలన్నారు.

వివిధ కార్యకలాపాల సమయంలో రీసర్వే సిబ్బంది ఎదుర్కొంటున్న సాంకేతిక సమస్యలు సాఫ్ట్వేర్ సమస్యలు, ఇతర సమస్యల గురించి చర్చించారు. ఫైనల్ ఆర్ఓఆర్ ఆయిన గ్రామాల్లో 100 శాతం స్టోన ప్లాన్టేసన్ పూర్తి చేయాలన్నారు. భూహక్కు పత్రాలు ముద్రణ కోసం మాడ్యూల్‌లో ఉన్న క్లరికల్ కరక్షన్స్ అన్ని క్లియర్ చేయాలన్నారు. జిల్లా కలెక్టరు డా. ఎ మల్లికార్జున మాట్లాడుతూ ఫైనల్ ఆర్ఒఆర్ పూర్తియిన గ్రామాలలో స్టోన్ ప్లాంటేషను పూర్తిచేస్తున్నట్లు తెలిపారు. జిల్లా నిర్ణీత షెడ్యూలు ప్రకారం రీసర్వే పూర్తిచేయుటకు చర్యలు తీసుకుంటున్నామని ఫైనల్ ఆర్ఒఆర్ స్టోన్ ప్లాంటేషను, ఇ-కెవైసీ సకాలంలో పూర్తిచేస్తామని ప్రభుత్వ భూములు రోడ్లు గుర్తించి హద్దులు నిర్ణయిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాధన్ జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు ఆర్డిఓలు భాస్కర్‌రెడ్డి, హుస్సేన్ సాహెబ్, సర్వే అసిస్టెంట్ డైరక్టర్ సూర్యరావు పాల్గొన్నారు.

## యుజిడి లైను కొరకు చింతల ఆగ్రహారంలోనే సర్వే



విశాఖపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త

జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ

పెందుర్తి నియోజకవర్గం పరిధిలోని చింతలగ్రహారం గుండా యుజిడి లైను వెంకటాపురం పంపుహౌస్ తీసుకువెళ్లుటకు స్థల పరిశీలన చేస్తున్నట్టు జివిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. గురువారం ఆయన పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్‌రాజు, 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడుతో కలిసి పెందుర్తి పరిధిలోని చింత ఆగ్రహారం రోడ్డు మార్గం గుండా వెంకటాపునం పంపుహౌస్‌కు మురుగు నీరు తీసుకువెళ్లుటకు యుజిడి పైపు లైన్ వేయు నిమిత్తం రోడ్డు స్థల ఒప్పందం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పెందుర్తి సుజాతనగర్, పాపిరాజుపాలెం, బిఆర్టిఎస్ రోడ్డు చినముషిడివాడ తదితర ప్రాంతాలలోని మురుగు నీటిని పైపుల ద్వారా వెంకటాపురం పంపింగ్ హౌస్‌కు అక్కడ నుంచి నరవ మురుగునీటి శుద్ధి కర్మాగారానికి తీసుకెళ్లే మార్గంలో చింతలాగ్రహారం గ్రామం నుంచి వెళ్లవలసి ఉన్నందున స్థానికులతో మాట్లాడి స్థలసేకరణపై ఒప్పందం జరిగిందన్నారు. చింత అగ్రహారం మీదుగా ఎస్టిపి ఐప్ లైన్ వెళ్లడం వలన ఆ ప్రాంతంలో ప్రజా జీవనానికి ఎటువంటి ఆటంకం కలగకుండా పాడైన చోట్లల్లా సీసీ రోడ్డు బిటి రోడ్లు పునర్నిర్మాణం చేసేందుకు అంగీకరించడంతో పాటు ఆ ప్రాంత ప్రజలకు అవసరమైన తాగునీరు సదుపాయం అంచలంచలుగా అందిస్తామన్నారు. అనంతరం పెందుర్తి శాసనసభ్యులు మాట్లాడుతూ విశాఖ నగరంలో మురికినీటిని శుద్ధిచేసి పరిశ్రమలకు మొక్కలకు వినియోగించడం జరుగుతుందన్నారు. చింతలగ్రహారం రోడ్డు మార్గం గుండా యుజిడి పైపు లైన్ వేయుటకు ఆ గ్రామ ప్రజలు ముందుకు వచ్చినందుకు శాసనసభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు పర్యవేక్షక ఇంజనీర్ వినయ్‌కుమార్ కార్యనిర్వాహక ఇంజనీర్లు దిలీప్‌రాజ్ సంతోషి, ఏసిపి డిఈ, ఏఇ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులు

రాజ్యసభ సభలో విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు



విశాఖపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త

కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద పబ్లిక్ ప్రైవేట్ రంగాలకు చెందిన పలు కార్పొరేట్ సంస్థలు వ్యక్తులు ఇతర సంస్థల నుంచి ప్రసుత్త ఆర్ధిక సంవత్సరంలో ఇప్పటి వరకు 34,35 కోట్ల రూపాయల నిధులు నేషనల్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఫండ్ (ఎన్ఎస్‌డిఎఫ్)కు సమకూర్చినట్టు క్రీడల శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు రాజ్యసభలో గురువారం వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ క్రీడాకారులు క్రీడా సంస్థలను ప్రొత్సహించేందుకు కేంద్ర తమ మంత్రిత్వ శాఖ ఏటా అందించే నిధులకు అదనంగా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద ఎన్ఎస్‌డిఎఫ్‌కు నిధులు సమకూర్చుతున్నట్టు తెలిపారు. గత ఆర్ధిక సంవత్సరంలో సీఎస్ఆర్ ద్వారా కింద 43.88 కోట్ల రూపాయలు సమకూర్చినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా క్రీడాకారులు క్రీడావిభాగాల అభివృద్ధి నిరంతరం ప్రక్రియని అన్నారు. తమ మంత్రిత్వ శాఖ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా రూపొందించిన స్పోర్ట్స్ ప్రమోషన్ స్కీమ్‌లో భాగంగా నేషనల్ స్పోర్ట్స్ ఫెడరేషన్ స్కీం ఖత్రో ఇండియా స్కీం సహాయంతో ఎన్ఎస్‌డిఎఫ్‌కు అదనంగా క్రీడాకారుల శిక్షణ క్రీడల అభివృద్ధికి మిగతా 11లో

## కేంద్రానికి టిడిపి ఎందుకు మద్దతిస్తుందో అడిగావా అమ్మా పురంధేశ్వరి

రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి



జగదాంబ, ఆగస్టు 13, ప్రభాతవార్త

ప్రత్యేక హోదా ఇవ్వమన్నా, వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపమన్నా...అవి విధానపరమైన నిర్ణయాలంటూ తప్పించుకుంటావ్ కదా చెల్లమ్మా, ఫక్తు టిడిపి ఏజెంట్‌లా మారిపోయి, మీ పార్టీకన్నా సమాజిక వర్గం, బావగారి పార్టీ ఎక్కువైపోయిందా అమ్మా పురందేశ్వరి? కేంద్రానికి టిడిపి ఎందుకు మద్దతిస్తున్నదో అడిగావా అమ్మా పురందేశ్వరి? అని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి ప్రశ్నించారు.

## ఆరిలోవ ప్రాంతంలో ఫిష్ మార్కెట్ యార్డ్ ఏర్పాటుకు వినతి



విశాఖపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త

ఆరిలోవ ప్రాంతంలో ఫిష్ మార్కెట్ యార్డ్ ఏర్పాటు విషయమై గురువారం జివిఎంసి కమిషనర్ సాయిశాంత్‌వర్మను జివిఎంసి కార్యాలయంలో మజీ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్, విశాఖ జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు కోలాగురువులు, మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ విజయ, స్థానిక మత్స్యకార నాయకులు కలిశారు. ఆరిలోవ ప్రాంతంలో ఫిష్ మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయవల్సిన అవసరాన్ని జివిఎంసి కమిషనర్‌కు విన్నవించారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే ఫిష్ మార్కెట్ యార్డ్ ఏర్పాటుకు ప్రయత్నిస్తామని తెలియజేశారు.

## అట్టహాసంగా ఎమ్మెల్యే గొల్ల బాబూరావు జన్మదిన వేడుకలు

తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు, వివిధ శాఖల ఉద్యోగులు

మీ రుణం తీర్చుకోలేను : ఎమ్మెల్యే గొల్ల బాబూరావు



11లో

# వైఎస్సార్ పార్టీ ఆవిర్భావం నుంచి ఎమ్మెల్యే గొల్ల



### జగన్‌కు అండగా ఉన్నారు-బొడ్డేడ ప్రసాద్

పాయకరావుపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త

పేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు వైఎస్సార్ పార్టీ ఆవిర్భావం నుండి జగన్‌కు అండగా ఉన్నారని ఆపార్టీజిల్లాఅధ్యక్షులు బొడ్డేడప్రసాద్ అన్నారు. గురువారం ఎమ్మెల్యేగొల్ల పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని జిల్లాపబ్లిక్‌వింగ్ అధ్యక్షులు దగ్గుపల్లిసాయిబాబా ఆధ్వర్యంలో జరిగిన కేక్‌కటింగ్ కార్యక్రమంలో జిల్లాఅధ్యక్షులు బొడ్డేడ ప్రసాదరావు, జిల్లా వ్యవసాయ సలహా అభివృద్ధిమండలిచైర్మన్ చిక్కాల రామారావు ముఖ్య అతిదులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బొడ్డేడప్రసాదరావు మాట్లాడుతూ జిల్లాపార్టీనుండి ఆయన జన్మదినం సంధర్భంగాశుభాకాంక్షలు తెలియచేస్తున్నట్లు చెప్పారు. సామాన్యులకు సైతం అందుబాటులో ఉండే వ్యక్తి గొల్లబాబూరావుగా చెప్పారు.ఆయన న్యాయకత్వ ంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ రానున్న ఎన్నికలలో పాయకరావుపేటనియోజకవర్గంలోవిజయదుందుబి మ్రోగించాలన్న ఆశాభావం వ్యక్తంచేసారు. అనంతరం దగ్గుపల్లిసాయిబాబా నేతృత్వంలోపిహెచ్‌సి వద్ద రోగులకు రొట్టెలు పాలు పండ్లు పంపిణీచేసారు. ఈకార్యక్రమంలో జెడ్పీటిసి లంకసూరిబాబు, ఇసరపుతాతారావు, మోహన్, పిరాధిసూరిబాబు, అచ్చీలు, జొన్నకూటి సూరిబాబు, గుల్లానాగు, వంగలపూడిరాము, దారాసురేష్, పక్కుర్తిలవకుమార్, కేశనకుర్తిసత్తిబాబు, అంబటి రాంబాబు, అన్నవరం, పులిసీతారత్నం తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణకై అవగాహన కలిగియుండాలి

### అంగన్‌వాడీల్లో పిల్లలకు ఆల్బండెజాల్ మాత్రలు వేయించిన సిడిపిఓ

కొయ్యూరు, ఆగస్టు10, ప్రభాతవార్త



నులిపురుగులవల్ల కలిగే అనర్థాలు, అటుపై వాటిని నివారించేమార్గాలపై ప్రతీఒక్కరూ అవగాహనప కలిగియుండాలని కొయ్యూరు ఐసిడిఎస్‌ప్రాజెక్టు సిడిపిఓ విజయకుమారి అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవాన్ని పునస్కరించుకుని గురువారం ప్రాజెక్టుపరిధిలోని పలుఅంగనవాడికేంద్రాలలో పిల్లలకు ఆల్బండెజాల్ మాత్రలు మింగించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ-1నుండి 19సంవత్సరాల మద్యవయసు పిల్లలకు ఈ మాత్రలు మింగించాలన్నారు. ప్రతీఒక్కరూ తమ పిల్లలు పరిశుభ్రతపాటించేలా జాగ్రత్తవహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగనవాడికేంద్రాల కార్యకర్తలు, హెల్పర్లు, పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కంతారం, ఆర్‌జెపాలెం పిహెచ్‌సిల్లో 'డివార్మింగ్‌డే'

### విద్యార్థులకు మాత్రలు వేసిన వైద్యాధికారులు భాగ్యలక్ష్మి, సంపత్

కొయ్యూరు, ఆగస్టు10, ప్రభాతవార్త





జాతీయ నులిపురుగు నివారణదినం సంధర్భంగా గురువారం మండలంలోని కంతారం, రాజేంద్రపాలెం ప్రాధమిక ఆరోగ్యకేంద్రాల పరిధిలో డివార్మింగ్‌డే కార్యక్రమం నిర్వహించారు. కంతారం పిహెచ్‌సివైద్యాధికారి డా.భాగ్యలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పి, ఎఎన్‌ఎం, హెల్త్‌అసిస్టెంటు తదితర వైద్యసిబ్బంది కలిసి పిహెసిపరిధిలోని పలుపాఠశాలలకువెళ్లి విద్యార్థులకు నులిపురుగు నివారణామాత్రలు వేసారు. అలాగే చేతులు,పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అలాగే రాజేంద్రపాలెం పిహెచ్‌సి వైద్యాధికారి డా.సంపత్‌బాబు, సిహెచ్‌ఓ ప్రశాంత్, తదితర వైద్యసిబ్బంది కలిసి పిహెచ్‌సి పరిధిలోని కొయ్యూరు గిరిజనసంక్షేమ ఆశ్రమపాఠశాల బాలురు-2ను సందర్శించి, విద్యార్థులు మాత్రలు అందించి, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అలాగే మారుమూల యు.చీడిపాలెం, డౌనూరు పిహెచ్‌సిల పరిధిలోకూడా డివార్మింగ్‌డే నిర్వహించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మేరీ మాటీ - మేరా దేశ్

అరకులోయ, ఆగస్టు 10, ప్రభాతవార్త



అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు మహిళా కళాశాలల జాతీయ సేవా పథకం ఆద్వర్యంలో మేరీ మాటీ - మేరా దేశ్ కార్యక్రమం జరిగింది. దీనిలో బాగంగా కళాశాలల నిర్వాహకులు, విధ్యార్థులు బారీ ర్యాలి చేసారు. ఈ సందర్భంగా కళాశాలల ప్రిన్సిపాల్స్ డాక్టర్ కె భరత్ కుమార్ నాయక్, డాక్టర్ సిహెచ్ రామకృష్ణ లు మాట్లాడుతూ దేశ ప్రధాని మోడీ ప్రారంభించిన ప్రతిష్ఠాత కమైన ఈ కార్యక్రమంలో విధ్యార్థులందరూ పాల్గొనడం అభినందనీయమన్నారు. విధ్యార్థులు దేశ ప్రగతికి కృషి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓలు పి నాగబాబు, వై విజయలక్ష్మి, ఎం అనితాకుమారి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె పుష్పరాజు, ఐక్యూఏసి కో ఆర్డినేటర్ డాక్టర్ పి కొండబాబు, అధ్యాపకులు ఎల్ ఎం ఎస్ గణేష్, పి సుందరి రాణీ, డాక్టర్ ఎం కృష్ణ మోహన్, బి గురయ్య, ఎస్ రాజు, ఎస్ గోపాలకృష్ణ, జి సంధ్య, వి కామేశ్వరరావు, ఎస్ అప్పారావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ ర్యాలీ

రాజవొమ్మంగి, ఆగస్టు 10, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగిలో గురువారం పిహెచ్‌సి వైద్యాధికారిణి డా.యామిని ప్రియ ఆద్వర్యంలో జాతీయ నులిపురుగులు నివారణ దినోత్సవ ర్యాలీ జరిగింది. ఈసందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆహారంతో తీసుకునే సమయంలో చేతులు శుభ్రత పాటించకపోవడం, కూరగాయలు, పండ్లు శుభ్రం చేయకుండా వినియోగించడం, చంటిపిల్లలు పట్టి ఆటలు ఆడటం వంటి పద్ధత్తుల్లో నులిపురుగులు ఏర్పడుతాయన్నారు. నులిపురుగుల వలన చిన్నారుల్లో ఎదుగుదల లేకపోవడంతోపాటు రక్తహీనత సమస్య వస్తుందన్నారు. కడుపులో నులిపురుగులు రాత్రి పూట మలద్వారం దగ్గరకు చేరి పిల్లలు ఇబ్బందులు పడతారన్నారు. నివారణకు ప్రభుత్వం ద్వారా ఇస్తున్న డీవార్మింగ్ మాత్రలను తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో డా.యామినిప్రియ, యంపిహెచ్ఇఒ కోసూరి లక్ష్మణరావు, హెచ్‌వి రమణమ్మ, పార్మాసిస్ట్ దుర్గ, స్టాఫ్‌నర్స్ నరం నాగలక్ష్మి, హెల్త్‌అసిస్టెంట్లు కంచెం శ్యామూల్, శింగిరెడ్డి పద్ధరాజు, యం.యల్. హెచ్‌పిలు మురళి, రమ్య, కుమారి, ఎఎన్‌ఎమ్ నూకాలమ్మ, పాతర మంగయ్యమ్మ, ఎల్ టి.నాగేశ్వరరెడ్డి, ఆశవర్కర్లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# బడిబయట చిన్నారులు.. ప్రభుత్వ పథకాల ప్రగతిపై సమావేశం


రాజవొమ్మంగి, ఆగస్టు 10, ప్రభాతవార్త



అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయంలో గురువారం యంపిడిఒ యల్.యాదగిరేశ్వరరావు బడిబయట చిన్నారులు, సంక్షేమ పథకాలపై సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమావేశాన్ని నిర్వహించారు. బడిబయట విద్యార్థులు సర్వే ఎంత వరకూ జరిగిందని ఆరా తీసారు. వాహనమిత్ర, అమ్మఒడి, కళ్యాణమస్తు పథకాలపై సమీక్షించారు. ఈకార్యక్రమంలో యంపిడిఒ యల్.యాదగిరేశ్వరరావు, యంఇఒ కె.తాతబ్బాయిదొర, కంప్యూటర్ ఆపరేటర్ మనోహర్, 16 సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# నులిపురుగులు మాత్రలు పంపిణీ

గొలుగొండ అగస్టు 10, ప్రభాతవార్త



జాతీయ నులుపురుగులు దినోత్సవం సందర్భంగా 1నుండి 19 సంవత్సరాల వయస్సుకలిగిన పిల్లలకు తప్పని సరిగా నులిపురుగుల మాత్రలు మిగించాలని జెడ్పిటీసి సుర్ల వెంకటగిరిబాబు అన్నారు. డాక్టర్లు శ్యామ్‌కుమార్, మదుసూదనరావుతో కలసి అంగవాడీల్లో పిల్లలకు మాత్రులు పంపిని చేసారు. పిల్లల్లో తలెత్తే అనారోగ్యలకు కారణం కడుపులో పెరిగే వివిద చెడు కీటకాల ద్వారా తరచు పిల్లలు జబ్బుపడతారని అన్నారు. ప్రభుత్వమే ఉచింతగా మందులు సరఫరా చేసి అన్ని పాఠశాలలు,అంగనవాడీల్లో పిల్లలకు ఈ రోజు మిగ్రించడం జరుగుతుందన్నారు. ప్రతీ పిల్లవాడిచే నులిపురుగుల మాత్రలు తప్పగా వేసుకోనేలా చూడాలన్నారు. గొలుగొండ పిహెచ్‌సి చుట్టుప్రక్కల ఉన్న అంగనవాడీలు, పాఠశాలల్లో విద్యార్ధిని విద్యార్థులచే బిల్లలను మింగించారు. ఈరోజు కాకుండా మరలా ఈనెల 17న మిగిలిపోయిన పిల్లలకు మాత్రలు ఇవ్వడం జరుగుతుందిన డాక్టర్ శ్యామ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,అంగనవాడీలు,వైద్య సిబ్బంది పాల్గోన్నారు.

# సిహెచ్ నాగాపురంలో ఓట్లు తికమక

### ఆర్‌డిఓకు ఫిర్యాదు

గొలుగొండ అగస్టు 10,ప్రభాతవార్త



మండలంలో సిహెచ్ నాగాపురం పంచాయితీలో ఓటరు జాబితాలో ఓట్లు తిగమగా నమెదు అయ్యాయని అనర్సీపట్నం ఆఆర్‌డిఓ హెచ్‌డి జయరాంకు టిడిపి,జనసేనా నాయకులు ఫిర్యాదు అందించారు. గత ఏన్నికల నాటికి 7వవార్డులో ఉన్న ఓట్లు ప్రస్తుతం ఆరో వార్డులోకి మారాయని ప్రదాన ఆరోపనగా ఈ ఫిర్యాదు అందిచాచు. అయితే ఓటర్ జాబితాలో మార్పులు జరిగాయని పరిశీలించి పాత జాబితా ప్రకారం సరిచేయాలని కోరారు. అతక మంద గొలుగొండ మండల ఏన్నికల అధికారి సీతామహలక్ష్మీని కలసి ఇదే ఫిర్యాదును గ్రామలో ఉన్న తెలుగుదేశం మాజీ జెడ్పిటీసి తారకవేణుగోపాల్ ,సర్పంచ్ కోలగాన రామారావు,బోప్పన ప్రసాద్,జనసేన నాయకులు శివ అధ్వర్యంలో ఫిర్యాదు చేసారు. గత ఏన్నికలకు నేటికి ఏందకు మార్పు వచ్చిదని వీరివాదన. ఈ విషయం పరిశీలిస్తామని ఏన్నికల అధికారి తెలిపారు. పలువులు గ్రామ నాయకులు పాల్గోన్నారు.

# నా మట్టి - నా దేశం మహోన్నతం



### ఎమ్మెల్యే - చెట్టి ఫాల్గుణ

అరకులోయ, ఆగష్టు 10, ప్రభాతవార్త

జన్మనిచ్చిన నేల తల్లిని, స్వేచ్ఛగా జీవించేందుకు అవకాశం కల్పించిన దేశాన్ని గౌరవించుకునేలా చేపట్టిన దేశాన్ని గౌరవించుకునేలా చేపట్టిన నా మట్టి - నా దేశం కార్యక్రమం ఎంతో మహోన్నతమైందని అరకులోయ శాశన సభ్యులు చెట్టి ఫాల్గుణ అన్నారు. గురువారం స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కార్యక్రమం కు సంబందించిన శిలాఫలకాన్ని ఆవిష్యరించి, పంచ ప్రాణ్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కార్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎందరో మహానీయుల త్యాగం ఫలితంగా భారత దేశానికి స్వాతం త్ర్యం వచ్చిందని చెప్పారు. దేశ భక్తిని పెంపొందించునేందుకే నా భూమి - నా దేశం కార యృక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. వారిని గ్రామ స్థాయి నుంచి స్మరించుకోవడమే ప్రధాన లక్ష్యంగా పలు కార్య క్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేల తల్లికి నమస్కారం - వీరులకు వందనాలు అనే కార్యక్రమం ఈ నెల 15 వ తేదీ వరకు జరుతుందని చెప్పారు. కాగా ఈ కార్య క్రమంలో బాగంగా అరకులోయ నియోజకవర్గం పరిది లో 14 లక్షల 60 వేల మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ మట్టి ని కాపాడు కోవాలి, చెట్లును కాపాడుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో తహసీల్దారు వేణుగోపాల్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపిఓ జగదీశ్వరావు, ఈసి జగదీష్, టిఏ ఆనంద్, పంచాయతీ ఫీల్డు అసిస్టెంట్ జీనబంద్, పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, ఈఓ రాజ్ కుమార్, అరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కిల్లో రాజా రమేష్ బోస్, ఎంపిపి రంజపల్లి ఉషారాణి, ఎంపిటిసి ఎల్ బి భీమరాజు, శతృఘ్న, వైసిపి నాయకులు శెట్టి వెంకటరావు, గాసి, ముఖీ సాంబయ్య, తిరుపతి, రామారావు, శ్రీ వెంకన్న ఆలయ కమిటీ నాయకుడు చందు పాడి తదితరులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ 50వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం

రాజవొమ్మంగి, అగష్టు 10, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి యంపిపి పాఠశాల ఆవరణలో గురువారం యుటిఎప్ 50 ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం అద్యక్షులు దాసరి పైడిమల్లి, ప్రధాన కార్యదర్శి పొట్టబోయిన రమణ అద్యక్షతన జరిగింది. యుటిఎప్ జెండాను రాష్ట్ర కౌన్సిలర్ మఠం ఉదయ్ ఆవిష్కరించారు. సీందర్భంగా పైడిమల్లి మాట్లాడుతూ యుటిఎప్ ఉద్యమసారధులు కామ్రేడ్ చెన్నుపాటి లక్ష్మయ్య, అప్పారి వెంకటస్వామి, రామిరెడ్డి, సూర్యనారాయణరాజు ఆద్వర్యంలో అగష్టు 10 తేదీ 1974లో యూటిఎప్ స్థాపించబడిందని అన్నారు. 50 సం.ల కాలంలో అప్రెంటీస్ విధానాన్ని రద్ధు చేయించడం వంటి చాలా విజయాలు సాదించడం జరిగిందన్నారు. రా'ష్ట్రకౌన్సిలర్ ఉదయ్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ విద్యాలయాలను కాపాడుకోవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు. ప్రదాన కార్యదర్శి రమణ మాట్లాడుతూ సిపియస్ రద్ధు అయ్యేవరకూ యూటిఎప్ పోరాటం కొనసాగుతుందన్నారు. జిల్లా కౌన్సిలర్ రమేష్ మాట్లాడుతూ కుటుంబ సంక్షేమ పథకం రూ.3లక్షలు బాదిత ఉపాద్యాయ కుటుంబాలకు యుటిఎప్ మాత్రమే ఇస్తుందన్నారు. ముఖ్య అతిధి, రాజవొమ్మంగి జెడ్పి హైస్కూల్ ప్రధానోపాద్యాయులు డివి.గోపాలకృష్ణ మాట్లాడుతూ ఉపాద్యాయులు సంక్షేమం, విద్యాభివృద్ధికి నిరంతరం పోరాటం చేసే ఏకైక సంఘం యూటిఎప్ అన్ని తెలిపారు. కామ్రేడ్ బొజ్జయ్య మాట్లాడుతూ 50 ఏళ్ళపూర్తి చేసుకున్న యూటిఎప్ ఒక చరిత్ర అని అన్నారు. యూటిఎప్ అద్యక్షులు దాసరి పైడిమల్లి, ప్రధాన కార్యదర్శి పొట్టబోయిన రమణ, రాష్ట్ర కౌన్సిలర్ మఠంనఉదయ్, అసోసియేట్ అద్యక్షులు సుబ్బారావు, మహిళా అసోసియేట్ టి.వి.వి.లక్ష్మీప్రసన్న, కోశాదికారి శ్రీను, జిల్లా కౌన్సిలర్ వెంకటలక్ష్మి, రాంబాబు, పాఠశాల ప్రదానోపాద్యాయులు లింగేటి కొండబాబు, సీనియర్ కామ్రేడ్ సూర్యనారాయణ, ఉపాద్యాయులు లక్ష్మమ్మ, ప్రసాద్, వెంకటరమణ, సత్యంబాబు భారీ స్థాయిలో ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# చాకలిరేవులో పడి వ్యక్తి మృతి



పాయకరావుపేట రూరల్, ఆగష్టు 10 ప్రభాతవార్త

చాకలిరేవులో పడిఒకవ్యక్తి మృతి చెందినట్టు పాయకరావుపేట పోలీసులు గురువారం తెలియచేసారు. మండలంలోని నామవరం గ్రామానికి చెందిన గొర్ల వెంకటరమణ తన ఇంటినుండి గతరోజు రాత్రి వెళ్ళి తిరిగి ఇంటికిరాలేదు. మరుసటిరోజు గురువారం ఉదయం బహిర్భూమికి వెళ్ళిన పిర్యాది బందువు గొర్ల భాస్కరరరావుచాకలిరేవులో గొర్లవెంకటరమణ బోర్లాపడి ఉన్నట్లు గుర్తించాడు. తనభర్త మద్యంసేవించిన మైకంలో నీటిలో పడి మృతిచెందినట్లుగా మృతుడు భార్య నూకరత్నం ఇచ్చిన పిర్యాదుతో సిఐ ఉత్తర్వుల మేరకు ఏఎస్ఐ గోవిందరావు కేసునమోదుచేసిదర్యాప్తు ప్రారంభించినట్లు తెలియజేశారు.

# వారాహి పోస్టర్ ఆవిష్కరణ

చోడవరం, ఆగస్టు 10, ప్రభాతవార్త



చోడవరం నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయం లో నియోకవర్గ ఇన్‌చార్జి పీవీఎస్ఎన్‌రాజు ఆధ్వర్యంలో వారాహి విజయయాత్ర మూడో విడత సందర్భంగా ఆగస్టు 10 నుంచి 19 వరకు జరుగుతుందని తెలిపారు. జనసేన అధినేత పవన్‌కల్యాణ్ రేపు సాయంత్రం నాలుగు గంటలకు విశాఖ జగదాంబ సెంటర్‌లో సభ నిర్వహించనున్నారు. చోడవరం నియోజకవర్గం జరసేన పార్టీ నాఉలు మండలాల అధ్యక్షులు వారాహి విజయ యాత్ర పోస్టర్ రిలీజ్ చేశారు. కార్యక్రమంలో గునూరు మూలునాయుడు, డీఎస్‌నాయుడు, మైచర్ల నాయుడు, మహ్యారాజు, కర్రి రమేష్, దాడి వెంకట అప్పారావు, నాగులపల్లి శ్రీను, టీ.రమేష్, సరోజిని, పోలమ్మ, మంగా శ్రీను, రవాడ గణేష్, బొబ్బిలి నాయుడు, శంకర్, దొండా సాయి, భగవాన్ బుజ్జి, రామకృష్ణ, ఉదయ్, గొర్లి గణేష్, సింహాద్రిపురం గణేష్ మరియు కొంతమంది జనసైనికులు పాల్గొన్నారు.

# నేడు ఎనిమిది గ్రామాలకు విద్యుత్ అంతరాయం : డిఇఇ జి.శ్రీనివాసరావు

రాజవొమ్మంగి, అగష్టు 10 ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల చెరుకుంపాలెం, మారేడుబాక పంచాయతీల్లో గల 8గ్రామాలకు 11 తేదీ శుక్రవారం ఉదయం 8 గం. నుండి మద్యాహ్నం 2 గం.ల వరకూ విద్యుత్ సరఫరా నిలుపుదల జరుగుతుందని రంపచోడవరం డిఇఇ జి.శ్రీనివాసరావు తెలిపారు. 11 కె.వి. విద్యుత్ లైన్లపై చెట్టుకొమ్మలు తొలగింపు, విద్యుత్‌లైన్లను సరిచేయడం వంటి పనులపై జరిగే ఈఅంతరాయానికి వినియోగదారులు సహకరించాలని రాజవొమ్మంగి ఇన్‌చార్జి ఏఇ గంటి సురేష్‌కుమార్ కోరుతున్నారు. చెరుకుంపాలెం, మారేడుబాక, సంజీవనగరం, బోర్నగూడెం, మర్రిపాలెం, వెలగలపాలెం, ఉర్లాకులపాడు, జి.శరభవరం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల జరుగుతుందన్నారు.

# నా భూమి నా దేశంలో మొక్కలు నాటిన పలువురు



గొలుగొండ అగస్టు 10, ప్రభాతవార్త

ఉచ్చాశ్వాస నిచ్చాశ్వాసగా ప్రతీ ఒక్కరు దేశ సేవకు అంకితరం కావాలని ఎక్సైజ్ శాఖ సిఐ రాజారావు అన్నారు. అజాద్‌కా అమృత మహోత్సవం కార్యక్రమంలో బాగంగా గొలుగొండ ఎస్ఇబి స్టేషన్ అధ్వర్యంలో నా3భూమి నాదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోత్తపాలెంలో మెక్కలు నాటే కారక్రమం చేపట్టారు. దేశం ఐక్యతను చాటి దేశసేవకు అకింతమైన ఏందరో మహను బావులను స్మరిస్తు ఈ కార్యక్రమంలో పాల్గోని తరలించాలన్నారు. అలాగే సిహెచ్ నాగాపురం, చోద్యం, రావణాపల్లి పంచాయితీల్లో నాభూమి నాదేశం కార్యక్రమం వైస్ ఎంపిపి సుర్ల ఆదినారాయణ, సర్పంచ్ యలమంచిలి రఘురామచంద్రరావు,ఎఎంసి చైర్మెన్ కోల్లు సత్యనారాయణ, సర్పంచ్ కోల్లు సత్యనారాయణ అధ్వర్యంలో నిర్వహించి శిలాఫలకం ఆవిష్కరించారు. అనంతరం దేశంకోసం ప్రతిజ్ఞన చేసారు. పంయితీల అవర్ణలో మెక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, ఎక్సై శాఖ సిబ్బంది,విద్యార్థులు పాల్గోన్నారు.

# ఆచార్య ఎన్‌జిరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ బోర్డు

### సభ్యురాలుగా అరకు ఎంపి గొడ్డేటి మాధవి



కొయ్యూరు, ఆగస్టు10, ప్రభాతవార్త

ఆచార్య ఎన్‌జిరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంబోర్డు సభ్యురాలుగా అరకుపార్లమెంటుసభ్యురాలు గొడ్డేటిమాధవి నియమింపబడినట్టు ఎంపి కార్యాలయవర్గాలు గురువారం ఇకప్రకటనలో తెలిపారు. ఈమేరకు రాష్ట్రప్రభుత్వం జిఒ విడుదలచేసినట్టు వివరించారు. తనకు ఈ అవకాశవ కల్పించిన రాష్ట్రముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ప్రత్యేకకృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని, తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా, బాధ్యతగా వ్యవహరించి, సద్వినియోగపర్చుకుంటానని ఎంపి మాధవి వివరించారు.

# వార్డు మెంబర్ ఎన్నిక కోసం మూడు నామినేషన్లు

### ఎంపీడీఓ సాంబశివరావు

పాయకరావుపేట రూరల్, ఆగష్టు 10 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం శ్రీరామపురం గ్రామపంచాయితీ 8వ వార్డు ఎన్నిక ప్రక్రియలోభాగంగా మూడు నామినేషన్లు వచ్చినట్లు ఎంపీడీఓ సాంభశివరావు గురువారంతెలియచేసారు. 11వ తేదీ శుక్రవారం గ్రామ పంచాయితీ వద్ద 8వ వార్డు సభ్యునిఎన్నిక నిభందనల ప్రకారం జరగనున్నట్లు ఎంపీడీఓ ఈ సంధర్భంగా తెలియజేశారు.

# వైసిపి, టిడిపి పోటాపోటీ నామినేషన్లు

### వేడెక్కిన పంచాయితీ వార్డు మెంబర్ల ఎన్నిక రాజకీయం

కొయ్యూరు, ఆగస్టు10, ప్రభాతవార్త



మండలంలోని పంచాయితీ వార్డు మెంబర్ల ఎన్నికల కోలాహలం మొదలైంది. మండలంలోని నడింపాలెం, పెదమాకారం, రేవళ్లు పంచాయితీల్లో ఒక్కో వార్డుమెంబరు స్థానం ఖాళీగా ఉన్నందున ఈ వార్డుల్లో ఎన్నిక అనివార్యమైంది. ఈనెల 19న పోలింగ్ నిర్వహించి, అదేరోజు మధ్యాహ్నం లెక్కింపు ప్రక్రియ పూర్తిచేయనున్నారు. ఈమేరకు మండలంలో ప్రధానపక్షాలైన అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి నేతలు ఎత్తుకుపైఎత్తులు వేస్తున్నారు. ఈమేరకు గురువారం ఎంపిడిఒ కార్యాయలంలో తమ మద్ధతు అభ్యర్థులతో వైసిపినేతలు మండలాధ్యక్షుడు జల్లిబాబులు, గాడిసత్యనారాయణ, పాటిశేఖర్, గోకిరిచిన్నారావు,లింగేటిసుబ్రహ్మణ్యం తదితరులు నామినేషన్లు వేయించగా, ఇక టిడిపిమద్ధతు అభ్యర్థులచే టిడిపినేతలు గొలిసింగిసత్యనారాయణ, కొర్రురామమూర్తి, వై.వరహాలబాబు, పోటుకూరిసన్యాసిరావు, కొర్రుపుల్లయ్య, నడింపాలెంసర్పంచ్ పనసలవెంకటలక్ష్మి, రేవళ్లసర్పంచ్ జలుమూరివెంకటలక్ష్మి, టిడిపినేతలు మట్టపర్తి అప్పలరాజు, పనసలరాము, చవాకులస్వామి, లోతారమణ, కోసూరులక్ష్మణరావు, బేతాళఅప్పారావు, గాంరమాదేవి, దుచ్చరిచిన్నారావు తదితరులు నామినేషన్లు వేయించారు. కాగా ఇప్పటికే ఈ పంచాయితీల్లో వైసిపి,టిడిపినేతలు ఎవరికివారుగా లోపాయికారి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ వార్డుసభ్యుల ఎన్నికల ఫలితాలు మండలంపై ప్రభావం చూపనుండటంతో ఇరుపార్టీలనేతలు ఈ వార్డుసభ్యుల ఎన్నికలను ఎంతోప్రాముఖ్యమైనవిగా భావిస్తున్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలు



అరకులోయ, ఆగష్టు 10, ప్రభాతవార్త

అరకులోయ కంఠబౌంసుగుడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాల ప్రధ్యానోపాధ్యాయుడు టి మోహనరావు నేతృత్వంలో, వ్యాయామ ఉపాధ్యాయుడు పాంగి సూరిబాబు ఆద్వర్యంలో క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. ఆగస్టు 15 ను పురష్కరించుని విధ్యార్థులకు పోటీలను నిర్వహిస్తున్నారు. దీనిలో బాగంగా లాంగ్ జంప్, రన్నింగ్, కబ్బాడీ, ఖోఖో తదితరు పోటీలను నిర్వాహకులు నిర వ్హహిస్తున్నారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ ఆగస్టు 15 సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని, పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పెద్దన్న, పరమేశ్వరావు, అప్పలరాజు, ఎరుకులు తదితరులు పాల్గొన్నారు.

# 822 పశువులకు ముందస్తుగా లంపీస్కిన్ వ్యాక్సిన్

రాజవొమ్మంగి, అగష్టు 10, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల నాలుగు పంచాయతీల్లో గురువారం 822 తెల్లజాతి పశువులకు లంపీస్కిన్ వ్యాధికి గురికాకుండా ముందస్తుగా వ్యాక్సిన్ సచివాలయ పశువైద్య సహాయకులు వేసినట్లు డా.చెరుకూరి తరుణ్‌కుమార్ తెలిపారు. బడదనాంపల్లి పంచాయితీ చినరెల్లంగిపాడు, అమ్మిరేకుల గ్రామాల్లో ఉన్న 424 పశువులకు సచివాలయ పశువైద్యసహాయకులు నిమ్మల ఏసుబాబు వ్యాక్సిన్ వేసారు. జెడ్డంగి పంచాయతీ రేవటిపాలెం, జమ్మిచావిడిలో 198 పశువులకు ఏహెచ్.ఏ రమణ, అమీనాబాద్ పంచాయతీలె ఏహెచ్.ఏ సప్పా వీరబాబు 189 పశువులకు వ్యాక్సిన్‌ను వేయడం జరిగింది. వంచంగి పంచాయతీ పరిధిలో 209 పశువులకు ఏహెచ్ఏ రవి వ్యాక్సిన్ వేసినట్లు డా.తరుణ్‌కుమార్ అన్నారు. ఈకార్యక్రమంలో లైవ్‌స్టాక్ అసిస్టెంట్ అనుసూరి లక్ష్మణరావు, ఏహెచ్ఎలు నిమ్మల ఏసుబాబు, సప్పా వీరబాబు, రమణ, రవి, రైతులు పాల్గొన్నారు.

# బీజామృతంతో శుద్ధి చేసి వరినాట్లు

### 352 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయ సాగు : ఎంసిఆర్పీ కె.అప్పలరాజు



రాజవొమ్మంగి, అగష్టు 10, ప్రభాతవార్త

ప్రకృతి వ్యవసాయ పద్ధత్తులల్లో వరి నాట్లకు ముందు వరి నారు చివర్లు త్రుంచి బీజామృతంతో నారు వేర్ల ప్రాంతాలను శుద్ధి చేసి నాట్లు వేయడం జరుగుతుందని యం.సిఆర్పీ కోసూరి అప్పలరాజు తెలిపారు. అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం వాతంగి, లోదొడ్డి పంచాయతీల్లో 326 మంది రైతులు 352.50 ఎకరాల భూమిలో వరిసాగును ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో చేయిస్తున్నట్లు కోసూరి అప్పలరాజు అన్నారు. గురువారం మారేడుబాక పంచాయతీ ఉర్లాకులపాడు గ్రామంలో కోసూరి తమ్మిరెడ్డి, కోసూరి సత్యనారాయణ పొలాల్లో నాట్లకు ముందు బీజామృత శుద్ధి చేయడం జరిగిందన్నారు. వరి నాట్ల తరువాత ప్రతీ 2 మీటర్ల మధ్యలో కాలిబాటలను ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. బీజామృతంతో నారుని శుద్ధి చేయడం వలన వేరుకాయ, వేరు కుళ్ళి పోవడం సమస్యలు రావన్నారు. ఉర్లాకులపాడు గ్రామంలో ఐదుగురు రైతులు ఒకబ్లాక్‌గా ఏర్పాటు చేసి వరి సాగు చేయించడం జరుగుతుందని అప్పలరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# పలు పాఠశాలలను తనిఖీ చేసిన ఆర్‌జేడీ

చోడవరం, ఆగస్టు 10, ప్రభాతవార్త



చోడవరం మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జుత్తాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, గజపతినగరం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల మరియు మండల విద్యాశాఖాధికారి కార్యాలయాన్ని ప్రాంతీయ ఉప సంచాలకులు (ఆర్‌జేడీ) ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. జుత్తాడ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల వర్క్ బుక్స్‌ను పరిశీలించారు. అనంతరం చిన్నారి డాక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మధ్యాహ్న బోజన పథకాన్ని పరిశీలించి విద్యార్థులకు వడ్డించుట జరిగింది. అనంతరం గజపతినగరం ప్రాథమిక పాఠశాలను సందర్శించి పాఠ్యాంశాలపై విద్యార్థుల జ్ఞానాన్ని పరిశీలించి వర్క్‌బుక్‌లో కరెక్షన్స్ పరిశీలించారు. అనంతరం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థుల పార్మేటివ్ 1 పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులను అభినందించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఉపాధ్యాయులకు సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఉపాధ్యాయులు నిర్వహించే అన్ని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు అందరూ నిబద్ధతతో పని చేయాలని లెసన్‌ప్లాన్స్ టీచింగ్ డైరీలు రాయాలని టీచింగ్ ఎట్ రైట్ లెవెల్, లిప్ బైజూస్ కార్యక్రమం పట్ల పూర్తి అవగాహన కలిగి వుండాలని వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని విధులు పట్ల నిర్లక్ష్యం వహించరాదని అట్టివారిపై చర్యలు తప్పవని తెలియజేశారు. ఈ సందర్భంలో మండల విద్యాశాఖాధికారులు జయలక్ష్మీ, సింహాచలం, ఆర్‌జేడి సహాయకులు డీ.శ్రీను హెచ్‌ఎం వివిశేషగిరి, ఐ.రామిరెడ్డి, సీఆర్‌పీ కేవీఎంనాయుడు, అకౌంటెంట్ రవిశంకర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# విరబూసిన బ్రహ్మకమలం

చోడవరం, ఆగస్టు 10, ప్రభాతవార్త

చోడవరం మెయిన్ రోడ్డులో గల తహశీల్దారు బిల్డింగ్ ఎదురుగుండా దుర్గా విలాస్ బుజ్జి ఇంటిలో అద్దెకు వుంటున్న రిటైర్డ్ ఏఎస్ఐ వేణు వెంకట సుబ్బారావు గారి ఇంట్లో బ్రహ్మమలం పుష్పాలు విరబూసాయి. వారి శ్రీమతి రాదాంబ మాట్లాడుతూ సుమారు రెండు సంవత్సరాలు క్రితం ఆ మొక్కను కడియం నర్సరీలో కొని తీసుకురావడం జరిగింది. ఈ సంవత్సరం సుమారు 20దాకా బ్రహ్మకమలం మొగ్గలు వచ్చాయి. నిన్న రాత్రి 11.30 గంటలకు రెండు మొగ్గలు విరబూసి ఉదయం 5గంటలకు మూడు ముకున్నాయని చెప్పారు. వీరిలో చాలామంది వాటిని వీక్షించారు. వీధిలో వాళ్లంతా వచ్చి డీపాలు వెలిగించి పూజ చేశారు. వీధిలో మహిళలు ఈ పుష్పాలు చూసి చాలా ఆనందంగా వుందని చెప్పారు.

# లోదొడ్డి వార్డు మెంబరు ఎన్నికకు ఆరు నామినేషన్లు : రిటర్నింగ్ ఆఫీసరు కె.తాతబ్బాయిదొర

రాజవొమ్మంగి, అగష్టు 10, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లోదొడ్డి పంచాయతీ ఆరోవార్డు మెంబరు ఎన్నికకు గురువారం ఆఖరు తేదీ కావడంతో ఆరు నామినేషన్లు వేసారని ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసరు కె.తాతబ్బాయిదొర తెలిపారు. వీరిలో ఐదుగురు మగ, ఒకరు మహిళ నామినేషన్లు వేసినట్లు ఆయన అన్నారు. 11 తేదీ స్క్రూటినీ కార్యక్రమమని తాతబ్బాయిదొర వెల్లడించారు. లోదొడ్డి పంచాయితీ ఆరోవార్డులో 92 మంది ఓటర్లు ఉన్నారని తాతబ్బాయిదొర తెలిపారు.

### మూడు పార్టీల నుంచి నామినేషన్లు

లోదొడ్డి పంచాయతీలో ఆరో వార్డు మెంబరు ఎన్నికకు సిపియం, వైసిపి, టిడిపి పార్టీల మద్ధత్తుతో నామినేషన్లు వేయించారు. నామినేషన్లు ఉపసంహరణ అనంతరం పోటీలో నిలబడే అభ్యర్దుల మద్య పోటీ గట్టిగా ఉంటుంది. లోదొడ్డి పంచాయతీ సర్పంచ్‌గా సిపియం నేత, రాష్ట్ర గిరిజన సంఘ అద్యక్షులు లోతా రామారావు రెండోసారి సర్పంచ్‌గా కొనసాగుతున్నారు.

# మంచి మనసున్న మా రాజు గొల్ల బాబూరావు

### వైకాపా నాయకులు ముప్పిన శ్రీనువాసరావు

పాయకరావుపేట రూరల్, ఆగష్టు 10 ప్రభాతవార్త

అందరితోనూ సఖ్యతగా ఉంటూ కుటుంభంలో వ్యక్తిలా కలిసిపోయే మంచిమనసున్న మారాజుఎమ్మెల్యే గొల్లబాబూరావు అంటూ పాయకరావుపేటమండలం శ్రీరామపురం వైఎస్సార్‌సిపి నాయకులుముప్పినశ్రీనివాసరావు అన్నారు. ఎమ్మెల్యే గొల్లబాబూరావు పుట్టినరోజు వేడుకల సంధర్భంగా గురువారంఅడ్డురోడ్డులో ఎమ్మెల్యేగొల్లను కలిసి ముప్పిన శ్రీను జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. చిరుమందహాసంతోనే అందరినీ ఆకట్టుకునే గొల్ల బాబూరావు చిరకాలం చిరంజీవిలా వర్ధిల్లాలన్న ఆశాభావం ముప్పిన ఈ సంధర్భంగా వ్యక్తం చేసారు.

# విశాఖలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పర్యటన దృశ్యాలు









## గీతం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మేరీ మట్టి-మేరా దేశ్

విశాఖపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో స్థానిక మధురువాడ లోని చంద్రపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మేరీ మట్టి మేరా దేశ్ నినాదంతో వనసంరక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎ శ్రీనివాస్ ప్రోగ్రామ్ ఆర్ గోపినాథ్, గీతం బయోటెక్నాలజీ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎస్ కె ఖాశీబేబి, డాక్టర్ పదా ్మవతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎమ్ రాజాబాబు, పాఠశా అద్యాపకులు, విద్యార్థులు తదితరుల ఆధ్వర్యంలో వాలంటీర్లు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కార్యక్రమం ప్రాధాన్యతను ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్ వివరిస్తూ దేశం కోసం ప్రాణాలు అర్పించి అమరులైన వారిని స్మరిస్తూ, మొక్కలను నాటినట్లు తెలిపారు. మేరీ మట్టీ మేరీ దేశ్ నినాధంతో విద్యార్థులు బ్యానర్లను ప్రదర్శించారు.

## పిల్లలకు ఉపశమనం సంరక్షణ అందించేందుకు విక్స్ వాపోరబ్‌ను విశ్వసించిన లాస్య మంజునాథ్

విశాఖపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త

తన పిల్లాలకు ఉపశమనం సంరక్షణ అందించేందుకు విక్స్ వలాపోరబ్‌ను విశ్వసించిన లాస్య మంజునాథ్ హృదయాన్ని కదిలించే కొత్త క్యాంపెయిన్ మ్యాజిక్ ఆఫ్ మామ్స్ హ్యాండ్స్ పేరిట ప్రజాదరణ పొందిన టీవీ వ్యాఖ్యత బిగ్ బాస్ తెలుగు సీజన్ 4కంఎటస్టెంట్ లాస్య మంజునాథ్‌తో కలిసి విక్స్ వేడుక రుపుపవనలాల వేడి నుంచి ఆనందం ఉపశమనాన్ని అందిస్తుండగా తరచుగా మారిపోతున్న ఉష్ణోగ్రతలు పెరిగిన తేమ అంటువ్యాధులు జలుబు దగ్గు లక్షణాలు వృద్ధి చెందుతాయి. విక్స్ హృదయ పూర్వక కొత్త క్యాంపెయిన్ తమ చిన్నపిల్లల కళ్ళలో కనిపించే విధంగా తల్లి చేతుల అద్భుత ఉపశమనాన్ని ఇస్తుంది. సీనియర్ మార్కెటింగ్ డైరెక్టర్ సాహిల్ సేథీ మాట్లాడుతూ విక్స్ వాపోరబ్ తమ చిన్న పిల్లలకు ఉపశమనం కలిగించడంలో సాధికారత అందించినందుకు గర్వంగా వుంది. తల్లులు తమ సంరక్షణ చేతులను మాజికల్ చేతులుగా మార్చడంలో సహాయపడుతూ వుందని ప్రముఖ సినీ నటి రచయిత్రి తల్లి టిస్కా చోప్రా , గాయిని సితార కృష్ణకుమార్, ప్రముఖ కన్నడ నటి శ్వేతశ్రీవాస్తవ్ ఉన్నారు.

## జీవీఎంసీ ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్సు పున:ప్రారంభం

**-రూ.2.4కోట్లతో బేబీ పూల్ సహా వివిధ పనులు-మూడేళ్ల తర్వాత అందిబాట్లోకి**

**-నగర మేయర్ గొలగాని హరివెంకకుమారి**




విశాఖపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త

బీచ్‌రోడ్డులోని జీవీఎంసీ ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్సును మేయర్ గొలగాని హరివెంకటకుమారి, డిప్యూటీ మేయర కటుమూరి సతీష్ తో కలిసి గురువారం పున:ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆక్వాస్పోర్ట్స్ కాంప్లెక్స్ 1995సంవత్సరంలో ప్రారంభించబడిందని ఇటీవల కరోనా కారణంగా రెండేళ్లు పూల్ మూతబడిరదని ఈతగాళ్లతో పాటు శిక్షణార్థుల్ని దృష్టిలో పెట్టుకుని ఏడాది కాలంగా పలు మరమ్మతులతో పాటు గతానికి భిన్నంగా 15మంది బాలలు కు ఉపయోగపడేలా బేబీ పూల్‌ను కూడా సిద్ధం చేశామన్నారు. యంత్రాలు, నీటి సరఫరా ఎలివేషన్, టైల్స్ మరుగుదొడ్లు , ఆకర్షణీయమైన ముఖద్వారం ఏర్పాటుకు సుమారు రూ.2.4కోట్లు ఖర్చయిందని నగర రూ. 2.4కోట్లు ఖర్చయిందని, నగర వాసులు ఈ పూల్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార క్రమంలో కార్పొరేటర్లు చల్లా రజని, పెద్దింటి ఉషశ్రీ సహాచీఫ్ ఇంజినీర్ రవికృష్ణంరాజు నీటి సరఫరా విభాగ ఎస్ఈ వేణుగోపాల్, మెకానికల్ విభాగ ఎస్ఈ కృష్ణారావు, గాజువాక ప్రాంత ఎస్ఈ గోవిందరావు, జెడ్పిలు విజయలక్ష్మి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వాల్తేర్ డివిజన్ మెయిన్‌లైన్‌ను తనిఖీ చేసిన డిఆర్ఎం సౌరభ్ ప్రసాద్




విశాఖపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త

వాల్తేర్ డివిజన్ మెయిన్‌లైన్‌ను డిఆర్ఎం సౌరభ్ ప్రసాద్ గురువారం తనిఖీ చేశారు. విశాఖపట్నం, పలాస సెక్షన్‌లో వాల్తేర్ డివిజన్ నుంచి మరియు పుండి నుంచి విశాఖపట్నం వరకు విండో ట్రైలింగ్ తనిఖీ నిర్వహించారు. భద్రత, ప్రయాణికుల సౌకర్యాలు, పరిశుభ్రత, నిర్వహణకు ప్రధాన ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. విశాఖ రైల్వేస్టేషన్ తనిఖీతో ప్రారంభించిన ఆయన ప్రయాణికుల సౌకర్యాలు, జరుగుతున్న పనులను పరిశీలించారు. కొత్తవలస, చీపురుపల్లి, తిలారు, శ్రీకాకుళం రోడ్డు, నౌపడ తదితర ప్రాంతాల్లో ఆయన తన తనిఖీని కొనసాగించారు. ఆయన వెంట డివిజన్‌లోని సీనియర్ డివిజనల్ అధికారులు, సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ జి.సునీల్ కుమార్, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎకె త్రిపాఠి, సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీర్ ఎస్.కె.పాత్ర, సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ ఎంఎస్ఎన్ మూర్తి, ఇతర అధికారులు ఉన్నారు.

## రెండో శనివారం సెలవు దినంగా స్కూళ్ళు, కళాశాలలు పాటించాలి

జగదాంబ, ఆగస్టు 10, ప్రభాతవార్త

రెండో శనివారం సెలవును రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాల స్కూళ్లు, కళాశాలలు పాటించేలా చర్యలు చేపట్టాలని రాష్ట్రంలోని అన్ని జిల్లాల విదా ్యశాఖాధికారులు, ఇంటర్మీడియేట్ ఆర్ఐఓలకు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్టు కమిషన్‌సభ్యుడు డా.గొండుసీతారామ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వులు, ఆదేశాలు ప్రకారం రెండో శనివారం సెలవులను పాటించాల్సిన బాధ్యత అన్నియాజమాన్యాలకు ఉందన్నారు. ఏ స్కూల్‌కు గాని, కాలేజీలకు గాని ప్రత్యేక మినహాయింపులు, ఆదేశాలు, అనుమతులుండబోవన్నారు. అధికారులు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆదేశాలు పాటించకుండా స్కూళ్ళు, కాలేజీలు తరగతులు నిర్వహిస్తే ఆయా యాజమాన్యాల గుర్తింపును రద్దు చేస్తామని హెచ్చరించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆయా జిల్లాల డిఇఒలు, ఇంటర్మీడియేట్ ఆర్ఐఓలతో పాటు రాష్ట్ర బాలల హక్కుల బాలల పరిరక్షన కమిషన్ ఎపిఎస్‌సిపిసిఆర్ 2018 అట్‌ది రేటాఫ్ జిమెయిల్.కామ్ మెయిల్ అడ్రస్‌కు ఫిర్యాదులు అందచేస్తే త్వరితగతిన చర్యలు చేపడతామన్నారు. అలాగే కమిషన్ కూడా అన్ని జిల్లాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టేందుకు సంసిద్ధులుగా ఉన్నట్టు కమిషన్ సభ్యుడు డా.గొండుసీతారాం తెలిపారు.

## లక్షలాది డైలీ వేజ్ సినీ కార్మికులను బతికిస్తున్నారు

**ఎంపీ విజయసాయిరెడ్డి**



విశాఖపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త

కొందరు సినిమా హీరోలు పాపం చాలా తక్కువ రెమ్యూనరేషన్ తీసుకొంటూ, వీలయితే ఉచితంగా నటిస్తూ... లక్షలాది డైలీ వేజ్ సినీ కార్మికులను బతికిస్తున్నారని ఎంపీ విజయసాయిరెడ్డి ట్విట్టర్‌లో పేర్కొన్నారు. కళామతల్లిపై ప్రేమతో ఎక్కువ సినిమాలు చేస్తున్నారు. తలసరి ఆదాయం, స్థూల రాష్ట్ర ఉత్పత్తి వృద్ధి కోసం అహర్నిశలూ చెమటోడుస్తున్నారు. అలాంటి వారికి హాట్సాప్ అని ఎంపీ విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

**ఉన్నమాటంటే ఉలుకెందుకు?**

సినిమాటోగ్రాఫ్ బిల్లుపై పార్లమెంట్లో మాట్లాడితే కోట్లకు పడగెత్తిన కొందరు హీరోలు భుజాలు తడుముకుంటారు ఎందుకో మరి! అని ఎంపీ విజయసాయిరెడ్డి ట్విట్టర్‌లో పేర్కొన్నారు. సినిమా పైరేసీని అరికట్టడం ఎంత అవసరమో, సినీ కార్మికుల సంక్షేమ, సినీ పరిశ్రమలో పనిచేసే మహిళల భద్రత కూడా అంతే ముఖ్యం. ఉన్నమాటంటే ఉలుకెందుకు? అని ఎంపీ విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

**సినీ రంగమేమీ ఆకాశం నుంచి ఊడి పడలేదు**

సినీ రంగమేమీ ఆకాశం నుంచి ఊడి పడలేదని ఎంపీ విజయసాయిరెడ్డి ట్విట్టర్‌లో పేర్కొన్నారు. ఫిలిం స్టార్స్ అయినా పొలిటిషియన్స్ అయినా ప్రజలు ఆదరిస్తేనే వారికి మనుగడ. సినీ పరిశ్రమలోని పేదలు, కార్మికుల సంక్షేమం బాధ్యత కూడా ప్రభుత్వానిదే. వాళ్ళూ మనుషులే. వారి గురించి మీకెందుకు, వీరి గురించి ప్రభుత్వానికి ఎందుకంటే కుదరదు. వారి యోగక్షేమాలను పట్టించుకునే బాధ్యత ప్రభుత్వానికి ఉందని ఎంపీ విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

## మాజీ మంత్రి పడాల అరుణ జనసేనలో చేరిక

జగదాంబ, ఆగస్టు13, ప్రభాతవార్త


విశాఖలో వారాహి యాత్రను పురస్కరించుకుని జనసేన తరుపున నాయకులు, కార్యకర్తల తరుపున ఆహ్వానం పలుకుతున్నానని పవన్‌కళ్యాణ్ అన్నారు.పడాల అరుణ పార్టీలోకి వచ్చినందుకు ముఖ్యంగా పడాల ఆరుణ ఎంతో పోరాటాలు చేసారని, పోరాట పటిమ స్ఫూర్తి జనసేనకు ఎంతో అవసరం. ఉత్తరాంధ్రకు అటువంటి స్ఫూర్తికల్గిన పడాల అరుణ రావడంమహిళా లోకానికి ఎతో బలమైనది. పదవికోసం కాదు, ప్రాంతానికి, రాష్ట్రానికి అండగా ఉండాలన్నారు. తనయుడు శరత్ వారితో పాటు జనసేన పార్టీలో చేరుతున్న అందరికి అభినందనలు,స్వాగతం పలికారు.జనసేన పార్టీ సిద్ధాంతాలను అర్థం చేసుకుని పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల భాస్కరరావు, పంచకర్ల రమేష్‌బాబు తదితరనాయకులు పాల్గొన్నారు.

## నిండు నూరేళ్ల సావాసం కథానికం ప్రారంభం

ఆరిలోవ, ఆగస్టు 10, ప్రభాతవార్త

ఓ సైనికుడి జీవితంలో ఊహించని మలుపులతో సాగే కథ నిండు నూరేళ్ల సావాసం ఆగస్టు 14 నుండి సోమవారం నుంచి శనివారం వరకు ప్రతి రోజు 7 గంటలకు జీ తెలుగులో ప్రారంభంకానున్నదని మీడియా ప్రతినిధి తెలిపారు. అద్భుతమైన తారాగణం, ఆసక్తికరమైన కథాంశంతో తెరకెక్కుతున్న నిండు నూరెళ్ల సావాసం తప్పకుండా ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని కలిగిస్తుందని తల్లిదండ్రులు లేదా భాగస్వామిని కోల్పోవడం వల్ల ఎదుర్కొనే బాధ, బాధ్యతలు, అవధుల్లేని తల్లిప్రేమ వంటి భావోద్వేగ అంశాలతో అల్లుకున్న ఈ కథ తప్పకుండా ప్రేక్షకుల హృదయాలను హత్తుకుంటుందన్నారు.

## గడప గడపకు విశేష స్పందన



ఆరిలోవ, ఆగస్టు 10, ప్రభాతవార్త

స్థానిక 10వ వార్డు పరిధిలోగల వివేకానందనగర్‌లో వార్డు ఇంచార్జు, మాజీ కార్పొరేటర్ జగ్గుపిల్ల అప్పలరాజు ఆధ్వర్యంలో తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల ముఖ్యఅతిధిగా గురువారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన ఏర్పడింది. ప్రతి గడప వద్ద ఆమెకు హారతులిచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విజయనిర్మల మాట్లాడుతూ జగనన్న విద్యాదీవెన,వసతి దీవెన, అమ్మఒడి పథకాల ద్వారా నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తున్న మొట్ట మొదటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు వైదా నారాయణరావు, కంట్రెడ్డి కన్నబాబు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## కన్యకాపరమేశ్వరి ఆలయంలో శ్రావణమాస పూజలకు సర్వం సిద్ధం

**ఉత్సవాల కరపత్రాలు విడుదల**



జగదాంబ, ఆగస్టు13, ప్రభాతవార్త

కురుపాం మార్కెట్ ప్రాంతంలో వేంచేసిఉన్న కన్యకాపరమేశ్వరి ఆలయంలో శ్రావణమాసాన్ని పురస్కరించుకుని ఈనెల 17 నుంచి సెప్టెంబర్ 15వ తేదీ వకు ప్రత్యేక పూజలునిర్వహించనున్నట్టు ఆలయ కమిటి అధ్యక్ష, క్యాదర్శులు ఆరిశెట్టిఇనకర్,గ్రంధి రామకృష్ణారావు తెలిపారు. ఈ శ్రావణమాసంలో వచ్చే ఐదు శుక్రవారాలు అమ్మవారి మూలవిరాట్‌కు ప్రాత:కాల ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక ఆలంకరణలు, మహిళలచే వివిధ అమ్మవార్ల స్తోత్రపారాయణలు, సామూహిక శ్రీచక్రసహిత కుంకుమ పూజలు నిర్వహిస్తున్నట్టు ఉత్సవ కమిటి అధ్యక్షురాలు వేదాకవిత తెలిపారు. తొలి శుక్రవారం అమ్మవారికిపట్టువస్త్రాలంకరణ, సామూహిక లలితా సహస్రనామ పారాయనం, 108 గోత్రర/షి పూజలుంటాయన్నారు.రెండో శుక్రవారం సువర్ణవస్త్రాలంకరణ నవద్రవ్యాలతో ప్రత్యేక పూజలు, మూడో శుక్రవారం ముత్యాల చీర అలంకరణ, నవపుష్పాల పూజ, నాలుగో శుక్రవారం రజిత వస్త్రాలంకరణ, 108 ద్రవ్యాలతో అమ్మవారి మూలవిరాట్‌కు సహస్రఘట్టాభిషేకం, సామూహిక కుంకుమ పూజలు, ఐదో శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పుష్పాలంకరణతో అలంకరిస్తారన్నారు. సామూహిక కుంకుమపూజలు ఉచితంగానే నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాల్ని పైడా కృష్ణప్రసాద్, కంకటాల మల్లిక్ విడుదల చేసారు. ఈ కార్యక్రమాల్లో నగరంలోని ఆర్యవైశ్యులు పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలన్నారు.పైడా విద్యాసంస్థల అధినేత పైడా కృష్ణప్రసాద్, కంకటాల సిల్క్స్ అధినేత కంకటాల మల్లిక్,ఆలయ కోశాధికారి సుగ్గు శివకుమార్, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

ఆరిలోవ, ఆగస్టు 10, ప్రభాతవార్త



స్థానిక 12వ వార్డు పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం భాగంగా గురువారం నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణి చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైకాపా సీనియర్ నాయకులు కన్నెటి సుబ్బారెడ్డి హాజరై పిల్లలకు నులిపురుగుల సంబంధించిన మాత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం పద్మ, ఆశా కార్యకర్త చంద్రకళ, అంగన్వాడీ టీచర్లు కామేశ్వరి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## దొంగ ఓట్ల తొలగించడంపై టిడిపి శ్రేణులు దృష్టిసారించాలి

**సమగ్ర ఓటరు వెరిఫికేషన్ ప్రక్రియలో పాల్గొన్న బిఎల్ఓలపై చర్యలు తీసుకోండి**



అనకాపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త

అనకాపల్లి పట్టణ టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఓటరు కార్డులకు ఆధార్ అనుసంధానం చేయాలనీ కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. సమగ్ర ఓటరు వెరిఫికేషన్ ప్రక్రియకు ఎన్నికల సంఘం ఇంకో నెల రోజులు సమయం పొడిగించాలి కోరారు. దొంగ ఓట్ల తొలగించడంపై టీడీపీ శ్రేణులు దృష్టిసారించాలని పిలుపు నిచ్చారు. అనకాపల్లి పట్టణం న్యూకాలనీలో రోటరీ కళ్యాణ మండపంలో సమగ్ర ఓటరు వెరిఫికేషన్ భవిష్యత్తుకు గ్యారెంటీ మహాశక్తి కార్యక్రమాలపై బూత్ యూనిట్ క్లస్టర్ ఇంచార్జిలు టీడీపీ శ్రేణులతో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మాధంశెట్టి నీలబాబు అధ్యక్షతన జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఇప్పటికీ జివిఎంసీ పట్టణ పరిధిలో 12మంది బిఎల్ఓ లు విధులలో ఆలసత్వం వహిస్తున్నారని అన్నారు సమరగ ఓటరు వెరిఫికేషన్ ప్రక్రియలో పాల్గొని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని కోరారు. భవిష్యత్తుకు గ్యారెంటీ మహాశక్తి పథకాలను ఇంటింటికి వివరించాలని కోరారు. ఈసందర్భంగా ఓటరు వెరిఫికేషన్ లో చురుగ్గా పాల్గొంటున్న బిఎల్ఏ లను ఆయన అభినందించారు. అంతేకాకుండా అనకాపల్లి నియోజకవర్గంలో సుమారు 2500ఓట్లు 0,0-0నంబర్లపై నమోదు అయ్యాయని వాటిని సరిచేయాలని ఎన్నికల అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర, అర్బన్ జిల్లా ఉపాధ ్యక్షుడు డిఎస్ఎంకె జోగినాయుడు, ఆర్బన్ జిల్లా కార్యదర్శి పోలారపు త్రినాథ్, 83వ వార్డు ఇంచార్జి బొద్దపు ప్రసాద్, రాష్ట్ర ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు, గణేష్, ఆళ్ల రామచంద్రారావు, సిరసపల్లి సన్యాసిరావు, ధనాల విస్ను చౌదరి, బూత్ ఏజెంట్లు యూనిట్ క్లస్టర్ ఇంచార్జిలు వార్డు కమిటీ సభ్యులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## షుగర్ ఫ్యాక్టరీను అమ్మకుండా స్టే తెచ్చినందుకు జగదీష్‌ను అభినందించిన చంద్రబాబు

విశాఖపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పార్వతీపురం పర్యటన సందర్భంగా బాబును కలిసిన బుద్ధ నాగజగదీష్ అనకాపల్లిలో మంత్రి అమర్నాథ్ వైఖరి గురించి భూకబ్జాల గురించి చంద్రబాబునాయుడు వివరించడం జరిగింది. అనకాపల్లి వివి రమణ సహకార చక్కర కర్మాగారం 350కోట్లు విలువగల 34ఎకరాలు భూమిని మంత్రి అమర్నాధ్ కాజేయడానికి పన్నిన కుట్రను హైకోర్టు ద్వారా అడ్డుకున్నామని ఇందుకుగాను ఈ ప్రాంత రైతాంగం సంతోషం వ్యక్తం చేస్తున్నారని జగదీష్ చంద్రబాబునాయుడుకు వివరించగా దానికి స్పందించిన బాబు జగదీష్ మీరు కష్టకాలంలో రైతులకు మంచి సహకారం అందించారని ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులు తరుపున హైకోర్టును ఆశ్రయించడం ద్వారా మంచి పరిణామం జరిగిందని ఈ ప్రాంత రైతాంగం సమస్యల పట్ల మీరు అందించిన సహకారం హర్షనీయమని జగదీష్ ని చంద్రబాబు అభినందించారు. రైతుల కోసం హైకోర్టు ద్వారా స్టే తెచ్చినందుకు జగదీష్ ని చంద్రబాబు అభినందించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగం నిర్మించుకున్న వివి రమణ చక్కెర కార్మాగారాన్ని తెరిపించి పూర్వవైభోగాన్ని తీసుకురావాలని జగదీష్ చంద్రబాబు నాయుడు ని కోరారు.

## ముగిసిన శ్రీమద్ భాగవత సప్తాహం



జగదాంబ, ఆగస్టు 10, ప్రభాతవార్త

వన్‌టౌన్ రాజప్పనాయుడు వీధిలో గల శ్రీగీతాభవనంలో శ్రీగీతా ప్రచారసమితి ఆధ్వర్యంలో శ్రీగీతా ప్రచార సమితి స్వర ఓణత్సవాల సందర్భంగా నిర్వహించిన శ్రీమద్‌భాగవత సప్తాహం ఘనంగా ముగిసింది. ఈ క్యాక్రమానికి ముఖ్యఅతిధిగా శ్రీమాన్‌శ్రీభాష్యం శ్రీనివాసాచార్యులు విచ్చేశారు. ముందుగా ఆచార్య సార్వభౌమ వేదుల సుబ్రమ్మణ్యశాస్త్రి జ్యోతి ప్రజ్వలన చేసి ఆధ్యాత్మికసభను ప్రారంభించారు. అనంతరం ముఖ్యఅతిధిగా విచ్చేసిన శ్రీభాష్యం శ్రీనివాసాచార్యులు విచ్చేసారు. ముందుగా ఆచార ్యసార్వభౌమ వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి జ్యోతి ప్రజ్వలనచేసి ఆధ్యాత్మిక సభనుప్రారంభించారు. భాష్యం శ్రీనివాసచారాఉ్యలు భాగవతోత్తములు ఉద్దేశించి ప్రసంగిస్తూజీతాత్మను పరమాత్మునిలో ఏకం చేయడానికి శ్రీమద్ భాగవతం ఎంతో దోహదపడుతోందని అన్నారు.తన మధురమైన భకక్తితో రుక్మిణీదేవి శ్రీకృష్ణపరమాత్ముని పొందినట్టుగా భక్తులైన మీరంతా కూడా బగవంతుని ఆశీస్సులు పొందాలన్నారు.వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి మాట్లాడుతూశ్రీమద్ భాగవంతంలో గల ముధుర ఘట్టాలను చక్కగా వివరించారు.కార్యక్రమంలో శ్రీగీతాప్రచార సమితి గౌరవ అధ్యక్షులు వై.కృష్ణమూర్తి, అధ్యక్షులు సిహెచ్ విశ్వేశ్వరరావు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్, కార్యదర్శి కోశాధికారి జివిఆర్‌ప్రసాద్ శ్రీగీత్పాచారసమితిసభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీషిర్డిసాయి మందిరంలో బాబాకు 108 వెండి తమలపాక హారం బహుకరణ

అగనంపూడి, ఆగస్టు 10, ప్రభాతవార్త



108 వెండి తమలపాకుల హారం అధ్యక్షుడు కొయ్యి వెంకట రమణారెడ్డి,కమిటీ సభ్యులు బాబా వారికి అలంకరించారు కార్యక్రమాన్ని ఉద్దేశించి రమణారెడ్డి మాట్లాడుతూ గతంలో కూడా కె పి రావు, శారదా (అమెరికా) వారి కుమార్తె హారిక శ్రీ షిర్డిసాయి మందరనకు పెద్ద మొత్తంలో విరాళాలు పంపించారని ఇప్పుడు వెండి హారం పంపించారని బాబా సమస్త దేవతల సంభూతుడుగా భావించి హారం పంపించారని భవిష్యత్తు లో కూడా ఆలయ పునర్నిర్మానికి కూడా సహకరించాలని వారి కుటుంబం బాబా ఆశీస్సులతో ఇంకా అబివృద్ధి చెందాలని ఎల్లప్పుడు వారికి షిర్డీసాయి మందిరం కమిటీ రుణపడి ఉంటుందని చెప్పారు. ఈకార్యక్రమంలో కొయ్యి వెంకటరమణారెడ్డి ధర్మాలవ్యాసశర్మ, పి రామారావు, పి ఎల్ఎన్ రాజు, బి హరిబాబు, టోపి రాజు, మహిళా కమిటీ సభ్యులు డి సత్యలక్ష్మి, ఆర్ సత్య శ్రీదేవి, ఎం పద్మావతి, బి పద్మజారాణి కన్నమ్మ కె మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం-మరమ్మతులు

విశాఖపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త

విద్యుత్ సరఫరా లో అంతరాయాలు తగ్గించే నిమిత్తం శుక్రవారం నాడు ఆశీలమెట్ట సెక్షన్ ఆఫీస్ పరిధిలో 11కేవీ శాంతిపురం బిఎస్ లేఔట్ , 11కేవీ వుడా కాంప్లెక్స్ ఫీడర్లు విద్యుత్ మరమ్మత్తులు చెట్లు కొమ్మలు ట్రిమ్మింగ్ చేయు నిమిత్తం కొన్ని ప్రాంతాలలో ఉదయం 10గంటల నుంచి 12గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని, ఎన్ ఆర్ ఐ హస్పిటల్ ఏరియా, అల్లూరి సీతారామరాజు స్టాట్యు ఏరియా సబ్బం హరి ఇల్లు ఏరియాలలో విద్యుత్ అంతరాయం వుంటుందని జోన్ 1 ఈఈ జి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.


NARSIPATNAM MUNICIPALITY
Expression of Interest

Dated 11.08.2023

Reg. Narsipatnam Municipality invites Request for Proposals (RFP) for preparation of " Detailed Project Report (DPR) for providing water supply facilities for Jagananna housing colonies in Narsipatnam Municipality " under the program of AMRUT 2.0 from the reputed consultancy firms who have experience in preparation of similar projects.

The application for EoI document and proforma to be submitted along with EoI document may be obtained from the Deputy Executive Engineer, Narsipatnam Municipality during the office hours on or before Dt.21-08-2023 up to 4.00 PM on payment of Rs. 1000/- DD in Favour of Commissioner, Narsipatnam Municipality. The last date for submission of EoI document along the details is Dt.21-08-2023 up to 4.00 PM.

for further details please contact:9494189575

Sd/-
Commissioner,
Narsipatnam Municipality.



बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
బ్యాంక్ ఆఫ్ బరోడా
ద్వారకా నగర్ బ్రాంచ్, డోర్ నెం.48-8-19, పవన్ టవర్స్, ద్వారకా నగర్, విశాఖపట్నం - 530016.

**కారు వేలం ప్రకటన**

ఆసక్తి గల బిడ్డర్ల నుండి "అక్కడ ఏమి ఉన్నదో అదే, అక్కడ ఏదైతే ఉన్నదో అదే మరియు తిరిగి సంప్రదింపులు లేని పద్ధతిలో" కారు వేలమునకు సీల్డ్ కవరులో బిడ్లను బ్యాంక్ ఆఫ్ బరోడా వారిచే ఆహ్వానించబడుచున్నది.

| | |
|---|---|
| ఋణగ్రహీత పేరు | : శ్రీ కూరందాసు ఎన్.వి.ఎస్.వై.జి. మోహన్ బాబు |
| కారు మోడల్ | : MAHINDRA KUV100 K6+ MFAL |
| రిజిస్ట్రేషన్ నెం | : AP31DJ0126 (Mfg Year : 2016) |
| రిజర్వు ధర ఫిక్స్‌డ్ | : రూ.2,65,000/-, ధరావత్తు : రూ.26,500/- |

ఆసక్తి గల బిడ్డర్లు ధరావత్తును బ్యాంక్ ఆఫ్ బరోడా, ఖాతా నెం.75760015181219, పేరు : బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇంటర్మీడియరీ అకౌంట్, ద్వారకా నగర్ బ్రాంచ్, విశాఖపట్నం, IFSC Code- BARB0VJVIDW నకు బిడ్‌లను ఆన్‌లైన్‌లో సమర్పించే ముందు చెల్లుబాటు అయ్యే విధంగా ఆర్‌టిజిఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ రూపంలో జమ చేయవలెను.
కారు తనిఖీ ప్రదేశం : తేది.02.09.2023 ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు మధురవాడ, విశాఖపట్నం.
వేలం తేది & సమయం & ప్రదేశం : తేది.12.09.2023 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు బ్యాంక్ ఆఫ్ బరోడా, ద్వారకా నగర్ బ్రాంచ్, విశాఖపట్నం నందు వేలం జరుగును. ఏ సందర్భంలోనైనా, ఎట్టి కారణం చూపకనే వేలం రద్దు చేయుటకు గాని, పొడిగించుటకు గాని బ్యాంక్ వారికి అధికారం కలదు.
బిడ్ సమర్పించుటకు ఆఖరి తేది : 11.09.2023, సా॥ 04.00 గం॥ల వరకు. మరిన్ని వివరాలకు శ్రీ ఎ. శివ ప్రసాద్, మొబైల్ నెం.9701924015 మరియు బ్రాంచ్ హెడ్ మొబైల్ నెం. 8688401485 నందు సంప్రదించగలరు. వెబ్‌సైట్: https://bob.auctiontiger.net
గమనిక : R.T.O.తో రిజిస్ట్రేషన్ బదిలీకి సంబంధించి అన్ని కాస్ట్స్ మరియు ఖర్చులు బిడ్డర్లు భరించవలెను.
తేది : 10-08-2023, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

## నల్లబెల్లి చారిటబుల్ ట్రస్ట్ అనాధ వసతి గృహంలో కాపు సంక్షేమ సంఘం మూడవ ఆవిర్భావ దినోత్సవం

### పాల్గొన్న అల్లూరి సీతారామరాజు జిల్లా సంక్షేమ సేన అధ్యక్షులు దూనబోయిన రమణ



చింతపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త

మాజీ హోంమంత్రి చేగొండి హరి రామ జోగయ్య స్థాపించిన కాపు సంక్షేమ సేన మూడవ ఆవిర్భావ దినోత్సవాన్ని మండలంలో ఉన్న నల్లబెల్లి చారిటబుల్ ట్రస్ట్ వసతి గృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాపు సంక్షేమ సేన జిల్లా అధ్యక్షులు దూనబోయిన రమణ మాట్లాడుతూ కాపు సంక్షేమ సేన ఆధ్వర్యంలో చాలా కార్యక్రమాలు చేశామని, ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది అన్నారు. అన్ని దానాల్లోకెల్లా అన్నదానం ప్రధానమైనది అనే ఉద్దేశంతో చారిటబుల్ ట్రస్ట్ వసతి గృహంలో విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. మండల అధ్యక్షులు నీటి పల్లి శ్రీను, ఉపాధ్యక్షులు దొండా శ్రీను, తాటిపాకల రమేష్, తాటపాకల నాగేశ్వరరావు, తాటిపాకల హరి, సిరిసిపల్లి పాపారావు, సాయం బుజ్జి, నెల్లూరు నాని, తాడి నూకరాజు, ఇందుకు శేఖర్ పాల్గొన్నారు.

## నా భూమి - నాదేశంతో జాతీయత, సమైక్యత భావాల పెంపునకు ఆస్కారం : ఎంపిపి అనుషాదేవి



చింతపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త

దేశం కోసం ప్రాణాలర్పించిన వీరులను స్మరించుకుంటూ కేంద్ర ప్రభుత్వం నా భూమి-నాదేశం కార్యక్రమానికి పిలుపునివ్వడం నిజంగా అభినందనీయమని స్థానిక ఎంపిపి కోరాబు అనుషాదేవి అన్నారు. నా భూమి-నా దేశం, మట్టి ప్రమాణాలు వీరులకు వందనాలు కార్యక్రమాన్ని మండలంలోని తాజంగి గ్రామంలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నా భూమి-నాదేశం, నేల తల్లికి నమస్కారం-వీరులకు వందనం కార్యక్రమంతో జాతీయత, సమైక్యత భావం పెంపొందుతుందని ఆమె అన్నారు. స్వతంత్రం సిద్దించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా అజాదీ కా అమృత మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 9 నుంచి 15 వరకు గ్రామపంచాయితీలు, మండల ప్రధాన కార్యాలయాలలో ఈ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం పిలుపునిచ్చిం దన్నారు. ఆయా గ్రామాల్లో దేశం కోసం త్యాగాలు చేసిన స్వతంత్ర సమర యోధులు, రక్షణ రంగం, కేంద్ర సాయుధ దళాలు, పోలీస్ శాఖలో పనిచేసి పదవీ విరమణ చేసిన వారిని లేదా ప్రాణాలర్పించిన వారి కుటుంబ సభ్యులను గ్రామస్తుల సమక్షంలో ఘనంగా సత్కరించడం జరుగుతుందన్నారు. ఆ త్యాగమూర్తుల పేరిట శిలాఫలకాలు ఏర్పాటు చేసి వాటి చుట్టూ దీపాలంకరణ చేసి వారి త్యాగాలను స్మరించుకుంటూ కృతజ్ఞతలు తెలియజేస్తారన్నారు. జాతీయగీతాన్ని ఆలాపిస్తారని శిలాఫలకాల వద్ద ఉన్న మట్టిని కలశాలలో సేకరించి కేంద్రానికి పంపిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజంగి సర్పంచ్ మహేశ్వరి, జెడ్పిటిసి పోతురాజు బాలయ్య, ఎంపిడిఓ ఆశాజ్యోతి, తాజంగి కార్యదర్శి గోవింద్ సీనియర్ నాయకులు అంగద రావు, ఎపిఒ కొండబాబు, వార్డునెంబరు సదాశివ పలువురు నాయకులు, అధికారులు, పాల్గొన్నారు.

## రెండు పంచాయితీ వార్డు సభ్యులకు నాలుగు నామినేషన్‌లు దాఖలు



చింతపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త

మండలంలోని చింతపల్లి కుడుము సారి పంచాయితీల లో ఏర్పడిన రెండు వార్డు సభ్యుల ఖాళీలకు గాను నాలుగు నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి రవీంద్ర గురువారం తెలిపారు. చింతపల్లి పంచాయితీ నాలుగో వార్, కుడుము సారి పంచాయితీ 9వ వార్డులకు గాను ఖాళీలు ఏర్పడడంతో ఆ ఖాళీలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల కావడంతో గురువారం సాయంత్రానికి నాలుగు నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఇందులో చింతపల్లి నాలుగవ వార్డుకు సంబంధించి రేమల ఝాన్సీలక్ష్మి, గుండారి విజయ లక్ష్మిలు, అదే క్రమంలో కుడుము సారి 9వ వార్డుకు సంబంధించి పాంగి నీలావతి, కొర్ర శాంతి కుమారీలు తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. మాజీ ఎమ్ఎల్ఏ గిడ్డి ఈశ్వరి, చల్లంగి జ్ఞానేశ్వరి పాల్గొన్నారు.

## చిన్నారులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేసిన ఉపముఖ్యమంత్రి



మాడుగుల, ఆగస్టు 10, ప్రభాతవార్త

దేవరాపల్లి మండలంలోని తారువ, నాగయ్యపేట, గ్రామాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం అంగన్వాడీ పాఠశాలల్లో నులిపురుగుల నివారణ మాత్రలను పలువురు చిన్నారులకు పంపిణీ చేశారు. ఈ పురుగులు పేగుల్లో చేరి బలహీనత, రక్తహీనత, అజీర్ణం, బరువు తగ్గడం, కడుపునొప్పి, విరేచనాలు, వాంతులు వంటివి కలిగిస్తాయని ప్రతి చిన్నారికి విధిగా ఈ మాత్రలు వేయించాలని సంబందిత అధికారులకు మంత్రి సూచించారు. వైద్యాధికారి హారిక, ప్రోగ్రామ్ అధికారి కిషోర్ ఆశ వర్కర్లు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## మాడుగులలో పశు విజ్ఞాన బడి



మాడుగుల, ఆగస్టు 10, ప్రభాతవార్త

మాడుగుల ప్రాంతీయ పశు వైద్య శాల సహాయ సంచాలకులు డా.వీ.చిట్టి నాయుడు ఆధ్వర్యంలో మాడుగులలో గురువారం పశు విజ్ఞాన బడి నిర్వహించి పశు సంవర్ధక శాఖ ద్వారా అమలవుతున్న లింగ నిర్ధారిత వీర్యం, సంపూర్ణ మిశ్రమ దాణా, 1962 అంబులెన్స్ సేవలు, 75% సబ్సిడీపై పశు గ్రాస విత్తనాల లభ్యత, పశు కిసాన్ క్రెడిట్ కార్డ్ ఉచిత ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం గురించి పాడి రైతులకు వివరించారు. రైతులకు దూడ పెయ్యలలో మరణాల నివారణ, పాల ఉత్పత్తి పెరుగుదలకు, ఏడాదికి ఒక దూడ పొందడానికి, ఎదకు రాని పశువులకు, చూడి పశువుల పోషణలో తీసుకోవాల్సిన చర్యలు గురించి వివరించారు. ప్రస్తుతం అందుబాటులో వున్న గడ్డి విత్తనాలు మొక్కజొన్న 5 కేజీలు రూ.340 కాగా సబ్సిడీ రూ.255 పోను రైతు వాటా రూ.85లు చెల్లించవలసి ఉంటుందని రైతులందరికీ తెలియజేశారు. లైవ్ స్టాక్ అసిస్టెంట్ సౌజన్య, సిబ్బంది పాల్గొన్నారు.


## విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేసిన వి.ఆర్.ఓ సంస్థ



మాడుగుల, ఆగస్టు 10, ప్రభాతవార్త

మాడుగుల మండలంలో జాలంపల్లి పంచాయితీలో బుధవారం వి.ఆర్.ఓ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలల విద్యార్థులకు చదువుకునే సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఓ సంస్థ పి.ఓ.కమలాకర్, క్లస్టర్ కోఆర్డినేటర్ చిన్ని రవి కుమార్, వాలంటర్ బి.వెంకటేష్, టీ.దొరబాబు ఎన్.వెంకట రమణ, కే.నాని పాల్గొన్నారు. పిల్లలు అందరూ బాగా చదువుకోవాలని మంచి ఉద్యోగాలు సాధించాలని భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయికి పిల్లలు ఎదగాలని సంస్థ ప్రతినిధులు ఈ భావం వ్యక్తం చేశారు. జాలంపల్లి, ఎల్.పొన్నవోలు పంచాయితీలో ఎల్.పొన్నవోలు, కామకుటం, కొండలీపి, ఎల్.కొత్తపల్లి, జాలంపల్లి, బి.జాలంపల్లి, గొప్పులపాలెం, రావిపాలెం, సిరిపురం, గ్రామాలలో సాయంత్రం ట్యూషన్ సెంటర్స్ ఏర్పాటు చేసి 300 మంది పేద పిల్లలకు చదువుకు కావలసిన సామాగ్రి బ్యాగ్, నోట్ బుక్స్, పలక, స్లైట్ పెన్సిల్, పలకలు ఈ కార్యక్రమం 2016 సంవత్సరం నుండి పిల్లలకు చదువు చెప్పడంలో పిల్లలకు ప్రతి సంవత్సరం చదువుకు కావలసిన సామాగ్రి అందజేయడం కొనసాగుతుందన్నారు. వి.ర్.ఓ సంస్థకు పిల్లలు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ వర్కర్స్ ఎం.ఘాటీలు ఎస్.అప్పలకొండ లక్ష్మి ఎస్.రాణి ఎల్.జానకి దేవి జి.నానాజీ డి.భవాని ఎం.చంద్రావతి సిహెచ్ మాధురి చైర్మన్లు పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.


## మాభూమి నాదేశం కార్యక్రమం



యలమంచిలి, ఆగస్టు 10, ప్రభాతవార్త

స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మాభూమి నాదేశం కార్యక్రమాన్ని యలమంచిలి మండలం కొత్తలి రేగుపాలెం పోతిరెడ్డి పాలెం బయ్యవరం గ్రామాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ బోదుపు గోవింద పాల్గొని నా భూమి నా దేశం శిలాఫలకాన్ని ఆవిష్కరించి మొక్కలు నాటారు. అనంతరం స్వతంత్రం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధుల గురించి జ్ఞాపకాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అప్పలనాయుడు సర్పంచు శివ శేఖర్ అప్పలనాయుడు పండు మహాలక్ష్మి ఎద్ద వాసు భాష సీతారాం గణేష్ వైఎస్ఆర్సీపి నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమం



యలమంచిలి, ఆగస్టు 10, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో మూడో వార్డు తేరువుపల్లి గ్రామంలో మహిళలకు పారిశుద్ధ్యంపై అవగాహన కార్యక్రమాన్ని శానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు నిర్వహించారు. వార్డు కౌన్సిలర్‌తో వార్డు ఏమైనా సమస్యలు ఉంటే పారిశుధ్యంపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం తడి చెత్త పొడి చెత్త ప్రమాదకరమైన చెత్తపై అవగాహన కల్పించి సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవడం ప్లాస్టిక్ నిషేధం సూచనలు చేశారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా 2023 యలమంచిలి పురపాలక సంఘమునకు మంచి ర్యాంకింగ్ రావడానికి మీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకుని సెప్టిక్ ట్యాంక్‌పై మెష్ ఏర్పాటు చేసుకోవాలని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు పాటించవలెనంది గా కోరారు. స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 మన యలమంచిలి పురపాలక సంఘమునకు మంచి ర్యాంకింగ్ రావడానికి మీరు అందరూ సహకరించవలసింది గా కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ తుమ్మకల శ్రీనివాసరావు వార్డు సెక్రెటరీ వార్డు ప్రజలు శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఖండేపల్లిలో లేగ దూడల ప్రదర్శన



చోడవరం, ఆగస్టు 10, ప్రభాతవార్త

చోడవరం మండలం గండేపల్లి గ్రామంలో గురువారం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శన నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా పశుగణాభివృద్ధి అధికారి డా.రామ్ మోహన్ రావు లేగ దూడల ఉత్పత్తి పథకంపై పాడి రైతులకు అవగాహన కల్పించారు. అలాగే లేక దూడల సంరక్షణ నిర్వహణ గురించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రదర్శనలో పాల్గొన్న లేగ దూడలకు బహుమతులు మందులు టానిక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశ్చిమ శాఖ అధికారి ప్రసాదరావు, ఉపసంచాలకులు కనకారావు, సహాయ సంచాలకులు చిన్నం నాయుడు, చోడవరం బుచ్చయ్యపేట మండలాల పశు వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నా దేశం, నేల తల్లికి నమస్కారం వీరులకు వందనం కార్యక్రమం



మాడుగుల, ఆగస్టు 10, ప్రభాతవార్త

ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా నా భూమి - నా దేశం, నేల తల్లికి నమస్కారం వీరులకు వందనం గురువారం అడ్డూరు గ్రామంలో నిర్వహించారు. పంచాయితీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు గ్రామంలో సచివాలయం ఆవరణలో అమర వీరులను స్మరిస్తూ శిలాఫలకం ఆవిష్కరించారు. వసుధకు ఈ సందర్భంగా గ్రామంలో 75 మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అలాగే స్వాతంత్ర సమరయోధులును స్మరించుకుంటూ వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రతిజ్ఞ చేశారు. కర్తవ్య పద్ భాగంగా గ్రామంలో మట్టిని కలశంలో సేకరించి ఢిల్లీకి పంపే నిమిత్తం చోడవరం మండల పరిషత్‌కు పంపించారు. పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగిరెడ్డి సత్యనారాయణ, ఏపీఓ, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, వాలంటీర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ వినియోదారుల పరిష్కార వేదిక

యలమంచిలి, ఆగస్టు 10, ప్రభాతవార్త

విద్యుత్ వినియోదారుల పరిష్కార వేదిక యలమంచిలి ఏపీ ఈపీడీసీఎల్ సబ్ డివిజన్ కార్యాలయంలో నేడు నిర్వహిస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాజశేఖర్ తెలిపారు. 11న ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి వారం చైర్మన్ విశ్రాంతి న్యాయ మూర్తి బి.సత్యనారాయణ అధ్యక్షత వహిస్తారని ఈ సమావేశంలో సబ్ డివిజన్ పరిధిలో విద్యుత్ వినియోగదారులందరూ తమ సమస్యలతో పాటు నిర్వహణపై తగిన సూచనలు సలహాలు ఇవ్వవలసిందిగా ఆయన కోరారు. తప్పకుండా విద్యుత్ వినియోగదారులు అందరూ పాల్గొనవలసిందిగా కోరారు.

## రిలే నిరాహార దీక్షలకు మద్దతు పలికిన జెడ్పిటిసి ఉమాదేవి



కోటవురట్ల, ఆగస్టు 10, ప్రభాతవార్త

కోటవురట్ల మండలం గొట్టివాడ శివారు అణుకు గ్రామానికి రోడ్డు వేయాలని గిరిజనులు చేపడుతున్న రిలే నిరాహార దీక్షలకు జడ్పిటిసి సభ్యురాలు సిద్ధ బత్తుల ఉమాదేవి మద్దతు పలికారు. రిలే నిరాహార దీక్షలు 35వ రోజుకి చేరడంతో గురువారం జడ్పిటిసి సిద్ధబత్తుల ఉమాదేవి, భర్త సత్తిబాబుతో కలసి నిరాహార దీక్షలు చేపడుతున్న గిరిజనులును పరామర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అణుకు వరకు తారు రోడ్డు నిర్మించేలా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని, అందుకు సరిపడేలా నిధులను మంజూరు చేసేలా కృషి చేస్తామని గిరిజనులకు హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో శాశ్వత ప్రభుత్వ పాఠశాల ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకునేలా పరిస్థితులను అధికారులకు తెలియజేస్తామన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను కూడా అర్హులైన వారికి అందేలా చూడాలని మండల స్థాయి అధికారులు దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు దేవీద్రాజు, అణుకు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎండపల్లిలో నా భూమి నా దేశం కార్యక్రమం : కోటవురట్ల ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు



కోటవురట్ల, ఆగస్టు 10, ప్రభాతవార్త

కోటవురట్ల మండలంలో ఎండపల్లి గ్రామంలో నా భూమి నా దేశం స్థానిక ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు ఎండపల్లి సర్పంచ్ పావని సమక్షంలో రెండవరోజు విజయవంతంగా సాగింది. శిలాఫలకాన్ని ఏర్పాటు చేసి మొక్కలు నాటి, జండా ఎగరవేసి వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది సహకారంతోనా భూమి నా దేశం కార్యక్రమాన్ని సెల్ఫీతో విజయవంతం చేశారు. ఎంపీడీవో కాశీ విశ్వనాథ రావు మాట్లాడుతూ ఇందులో ఆరు అంశాలు ఉంటాయని తెలియజేశారు. అవి శిలాఫలకాలు ఏర్పాటు చేయడం, ప్రతిజ్ఞ చేయటం, మొక్కలు నాటడం, వీరులకు వందనం, జాతీయ జెండా నెగరవేయడం, మట్టిని సేకరించాలన్నారు. మండలంలో ప్రతి గ్రామంలో శిలాఫలకాల్లో ఏర్పాటు చేసి ప్రజా ప్రతినిధుల సమక్షంలో వాలంటీర్ల సేవలను వినియోగించుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొనబోయే ప్రతి ఒక్కరు శిలపాలకం దగ్గర లేదా నాటిన మొక్కల దగ్గర సెల్ఫీ తీసుకొని సంబంధిత వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని కోరారు.

## అన్నవరంలో నా భూమి నా దేశం కార్యక్రమం : ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు



కోటవురట్ల, ఆగస్టు 10, ప్రభాతవార్త

కోటవురట్ల మండలంలో అన్నవరం గ్రామంలో నా భూమి నా దేశం స్థానిక ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు అన్నవరం సర్పంచ్ సుబ్బలక్ష్మి సమక్షంలో రెండవరోజు విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమంలో శిలాఫలకను ఏర్పాటు చేసి మొక్కలు నాటి, జండా ఎగరవేసి వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది సహకారంతోనా భూమి నా దేశం కార్యక్రమాన్ని సెల్ఫీతో విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు మాట్లాడుతూ ఇందులో ఆరు అంశాలు ఉంటాయని తెలియజేశారు. అవి శిలాఫల కాలు ఏర్పాటు చేయడం, ప్రతిజ్ఞ చేయటం, మొక్కలు నాటడం, వీరులకు వందనం, జాతీయ జెండా నెగరవేయడం, మట్టిని సేకరించాలన్నారు. మండలంలో ప్రతి గ్రామంలో శిలాఫలకాల్లో ఏర్పాటు చేసి ప్రజా ప్రతినిధుల సమక్షంలో వాలంటీర్ల సేవలను వినియోగించుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొనబోయే ప్రతి ఒక్కరు శిలపాలకం దగ్గర లేదా నాటిన మొక్కల దగ్గర సెల్ఫీ తీసుకొని సంబంధిత వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని కోరారు. మండల ఏపీఓ గంగు నాయుడు, స్థానిక వైసిపి సీనియర్ నాయకులు అయ్యపురెడ్డి రమణ, పాల్గొన్నారు.


## ప్రాథమిక దశలో నాణ్యమైన విద్యా పునాదులు వేయండి : ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ ఆదేశం



ముంచంగిపుట్టు, ఆగస్టు 10, ప్రభాతవార్త

ప్రాథమిక స్థాయిలో గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి పటిష్టమైన పునాదులు వేయాలని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ స్పష్టం చేశారు. సర్వశిక్షా అభియాన్ నిధులు రూ.3 లక్షలు, ఐటిడిఏ నిధులు రూ.2 లక్షలు, పంచాయితీ నిధులు రూ.55 వేలతో ఆధునీకరించిన సుజనకోట పంచాయితీ నర్సీపుట్టు గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలను గురు వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండలంలోను పాఠశాలలను అభివృద్ధి చేయాలని సంకల్పించామని చెప్పారు. ప్రాథమిక విద్యలో పటిష్టమైన పునాదులు వేయాలని సూచించారు. ఎంపిడిఓ ఈ పాఠశాల సమస్యలను తన దృష్టికి తేవడం వలన సమస్యలను పరిష్కరించగలిగామని చెప్పారు. జిల్లా కలెక్టర్ సమస్యలపై ఎక్కువగా హియరింగ్ చేస్తారని, అదేవిధంగా ఐటిడిఏలో హియరింగ్ చేస్తామని జిల్లా కలెక్టర్ అనుమతితో డివిజన్‌లో కొన్ని పాఠశాలలను అభివృద్ధి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నెలకు ఐదు బాలికల పాఠశాలలను సందర్శించి అక్కడ ఉన్న తాగునీరు, విద్యుత్తు సమస్యలు, మరుగుదొడ్లు మెరుగు పరుస్తామని చెప్పారు. అనంతరం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులతో నులిపురుగుల నివారణ బిళ్లలు మింగించారు. అనంతరం కించాయిపుట్టు గ్రామంలో నాభూమి నాదేశం నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమంలో పాల్గొన్నారు. మొక్కలు నాటారు. ఈనెల 15న ప్రతి మండలంలో ప్రతి గ్రామం సచివాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించాలని సూచించారు. ఆజాదీకా అమృత మహోత్సవంలో భాగంగా స్వాతంత్ర్య సమరయ యోధుల గురించి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. చెట్లు నాటటం గొప్ప కార్యక్రమమని చెప్పారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, ఎంపిడి ఓ.రమేష్, కిలగాడ వైద్యాధికారి డా.ఎస్.రమేష్, సర్పంచ్ వెంగడ రమేష్, ఆరోగ్య విస్తరణాధికారి కె.సుబ్రమణ్యం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం



భీమునిపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త

స్థానిక మున్సిపల్ హైస్కూల్ 18వ వార్డు నందు గురువారం 10న తల్లిదండ్రుల కమిటీ సమావేశం నిర్వహించబడినది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెట్టి సింహాచలం, ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా ప్రగతిని గూర్చి తల్లిదండ్రులకు తెలియజేశారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులందరికీ అల్బెండజోల్ 400మి.గ్రా మాత్రలు వేయడం జరిగినది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెట్టి సింహాచలం మాట్లాడుతూ కడుపులో నులి పురుగులు ఉన్నట్లయితే పోషకాహార లోపం రక్తహీనత వల్ల పిల్లలు నీరసంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పైడిరాజు, ఆశ వర్కర్ మంగ వేణి, మీనా కుమారి మొదలైన హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నులిమేద్దాం అని స్లొగన్స్ ఇచ్చి, విద్యార్థులకు అల్బెండజోల్ 400మి.గ్రా టాబ్లెట్స్ వేశారు. జాతీయ నులిపురుగులు నిర్మూలన కార్యక్రమం రోజులలో డీవార్మింగ్ చేయబడని పిల్లలు, కిశోర బాలలకు ఆగస్ట్ 17 తేదీలలో జరిగే మాప్-అప్ రోజులలో అల్బెండజోల్ 400 మి.గ్రా మాత్రను వేయాలి. అన్ని అంగన్వాడీలు, పాఠశాలలు, కళాశాలల్లో ఉచితంగా ఇవ్వబడే అల్బెండజోల్ 400 మి.గ్రా మాత్ర ద్వారా నులిపురుగులు సంక్రమణము సులభంగా నిర్మూలించవచ్చు. పాఠశాల ఉపాధ్యాయులు నయీమ్, సుజాత కుమారి, అల్లాడ శ్రీనివాసరావు, వెంకట్రావు, అల్తి రామకృష్ణ, కేటీవి లక్ష్మి, రవికుమార్. అశోక్ పాల్గొన్నారు.

## ప్రాణాలు పోతున్నా పాలకులు ప్రభుత్వాలు పట్టించుకోరా....

### మారుమూల గిరిజన గ్రామాలను ప్రజలను గాలికి వదిలేసిన ప్రభుత్వాలు పాలకులు అధికారులు

### -రోడ్డు సౌకర్యం లేక బాలింత వంతాల బసంతి మృతి చెందింది : లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్



ముంచంగిపుట్టు, ఆగస్టు 10, ప్రభాతవార్త

మారుమూల గిరిజన గ్రామాల ప్రజలను ప్రభుత్వాలు పాలకులు అధికారులు గాలికి వదిలేసారని, సరైన రహదారులు లేక మంతెనలు లేక అనారోగ్యం పురిటి నొప్పులు వంటి సమయాల్లో ప్రాణాలు కోల్పోతున్న ప్రభుత్వాలు పాలకులకు అధికారులకు పెట్టడం లేదని లక్ష్మీపురం పంచాయతీ సర్పంచ్ గుర్రా త్రినాథ్‌తో పాటు ఆయా పంచాయతీల మారుమూల గ్రామాల ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఉబ్బెంగుల వాగుపై వంతెన, బిర్రిగుడ జంక్షన్ నుండి ఉబ్బెంగుల మీదుగా దొరగుడ వరకు తారురోడ్లు మంజూరు చేసి నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా త్రినాథ్ మాట్లాడుతూ ఉబ్బెంగులలో గత గురువారం అర్ధరాత్రి బసంతికి మొదటి కాన్పుకు పురిటి నొప్పులు ప్రారంభం అవడంతో బారి వర్షాల కారణంగా గడ్డ పొంగడంతో దట్టమైన అటవీ ప్రాంతం నుండి కాలినడకన డోలి సహాయంతో 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న సంగంవలస జంక్షన్ వరకు మోసు కొచ్చి అంబులెన్స్ సహాయంతో ముంచంగిపుట్టు ఆసుపత్రిలో చేర్పించడం జరిగిందని వైద్యుల సలహా మేరకు విశాఖ కేజీహెచ్‌కు తలించిన వెంటనే సర్జరీ చేసి బేబీని తీసి బాలింత బసంతిని ఐసీయులో పెట్టారని పరిస్థితి విషమించి బాలెంత బసంతి నిన్న కేజీహెచ్‌లో మరణిస్తే మృతదేహాన్ని అంబులెన్స్ సహాయంతో బిర్రిగుడ వరకు తీసుకోని వచ్చి డోలి సహాయంతో కాలినడకన ఉబ్బెంగులా ప్రమాదకరమైన వాగు గ్రామస్తుల సహాయంతో అతి కష్టం మీద దాటించడం జరిగిందన్నారు. అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రోడ్ మరియు వంతెన మంజూరు చేసి నిర్మాణం చేయాలని లేనిచో ఉద్యమం చేయక తప్పదని హెచ్చరిస్తున్నామన్నారు. కే.నిరికృష్ణ, సుబ్బరావు, గురుమూర్తి తదితరులున్నారు.

## ముంచంగిపుట్టు మండలంలో పాడేరు ఐటీడీఏ పీవో వి.అభిషేకు సుడిగాలి పర్యటన

### మండల కేంద్రంలో బాలుర-1 బాలికల-1 పాఠశాల, వసతి గృహాలను తనిఖీ చేసిన పిఓ

### -విద్యార్థులకు సోషల్, ఇంగ్లీషు, గణితం పాఠాలు నేర్పిన పిఓ -బోర్డుపై లెక్కలు చెయ్యలేకపోయినా ఉపాధ్యాయుడిపై, హెచ్ఎంపై ఆగ్రహం వ్యక్తం చేసిన పిఓ -విద్యార్థులకు మెరుగైన విద్యను, మెనూ సక్రమంగా అమలు చేయకుంటే చర్యలు తప్పవు : పాడేరు ఐటీడీఏ పిఓ



ముంచంగిపుట్టు, ఆగస్టు 10, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలంలో పాడేరు ఐటీడీఏ పీవో వి.అభిషేకు గురువారం సుడిగాలి పర్యటన ఈ సందర్భంగా ముంచంగిపుట్ మండలం సుజన కోట పంచాయితీ నర్సిపుట్టు గ్రామంలో రూ.5 లక్షల 55 వేల వ్యయంతో నిర్మించిన పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. పంచాయితీ కేంద్రమైన కించాయి పుట్టులో నా భూమి నా దేశం నేల తల్లికి నమస్కారం వీరులకు వందనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రం లో గల బాలుర పాఠశాల, వసతి గృహం-1, బాలికల పాఠశాల వస్తే గృహం-1లో ఆయన తనిఖీలు నిర్వహించి విద్యార్థులను పలు ప్రశ్నలు వేశారు. అదేవిధంగా బాలికల పాఠశాల-1లో విద్యార్థినులకు ఆయన సోషల్, ఇంగ్లీషు, గణితం పాఠాలు నేర్పించారు. అనంతరం గణిత ఉపాధ్యాయుడిని పిలిచి బోర్డుపై ఒక లెక్కను చేయమని పీవో చెప్పడంతో ఆయన చేయలేకపోవడంపై సంబంధిత ఉపాధ్యాయు డు, పాఠశాల ప్రధానోపాధ్యాయులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులకి పాఠాలు రాకపోతే విద్యార్థులకు ఏమి చెబుతారు అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి ఇటువంటి పరిస్థితి పునరావృతం అయితే ఉపేక్షించేది లేదని ఆయన అనంతరం వసతి గృహాలను తనిఖీ చేశారు. వస్తే గృహాల్లో స్టోర్ రూమును ఆయన తనిఖీ చేసి గదిలో ఉన్న పప్పులు బియ్యం కూరగాయలు కోడి గుడ్లుతోపాటు వివిధ రకాల నిత్యావసర సరుకులను ఆయన తనిఖీ చేశారు. కోడిగుడ్లను తూకం వేసి మరి పరిశీలించారు. సరుకుల నాణ్యతలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడవద్దని, గిరిజన సహకార సంస్థ నుం చి వచ్చే నిత్యావసర సరుకులను నాణ్యతను పరిశీలించి తీసుకోవాలని నాణ్యతలేని సరుకులను తిప్పి పం పాలని ఆయన సూచించారు. అలాకాకుండా నాణ్యతలేని సరుకులను ఉపయోగిస్తే సంబంధిత హెచ్ఎం పైన వసతి గృహ నిర్వాహకునిపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన అదేవిధంగా వసతిగృహంలో విద్యా ర్థులకు విద్యార్థినులకు అందించే మెనూ సక్రమంగా అమలు చేయాలని పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎటువంటి అక్రమాలు జరిగిన ఉపేక్షించేది లేదని అలా జరిగితే వారిపై తీవ్రమైన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. పిల్లల ఆరోగ్య విషయంలో వసతి గృహ నిర్వాహకులతో పాటు సంబంధిత ప్రధానోపాధ్యాయులు సైతం బాధ్యత తీసుకోవాలని ఎటువంటి అనారోగ్యం సంభవించిన వెంటనే వారికి మెరుగైన చికిత్సను అందించాలని ఆయన సూచించారు. వస్తే గృహ పరిసరాలు సైతం పరిశుభ్రంగా ఉంచుకొని అనారోగ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కండ్ల కలకలు ఎక్కువగా వ్యాప్తి చెందుతున్న దృష్ట్యా విద్యార్థుల విషయంలో తగుజాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. కండ్ల కలకలు వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక వైద్యం అందించి వారిని జాగ్రత్తగా చూసుకోవాలని పిఓ సూచించారు. పాడేరు డిప్యూటీ డైరెక్టర్ కొండలరావు, ఏటిడబ్ల్యూ ఓ కంకిపాటి స్వర్ణలత బాలుర పాఠశాల-1 ప్రధానోపాధ్యాయులు ఎం.మాణిక్యాలరావు, బాలికల పాఠశాల-1 ప్రధానోపాధ్యాయురాలు కే.లక్ష్మితో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ నులిపురుగుల దినోత్సవం



భీమునిపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త

ఒకటవ వార్డు జి.వి.ఎం.సి ప్రాథమిక పాఠశాల బంగ్లా మెట్ట నందు ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్ కె.సుస్మిత అధ్యక్షతన జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని ప్రతి విద్యార్థికి ఆల్బండ జోల్ 400 మి.గ్రా. మాత్రలు వేశారు. 1 నుండి 19 సం.లోపు పిల్లలకు ఈ మాత్రలు అందించాలని, మాత్ర గొంతులో ఇరుక్కోకుండా ఉండేందుకు దానిని బాగా చప్పరించి శుభ్రమైన త్రాగునీటితో కలిపి మింగాలని తెలియజేశారు. ఈ మాత్ర వేసుకోవడం వల్ల పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత లోపం, నీరసం తగ్గి చలాకిగా ఉంటారని తెలియజేశారు. కడుపులోని నులి పురుగులు చనిపోయి పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. చేతి గోర్లులోని మట్టిని వారానికి ఒకసారి తీసుకొని, గోర్లను పెద్దవి కాకుండా కత్తిరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఎస్.హేమలత, మాదా బత్తుల స్వాతి, హరి స్వామి, పాఠశాల ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, బుగత మల్లిక, పిన్నింటి నాగమణి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజానేత చంద్రబాబుపై కేసులా : వైకాపా తీరుపై టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త

అభివృద్ధికి ఆద్యుడు, మచ్చలేని రాజకీయ జిజ్ఞాసి, ప్రజా నాయకులు నారా చంద్ర బాబు నాయుడుపై పోలీస్ కేసులు పెట్టడం అప్రజాస్వామికమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు మండిపడ్డా రు. అన్నమయ్య జిల్లా అంగల్లు, పుంగనూరులో జరిగిన సంఘటనపై గంటా నూక రాజు మాట్లాడారు. ప్రతిపక్ష నేత పర్యటనకు వెళితే వైకాపా నాయకులు, కార్యకర్తలకు అక్కడ పనేంటని ప్రశ్నించారు. కావాలనే ప్రణాళిక ప్రకారం మంత్రి పెద్దిరెడ్డి చొరవతో చంద్రబాబుపై, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై రాళ్లు వేశారని అన్నారు. దీనికి సాక్ష్యం ఎన్ఐఏ, మీడియా, ప్రజలేనని అన్నారు. జెడ్ ప్లస్ కేటగిరి ఉన్న నేతపై రాళ్లు వేయించి, అక్కడ ఉన్న కార్యకర్తలను రెచ్చగొట్టి గొడవలకు శ్రీకారం చుట్టిన వైకాపా నాయకులే తిరిగి కేసులు పెట్టడం విడ్డూరంగా ఉందని అన్నారు. 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా, 40 ఏళ్ళు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉండి, రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి పథంలో నడిపి, రాజ్యాంగాన్ని గౌరవించే ఇలాంటి నేతపై కేసులు పెట్టాలన్న దురుద్దేశ్యం వైకాపా నాయకులకు ఎందుకు వచ్చిందో సమాధానం చెప్పాలని అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉంటప్పుడు గాని, వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటప్పుడు గాని ఇలాంటి అల్లర్లు ఏనాడు లేవని అన్నారు. ఒక సైకో ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్రానికి ఎంత ప్రమాదకరమో ఇప్పటికైనా ప్రజలు గుర్తించాలని అన్నారు. పిచ్చోడి చేతిలో రాయి ఉండేటప్పుడు తనకు తానైనా కొట్టుకుంటాడు. లేక ఎదుటివాడినైనా కొడతాడని ప్రస్తుతం రాష్ట్రంలో అదే జరుగుతుందని విస్మయం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతగా జగన్ రెడ్డి ఉండేటప్పుడు పాదయాత్ర సందర్భంగా నాటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబుపై పరుష పదజాలం వాడారని అన్నారు. చంద్రబాబు నాయుడుని గన్‌తో కాల్చి పడేయాలని, నడిరోడ్డుమీద ఉరి తీయాలని ఇలాంటి రాజ్యాంగేతర పదాలు ఎన్నో వాడారని, అలాంటి సమయంలో మీపై కేసులు పెడితే ఎలా ఉండేదో ఒక్కసారి పునరాలోచించాలని అన్నారు. మీకో న్యాయం.. ఇతరులకో న్యాయమా..? అని నిలదీశారు. చంద్రబాబు నాయుడు భారత రాజ్యాంగ నియమావళికి కట్టుబడి ఉంటారని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుపై కేసులు పెడితే భయపడేది లేదని, ఇలాంటి పనికిమాలిన కేసులు ఆయన జీవితంలో ఎన్నో చూశారని అన్నారు. ఈ విషయంలో పోలీసులు కూడా సమన్వయము పాటించాలని కోరారు. వైకాపా నాయకుల వత్తిడికి లోనై కేసులు పెట్టడం సరికాదని, రాజ్యాంగబద్ధంగా మసలుకోవాలని గంటా నూకరాజు పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

## భీమిలి కేజిబివిలో ఉచిత కంటి వైద్య పరీక్షలు

భీమునిపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త



మోసిన్ స్కూల్ హెల్త్ ఐ కేర్ ప్రోజెక్ట్ సౌజ న్యంతో విశాఖపట్నం ఐ బ్యాంక్ రీసెర్చ్ ట్రైనింగ్ ట్రస్టీ ఆధ్వర్యంలో భీమిలిలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడమైనదని పాఠశాల ప్రిన్సిపాల్ గంగా కుమారి తెలిపారు. డా.సాయి క్రిష్ణ కుమార్, సిహెచ్.వంశీ కృష్ణ నేతృత్వంలో వైద్య బృందం, సంస్థ ప్రతి నిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 270 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా వారిలో 16 మందికి ఉచితంగా కళ్లద్దాలు ఇవ్వడమైనదని ఆమె చెప్పారు. ఇంత మంచి కార్యక్రమాన్ని మా పాఠశాలలో నిర్వహించినందుకు నిర్వాహకులకు ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ సిబ్బంది కె.రమణ, ఏ.శాంతి, పి.రమ్యశ్రీ, బి.సూరిదేవుడు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి జనసేనకు పట్టం కట్టండి

7వ పేజీ తరువాయి

ప్రసంగించారు. విశాఖపట్నం తనకు ఓనమాలు నేర్పించిందని విశాఖను కొనియాడారు. ముందుగా వైసీపీ నాయకులపై ధ్వజం ఎత్తారు. వైసీపీని విమర్శిస్తున్న నేపథ్యంలో వైసీపీ నాయకులు తన గొంతు నులిపేద్దాం అని ఎదురు చేస్తున్నారని మండిపడ్డారు. విశాఖ చాలా ప్రశాంత నగరం విశాఖ అని అన్నారు. భూమిని అడ్డుగోలుగా దోచుకుంటున్నారు. దౌర్జన్యం చేసే వైసీపీని ఆంధ్ర నుంచి తన్ని తగిలే వరకు ఉత్తరాంధ్ర నుంచి జనసేన నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. గత ఎన్నికలలో నేను చెప్పాను వైసీపీకి ఓటు వేయకండి అని చెప్పాను. ఐదు సంవత్సరాలు భరించాల్సి వుంటుందన్నారు. వీళ్ల వర్గం తెలంగాణలో భూములను దోచుకున్నారు. రుషికొండ ఎందుకు వుంది సునామీ, తుఫాన్ వచ్చిన అది అడ్డుగోడగా పనిచేస్తుందని కానీ ఈరోజు దోచేస్తున్నారు. మీరు ఒకసారి జనసేన వైపు చూడండి నావంక చూడండి అని కోరారు. ఇసుక విషయంలో కూడా దౌర్జన్యం చేస్తున్నారు. జనసేన పార్టీకి ప్రజలే అండాదండా అని మీరు పెట్టిన పరీక్షకు ఓడిపోతే మీరు నన్ను గుండెల్లో పెట్టుకున్నారన్నారు. ఏ విషయం అవగాహన లేకుండా మాట్లాడనూ అధ్యయనం చేసి మాట్లాడుతాను. కేంద్రం నుంచి రిపోర్టు తీసుకుంటూను 30 వేల మంది అమ్మాయిలు మిస్ అయ్యారు కానీ 150 మంది ఎక్కువగా విశాఖ నుంచి మాయమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడపిల్లల భద్రత నాకు చాలా ముఖ్యమైన అని, మహిళలు రాజకీయాలలోకి రావాలని ఆ మూలలు విశాఖ నుంచి రావాలి అని కోరారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ నాయకులు ఎక్కువగా తిట్టండి బాగా బలపడతాను అని అన్నారు. నేను ఏమి చెప్పిన అధ్యయనం చేసి మాట్లాడుతాను. పెందుర్తి వాలంటీర్లు గురించి మాట్లాడాను వారంతా నా సోదరులు సోదరీమణులను అని తెలిపారు. వాలంటీరీ వ్యవస్థ అంటే గౌరవ అని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మీ చేత తప్పులు చేయిస్తున్నారు. వాలంటీర్లు సేకరించిన డాటా ఎక్కడికి వెళుతుందో తెలుసా మీకు హైదరాబాద్‌లో వున్న ఒక సంస్థకు వెళ్తుంది. నేను వ్యవస్థలను బలోపేతం చేయడానికి వున్నాను అని తెలిపారు. ఇక్కడ ఎవరో కూర్చుని ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పరిపాలించుకుంటాం అంటే కుదరదు వారి ఆటలు సాగనివ్వను అని తెలిపారు. మీరు ఎలాంటి వ్యక్తిని గద్దినెక్కించారు దోచుకునే వ్యక్తికి మీరు ఓటు వేశారని ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని దోచుకునే వ్యక్తికి గద్దినెక్కించారు. అనేక హామీలను తుంగలో తొక్కారు, తెలంగాణా నుంచి వారిని తన్నితగిలేశారని వివరించారు. ఏయూను ప్రక్షాలన చేస్తాము అని తెలిపారు. సహజ వనరులు మన ఉమ్మడి సొత్తు ఒక్క జగన్ కోసం ఇవ్వలేదు ఎమ్మెల్యేలు కోసం ఇవ్వలేదు అని అన్నారు. ఇసుక వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నట్టు తనను భవననిర్మాణ వ్యక్తులు కలిశారని తెలిపారు. విశాఖ రుణం తీర్చుకోలేదని తెలిపారు. ఓడిపోయినా విశాఖ ప్రజలు తనను గుండెల్లో పెట్టుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఇంతమంది వుండి ఏమి చేయగలుగుతున్నాము అని ప్రశ్నించారు. జనసేనకు ఓటు వేయండి పవన్ కళ్యాణ్ వంక చూడండి అని తెలిపారు. విశాఖ ఏయూలోని వున్న సమస్యలను ఏకరవు పెట్టారు వీసీని సూటిగా ప్రశ్నించారు. మీ మీద కేంద్రానికి రిపోర్టు చేస్తాను అని హెచ్చరించారు. దీనిని వైఎస్ జగన్ ఏయూను భ్రష్టుపట్టించారు. జగన్ మీద జగన్ ఎమ్మెల్యేల మీద కాంట్రాక్టర్స్‌పై సంబంధిత ఫైల్ కేంద్రం దగ్గర వుందని తెలిపారు విశాఖలో చాలా అవకతవకలు జరుగుతున్నాయని తెలిపారు. అమ్మఒడికి విచిత్రమైన అర్థం చెప్పారు. టీచర్స్‌కి జీతాలు ఇవ్వరు, వివిధ ప్రాంతాలలో 125 ఎకరాలు తాకట్టు పెట్టింది ఈ ప్రభుత్వం. రాష్ట్ర ముఖ్యమంత్రిని వ్యాపారవేత్తగా అభివర్ణించారు. డబ్బు పిచ్చి ఎక్కువ అని ముఖ్యమంత్రిపై మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరి వద్ద డబ్బు వుంటే చూడలేని మనస్తత్వం అని తెలిపారు. అనంతరం ప్రజా గాయకుడు గద్దర్‌కి ఘన నివాళులు అర్పించారు.

## ఇంగ్లీషు పరిజ్ఞానంతో దక్షిణాది ప్రగతి

7వ పేజీ తరువాయి

ఇంగ్లీషు భాషా నైపుణ్యం పెంచడానికి కృషి చేస్తున్నారు.

**విద్య ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ఇంగ్లీష్ విద్య:**

ప్రపంచీకరణ వేగం పుంజుకున్న నేపథ్యంలో విశ్వవ్యాప్తంగా ఇంగ్లీష్ విద్యా బోధనకు ప్రాముఖ్యం పెరిగింది. ఇంగ్లీష్ మీడియం చదువులకు దక్షిణాది రాష్ట్రాల్లో రోజు రోజుకు ప్రాధాన్యం పెరుగుతుండగా ఉత్తరాది రాష్ట్రాల్లో చాలా ఆలస్యంగా ఆంగ్ల విద్య అవసరం తెలుసుకున్నారు. ఇంగ్లీష్ భాషా నైపుణ్యం ఎక్కువ ఉన్న కారణంగానే దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులు ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల యువత అతిపెద్ద సంఖ్యలో అమెరికా విశ్వవిద్యాలయాల్లో చదువుకుంటున్నారు. ఇంగ్లండ్ ఫ్రాన్స్ జర్మనీ, తదితర ఐరోపా దేశాలకు ఉన్నత విద్య ఉపాధి కోసం వెళుతున్నారు. ఏ రకంగా చూసినా ఇంగ్లీష్ మీడియం చదవుల వల్ల మంచి ఉద్యోగాలు సంపాదించడానికి, ఆధునిక ప్రపంచంలోని అత్యంత అధునాతన రంగాల్లో కొత్త నైపుణ్యాలు ఆర్జించడానికి వీలవుతోంది. జాతీయ శాంపిల్ సర్వే ఆఫీస్ (ఎన్ఎస్ఎస్ఒ) విద్యా సర్వే -2018 ప్రకారం దక్షిణాది రాష్ట్రాల్లో 12వ తరగతి వరకూ ఆంగ్ల మధ్యమంలో విద్యాబోధన కొనసాగే ఉన్నత పాఠశాలల శాతం చాలా ఎక్కువని తేలింది. ఇలాంటి ఇంగ్లీష్ మీడియం స్కూళ్ల శాతం తెలంగాణలో (హైదరాబాద్ సహా) 63శాతం కేరళలో 6.7శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 59శాతం అని తమిళనాడు లో 44శాతం కర్ణాటకలో 35శాతం అని ఎన్ఎస్ఎస్ఒ సర్వే వెల్లడించింది. ఇక ఉత్తరాది రాష్ట్రాల్లో బిహార్ లో 6శాతం ఉత్తరప్రదేశ్ లో 14శాతం స్కూళ్లలోనే 12వ క్లాస్ వరకూ ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన సాగుతోంది. పశ్చిమ ప్రాంతంలని మహారాష్ట్రంలో 29శాతం, గుజరాత్ లో 12.8శాతం పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన కొనసాగుతుండడంతో ఈ రెండు పారిశ్రామిక రాష్ట్రాలూ దక్షిణాది రాష్ట్రాల మార్గంలో పయనిస్తున్నట్టు కనిపిస్తోంది. ఇంగ్లీష్ మీడియంలో పాఠాలు నేర్చుకోవడం వల్ల విద్యార్థుల పరిజ్ఞానం నైపుణ్యాలు పెరుగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన దేశాల్లో ఉపాధి అవకాశాలు వారిని వెతుక్కుంటూ వస్తున్నాయి మన దేశం నుంచి విశాల ప్రపంచంలోకి ప్రవేశించడానికి ఇంగ్లీష్ నైపుణ్యం పెద్ద కిటికీ మాదిరిగా ఉపయోగపడుతోంది 2019లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన ఎన్నడూ లేనంత ప్రాధాన్యం ఇస్తున్నారు.

## క్రీడల అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులు

7వ పేజీ తరువాయి

బడ్జెట్ కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నుంచి స్పోర్ట్స్ అభివృద్ధికోసం ఇప్పటి వరకు ఎలాంటి ప్రతిపాదన తమకు అందలేదని అన్నారు. ఎన్ఎస్‌డి ఎఫ్ కింద 2023-24 బడ్జెట్లో 15 కోట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఈ-శ్రమ్‌లో ఏపీ నుంచి 80 లక్షల అసంఘటిత కార్మికులు వివరాలతో సమగ్రమైన జాతీయ డేటా బేస్ రూపొందించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ -శ్రమ్ పోర్టల్ ఈనెల 3నాటికి ఏపీ నుంచి 80,03,442 మంది తమ పేర్లు వివరాలను నమోదు చేసుకున్నట్టు కేంద్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ సహాయ మంత్రి రామేశ్వర్ వెల్లడించారు. రాజ్యసభలో గురువారం విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ దేశవ్యాప్తంగా 28,99,63,420 మంది అసంఘటిత కార్మికులు ఈ-శ్రమ పోర్టల్ నమోదు చేసుకున్నట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నినాదమైన లక్ష్యంగా సబ్‌కాసాత్ సబ్ కా వికాస్‌ను ప్రతిబింబించే విధంగా దేశంలో దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న నిరుపేదల అభ్యున్నతి కోసం అనేక చర్యలు చేపడుతూ వారి నమ్మిళిత వృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందని తెలిపారు. దేశంలో పేదరిక నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం వారికోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. అందులో కొన్ని ఎధకాలు అమలుచేస్తోందని అన్నారు. అందులో కొన్ని పథకాల కింద డీబీటీ (డైరెక్ట బెనిఫిట్ ట్రాన్స్ఫర్) ద్వారా నేరుగా లబ్దిదారులకు వనరులు సంపద అందిస్తుండగా, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ అభివృద్ధి పథకం ప్రధాన మంత్రి అవాస్ యోజన, ప్రధాన మంత్రి సడక్ యోజన నేషనల్ రూరల్ లైవ్‌లీహుడ్ మిషన్, దీన్‌దయాల్, ఉపాధ్యయ్ గ్రామీణ కౌశల్య యోజన రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ నేషనల్ సోషల్ అసిస్టెంట్ నేషనల్ సోషల్ అసిస్టెన్స్ ప్రోగ్రాం పీఎం వీధి వర్తకుల ఆత్మనిర్బర్ నిధి స్కీం, శ్యాం ప్రసాద్, ముఖర్జీ రూర్బన్ మిషన్ ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, ప్రధానమంత్రి కిసాన్ మాన్ ధన్ యోజన, స్కిల్ ఇండియా, సన్సాద్ ఆదర్స్‌గ్రామ యోజన.ప్రధాన మంత్రి జీవన్‌జ్యోతి భీమా యోజన అటల్ పెన్సన్ యోజన ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి భీమా యోజన, అటల్ పెన్సన్ యోజన, ప్రధాన మంత్రి ముద్రా యోజన స్టాండ్ ఆఫ్ ఇండియా స్కీం ప్రధాన మంత్రి కృషి సంచాయ్ యోజక స్వచ్ఛభారత్ మిషన్ వంటి పథకాలు ద్వారా మౌలికసదుపాయాలు కల్పించి ఆదాయ మార్గాలు సృష్టిస్తోందని మంత్రి అన్నారు.

## వృద్ధులకు బిపి, షుగర్ ఉచిత వైద్యసేవలు



జగదాంబ, ఆగస్టు 13, ప్రభాతవార్త

స్నేహసంధ్య ఏజ్‌కేర్ ఫౌండేషన్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్ఎస్ రాజు నేతృత్వంలో ప్రతి నెల రెండో గురువారం వన్‌టౌన్‌లో ఉన్న శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛందసేవా సంస్థలో ఉచితంగా బిపి,షుగర్ చెక్‌అప్ చేసి ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నారు. ఈ వారం డాక్టర్ సూర్యతేజ పేషెంట్లను పరీక్షించి, తగిన సూచనలతో వారికి మందులను అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు మాట్లాడుతూ చుట్టుపక్కల వారు అందరూ ఈ ఉచిత వైద్యశిబిరంను వినియోగించుకున్నారు. వైద్యశిబిరానికి వచ్చిన పేషెంట్ల అందరికి వివేకానంద సంస్థ టిఫిన్లు ఏర్పాటు చేసారు.అ వైద్య శిబిరంలో పుండరీకాక్షయ్య, ప్రసాద్‌నాయుడు, సుమతి, అనూష, రత్నం, శ్రీనివాస్ తదితర స్నేహ సంధ్యా ఏజ్‌కేర్ వైద్య బృందం పాల్గొన్నారు.

## 12న ర్యాలీలో పాల్గొనాలని జాన్‌వెస్లీకి ఆహ్వానం

జగదాంబ, ఆగస్టు 10, ప్రభాతవార్త



ఈనెల 12వ తేదీ ఉదయం బిర్లా జంక్షన్ వద్దగల కేరళా సమితిలో జరగబోయే విశాఖ చర్చేస్ ఆఫ్ క్రైస్ట్ ఫెల్లోషిప్ మీటింగ్‌కు ముఖ్యఅతిధిగా రావాలని కోరుతూ విశాఖ చర్చేస్ ఆఫ్ క్రైస్ట్ చర్చెస్ ఆఫ్ క్రిస్ట్ ఫెల్లోషిప్ అధ్యక్షుడు శంకర్ డానియేల్, నవీన్, డేవిడ్‌రాజు గురువారం రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బొల్లవరపు జాన్‌వెస్లీని ఆయన కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జాన్‌వెస్లీకి బొకే ఇచ్చి మర్యాదపూర్వకంగా సత్కరించారు. కార్యక్రమానికి హాజరయ్యేందుకు జాన్‌వెస్లీ సమ్మతించారు.

## ఎంపీవీ విభాగంలో టీకేఎం రూమియన్ ఆవిష్కరణ

అల్లిపురం, ఆగస్టు 10, ప్రభాతవార్త

బీఎంపీ వీ సెగ్మెంట్లోకి తాము నూతనంగా విడుదల చేసిన విడుదల చేసిన రూమియన్ నిలుస్తుందని టీకేఎం ప్రాంతీయ ప్రతినిధి తెలిపారు. టొయోటా కిర్లోస్కర్ మోటార్ రూమిమన్ ఆవిస్కరణ సభలో ఆయన మాట్లాడుతూ పెట్రోల్ వేరియంట్‌కు 20.51కిమీ/లీటర్ దాని సీఎన్ జీ వేరియంట్‌కు 28.11కిమీ/కేజీ అద్భుతమైన ఇంధన సామర్థ్యాన్ని నిర్ధారిస్తుందన్నారు. మాన్యువల్ ఆటోమేటిక్ ఔత్సాహికులు లిరువురికీ అందుబాటులో ఉందని, పూర్తి సరికొత్త ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఎంపికతో సౌకర్యవంతమైన డ్రైవింగ్ ఇంటీరియర్‌లతో పూర్తి సరికొత్త కుటుంబ ప్రయాణ అవసరాలకు అనువైన ఎంపికగా నిలుస్తుందన్నారు. పూర్తి ఆర్కామిస్ సరౌండ్ సెన్స్ వంటి టెక్ ఫీచర్‌లను అందిస్తోందన్నారు. పూర్తి సరికొత్త టొయోటా రూమియన్ దాని ప్రపంచ స్థాయి భద్రతా పరికరాలు సరిపోల్చలేని రీతిలో అమ్మకం తరువాత సేవలు ఇబ్బందిలేని యాజమాన్య అనుభవాన్ని అందించే 3సంవత్సరాలు లక్ష కిమీల ప్రామాణిక వారంటీతో వస్తుందని చెప్పారు.

## ఆదివాసి దినోత్సవం నాడు భూదాతకు ఘన సత్కారం

ముంచంగిపుట్టు, ఆగస్టు 10, ప్రభాతవార్త

వంతల రామస్వామి.. అంటే ముంచంగిపుట్టు మండలానికి ఆయన ఎంతో సుపరిచితులు నిత్యం గిరిజనాభివృద్ధి గిరిజనుల అభ్యున్నతికి ఆయన ఎంతగానో తపించడమే కాకుండా వారి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసేవారు. అందులో భాగంగా జోలపుట్టు పంచాయితీ పంచాయతీ లబ్బూరు గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు విద్య వైద్యం ఆర్థికంగా ఎదిగేందుకు ఆయన స్వార్జితమైన 20 ఎకరాల భూమిని భూమిని సైతం ప్రభుత్వానికి దానంగా ఇచ్చిన ఘనత ఆయనది. ఈయన గిరిజనుల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన వ్యక్తి. ముంచంగిపుట్టు మండలం జోలాపుట్టు పంచాయితీ లబ్బూరుకు చెందిన ఈయన మూడుసార్లు జోలాపుట్టు సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. సేవా దృక్పథాన్ని అలవాటు చేసుకున్న రామస్వామి గారు, గిరిజనుల విద్య, వైద్య అవసరాల కోసం తన ఆస్తులను దానం చేశారు. లబ్బూరులో, పిహెచ్‌సీ, నిర్మాణానికి రెండు ఎకరాలు, లబ్బూరు గ్రామంలో నిరుపేద గిరిజన కుటుంబాలను ఆదుకునేందుకు సుమారుగా 5 ఎకరాల భూమిని ఇచ్చి 32 మంది వలస వచ్చిన కుటుంబాలకు ఇళ్ల నిర్మాణానికి అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ప్రభుత్వ హయాంలో భూమిని ఆయన ఉచితంగా దానం చేశారు. ఇళ్ల నిర్మాణానికి ఏకలవ్య పాఠశాలల నిర్మాణానికి అందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణాలతో పాటు అంగన్వాడి కేంద్రం, డియర్ డిపో బిల్డింగ్, జియో టవర్ నిర్మాణానికి ఆయన నాంది పలికారు. అదేవిధంగా ఏకలవ్య పాఠశాల నిర్మాణానికి అవసరమైన భూమిని సమకూర్చడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఇలా గిరిజనుల అభ్యున్నతికి ఆయన తన ఆస్తిని దానంగా ఇచ్చారు. సుమారుగా 20 ఎకరాల భూమిని వీటి నిర్మాణానికి ఆయన విరాళంగా అందించారు. అందుకే ఈయన గిరిజన అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తుల్లో ఒకరుగా నిలిచారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటీడీఏ పిఓ అభిషేక్, ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకల సందర్భంగా రామస్వామిని సన్మానించారు.

## ఉచిత కంటి పరీక్షలు



భీమునిపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త

మోషన్ స్కూల్ హెల్త్ ఐ కేర తరుపున విశాఖ ఐ హాస్పిటల్ ట్రస్ట్ పెద్ద వాల్తేర్ విశాఖపట్నం శ్రీ సత్యసాయి సేవా సంస్థలు జోన్, విశాఖపట్నం జిల్లా శ్రీ సత్యసాయి సేవా సమితి భీమునిపట్నం సహాయ సహకారాలతో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆయుష్ బాలుర విద్యాలయం భీమునిపట్నంలో ఉచిత కంటి పరీక్షలు, అవసరమైన వారికి ఉచిత కళ్ళజోళ్ళు ఇవ్వబడును. శ్రీ సత్యసాయి సేవా సమితి భీమునిపట్నం కన్వీనర్ పి.బాల, ఎం.ఎస్.రావు సమితి సేవాదళ్ కోఆర్డినేటర్ ఎం.శివలక్ష్మి ప్రిన్సిపాల్ ఈ.సాయికృష్ణ కుమార్ విశాఖ ఐ హాస్పిటల్ క్యాంప్ కో-ఆర్డినేటర్ ఎం.వి.సత్యసాయి కుమార్, జోనల్ కో-ఆర్డినేటర్ విశాఖపట్నం జిల్లా, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పివిటిజీలకు అంత్యోదయ కార్డులు ఇవ్వాలి : ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్



అరకులోయ, ఆగస్టు 10, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు ఐటీడీఏ, 11 మం డలాలు పరిధిలోని 244 పంచాయితీ పరిధిలో ఉన్న పివి టీజీల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని, వారికి కేటాయించాల్సిన ప్రత్యేక నిధులు కేటాయించకుండా తీవ్ర అన్యాయం చేస్తు న్నారని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్ అన్నారు. అరకులోయ గిరిజన సంఘం కార్యాలయంలో గురువారం అనంతగిరి, అరకులోయ, డుంబ్రి గుడ మండలాల ముఖ్య కార్య కర్తల సమావేశం ఆదివాసి గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.రామన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్ మాట్లాడుతూ పాడేరు ఐటీడీఏ పరిధిలో కోదు, పరెంగిపోర్జా, గదభ, పోర్జ తెగల పివిటిజీలు 244 పంచాయితీల్లో 1664 గ్రామాల్లో సుమారు లక్ష 75 వేల మంది ఉన్నారని, పివిటిజిలు 904 గ్రామాల్లో పాక్షికంగా 759గ్రామాల్లో సుమారు 40 వేల కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. 2019లో జగన్మోహన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పివిటిజీల అంత్యోదయ కార్డులు రద్దు చేశారని, ఇది తీవ్రమైన దుర్మార్గమైన చర్య అని అన్నారు. పీవీపీటిజీలకు జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఇచ్చి, పీవీటిజీల హక్కులు నిధులు నిర్వీర్యం చేస్తున్నారని, అర్హులైన పివిటిజీలకు అంత్యోదయ కార్డులు తక్షణమే మంజూరు చేయాలని, పివిటిజీలకు కేంద్ర ప్రభుత్వం నుండి ఇవ్వాల్సిన సీసీడీపీ నిధులు ద్వారా వ్యక్తిగత సబ్సిడీ రుణాలు ఇవ్వాలన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, మంచి నీటి సౌకర్యాలు, కమ్యూనిటీ హాలు, అంగన్వాడీ, పాఠశాల భవనలు మంజూరు చేయడంలేదని, సిసిడీపీ నిధులును దారిమళ్లిస్తున్నారని చెప్పారు. 2019 నుండి 2023 వరకు 11మండలాల్లో 294 ఇల్లులు మాత్రమే పీవీటిజీలకు మంజూరు చేసారన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుండి వ్యవసాయ యంత్రాలు, వాణిజ్య పంటల యంత్రాలు, మిరియాల నిచ్చెన్నలు, పూర్తి సబ్సిడీతో పంపిణి చెయ్యలేదన్నారు. కొన్ని గ్రామాల్లో మాత్రమే అరకొర పంపిణి చేశారని, సబ్సిడీ తగ్గించడం వల్ల ఎక్కువ మంది పివిటిజీలు ఆర్థిక ఇబ్బందులతో తీసుకోలేదని తెలిపారు. దేశంలో ఉన్న పీవీటిజీలకు కేంద్ర ప్రభుత్వం 2023-25 సంవత్సరాలకు 15వేల కోట్లు ప్రకటించిందని, అయితే పాడేరు ఐటీడీఏ పరిధిలో ఎంత కేటాయించారో నేటికీ సమగ్ర సమాచారం లేదన్నారు. కేటాయించిన నిధులు ప్రాధాన్యతక్రమంలో ఖర్చు చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేశారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు అప్పలరాజు, అప్పన్న, నగేష్, రాజు, సత్యారావు, ఎస్.ఐసుబబు, మాతృభాష విద్య వాలంటీర్లు సంఘం జిల్లా అధ్యక్షులు కుమారి, బుజ్జిబాబు, ఎస్.అప్పన్న, ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బోదుగల్లం హైస్కూల్‌లో నేషనల్ డీ వార్మింగ్ డే

నక్కపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త



నక్కపల్లి మండలం పెదబోదుగల్లం హైస్కూల్‌లో గురువారం నేషనల్ డీ వార్మింగ్ డే కార్యక్రమం ప్రధానోపాధ్యాయుడు సి.హెచ్. సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏ.ఎన్.ఎమ్. ఆదిలక్ష్మి చిన్నారులకు ముందుగా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. అనంతరం కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బహిరంగ మల విసర్జన వలన కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించారు. ఆరోగ్యకరమైన అలవాట్లును గురించి తెలియజేశారు. నులిపురుగుల నివారణతో పాటు ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన పద్ధతులను నిర్వహించడం వలన పిల్లలు ముఖ్యంగా ఈ ఇన్‌ఫెక్షన్ బారిన పడకుండా జాగ్రత్త పడాలన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఎస్.ఫాల్గుణరావు, ఎ.వి.ఎల్.ఎన్.కుమారి, కె.రమేష్ బాబు, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గొల్ల బాబురావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, అధికారులు



నక్కపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త

పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు జన్మదినోత్సవ సందర్భంగా తన క్యాంప్ కార్యాలయం వద్ద ఆయన్ని కలసి నక్కపల్లి మండలానికి చెందిన మండల పరిషత్ అధికారులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసలకాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, ఎండిఓ శ్రీని వాసరావు, ఏవో దెందుకూరు సీతారామరాజు, ఈవోపీఆర్డి వెంకట్ నారాయణ, తహశీల్దార్ అంబేద్కర్, ఉప తహశీల్దార్ నీరజ, వైకాపా నాయకులు మన బాల తాతారావు, గొదుగులు బంగార్రాజు, అల్లాడ కొండబాబు, పిక్కి పైడితల్లి, పంచాయతీ కార్యదర్శి పివిపి రాజశేఖర్‌లతోపాటు పలువురు అధికారులు, ఎంఈఓ నరేష్, ఎంపిటిసి సభ్యులు గంట తిరుపతిరావులు ఉన్నారు.

## వార్డులకు నామినేషన్లు సమర్పణ

నక్కపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త



మండలంలోని రేబాక, చిన్న దొడ్డి గళ్ళు పంచాయతీ పరిధిలో జరిగే రెండు వార్డుల ఉప ఎన్నికలకు గురువారం ఆరు నామినేషన్లు సమర్పించినట్లు ఎన్నికల నిర్వహకులు తెలిపారు. చిన్న దొడ్డిగళ్ళు ఒకటవ వార్డుకు నాయుడు నానాజీ, తోట సత్తిబాబు, దేశెట్టి దేవి ద్రాజు, గట్టం బాబురావు, దేశెట్టి ఈశ్వర రావులతో పాటు రేబాక మూడో వార్డుకు ఒక నామినేషన్ వేశారు. ఈరోజు తో నామినేషన్లు కార్యక్రమం ముగిసింది. ఎన్నికల నిర్వాహకులతో పాటు ఏవో దెందుకూరి సీతారామ రాజు, పంచాయితీ కార్యదర్శి పివిపి రాజశేఖర్‌లు ఉన్నారు.

## పెనుగొల్లు పిహెచ్‌సి పరిధిలోనే ధర్మవరం గ్రామం



ఎస్.రాయవరం, ఆగస్టు 10, ప్రభాతవార్త

ధర్మవరం అగ్రహారం గ్రామాన్ని పెనుగొల్లు పిహెచ్సీ పరిధిలోనే వుండేలా చర్యలు చేపట్టినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉత్తర్వులు ఇచ్చినట్లు సిపియం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.అప్పలరాజు తెలిపారు. గురువారం ఉదయం ఆయన తెలిపిన వివరాల ప్రకారం ధర్మవరం అగ్రహారం గ్రామాన్ని విడదీసి సర్వసిద్ధిపి హెచ్‌సిలో విలీనం చేయడానికి ఇటీవల ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, అనకాపల్లి జిల్లా కలెక్టర్‌కి స్పందనలో వినతిపత్రం ఇవ్వగా, దీనిపై స్పందించిన అనకాపల్లి జిల్లా కలెక్టర్, అనకాపల్లి జిల్లా వైద్యాధికారికి ఈ సమస్యను పరిష్కరించమని ఆదేశించడం జరిగిందన్నారు. దీనిపై స్పందించిన జిల్లా వైద్యాధికారి గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మన గ్రామాన్ని పెనుగొల్లు పిహెచ్‌సి పరిధిలోనే ఉంచుతూ నిర్ణయం తీసుకుని, ఆ నిర్ణయం వివరాలు పెనుగొల్లు వైద్యాధికారి డా.పి.రాజేశ్వరి గ్రామస్తులకు తెలియచేశారన్నారు. ఈ విధంగా మంచి నిర్ణయం తీసుకుని, సమస్య పరిష్కారం చేసిన అనకాపల్లి జిల్లా కలెక్టర్‌కి, జిల్లా వైద్యాధికారికి, పెనుగొల్లు పిహెచ్‌సి వైద్యాధికారికి సిబ్బందికి మన గ్రామం తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ విద్యాకమిటీ చైర్మన్ బండి నాగేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు,

## అంగన్వాడి కేంద్రాలను పరిశీలించిన ఎంపీపీ రత్నం



నక్కపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని దళిత కాలనీ చేనేత కాలనీలో ఉన్న అంగన్వాడి కేంద్రాలను ఎంపీపీ ఎన్నికల రత్నం తనిఖీ చేశారు. గురువారం ఆమె కేంద్రానికి వెళ్లి చిన్నారులకు పెడుతున్న ఆహారాన్ని అడిగి తెలుసుకున్నారు. కేంద్ర నిర్వాహకులను అభినందించారు. సూపర్‌వైజర్ లలిత, అంగన్వాడి కార్యకర్తలు దుర్గారాణి, పద్మ ఉన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుదాం



నక్కపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త

మండలంలోని జానకయ్యపేటలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా గురువారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో ప్రధానమైనచోట మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కురందాసు నూకరాజు, సర్పంచ్ కురందాసు సింహాచలం, వైకాపా నాయకులు మామిడి సత్తిబాబు, గింజల నాగేశ్వరరావు, పంపన బోయిన నూకరాజు, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## అట్టహాసంగా ఎమ్మెల్యే గొల్ల బాబురావు జన్మదిన వేడుకలు

నక్కపల్లి/ఎస్.రాయవరం, ఆగస్టు 10, ప్రభాతవార్త



పాయకరావుపేట శాసనసభ్యులు ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు జన్మదినోత్సవ సందర్భంగా పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు అట్టహాసంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. పాయకరావుపేట నియోజకవర్గ స్థాయిలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయంలో మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, పిఏసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, రాష్ట్ర బీసీ నాయకులు గొర్ల బాబురావుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డు శివారు కొరుప్రోలు వద్ద ఉన్న క్యాంపు కార్యాలయానికి పార్టీ శ్రేణులు ర్యాలీగా చేరుకొని కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి ఆధ్వర్యంలో గజమాలతో సత్కరించారు. గొల్ల బాబురావు నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. క్యాంపు కార్యాలయానికి నియోజకవర్గ స్థాయిలో తరలి వచ్చిన కార్యకర్తలతో కలకల్లాడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్ల బాబురావు మాట్లాడుతూ అన్ని వర్గాలకు చెందిన వారు తనపై చూపించిన ప్రేమను రాగాలకు ఏమిచ్చిన రుణం తీర్చుకోలేని అన్నారు. స్థానికంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో నిత్యం ఉంటూ సేవ చేస్తున్నారని, ఆ సేవలు గుర్తింపు ఇంతటి అభిమానాన్ని చూడగలిగానని ఆనందం కనిపించిందని, ఇదే స్ఫూర్తితో కార్యకర్తలు అందరిని కలుపుకుంటూ భవిష్యత్తులో ముందడుగు వేస్తానని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో ప్రజల సేవ చేసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మండల చైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు మాత గురునాధరావు, జిల్లా నాయకులు దగ్గుపల్లి సాయి, పిఏసిఎస్ అధ్యక్షులు రాజా కన్నా, శ్రీపతి రాజు, చేకూరి శ్రీరామచంద్ర రాజు, పార్టీ శ్రేణులు ప్రజాప్రతినిధులు గొర్ల నరసింహమూర్తి, రాఘవ కుమారి, గొర్ల నాగ అప్పలరాజు, సురకాసుల గోవిందు, లోడగల చంద్రరావు, విజయలక్ష్మి, సర్పంచ్ మునిషా, పళ్ళ నాగరత్నం, చిన్నబ్బాయి, ఎరుపల్లి ముసలయ్య, శ్రీనివాసరావు, మెరుగు కొర్లయ్య, ఎరుపల్లి నగేష్, ఎండి సుభాని, గోసల రమణ, సింహాచల దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, అల్లు రమణ, పార్వతి, ప్రకాష్, గింజల నాగేశ్వరరావు, బచ్చల రాజు, పిన్న పాత్రుని గణేష్, మామిడి సత్తిబాబు ఉన్నారు.

**ఎమ్మెల్యే గొల్ల బాబురావుకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి అమర్నాథ్, బొడ్డేడ ప్రసాద్**

పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు జన్మదినోత్సవం సందర్భంగా రాష్ట్ర పరిశ్రమల శాఖ మాత్యులు గుడివాడ అమర్నాథ్ ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు క్యాంపు కార్యాలయానికి చేరుకొని జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాదు, మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు, గాజువాక ఎన్నికల పరిశీలకులు దత్తుడు సీతబాబు రాజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## ఎమ్మెల్యే గొల్ల బాబురావుకు శుభాకాంక్షలు తెలిపిన సిఐ అప్పన్న



నక్కపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త

పాయకరావుపేట శాసనసభ్యులు, రాష్ట్ర అసెంబ్లీ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్, గొల్ల బాబురావు జన్మదినోత్సవ సందర్భంగా నక్కపల్లి, పాయకరావుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు జి.అప్పన్న బాబు, జి.అప్పలరాజులు శుభాకాంక్షలు తెలిపారు. క్యాంపు కార్యాలయంలో ఆయనను సర్కిల్ ఎస్సైలు ప్రసాద్, నర్సింగరావు, శిరీషలతోపాటు పలువురు సిబ్బందితో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలా ఉండగా నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి బైకులతో ర్యాలీగా చేరుకుని శుభాకాంక్షలు తెలిపారు. పిఏసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, గొర్ల బాబురావు తదితరులు ఉన్నారు.

## ఆస్పత్రిలో రోగులకు పళ్ళు రొట్లు పంపిణీ

నక్కపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త



పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు జన్మదినోత్సవ సందర్భంగా మండలంలోని గోడి చెర్ల పీహెచ్సీలో సర్పంచ్ అల్లు పార్వతి, రమణలు పార్టీ శ్రేణులతో కలిసి మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి ఆధ్వర్యంలో రోగులకు పళ్ళు, పాలు, రొట్లు పంపిణీ చేశారు.

## నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే గొల్ల బాబురావు



నక్కపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గాన్ని ఈ నాలుగేళ్ల కాలంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో పాయక రావుపేట నియోజకవర్గ పార్టీ నాయకులు సహకారంతో ఎంత అభివృద్ధి చేశానని, దానికి ఉదాహరణ జన్మదిన సందర్భంగా చూపించిన ఆదరణని పాయకరావుపేట శాసనసభ్యులు, రాష్ట్ర అసెంబ్లీ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో రానున్న కాలంలో మరింతగా అభివృద్ధి చేసేందుకు పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఊహించిన విధంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామంటే అది అందరి సహకారం అని అన్నారు. క్యాంప్ కార్యాలయం వద్ద ఆయనతోపాటు జిల్లా వ్యవసాయ మండల చైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా మత్స్యకార సొసైటీ అధ్యక్షులు మాత గురునాధరావు, జిల్లా నాయకులు దగ్గుపల్లి సాయి, మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, బీసీ నాయకులు గొర్ల బాబురావు, పిఏసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, చేకూరు శ్రీరామచంద్ర రాజు, సురకాసుల గోవిందు ఉన్నారు.

## ప్రారంభమైన నామినేషన్లు : కొరుప్రోలు సర్పంచ్‌కు నామినేషన్లు.... తరలివచ్చిన పార్టీ నాయకులు

ఎస్.రాయవరం, ఆగస్టు 10, ప్రభాతవార్త



మండలంలోని లింగరాజుపాలెం గుడివాడ చిన్న గుమ్ములూరు గ్రామాలలో ఖాళీ అయిన మూడు వార్డులు ఒక సర్పంచ్ పదవులకు ఉప ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల గురువారం పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్‌లు సమర్పించారు. బుధవారం నుండే నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ మంచిది కాకపోవడంతో గురువారం ఉదయం నామినేషన్లు వేశారు. కొరుప్రోలు గ్రామసర్పంచ్ పదవికి ఐదు నామినేషన్లు, లింగరాజుపాలెం ఐదవ వార్డుకు రెండు నామినేషన్లు, గుడివాడ పదవ వార్డుకు ఒక నామినేషను, చినగుమ్ములూరు ఐదవ వార్డుకు ఒక నామినేషన్ దాఖలయినట్లు ఎన్నికల అధికారి పి.వెంకట నారాయణ తెలిపారు. కొరుప్రోలు గ్రామ సర్పంచ్ అభ్యర్థులుగా పోలవరపు రత్నం, పోలవరపు హేమ కర్రి సూరివేణి, డమ్మీ అభ్యర్థులుగా ఇళ్ళ అచ్చియ్యమ్మ, అంగా రంగమ్మలు నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర, జిల్లా బొలిశెట్టి గోవిందరావు, వీసం రామకృష్ణ పుట్టా సుధాకర్, బిక్కిన శ్రీను, ప్రత్తిపాటి పెద సత్తిబాబు, నల్లపరాజు వెంకటరాజు, కొరపాటి గోపాలం, కోరా రామారావు, చేకూరి పెద అప్పలరాజు, యరమాటి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## టి.నగరపాలెం 10వ వార్డు మెంబర్ ఏకగ్రీవం ఎన్నిక

భీమునిపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త

భీమిలి మండలం, టి.నగరపాలెం పంచాయితీ బై ఎన్నికల్లో 10వ వార్డ్ మెంబర్ పార్టీలకు అతీతంగా, స్వతంత్ర అభ్యర్థిగా ఏకగ్రీవంగా పూసర్లరామారావు యాదవ్‌ను ఎన్నుకున్నందుకు మా వార్డు ప్రజలు కు, మిత్రులకు, శ్రేయోభిలాషిలకు, నాయకులకు, ఏకపక్షంగా ఎన్నుకున్నందుకు అందరికీ కృతజ్ఞతలు. ముఖ్యంగా మా గ్రామ సర్పంచ్‌కి, ఎంపీటీసీకి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు వాసు రాజుకి, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు డి.ఎ.ఎన్.రాజుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఊరి అభివృద్ధికి, అన్ని విధాలుగా నావంతు కృషి చేస్తానని తెలియచేస్తున్నాను.



మండలంలోని ఎన్.నరసాపురం సర్పంచ్ పళ్ళ చిన్నబ్బాయి, నాగరత్నంల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గొల్ల బాబురావు జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపినందుకు క్యాంపు కార్యాలయానికి పార్టీ శ్రేణులతో ర్యాలీగా చేరుకున్న దృశ్యం. (నక్కపల్లి, ప్రభాతవార్త)

## 11న సేవానగర్ ఫీడర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, ఆగస్టు 11, ప్రభాతవార్త

11న శుక్రవారం ఉదయం 9నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు కొమ్మాది సబ్ స్టేషన్ నందు గల 11కేవి సేవానగర్ ఫీడర్, ఎన్టీఆర్ ఫీడర్, దేవిమెట్టఫీడర్, కొమ్మాది ఫీడర్లపై మరమ్మత్తుల నిమిత్తం, మారికవలస సబ్ స్టేషన్ నందు గల 11కేవి జెకె లేఅవుట్, మారికవలస ఇండస్ట్రియల్ ఫీడర్లపై మరమ్మత్తుల నిమిత్తం కొమ్మాది జంక్షన్, శ్రీనివాసనగర్, సాయిరాం కాలనీ, జిసిసి లేఔట్, టీచర్స్ లేఔట్, హౌసింగ్ బోర్డు కాలనీ, అమరావతి కాలనీ, సేవానగర్, డ్రైవర్స్ కాలనీ (సాయిరాం కాలనీ), కె2 కాలనీ, కె1 కాలనీ, కె3 కాలనీ, నవోదయ స్కూల్, బక్కన్నపాలెం, ఎన్టీఆర్ కాలనీ, లచ్చిరాజు లేఅవుట్, రైల్వే లేఅవుట్, చైతన్య ఇంజినీరింగ్ కాలేజ్, పోలీస్ బెటాలియన్ (సీఆర్పీఎఫ్), కొమ్మాది విలేజ్, దేవిమెట్ట విలేజ్, కొత్త పరదేశిపాలెం, పాత పరదేశిపాలెం తదితర ప్రాంతాలకు సరఫరా నిలిపివేయబడునని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం తెలిపారు.

## 10న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం



పీఎం పాలెం, ఆగస్టు 10, ప్రభాతవార్త

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా 10న స్థానిక ఈస్ట్ పాయింట్ కాలనీ, పెదవాల్తేర్ దరి కెడిపిఎం ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బాలల హక్కుల కమిషన్ సభ్యులు గోండు సీతారాం చేతుల మీదుగా విద్యార్థులకి అలబోండాజోల్ మాత్రలు పంపిణీ చేశారు. కమిషన్ సభ్యులు వారు విద్యార్థులని ఉద్దేశించి వ్యక్తిగత పరిశుభ్రత, వ్యాధుల నివారణ, ముందస్తు జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డా.పి.జగదీశ్వరరావు, చంద్రకళ, జిల్లా విద్యా శాఖాధికారి, డా.నరేష్ కుమార్, ప్రధాన వైద్యాధికారి, జివిఎంసి డా.సమత, పిఓ ఆర్‌బిఎస్‌కె, డా.రమారెడ్డి, ఎన్.సుమతిబాయ్, ప్రధాన ఉపాధ్యాయులు, ఇతర అధ్యాపక సిబ్బంది, డా.రమ్య, స్థానిక చినవాల్తేర్ వైద్యాధికారి, డా.హీనా, శాంతి, ఇతర వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి వారు మాట్లాడుతూ డి పార్మింగ్ డే ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. అలాగే అందుబాటులో లేని విద్యార్థులకి తిరిగి 17న మాత్రలు పంపిణీ చెయ్యడం జరుగుతుందని తెలియచేశారు. జిల్లా విద్యా శాఖాధికారి వారు మాట్లాడుతూ పిల్లలలో నులిపురుగుల వలన వచ్చే నష్టాలు అల్బెండజోల్ మాత్రల ప్రయోజనం గురించి వివరించారు. ఈ రోజు హాజరు కానీ విద్యార్థులు అందరికి 17న తప్పకుండా మాత్రలు అందేవిధంగా చూడాలని పాఠశాల ఉపాధ్యాయులకి సూచించారు.

### కెన్నడీ లూగర్ యూత్ ఎక్స్ఛేంజ్ అండ్ స్టడీ ప్రోగ్రాం కాంపిటేషన్‌కి

## ఎంపికైన ఆంధ్రప్రదేశ్ నుంచి 5గురు విద్యార్థులు

పీఎం పాలెం, ఆగస్టు 10, ప్రభాతవార్త



కెన్నడ లూగర్ యూత్ ఎక్స్ఛేంజ్ అండ్ స్టడీ ప్రోగ్రాం కాంపిటేషన్‌లో భాగంగా భారతదేశం అంతటా వేలాది మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సంవత్సరం 2023-24లో ఈ కార్యక్రమానికి దేశం మొత్తం మీద 30 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఎంపిక కాబడిన 5గురు విద్యార్థులు కూడా డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులాల నుంచి ఎన్నిక కావడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ నుంచి ఎన్నిక కాబడిన 5గురిలో ఇద్దరు విద్యార్థులు విశాఖ జిల్లాకి చెందని వారని విశాఖ, అనకాపల్లి జిల్లాల సమన్వయాధికారి ఎస్.రూపవతి తెలిపారు. ఇద్దరిలో ఒకరైన సంగంపల్లి జ్ఞానేశ్వరరావు శ్రీకృష్ణాపురం, అంబేద్కర్ గురుకులంలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. ఈ విద్యార్థి నర్సీపట్నం సమీపాన గల జి.కొత్తూరు గ్రామానికి చెందిన వాడు, రూడ ఇవాంజివి, కొమ్మాదిలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. ఈ విద్యార్థిని గాజువాక ప్రాంతానికి చెందినవారు. ఎనిమిది దశలలో వడపోత కార్యక్రమం ద్వారా ఎంపిక కాబడిన 30 మంది విద్యార్థులకు, రెండుసార్లు ఢిల్లీలో నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపిక కాబడిన 5గురు విద్యార్థులకు ప్రోత్సాహకంగా ప్రతి విద్యార్థికి రూ.50వేలు నగదు పురస్కారంగా ఇవ్వడానికి సాంఘిక సంక్షేమ శాఖామంత్రి మేరుగు నాగార్జున, ప్రిన్సిపల్ సెక్రటరీ జయలక్ష్మి, గురుకులాల కార్యదర్శి ఆర్.పావనమూర్తి నిర్ణయించారని, విశాఖ, అనకాపల్లి జిల్లాల సమన్వయాధికారి ఎస్.రూపవతి తెలిపారు. ఎంపిక కార్యక్రమంలో భాగంగా ఈ విద్యార్థులకు సంసిద్ధులను చేయడానికి శ్రీకృష్ణాపురం, ఆంగ్ల అధ్యాపకులు కె.శ్రీహరి, శ్రీదేవి సంవత్సరం పాటు అనేక అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఎంపిక అయిన ఇద్దరు విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శ్రీకృష్ణాపురం అంబేద్కర్ గురుకులంలో విశాఖ అనకాపల్లి జిల్లాల సమన్వ యాధికారిణి ఎస్.రూపవతి ప్రిన్సిపాల్ బి.కె.రమేష్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం అధ్యాపకులు, విద్యార్థులు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఇద్దరు విద్యార్థులకు, అమెరికాలో గడపనున్న 10 నెలల కాలానికి సరిపడా దుస్తులు, బ్యాగులు మొదలగు సామగ్రిని శ్రీకృష్ణాపురం, సిఓఈ కళాశాల సిబ్బంది అందజేశారు. జిల్లా సమన్వయాధికారిణి ఎస్.రూపవతి విద్యార్థులకు నగదు బహుమతిని అందజేశారు.

### బీసీ, ఎస్సీ, ఎస్టీ, విద్యార్థుల వైద్య విద్యకు ఆటంకం కలిగించే

## జీవో నెం.107,108 లను రద్దు చేయాలి

మాధవధార, ఆగస్టు 10, ప్రభాతవార్త

ప్రస్తుత విధానంలో ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉన్న సీట్లు అన్నింటిని కన్వీనర్ కోటాలో భర్తీ చేస్తున్నారు. ఇలా సీట్లు పొందినవారు వార్షిక ఫీజు రూ.15వేలు చెల్లించాలని కొత్తగా వచ్చిన ప్రభుత్వ కళాశాలలు రాజమహేంద్రవరం, నంద్యాల, మచిలీపట్నం, విజయనగరం, ఏలూరులో, 150 చొప్పున సీట్లు భర్తీకి జాతీయ విద్యా కమిషన్ ఆమోదం తెలిపింది. కానీ 19న ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 107, 108 ఇందుకు భిన్నంగా ఉన్నాయి. 750 సీట్లలో 112 సీట్లు జాతీయ కోట మిగిలిన 638 సీట్లు కన్వీనర్ కోటాలో 25% వార్షిక ఫీజు రూ.15వేలు, మిగిలినవి-బి కేటగిరీ వారికి 12 లక్షలు, ఎన్నారైకి రూ.20 లక్షలు నిర్ణయించారు. బిసి ఎస్సి, ఎస్టి మైనారిటీలకు రిజర్వేషన్లు లేవు వీరందరూ వైద్య విద్య అవకాశాలు కోల్పోతున్నందున పై జీవోలు రద్దు చేయాలని కోరుతున్నామని రాష్ట్ర అధ్యక్షుడు టి.శ్రీరామమూర్తి, జిల్లా అధ్యక్షుడు వై.నూకరాజు తెలిపారు.

## సీతం కళాశాలలో అంతర్జాతీయ యువజన దినోత్సవ వేడుకలు



మాధవధార, ఆగస్టు 10, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజినీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రకాల క్రీడలు నిర్వహించారు. వీటిలో భాగంగా జస్ట్ ఎ మినిట్ ప్రోగ్రాం, చదరంగం, థగ్ ఆఫ్ వార్, వృక్షాసనం వంటి పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశి భూషణరావు మాట్లాడుతూ ప్రపంచంలో యువత ఎక్కువగా ఉన్నది మనదేశంలోనే అని మీరంతా కష్టపడి దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకురావాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు యువతలో ఉన్న దాగి ఉన్న శక్తిని బయటకి తీసుకురావడానికి ఉపయోగపడతాయని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొదటి సంవత్సర విభాగాధిపతి డా.కె.శ్రీలత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## సత్య కళాశాల విద్యార్థి ఎస్.పల్లవికి అభినందనలు

మాధవధార, ఆగస్టు 10, ప్రభాతవార్త



స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థిని ఎస్.పల్లవి ఇటీవల జరిగిన ఏషియన్, కామన్ వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకాలను, వెండి పతకాలను సాధించినందుకు గాను కళాశాలలో కోచ్ చల్లా రామును, పల్లవిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావ్, సెట్విజ్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ, జిల్లా ముఖ్య కార్య నిర్వహణ అధికారి రామగోపాల్ విచ్చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కళాశాల సంచాలకులు డా.మజ్జి శశిభూషణరావు, అతిథులు చేతులు మీదుగా చల్లా రామును, పల్లవిని ఘనంగా సత్కరించారు. సభలో శశి భూషణ రావు మాట్లాడుతూ పల్లవి ఎంతో అంకిత భావం, అన్ని త్యాగం చేసి తన లక్ష్యం పైనే దృష్టి పెట్టడం వల్లనే ఇంతటి విజయాన్ని సాధించ గలిగిందని అన్నారు. విద్యార్థులు ఇటువంటి వారిని చూసి స్ఫూర్తిని పొందాలని పల్లవి లాంటి వారిని ఈ కళాశాల నుంచి ఎంతో మందిని చూడాలని కోరారు. అప్పా రావు గారు మాటలాడుతూ విద్యార్థులు ఈ దశలోనే ఏదైనా సాధించగలరని అన్నారు. రామ్ గోపాల్ మాట్లా డుతూ జిల్లా తరుపున కూడా పల్లవికి ప్రోత్సాహం వుంటుందని అన్నారు. చల్లా రాము మాట్లాడుతు గత ఐదు సంవత్సాలుగా చేసిన కృషికి ఫలితం దక్కిందని అన్నారు. అందరూ పల్లవిని అంతర్జాతీయ స్థాయి లో రానిచ్చినందుకు అభినందనలు తెలియ చేస్తూ భవిష్యత్తులో ఇంకా ఎన్నో పతకాలు అంతర్జాతీయ స్థాయిలో తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమం ప్రిన్సిపాల్ డా.ఎంవి సాయి దేవమణి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి ఆఫీసర్ కెప్టెన్ సత్యవేణి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ బి.సూరప్ప నాయుడు, అధ్యాపక అధ్యపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ బీమా పేదలకు వరం.... సచివాలయం కన్వీనర్ గొల్లపల్లి శివబాబు



ఎటపాక, ఆగస్టు 10, ప్రభాతవార్త

వైఎస్ఆర్ బీమా పేదలకు వరం అని సచివాలయం కన్వీనర్ గొల్లపల్లి శివబాబు అన్నారు. మండల పరిధి లోని గట్టుగూడెం గ్రామంలో పాయం ఆదిలక్ష్మి సహజ మరణం చెందిన విషయం విధితమే. వారి కుటుంబ సభ్యులకు వైఎస్ఆర్ బీమా పథకం క్రింద రూ.10 వేలను తక్షణ సహాయం కింద స్థానిక సర్పంచ్ పెను బల్లి నాగమణి చేతుల మీదుగా అందజేశారు. వారు మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా చని పోయిన వ్యక్తి కుటుంబాల్లో ఉన్న నామినికి తక్షణ సహాయం కింద పది వేల రూపాయలు ఆర్థిక సహా యం చేయడం జరిగిందని అన్నారు. చనిపోయిన కొన్ని గంటల్లోనే సచివాలయం వ్యవస్థ ద్వారా పంపిణీ చేయడం చాలా ప్రశంసనీయమైన విషయమని అన్నారు. వెల్ఫేర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్, వార్డ్ మెంబర్ పద్దం కృష్ణవేణి, వాలంటీర్లు సౌజన్య, రవి శేఖర్, నవీన్, వెంకట్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మంచి నీటి సమస్యను పరిష్కరించాలని నిరసన



ఎటపాక, ఆగస్టు 10, ప్రభాతవార్త

మండల పరిధిలోని కుసుమనపల్లి గ్రామంలో గ్రామస్తులు నీటి సమస్యను పరిష్కరించాలని గురువారం ప్రధాన రహదారిపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత కొంత కాలంగా మంచినీటి సమస్యతో తీవ్రమైన ఇబ్బందుల కు గురవు తున్నామని తెలిపారు. రెండు కిలోమీటర్ల దూరం నుంచి నీళ్ళు తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలువ నీరు కలుషిత మవుతోందని అదే నీళ్ళను వాడుకుంటున్నామని అన్నారు. అయినప్పటికీ ఆ నీరే ఇంటి అవసరాలకు ఉపయో గపడుతుందని అన్నారు. అనేకమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ కనీసం పట్టించుకోవడం లేదని వాపోయారు. గతంలో పని చేసిన పంపు ఆపరేటర్ వల్ల నీళ్ల సమస్య లేదని ఇప్పుడు పని చేస్తున్న ఆపరేటర్ నిర్లక్ష్యం వల్లనే నీటి ఎద్దడి ఏర్పడిందని ఆరోపించారు. అలాగే వెంకటరెడ్డి పేట గ్రామంలో కూడా చేతి పంపులు పంచాయితీ మోటార్లు మరమత్తులకు గురై గత కొన్ని రోజులు నుంచి గ్రామస్తులు అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదు అని గ్రామస్తులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

## దారకొండలో జాతియ నులిపురుగుల నివారణ కార్యక్రమం

### బాల బాలికలకు నులిపురుగుల వల్ల పలు రకాల అనారోగ్య సమస్యలు : దారకొండ వైద్యాధికారి డీకే హిమబిందు

గూడెంకొత్తవీధి, ఆగస్టు 10, ప్రభాతవార్త



బాల బాలికలకు నులిపురుగుల వల్ల పలు రకాల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు అన్నారు. డివార్మింగ్ డేను పురస్కరించుకొని గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోనున్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వైద్య సిబ్బంది ఆల్బెండజోల్ టాబ్లెట్లను వేయించారు. వైద్యాధికారి మాట్లాడుతూ నులిపురుగుల వల్ల అజీర్తి, రక్తహీనత, ఆకలి మందగించడం తదితర సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. నులిపురుగులు నియంత్రణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆమె తెలిపారు. భోజనానికి ముందు చేతులను శుభ్రంగా కడుకోవాలని, శుభ్రమైన నీటిని తాగాలని ఆమె తెలిపారు. బహిర్భూమికి వెళ్లరాదని, మరుగుదొడ్లను ఉపయోగించుకోవాలని ఆమె తెలిపారు. ప్రతి విద్యార్థి విధిగా ఆల్బెండజోల్ టాబ్లెట్లు వేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ పోతురాజు, పీహెచ్ఎన్ రాణి పాల్గొన్నారు.

## 12గం.ల ధర్నా విజయవంతం చేయండి

పాడేరు, ఆగస్టు 10, ప్రభాతవార్త

రాష్ట్ర ఎఫ్ఎపిటిఓ నాయకత్వం పిలుపు మేరకు ఈ నెల 12న అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంగా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, విద్యారంగాన్ని భ్రష్టుపట్టించినటువంటి 117జీఓ రద్దు చేయాలని అలానే విద్యారంగ, ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 12 గం.ల ధర్నా కార్యక్రమానికి ప్రతీ ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని ఎఫ్ఎపిటిఓ అల్లూరి సీతారామరాజు జిల్లా చైర్మెన్ రావుల జగన్ మోహన రావు, సెక్రెటరీ జనరల్ ముకి, రామకృష్ణ, వైస్ చైర్మన్ వల్ల, వెంకటరమణ, కో-కార్యదర్శులు సేశగిరి, జానకి రామ్ నాయుడు, గిడ్డి. వరలక్ష్మి, మహేష్, సిహెచ్.నాగేశ్వరావు, కర్రన్న కోరారు. ఈ ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో మేరీ మాటి - మేరా దేశ్



పాడేరు, ఆగస్టు 10, ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో మేరీ మాటి- మేరా దేశ్ రెండో రోజు కార్యక్రమంలో దేశాన్ని ప్రేమించడం ప్రకృతిని పరిరక్షించడం యువత అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని పాడేరు ఎండిఓ ఆర్ వెంకట్రావు అన్నారు. మన మట్టి.. మన దేశం కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి సపోటా జామి నేరేడు మామిడి అశోక సీతాఫలం టేకు తదితర మొక్కలు నాటారు. జాతీయ స్థాయిలో తలపెట్టిన నా భూమి నా దేశం కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ప్రిన్సిపాల్ డా. వనుము చిట్టబ్బాయి తెలియజేశారు. వైస్ ప్రిన్సిపాల్ డా.టి.ఎన్.రసూల్ మాట్లాడుతూ ప్రకృతిని పరిరక్షించడంలో యువత భాగస్వామ్యం ఎంతో కీలకమన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.వి.రమేష్ బాబు మాట్లాడుతూ దేశభక్తి అంటే ప్రతి ఒక్కరూ ఎవరి విధులు వారు చిత్తశుద్ధితో నిర్వహించడమేనని సమాజంలో చెడును ప్రశ్నించాలని క్రమశిక్షణ యుతంగా ప్రతి ఒక్కరూ జీవించాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి.గౌరీ శంకర్రావు నా భూమి నా దేశం ప్రతిజ్ఞను విద్యార్థులు చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.రమేష్ కుమార్, సి.అనిత, వినీల జయలక్ష్మి రాధా కుమారి విజయలక్ష్మి అప్పలనాయుడు కళాశాల సిబ్బంది ఎన్ఆర్ఈజిఎస్ సిబ్బంది ఎన్.బాలాజీదాస్ జి.కృష్ణ ఎస్.చంటిబాబు టి.ఈశ్వరరావు విద్యార్థులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణతోనే ఆరోగ్యం, విజ్ఞానం : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, ఆగస్టు 10, ప్రభాతవార్త



నులి పురుగుల నివారణతోనే అఆరోగ్యం మెరుగు పడుతుందని, విద్యా వికాసం పెరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక లోచలిపుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురష్కరించుకొని ఆల్బెండజోల్ మాత్రల పంపిణీని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కడుపులో నులి పురుగులు మనం తినే ఆహారాన్ని ఒంటికి పట్టనివ్వకుండా చేస్తాయని తద్వారా అనారోగ్యం పాలవటమే కాకుండా మనం తినే ఆహారంలో పౌష్టికత లోపించటం జరుగుతుందని, తద్వారా మనకు కావలసిన విటమిన్లు, పిండి పదార్థాలు, కార్బోహైడ్రేట్లు లభించకుండా పోతాయని విశ్లేషించారు. అందువల్ల అనారోగ్యం పాలవటం, మెదడు చురుకుదనం కోల్పోయి తెలివితేటలపై ప్రభావం చూపుతుందని వివరించారు. కనుక విద్యార్థులందరూ తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు చప్పరించటం కాని, నమలటం కాని చేయాలని తద్వారా నులి పురుగులు నివారించుకొని ఆరోగ్యం, విజ్ఞానం పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా మాత్రలు నమిలి విద్యార్థులకు చూపించటమే కాకుండా కొంతమంది విద్యార్థులకు మాత్రలు వేసి అందరికీ అవగాహన కల్పించారు. జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా.జమాల్ బాష మాట్లాడుతూ, ఒకటి నుండి రెండు సంవత్సరాల పిల్లలు ఆల్బెండజోల్ మాత్ర ఒక ముక్క వేయాలని, రెండు సంవత్సరాలు దాటిన వారు పూర్తి మాత్ర వేసుకోవాలని తెలిపారు. జిల్లాలో గల 6,475 ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాటశాలలు, కళాశాలలు, అంగన్వాడి కేంద్రాలలో గల 3,35,065 మంది 18సం.ల లోపు విద్యార్థులకు నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీకి టార్గెట్ నిర్ణయించినట్లు వివరించారు. అందులో 3,508 మంది బడి బయట పిల్లలను, అంగన్వాడి కేంద్రాలలో నమోదు కాని 2,035 మంది పిల్లలను గుర్తించి వారికి కూడా ఆల్బెండజోల్ పంపిణీకి ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.జమాల్ బాష, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జివివి ప్రసాద్, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం టి.రంగారావు, వసతి గృహ సంక్షేమాదికారి పి.చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పాముకు ఆపరేషన్.. గాయాలతో ఉన్న పాముకు కుట్లు



పాడేరు, ఆగస్టు10, ప్రభాతవార్త

స్నేక్ కేచర్ ఉదయ భాస్కర్ జెర్రీ నాగుపాము పడుతున్న సమయంలో రేకుల దగ్గర ఎరిగిపోయి పాముకు బలమైన దెబ్బలు తగిలాయి. దీంతో గాయాలు తగిలిన పామును స్నేక్ కేచర్ ఉదయభాస్కర్ పట్టుకొని పశువుల ఆస్పత్రికి తీసుకొచ్చారు. దీంతో పశుసంవర్ధక శాఖ సహాయకుడు పలాసి శ్రీనుబాబు, వెటర్నరీ ట్రైనింగ్ విద్యార్థులు బాలు, అలేఖ్యలకు సమాచారం ఇవ్వగా పాముకు బలమైన దెబ్బలు తగలడంతో పాము కుట్లు కుట్టడం, ఇంజక్షన్ చేసి సమీపంలో ఉన్న అడవిలో స్నేక్ కేచర్ ఉదయ భాస్కర్ విడిచిపెట్టారు. పాముకు సిపిఐ నాయకుడు కూడ రాధాకృష్ణ మూగజీవులు రక్షించేందుకు చిన్నపాటి సహాయం చేస్తూ పాము గాయాలతో బాధపడకుండా దగ్గరుండి వైద్యపరీక్షలు నిర్వహించి అందరి మన్ననలు పొందారు. పాముకు కుట్లు వేస్తున్న దృశ్యాన్ని చూడటానికి ప్రజలు ఎగబడ్డారు.

## ఆదివాసీల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి

### అరకులోయలో వన విహారి పుస్తకం ఆవిష్కరణ



అరకులోయ, ఆగస్టు 10, ప్రభాతవార్త

ఆదివాసీల సంక్షేమానికి ప్రపంచ దేశాలు వివిధ ప్రణాళికలు తయారు చేసుకుని కృషి చేస్తున్నాయని, అదే మాదిరిగా భారత దేశం కూడా ఆదివాసిల సంక్షేమానికి ప్రత్యేకంగా కృషి చేయాలని చత్తీస్ గడ్ రాష్ట్ర ఆదివాసి మహిళా మహా సంఘం అధ్యక్షురాలు మమ్మత కుజూర్, భారతీయ ఆదివాసీ సంఘాల సమైక్య అధ్యక్షులు మేనక సింహాచలం అన్నారు. గురువారం పర్యాటక రంగానికి సంబంధించిన వన విహారి పుస్తకాన్ని స్థానిక గిరిజన సంగ్రాలయం వద్ద ఆవిష్కరించిన వారు విలేకరులతో మాట్లాడారు. భారతదేశంలో ఆదివాసీలు గౌరవించబడాలని, ఆదివాసీల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా కృషి చేయాలని అన్నారు. యునైటెడ్ నేషనల్ ఆర్గనైజేషన్‌లో 2030 నాటికి సుస్థిర ఆదివాసీల క్షేమం అన్న నినాదంతో వెళ్తున్నాయని, ఈ నినాదానికి అనుగుణంగా ప్రపంచ దేశాలు వివిధ ప్రణాళికలు తయారు చేసుకున్నట్లు వారు తెలియజేశారు. కాగా మణిపూర్ రాష్ట్రంలో జరిగిన ఘోరాతి ఘోరమైన సంఘటనలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అక్కడి రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం కలుగజేసుకొని మణిపూర్ రాష్ట్రంలో శాంతి సుస్థిరత నెలకొల్పాలన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లో గిరిజనుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని బోయ వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చరాదని అన్నారు. బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరిస్తే గిరిజనులు అన్ని విధాలుగా నష్టపోతారని చెప్పారు. ఆదివాసీల సంక్షేమానికి కృషి చేయాల్సిన ప్రభుత్వాలు అందుకు విరుద్ధంగా వ్యవహరించడం తగదన్నారు. ఈ సమావేశంలో ఆదివాసి మహిళా మహా సంఘం కోశాధి కారి మాలతి టిర్కి, ఆదివాసి సమన్వయ మంచ్ భారత్ రాష్ట్ర కోఆర్డినేటర్ బురిడి దేవిడ్, అఖిలభారత ఆదివాసి వికాస పరిషత్ రాష్ట్ర యూత్ విభాగ అధ్యక్షులు జి.దేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల అభ్యున్నతే లక్ష్యం :శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు, ఆగస్టు 10, ప్రభాతవార్త

గిరిజనుల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం వైఎస్ జగ న్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. పాడేరు మండలంలో సలుగు గ్రామ సచివాలయం పరిధిలోని కక్కి, ఈదులపాలెం, సలుగు, రెల్లమామిడి, రంగసింగిపాడు, కె.లోలంగిపడు, లోలంగి పాడు గ్రామాల్లో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 380 గడపలను సందర్శించారు. ఈ కార్యక్రమానికి పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి నియోజకవర్గ పరిశీలకులు ఐహెచ్ ఫరూఖీ హాజరయ్యారు. గ్రామంలో రోడ్లు, డ్రైన్లు, వీధి దీపాలు తదితర సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఆయా సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని భాగ్యలక్ష్మి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వమూ గిరిజనుల పట్టించుకున్న పాపాన పోలేదని ఆమె తెలిపారు. తమ ప్రభుత్వంలో మాత్రమే గిరిజనుల అభ్యున్నతి వారి పురోభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో గిరిజనుల్లో ఆర్థిక సామర్థ్యాలు పెరిగాయని తెలిపారు. పార్టీలు, కులాలు, మతాలకతీతంగా అర్హులు అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో సలుగు సర్పంచ్ గెమ్మెలి అప్పలకొండ, ఎంపీటీసీ చిప్పాడ మీనా, పాడేరు వైస్ ఎంపీపీ కొంతూరు కనకాలమ్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కె.సూరిబాబు, సర్పంచులు జే.భీమాలమ్మ, కె.పరమేశ్వరి, బసవన్న దొర, పి.రాంబాబు, వి.రాంబాబు, ఎంపీటీసీలు ఎల్.రామకృష్ణ పాత్రుడు, చిట్టమ్మ, పి.నరసింహమూర్తి, పాస్టర్ ఎం.బాబురావు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు వి.గోపి, ఎస్.చిన్నయ్య, డి.గంగరాజు, టి.గంగరాజు, ఆర్.రామునాయుడు, ఎస్.జాన్, జే.ఈశ్వరరావు, పి.సత్యనారాయణ, కే కృష్ణ, ఎస్ ఈశ్వరరావు, ఎం రాజారావు, వి భీమేష్, సుశీల, ఎల్.సత్యవతి, వి.చిట్టి బాబు, పి.ఈశ్వరరావు, ఎస్.రాజారావు, కె.రంగారావు, డి.అప్పారావు, జి.అప్పారావు, పి.ఈశ్వరరావు, బి.పైడి రావు, సోషల్ మీడియా కన్వీనర్ అల్లాడ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోనేరు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నర్సీపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీ పెదబొడ్డేపల్లి శివాలయం కోనేరు అభివృద్ధి పనులకు గురువారం నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్గణేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.1.29 కోట్లతో కోనేరు చుట్టూ వాకింగ్ ట్రాక్, గార్డెనింగ్, విద్యుత్ ఆధునీకరణ, చైన్‌లింక్ ఫెన్సింగ్ తదితర వాటిని చేపట్టనున్నామన్నారు. అలాగే కోనేరు మధ్యలో 20 అడుగుల శివుని విగ్రహం.. నిర్మించి అక్కడకు వెళ్లేందుకు ట్రాక్‌ను కూడా నిర్మిస్తామన్నారు. అభివృద్ధి పనులకు వైసిపి ప్రభుత్వం అధికం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్లు కోనేట్ రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, కౌన్సిలర్ బుల్లిదొర, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి ఎదుగుదలలో ఏజెంట్ల పాత్ర కీలకం



నర్సీపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త

భారతీయ జీవిత భీమా సంస్థ ఎదుగుదలలో ఏజెంట్లు పాత్ర కీలకమని విశాఖపట్నం భారతీయ జీవిత భీమా సంస్థ సీనియర్ డివిజనల్ మేనేజర్ శారదాప్రసాద్ దేష్ అన్నారు. గురువారం నర్సీపట్నం భారతీయ జీవిత బీమా సంస్థ బ్రాంచు సందర్శించారు. ఈ మేరకు ఆయనకు బ్రాంచ్ అధికారులు, సిబ్బంది ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన బ్రాంచ్ పరిసరాలను పరిశీలించి బ్రాంచ్ ఆవరణలో మొక్కలను నాటారు. తదనంతరం బ్రాంచ్ సిబ్బందితో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం బ్రాంచ్ మేనేజర్ సిహెచ్.శ్రీనివాసరావు, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ భీమశంకర్, సీనియర్ అధికారులు చంటి, సిబ్బంది, ఏజెంట్లు పాల్గొన్నారు.

## ముద్దాయి అరెస్ట్... చోరీ సొమ్ము స్వాధీనం

దేవీపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త



ఇందుకూరుపేట గ్రామం, దేవీపట్నం మండలం లో మేడపాటి సత్యనారాయణ వారి కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయంలో ఓ వ్యక్తి తలు పుకు ఉన్న గొళ్లాన్ని తొలగించి ఇంటో ప్రవేశించి బంగారు ఆభరణాలను దొంగిలించుకుపోయా డని దేవీపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయ డంతో జగదీష్ అడహళ్లి దీనిపై ఆదేశాలు జారీ చేయడంతో ఇన్వెస్టిగేషన్ చేసి ముద్దాయి మదాసు సాయి కిరణ్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్దనుంచి 209.027 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.

## డా.వైఎస్సార్ సంచార పశువైద్య సేవలు సంతృప్తికరం : జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శ్రీనివాసులు



నర్సీపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త

సంచార పశువైద్య సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని, రికార్డులు సక్రమంగా ఉన్నట్లు గుర్తించామని 1962 జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శ్రీనివాసులు అన్నారు. బుధవారం నర్సీపట్నం వెటర్నరీ ఏరియా ఆసుపత్రిలో సంచార పశు వైద్య సేవలకు సంబంధించి వాహనాలు పనితీరు, సిబ్బంది పనితీరుపై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ప్రతిరోజు సుమారు 8 నుంచి 10 పశువులకు వైద్యసేవలు అందిస్తున్నట్లు గుర్తించామన్నారు. లిఫ్ట్ కూడా సక్రమంగా పనిచేస్తుందా.. లేదా అనేది స్వయంగా పరిశీలించారు. పాడి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా క్షేత్రస్థాయికే తమ సిబ్బంది వెళ్లి సేవలందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ డా.రాంబాబు మాట్లాడుతూ జిల్లాలోనే నర్సీపట్నం డివిజన్లో సంచార పశు వైద్య సేవలు గణనీయంగా అందుతున్నాయని సిబ్బందిని అభినందించారు. ఎటువంటి 1962కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డా.జి.యమున, డా.కె.హరిత, డా.ఎం.అశోక్, టెక్నీషియన్లు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## నాతవరం తాండవ రోడ్డు మరమ్మత్తులు చేయాలంటూ ఈ నెల 16 నుంచి నిరసన కార్యక్రమం

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర

నర్సీపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త



అపరిశృతంగా ఉన్న నాతవరం తాండవ రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16న నాతవరం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపడతామని జనసేన పార్టీ నర్సపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్య చంద్ర పేర్కొన్నారు. గురువారం తాండవ రోడ్డును పరిశీలించడానికి జనసైనికులతో కలిసి బయలుదేరగా పోలీసులు అడ్డుకున్నారు. పోలీసు యాక్టు 30 ఉందని, ఎటువంటి అనుమతి లేదంటూ జనసేన నాయకులను భారీగా పోలీసులు మోహరించి. అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర. మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా ఈ రోడ్డు. అధ్వాన్నంగా ఉందన్నారు. వర్షాకాలంలో మరింత దారుణంగా తయారైందన్నారు. దీంతో ప్రజలు, ప్రయాణికులు ఈ రోడ్డుపై ప్రయాణం చేయడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వర్షాలు పడే సమయంలో రోడ్లపై ఏర్పడిన గుంతల్లో నీరు చేరి మరి దారుణంగా తయారవుతుందన్నారు. నర్సీపట్నం ఎమ్మెల్యే గణేష్ ఈ రోడ్డుకు కనీసం మరమ్మత్తులు. చేయించలేని దుస్థితిలో ఉన్నారన్నారు. ఎమ్మెల్యే నిత్యం ఈ రోడ్డుపై వెళుతున్నా సమస్యను సీరియస్‌గా తీసుకోవడంలో విఫలమయ్యారన్నారు. తాండవ నీరు విడుదల సందర్భం గా ఈరోజు కూడా ఎమ్మెల్యే ఈ రోడ్డుపై ప్రయాణించారని, అయినా కనీసం స్పందన లేదన్నారు. జన సేన పార్టీ ఆధ్వర్యంలో గతంలో ఎన్నో. సార్లు ఆందోళనలు, నిరసనలు, పాదయాత్ర కార్యక్రమాలు చేపట్టామన్నారు. తన సొంత నిధులతో గోతులను కప్పించే కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. ఎన్నిసార్లు నిరసనలు తెలిపినా అధికారుల్లో గానీ, ప్రజాప్రతినిధుల్లో కానీ కనీసం చలనం. లేదన్నారు. కావున ఈ నెల 16న నాతవరం తహశీల్దార్ కార్యాలయం వద్ద టెంట్ చేసి నిరసన కార్యక్రమం చేపడతా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, నర్సీ పట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్ నాతవరం మండల నాయకులు పోలుపర్తి సూరిబాబు, మాకిరెడ్డి వెంకటరమణ, నమ్మి మంగరాజు, మొండి శివ తదితరులు పాల్గొన్నారు.

## కే.వల్లాపురంలో పొలంబడి



మాడుగుల, ఆగస్టు 10, ప్రభాతవార్త

మాడుగుల మండలం కింతలి వల్లపురం గ్రామంలో గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి ఎం.వాసుదేవరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వరి పంటను ఆశించే ముఖ్యమైన తెగుళ్లు, పురుగులను గుర్తించుటకు బ్యాలెట్ బాక్స్ పరీక్ష నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వరి ఆఖరి దమ్ములో వినియోగించే ఎరువులు విధానాన్ని వ్యవసాయ అధికారి రైతుల గురించి. అలాగే శాస్త్రవేత్తలు సూచించిన దానికన్నా అధిక మొత్తంలో ఎరువుల వినియోగిస్తే పంటపై చీడపీడల ఉధృతి అధికమై పంట నష్టపోవడంతో పాటు పెట్టుబడులు కూడా నష్టపోవాల్సి వస్తుందని చెప్పారు. అంతేకాకుండా దిగుబడులు తగ్గి నేల సారవంతం దెబ్బతింటాదాని, పర్యావరణ పరిరక్షణకు విఘాతం కలుగుతుందని వివరించారు. కాబట్టి రైతులందరూ విచక్షణ రహితంగా రసాయన ఎరువులు వాడి పంట నష్టానికి గురి కావద్దని శాస్త్రవేత్తల సలహాలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బికె సిబ్బంది వై.కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years

## అధికారంలోకి రాగనే ప్రతి ఎకరాన్ని సస్యశ్యామలం చేస్తా!



**గరగుబిల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త**

తెలుగుదశం పార్టీ అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్రలోని ప్రతి ఎకరాకు సస్యశ్యామలం చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ అద్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్దబేరి కార్యక్రమంలో భాగంగా బుధవారం తోటపల్లి ప్రాజెక్టును పరిశీలించారు. అదే విధంగా ప్రాజెక్టు వద్ద సెల్ఫీ చాలెంజ్ ఆయన అనంతరం ఎర్రన్న గుడి జంక్షన్ వద్ద రైతులతో ముఖాముఖి కార్యక్రమం బహిరంగ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోటపల్లి ప్రాజెక్టు నిర్మాణంకు తాను ముఖ్యమంత్రిగా ఉనన సమయంలో 2003లో శంకుస్థాపన చేయడం జరిగిందని, అదేవిధంగా 2014లో మళ్ళీ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రాజెక్టును పూర్తి చేసి సర్ధార్ గౌతు లచ్చన్న తోటపల్లి ప్రాజెక్టుగా నామరణం చేసి ప్రారంబించడం జరిగిందన్నారు. 1,85000 ఎకరాలకు తోటపల్లి ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందాల్సి ఉన్నప్పటికీ కాలవలు పూర్తిస్థాయిలో నిర్మాణం జరగని కారణంగా రైతులకు పూర్తిస్థాయిలో సాగు నిరంతరం పరిస్థితి నెలకొందన్నారు. సుజల స్రవంతి ద్వారా ఉత్తరాంధ్రలోని నదులను అనుసంధానం చేసే కరువు అనే ప్రసక్తి లేకుండా చేస్తానని ఈ సందర్భంగా రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవులు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, కిమిడి కళా వెంకటరావు, శత్రుచర్ల విజయరామరాజు, సుజయ్‌కృష్ణరంగరావు, కె.మురళీమోహన్, కురుపాం, సాలూరు, బొబ్బిలి, తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జిలతో తోయక జగదీశ్వరి, గుమ్మడి సంద్యారాణి, ఆర్.వి.ఎస్.ఎస్.కె.రంగరావు (బేబినాయన) తెలుగుదేశం పార్టీ నాయకులు వైరిచర్ల వీరేష్‌చంద్రదేవ్, దత్తి లక్ష్మణరావు, ద్వారపురెడ్డి సత్యనారాయణ, డొంకాడ రామకృష్ణ అక్కేన మధుసూధనరావు, మ్రరాపు పురుషోత్ _ంనాయుడు, మరడాన తవిటినాయుడు, అంబటి తవిటినాయుడు, వావిలపల్లి దివాకర్, తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ నీటి కొరత -అవస్థలు పడుతున్న విద్యార్థులు

**శృంగవరపుకోట, ఆగస్టు 10 ప్రభాతవార్త**




మండలంలోని కిల్తంపాలెం జవహర్ నవోదయ విద్యాలయంలో నీటి కొరత కారణంగా విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నట్లు సమాచారం. 6,7,8 తరగతుల బాలికల వసతి గృహంలో సాన్నపు గదులు, బాత్రూమ్‌లలో తీవ్ర నీటి కొరతతో బాలికలు ఇబ్బందులు పడుతున్నారని తెలుస్తుంది. గత రెండేళ్ళుగా బాలికల వసతి గృహంలో నీటి కొరత ఏర్పడుతున్నట్లు సమాచారం. బాలికలు ఈ విషయాన్ని ఒకవేళ ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళితే ఆగ్రహం చెందుతారన్న భయతో పలువురు బాలికలు తమ తల్లిదండ్రులకు సమస్యలు చెప్పకుంటున్నారని సమాచారం. ఈ విషయాన్ని ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్ దృష్టికి 'ప్రభాతవార్త' తీసుకెళ్ళగా బాలికల వసతి గృహంలో నీటి కొరత ఉండటం వాస్తవమేనని ఆయితే వసతి గృహంలోని స్నానపు గదులు బాత్రూమ్‌లలో నీటి సరఫరా జరుగుతున్న పైపులు పూర్తిగా మరమ్మతులకు గురయ్యాయని ప్రస్తుతం కొత్త పైపులైన్లను ఏర్పాటు చేశామని ఇప్పుడు నీటి సరఫరా సక్రమంగా జరుగుతుందని ఎటువంటి ఇబ్బందులు లేవని ఆయన తెలిపారు.

## నులి పురుగు నివారణకు అల్బెండ్‌జోల్ మాత్రలు పంపిణీ



**దత్తిరాజేరు, ఆగస్టు 10 ప్రభాతవార్త**

మండలంలోని రెండు పిహెచ్‌సి కేంద్రాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు పాఠశాలలు,. కళాశాలలో ఉనన 1 నుంచి 19 సంవత్సరాలోపు పిల్లలకు నులిపురుగు నివారణ కోసం అల్బెంజోల్ మాత్రలు వేయించడం జరిగిందని వైద్యులు డాక్టర్ సతీష్‌కుమార్ సంతోష్ రూపా అన్నారు. మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలకు ఎంపిపి చేతుల మీదుగా గురువారం కిశోర్ బాలికలకు అల్బెండ్‌జోల్ మాత్రలు వేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నులిపురుగు మాత్రలు వేసుకోవడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని రక్తహీనత పెరుగుతూ పిల్లలు యాక్టివ్‌గా ఉంటారన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత చేతులు శుభ్రత సురక్షితమైన నీరు తాగాలని పిల్లలకు తెలియజేయాలన్నారు. జాతీయ నులు పురుగు నిర్మూలన కార్యక్రమం 98 శాతం పూర్తయిందని వైద్యులు తెలిపారు. కార ్యక్రమంలో వైస్ ఎంపిపిలు అప్పలనాయుడు, రమేష్‌నాయుడు, ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం, స్కూల్ ప్రిన్సిపాల్ సి.హెచ్.ఒ శ్రీనివాసరావు, శంకరరావు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత ఎమ్మెల్యేపై విమర్శలు సరికాదు

**పార్వతీపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త**



మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఒక దళిత ఎమ్మెల్యేపై నిరాధార ఆరోపణ చేయటం సరికాదని స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. గురువారం ఆయన క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకి ఎస్సీ, ఎస్టీలు అంటే చిన్నచూపు అని మొదటి నుంచి ఆయా వర్గాల పట్ల సానుకూల దృక్పథం లేదని నియోజకవర్గం నుంచి మొదటి సారి ఎన్నికై మచ్చలేని రాజకీయం చేస్తున్న తనపై చెప్పుడు మాటలు విని లేనిపోని ఆరోపణలు చేయడం ఆ స్థాయి నాయకులకు తగదన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చేసింది లేక మాజీ ముఖ్యమంత్రి ఎప్పుడు తెలంగాణపె_డప్పుకొట్టుకుంటారని ఎద్దేవా చేశారు. తోటపల్లి ప్రాజెక్టు ఎవరు ప్రారంభించినప్పటికీ తదనంతరం భూసేకరణ, కాలువ గట్టు ఆధునీకరణ పనులు ఎవరు చేపట్టారో, ఏ ప్రభుత్వ హయంలో జరిగాయో టీడీపీ నాయకులు బహిరంగ చర్చకు రావాలన్నారు. టీడీపీ పట్టణ పార్టీ అధ్యఒఉడు గుండ్రెడ్డి రవికుమార్ పట్టణంలో జగన్నాథపురం ప్రాంతంలో ఆరు ఎకరాల చెరువులు కబ్జా చేసి వేరొకరికి ఇటుక బట్టీల నిర్వహణకు అద్దె ప్రాతిపదికన ఇవ్వలేదా అని ఎదురు ప్రశ్నించారు. తనపై చంద్రబాబు నాయుడు చేసిన ఆరోపణలు నిజమని రుజువు చేస్తే రాజకీయ సన్యాసం చేసుకుంటానని అవసరమైతే ప్రాణత్యాగానికి సిద్దపడతానని హెచ్చరించారు. చంద్రబాబునాయుడు మాదిరి వెన్నుపోటు రాజకీయాలు తనకు తెలియవని దళితునిగా తనని లేపోని ఆరోపణలతో కించపరచడం సబబు కాదని రాష్ట్రంలో దళిత వర్గాల ఈ పరిస్థితి గమరించి రానున్న ఎన్నికల్లో మరో మారు చంద్రబాబుకు, తెలుగుదేశం పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.

## పర్యవేక్షణ ఇంజనీరు పనులు పరిశీలన



**బొబ్బిలి, ఆగస్టు 10 ప్రభాతవార్త**

బొబ్బిలి మున్సిపాలిటీలో వివిధ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులు పరిశీలించుటకు పర్యవేక్షక ఇంజనీరు ప్రజారోగ్య సాంకేతికశాఖ (ఎఫ్ఎసి) గణపతిరావు, బోజరాజపురం హెడ్ వాటర్ వర్క్స్ పరిశీలించడం జరిగింది. అనంతరం బొబ్బిలి మున్సిపాలిటీలో చేపడుతున్న అర్బన్ హెల్త్‌క్లినిక , జగనన్న కాలనీలో వాటర్ సప్లయి పనులు, 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు పరిశీలించారు. అనంతరం ఇంజనీరింగ్ అధికారులతో వివిధ అభివృద్ధి పనులు టెండర్లు త్వరితగతిన పిలిపి పనులు చేయాల్సిందిగా సమీక్షా సమావేశం నిర్వహించి తగు సూచనలు చేశారు. ఈయనతో పర్యవేక్షక ఇంజనీరు ప్రజారోగ్య సాంకేతిక శాఖ అధికారి కె.దక్షిణామూర్తి, కార్యనిర్వాహక ఇంజనీరు ప్రజారోగ్య సాంకేతిక శాఖ డిఇఇ రవి, సహాయ ఇంజనీర్లు పాల్గొన్నారు.


## ఉపాధ్యాయుల సామూహిక నిరసన కార్యక్రమం జయప్రదం చేయండి

**బలిజిపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త**



ఈ నెల 12వ తేదీ శనివారం నాడు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ వద్ద చేపట్టబోతున్న ఉపాధ్యాయుల సామూహిక నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్యాప్టో రాష్ట్ర బాద్యులు పువ్వుల దనంజయరావు కోరారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడేందుకు మండలంలోని మిర్తివలస ప్రాథమిక పాఠశాలలో ప్యాప్టో తరపున సన్నాహ సమావేశం గురువారం దనుంజయనాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ నిరంకుశ వైఖరి నశించాలని, తదితర ఆరు డిమాండ్లతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద శనివారం నాడు 12 గంటల సామూహిక నిరసన ఉపాధ్యాయులందరూ చేపట్టబోతున్నట్లు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్యాప్టో జిల్లా బాద్యులు ఎం.శేషగిరిరావు, మండల బాద్యులు జె.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటన విజయవంతం



**పార్వతీపురం, ఆగస్టు 10 ప్రబాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యఒఉడు నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవతం చేసిన ప్రతి తెలుగుదేశం కార్యకర్తలకు పార్వతీపురం నియోజకవర్గ ఇన్‌చార్జి బోనెలు విజయచంద్ర ధన్యవాదాలు తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులపై యుద్దబేరి కార్యక్రమం సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లాకు బుధవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యఒఉడు నారా చంద్రబాబునాయుడు పార్వతీపురం మీదుగా తోటపల్లి వెళ్ళి తోటపల్లి ప్రాజెక్టు సందర్శించి ఎర్రన్నగుడి జంక్షన్లో బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. అనంతరం పార్వతీపురం విచ్చేసి పాతబస్టాండ్ వద్ద జరిగిన బహిరంగ సభలో పాల్గొనడం జరిగింది. అనంతరం రాత్రి స్థానిక జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో బస చేసి ఉదయం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులతో సమావేశమై చర్యలు జరిపి అనంతరం శ్రీకాకుళం బైరోడ్డు వెళ్లడం జరిగింది. అనంతరం విజయచంద్ర మాట్లాడుతూ చంద్రబాబునాయుడు పార్వతీపురం విచ్చేసిన సందర్భంగా జరిగిన రోడ్డుషోలో బలిజిపేట, సీతానగరం, పార్వతీపురం, మండలాల్లో తెలుగుదేశం కార్యకర్తలు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ పేరుపేరున విజయ చంద్ర దన్యవాదాలు తెలిపారు.

## బ్రహ్మాస్త్రం పిచికారితో పచ్చ పురుగు నివారణకు దోహదం చేస్తుంది

**గుర్ల, ఆగస్టు 10 ప్రభాతవార్త**



బ్రహ్మాస్త్రంతో పంట పొలాల్లో పురుగు నివారణకు దోహదపడుతుందని ప్రకృతి వ్యవసాయం ప్రతినిధి సూర్యకుమారి తెలిపారు. గురువారం జమ్ముపేట గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో కురుమినెల్లి శ్రీనివాసరావు 20 ఎకరాలు విస్తీర్ణం ప్రకృతి వ్యవసాయంలో వ్యవసాయం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బ్రహ్మాస్త్రం తయారీ ఉపయోగాలపై వివరించారు. తయారు విధానాన్ని అనుసరించాల్సిన విధానం ఆమె తెలిపారు. ఐదెకరాల ఆకులు రెండు కేజీలు తీసుకోవాలి జిల్లేడు రెండు కేజీలు, జామ రెండు కేజీలు, వేపాకులు రెండు కేజీలు, సీతాఫలం రెండు కేజిలు, బొప్పాయి రెండు కేజీలు తీసుకోవాలన్నారు. వీటిని ఒక్క పాత్ర తీసుకుని అందులో 15 లీటర్లు ఆవు మూత్రపోసి పొయ్యిపైన మరగబెట్టాలని అందులో మనం తీసుకున్న ఐదు రకాల ఆకులు వేసి మరగబెట్టాలన్నారు. మూడు పొంగులు వచ్చేంతవరకు మరిగించి 48 గంటలు చల్లార్చి వడపోసుకుని పంటలపై పిచికారి చేసుకోవానలి తెలిపారు. దీనివల్ల పచ్చ పురుగు, రొంగలి పురుగు, శనగపచ్చ పురుగు, అలాగే ఆకు చుట్టుపురుగు నివారణకు బాగా పని చేస్తుందని అన్నారు. ఈ ద్రావణానిన వంద లీటర్లనీటిలో ఐదు లీటర్ల బ్రహ్మాస్త్రం కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంతోష్‌కుమార్, లక్ష్మి రైతులు పాల్గొన్నారు.

## నా భూమి నా దేశం నేలతల్లికి నమస్కారం వీరులకు వందనం



**లక్కవరపుకోట, ఆగస్టు 10 ప్రభాతవార్త**

ఎల్.కోట మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో కేంద్రంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు అజాదీకా అమృత్ కార్యక్రమంలో భాగంగా నాభూమి -నాదేశం నేలతల్లికి నమస్కారం -వీరులకు వందనం అనే ప్రత్యేక కార్యక్రమంలో ఎంపిపి గేదెల శ్రీనివాసరావు పాల్గొన్న రెల్లిగైరమ్మపేట సచివాలయం పరిధిలో శ్రీరాంపురం గ్రామంలో ఈ కార్యక్రమానికి సంబంధించి శిలాఫలకాన్ని ఆవిష్కరించి స్కూల్ ఆవరణలో మొక్కల్ని నాటారు. అలాగే శ్రీరాంపురం, లక్కవరపుకోట, జడ్పీ హైస్కూల్, గనివాడ ప్రభుత్వ స్కూల్లో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన డీ వార్మింగ్ అనే కార్యక్రమంలో ఎంపిపి గేదెల శ్రీనివాసరావు పాల్గొని విద్యార్థుల యోగ క్షేమాలు తెలుసుకుని ప్రతి విద ఆయర్థులకు డి.వార్మింగ్ టాబ్లెట్లు వేశారు. పిల్లలకు అమ్మఒడితో పాటుగా స్కూల్ బుక్స్ బ్యాగ్స్ యూనిఫాం, షూష్, నాణ్యమైన ఫుడ్ మెనూ, ప్రతిదీ జగన్ మామ మీకు అందజేస్తున్నారని కనుక మీరు బాగా చదువుకుని రాబోయే బావితరాలకు ఉపయోగపడాలని ఎంపిపి విద్యార్థులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జ్ఞానేశ్వరరావు, ఏపీవో విజయలక్ష్మి, స్థానిక వైసిపి నాయకులు వానపల్లి చెల్లయ్య, అదిత్య విజయ్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ వార్డు మెంబర్లు, వాలంటీర్లు ఆయా సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ, బాలింతల సమస్యలు పరిష్కరించాలి

**సాలూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త**



ఇంతకుముందు అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ బాలింతలు కానీ వారి కుటుంబ సభ్యులుగాని సెంటర్‌కు వచ్చి వారికి ఇచ్చే ఫుడ్‌ను తీసుకునే వారిని ఇప్పుడు ప్రభుత్వం కొత్తగా ఎఫ్ఆర్‌సి పషియల్ యాప్ ద్వారా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పట్టణ 23,24 వార్డుల గర్భిణీ, బాలింతలు గురువారం ఉదయం సచివాలయానికి వెళ్ళి వెల్ఫేర్ ఆఫీసర్ అనురాధకు సమస్యను పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్వాడీ ఏకంద్రంలో ఇచ్చిన కిట్స్, రైస్, డాల్, ఆయిల్, ఎగ్స్ పాలు మేము గాని మా కుటుంబ సభ్యులు గాని సంతకం చేసి తీసుకునే వారమన్నారు. ఇప్పుడు కొత్తగా ప్రభుత్వం ఫేషియల్ యాప్ ప్రవేశపెట్టిన గర్భిణీ బాలింతలు రిజిస్ట్రేషన్ అయిన వారు మాత్రమే తీసుకోవాలని కొత్త రూల్స్ పెట్టారని దీనివల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. మా ఆరోగ్య సమస్యలు వల్ల ఒక్కోసారి వెళ్ళలేకపోతున్నామని మా కుటుంబ సభ్యులు వెళితే అంగన్వాడీ కార్యకర్తలు ఇవ్వటంలేదన్నారు. అంతేకాకుండా పషియల్ యాప్ కూడా సరిగా పనిచేయకపోవడతంతో ఇబ్బంది ఎదుర్కొంటన్నామన్నారు. పి.రాజేశ్వరి, మయూనా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గరివిడి, ఆగస్టు 10 ప్రభాతవార్త**

గరివిడిలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు ఎ.సత్యశ్రీనివాస్ యుటిఎఫ్ పతకాన్ని ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. పతాక గేయాలను ఆలపించిన అనంతరం ఆనందోత్సహాల మధ్య మిఠాయిలు పంచి పెట్టుకున్నారు. యుటిఎప్ జిల్లా గౌరవాధ్యక్షులు సత్య శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మీసాల అప్పలనాయుడు, గొర్లె పద్మావతి, జిల్లా అకడమిక్ సభ్యులు బి.రాజశేఖర్, మండల అధ్యక్ష ప్రదాన కార్యదర్శులు మీసాల రవికుమార్, సూరి శ్రీనులు మాట్లాడుతూ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోశారు. ప్రభుత్వ ప్రాథమిక విద్యారంగాన్ని పరిరక్షించాలన్నారు. బదిలీ అయిన ఉపాధ్యాయులకు రెండు నెలలైనా జీతాలు చెల్లించకపోవడం దారుణమని వారు మండిపడ్డారు. సిపిఎస్‌ని రద్దు చేసి ఓపిఎస్‌ని పునరుద్దరించాలన్నారు. జాతీయ విద్యావిధానంలో లోపాలను సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు అల్లం కనకేశ్వరరావు, ఎం.రఘునాథరాజు, జి.లక్ష్మణ, కె.వై.శాస్త్రి, బడిగంటి బంగార్రాజు, చింత రామకృష్ణ, సత్యనారాయణ, మోహన్, వరప్రసాద్ పాల్గొన్నారు.

## సీమంతాలు గిరిజన మహిళలకు వరం

**పాచిపెంట, ఆగస్టు 10 ప్రభాతవార్త**



మండలంలో మారుమూల ఏజన్సీ గిరిజన గ్రామం అయిన పంచాయతీలో గల కొండమోసూరు గ్రామంలో గిరిజనులకు మహిళలకు సీమంతాలు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీస్త్రీలకు సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ కొర్ర జన్ని సింహచలం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐసిడిస్ ఆద్వర్యంలో నిర్వహించిన సీమంతాలు గిరిజనులకు వరమని ఆయన అన్నారు. అదేవిధంగా గర్భిణీస్త్రీలకు పది రకాలు పోషక పదార్థాలు కిట్లను ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సిడిపిఒ అనంతలక్ష్మి మాట్లాడుతూ గిరిజన మహిళలు ప్రభుత్వం అందజేసిన పోషక పదార్థాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఇందిరా సర్పంచ్ లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## సత్యకళాశాల విద్యార్థి కుమారి ఎస్.పల్లవికి అభినందనలు



**విజయనగరం టౌన్, ఆగస్టు 10 ప్రభాతవార్త**

స్థానిక తోటపాలెంలో గల సత్యడిగ్రీ, పిజి కళాశాల విద్యార్థిని అయిన కుమారి ఎస్.పల్లవి ఇటీవల జరిగిన ఏషియన్, కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో బంగారు పతకాలను వెండి పతకాలను సాధించినందుకు గాను కళాశాలలో కోచ్ చల్లా రామను, పల్లవిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రబాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ ఆయన కేసలి అప్పారావు, సెట్విజ్, జిల్లా సో ్పర్ట్స్ అధారిటీ జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి రామ్‌గోపాల్ విచ్చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కళాశాల సంచాలకులు డాక్టర్ మజ్జి శశిభూషణరావు, అతిథులు చేతులు మీదుగా చల్లా రామును, పల్లవిని ఘనంగా సత్కరించారు. సభలో శశి భూషణరావు మాట్లాడుతూ పల్లవి ఎంతో అంకిత పల్లవి ఎంతో అంకిత భావంతో అన్ని త్యాగం చేసి తన లక్ష్యంపైనే దృష్టి పెట్టడం వల్లనే ఈ రోజు ఇంతటి విజయాన్ని సాధించి గలిగిందన్నారు. రాంగోపాల్ మాట్లాడుతూ జిల్లా తరపున పల్లవికి ప్రోత్సహం ఉంటుందన్నారు. అందరూ పల్లవిని అంతర్జాతీయ స్థాయిలో రానిచ్చినందుకు అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్‌లో ఇంకెన్నో పథకాలు అంతర్జాతీయ స్థాయిలో తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.సాయిదేవమణి అధ్యక్షతన జరిగింది. ఎన్.సి.సి ఆఫీసర్ కెప్టెన్ సత్యవేణి, ఎన్.ఎస్.ఎస్.ఆఫీసర్ సూరపునాయుడు, అధ్యాపక, అద్యాపకేతర బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**నెల్లిమర్ల, ఆగస్టు 10 ప్రభాతావార్త**

నగర పంచాయితీలోని అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్ సూచించారు. వార్డు ఎమినిటీస్ కార్యదర్శులతో ఆయన తన చాంబర్‌లో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిసి రోడ్లు, కాలువలుతో పాటు జగనన్న గృహ నిర్మానాలను త్వరితగతిన పూర్తి చేసేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే అన్ని ప్రాంతాలకు తాగు నీరు అందేలా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.

## పోలీసు, ఎస్ఈబి సంయుక్తంగా తనిఖీలు

**శృంగవరపుకోట, ఆగస్టు 10 ప్రభాతవార్త**



మండలంలోని బొడ్డవర పోలీసుచెక్‌పోస్టు గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసు, ఎస్ఈబి కలిసి సంయుక్తంగా వాహనాలు తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎస్.కోట ఎస్ఈబి సి.ఐ ఎస్.దర్మారావు తెలిపారు. జిల్లా అడిషనల్ ఎస్సీ ఆస్మా పర్హీన్ ఆదేశాలు మేరకు బొడ్డవర పోలీసు చెక్‌పోస్టు వద్ద జిల్లా మొత్తం మీద ఎస్.కోటతో పాటు ఆరు ఎస్ఈబి స్టేషన్‌లకు సంబంధించి సిబ్బందిని ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. ప్రతీరోజూ రాత్రి ఏడు గంటల నుంచి ఉదయం ఏడు గంటల వరకు పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. అరుకు ఏజెన్సీ ప్రాంతం నుంచి గంజాయి అక్రమ రవాణా జరగకుండా గట్టి నిఘా ఏర్పాటు చేసినట్లు సి.ఐ దర్మారావు తెలిపారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం


### నగర పంచాయితీ వైస్ చైర్మన్ రామారావు



**నెల్లిమర్ల, ఆగస్టు 10 ప్రభాతవార్త**

మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు అన్నారు. నగరపంచాయితీ పరిధిలోని 16వ వార్డు లక్ష్మీదేవి పేటలో సుమారు ఆరు లక్షల రూపాయిలతో నిర్మించనున్న సిసి రోడ్లు, సిసి కాలువల నిర్మాణానికి రామారావుతో పాటు వార్డు కౌన్సిలర్ పాండ్రంకి సత్యవతి, వైసిపి నాయకుడు పాండ్ర´ంకి సత్యనారాయణ తదితరులు గురువారం భూమిపూజ, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ నవ రత్నాలతో పాటు సిఎం జగన్మోహనరెడ్డి గ్రామాల్లోనూ, వార్డుల్లోనూ మౌలిక సదుపాయాల కల్పనకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. ముందుగా రోడ్లు, కాల్వలు నిర్మించనున్నామని అన్నారు. అలాగే తాగు నీటి కల్పనకు చర్యలు చేపడతామని అన్నారు. సిసి రోడ్లను, కాలువలను కాంట్రాక్టరు త్వరిత గతిన పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పాండ్రంకి సత్యనారాయణ, సత్యవతి మాట్లాడుతూ తమ వార్డు అభివృద్దిలో భాగంగా నిదులు మంజూరుచేసిన ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు కు కృతజ్ఞుతలు తెలుపుతున్నానని అన్నారు. ప్రధానంగా తమ వార్డులోని పేదలకు త్వరిత గతిన ఇళ్ల పట్టాలు, స్థలాలు కేటాయింపునకు చర్యలు చేపట్టాలని అధికారులను కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, వైసిపి నాయకులు నల్లి శ్రీను, తుమ్ము వెంకటరమణ, తుమ్ము నారాయణమూర్తి, పోలుబోతు నారాయణమూర్తి, మాత సంధ్య, నగర పంచాఇయతీ మెప్మా టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు కనకల హైమావతి, కోరాడ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహం ధ్వంసం కారకులను గుర్తించాలి



**నెల్లిమర్ల, ఆగస్టు 10 ప్రభాతవార్త**

మండలంలోని దన్నానపేట గ్రామంలోని కొండపై నిర్మించతలపెట్టిన ఆలయ పరిసరాల్లో ఆరుబయట పెట్టి ఉంచిన అతి చిన్న 9 అంగుళాల విగ్రహం విరిగి ఉండడంపై ఆలయ కమిటి ప్రతినిధులు ఆందోళన చెందారు. రెండు రోజుల క్రితం ఆలయ కమిటి ప్రతినిధులు కొండపైన నిర్మాణంలో ఉన్న ఆలయం వద్దకు వెళ్లినపుడు అక్కడ ఉంచి పూజలుచేస్తున్న చిన్న ఆంజనేయ వి గ్రహం విరిగి ఉండడాన్ని గమనించారు. వెంటనే గ్రామ పెద్దలు సర్పంచ్ గేదెల రామచిరంజీవి, తర్లాడ దుర్గారావు, మాజీ ఎంపిటీసీ మహంతి రామారావు తదితరులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే భోగాపురం సిఐ బివి వెంకటేశ్వరరావు, ఎస్ఐ నారాయణరావు గ్రామానికి చేరుకుని ఆలయ పరిసరాలను పరిశీలించారు. గ్రామ పెద్దలతో మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామపెద్దలు గేదెల రామచిరంజీవి, తర్లాడ దుర్గారావు, మహంతి రామారావు తదితరులు మాట్లాడుతూ సంఘటనపై విచారణ జరిపి కారకులను గుర్తించాలని కోరారు.

## సీతారామునిపేటలో ఘనంగా 'నా భూమి.. నా దేశం'

**నెల్లిమర్ల, ఆగస్టు 10 ప్రభాతవార్త**



మండలంలోని సీతారామునిపేట ప్రాథమిక పాఠశాలలో గురువారం 'నా భూమి- నా దేశం', 'నేలతల్లికి నమస్కారం.. వీరులకు వందనం' కార్యక్రమం జరిగింది. ఎంపీడీఓ జి.గిరిబాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. దేశం కోసం పోరాటాలు చేసి ప్రాణాలు అర్పించిన త్యాగధనుల ను నిత్యం స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వారి త్యాగఫలమే మనకు స్వాతంత్రం సిద్దించిందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు దేశభక్తిని కలిగిఉండాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గిరిబాలతో పాటు మాజీ సర్పంచ్ రాంబార్కి రామారావు, బూర్లె సత్యం, పంచాయితీ కార్యదర్శిలు అనూష, ధరణి, ఉపాధ్యాయులు, ఎపిఓ అరుణకుమారి , సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## లక్ష్మీపురంలో సోషల్ ఆడిట్ కార్యక్రమం

**బాడంగి, ఆగస్టు 10 ప్రభాతవార్త**

ఈ రోజు లక్ష్మీపురం పంచాయతీలో ఉపాధి హామీ పథకం దీనికి సంబంధించి సోషల్ ఆడిట్ నిర్వహించడం జరిగింది. లక్ష్మీపురం సర్పంచ్ పాలవలస పార్వతి, ఎంపిటిసి పాలవలస గౌరు రాష్ట్ర టీడీపీ ఎస్.టి సెల్ జనరల్ సెక్రటరీ వారి సమక్షంలో ఈ సోషల్ ఆడిట్ జరిగింది. ఆడిట్ ఎటువంటి అవాంతరాలుగాని తప్పులు గాని జరగకుండా ఈ ఆడిట్‌ను సక్రమంగా పూర్తి చేయడం జరిగింది. అదేవిధంగా బాడంగి మండలంలోని అన్ని పంచాయతీల్లో ఎటువంటి అవకతవకలు జరగకుండా సక్రమంగా జరగాలని కోరుతున్నట్లు ఆయన చెప్పారు.

## టీడీపీ తీర్థం పుచ్చుకున్న మావుడి



**మక్కువ, ఆగస్టు 10 ప్రభాతవార్త**

తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు సమక్షంలో గురువారం మక్కువకు చెందిన మావుడి ప్రసాద్‌నాయుడు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. గతంలో టీడీపీతో అనుబంధం మావుడి కుటుంబానికి ఉండేది. అప్పట్లో టీడీపీ జిల్లా రైతు సంఘం అధ్యక్షులుగా కూడా కొనసాగారు. సాలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి గుమ్మడి సంద్యారాణి మావుడి ప్రసాద్ నాయుడు చేరికతో పార్టీ పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందని ఆమె చంద్రబాబునాయుడుకు వివరించారు. అంతా కలిసికట్టుగా పార్టీ విజయం పథంలో నడిపించాలని ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు వారికి సూచించారు. అలాగే మాజీ సిపిఎం నాయకులు చింతల తవిటినాయుడు కూడా సిపిఎం వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.


## నులి పురుగులు నిర్మూలన కార్యక్రమం

**రామభద్రపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త**



మండలంలో పిహెచ్‌సి పరిధిలో గల బోర్డు స్కూల్ ముందు డాక్టర్ ఎ.ఎల్.జి శిరీష్ మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో మేజర్ పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ చింతల రామకృష్ణ అధ్యక్షతన నులిపురుగులు నివారణ కార్యక్రమం జరిగింది. అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరీష్, ఉపాధ్యాయులు, ఆశవర్కర్స్, అంగన్వాడీ టీచర్ ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ



**కురుపాం, ఆగస్టు 10 ప్రభాతవార్త**

కురుపాంలో గల వివిధ పాఠశాలలో రావాడ రామభద్రపురం సిహెచ్‌సి ఆధ్వర్యంలో నులిపురుగులు నివారణలో భాగంగా విద్యార్థులకు అల్‌బెండ్‌జోల్ మాత్రలు పంపిణీ చేపట్టారు. గురువారం స్థానిక గిరిజన సంక్షేమశాఖ ఉన్నతపాఠశాలలో ఫ్యామిలీ డాక్టర్ పొగ్రాం ఆఫీసర్ ఎం.వినోద్‌కుమార్, డాక్టర్ ప్రదీప్‌కుమార్ విద్యార్థులకు మాత్రలు మింగించే కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం జి.రామ గోవింద, హెల్త్ సూపర్‌వైజర్ ప్రసాద్, వార్డెన్ కె.సూర్యనారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్.ఎం టి.శంకరరావు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సుందరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**పబ్లిక్ నోటీసు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యావరణ ప్రభావ మదింపు అథారిటీ (SEIAA), **విజయనగరం జిల్లా, మెరకముడిదాం మండలం, గాతాడ** గ్రామంలోని సర్వే నెం.71లోని క్వార్ట్ జైట్ క్వారీకి పర్యావరణ అనుమతులు తేదీ. 04-08-2023 న మంజూరు చేసింది. సదరు ఆర్డర్ నెం. EC23B001AP129891 ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ Website : environmentclearance.nic.inలో అందుబాటులో ఉంది.

# 'జైలర్' యునానిమస్ బ్లాక్‌బస్టర్

## -సక్సెస్ మీట్‌లో నిర్మాత దిల్‌రాజు, సునీల్ నారంగ్

సూపర్‌స్టార్ రజనీకాంత్ తాజా చిత్రం జైలర్.. నెల్సన్ దర్శకత్వంలో సన్ పిక్చర్స్‌పై కళానిధి మారన్ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈచిత్రాన్ని తెలుగులో ఏషియన్ మల్టీప్లెక్స్ ప్రై.లి., శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ గ్రాండ్‌గా విడుదల చేశాయి.. ఆగస్టు 10న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులు ముందుకు వచ్చిన ఈచిత్రం అన్నివర్గాల ప్రేక్షకులను అలరించి బ్లాక్‌బస్టర్ విజయం అందుకుంది.



ఈసందర్భంగా మేకర్స్ సక్సెస్‌మీట్ నిర్వహించారు. నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ, జైలర్ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాలోల మేం ఏషియన్ మల్టీప్లెక్స్ కలిసి విడుదల చేయటం జరిగిందన్నారు. చాలా ఆనందంగా ఉందన్నారు. థియేటర్ల నుంచి వస్తున్న స్పందన చూసి ఆంధ్రాలో చాలా సెంటర్లలో మాట్నీ నుంచి అదనంగా థియేటర్లు యాడ్ అవుతున్నాయని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా యునానిమస్‌గా బ్లాక్‌బస్టర్ టాక్ వచ్చిందన్నారు. నిర్మాత సునీల్ నారంగ్ మాట్లాడుతూ, ఈచిత్రం రైట్స్‌ను ఇచ్చిన సన్‌పిక్చర్స్, కళానిధి మారన్ గారికి ధన్యవాదాలు అన్నారు. జైలర్ చాలా పెద్ద హిట్ అయ్యిందన్నారు. సన్‌పిక్చర్స్‌కు మరోసారి కృతజ్ఞతలు అని తెలిపారు. భవిష్యత్తులో కూడ వారితో కలిసి పనిచేయాలని కోరుకుంటున్నామని అన్నారు. ఇంత పెద్ద విజయాన్ని అందించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు అని తెలిపారు.

# సిద్ధు జొన్నలగడ్డ కొత్తచిత్రం ప్రారంభం

డీజే టిల్లు వంటి బ్లాక్‌బస్టర్‌తో తనదైన గుర్తింపు సంపాదించుకున్న వెర్సటైల్ హీరో సిద్ధు జొన్నలగడ్డ హీరోగా ప్రముఖ నిర్మాణ సంస్థ, ఎస్‌వీసీసీ బ్యానర్‌పై రూపొందుతున్న 37వ చిత్రం గురువారం లాంఛనంగా ప్రారంభమైంది.. బాపినీడు.బి. సమర్పణలో బొమ్మరిల్లు భాస్కర్ దర్శకుడిగా ఈసినిమాను సీనియర్ నిర్మాత బివిఎస్ఎన్‌ప్రసాద్ నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ క్లాప్ ఇచ్చారు. స్టార్ ప్రొడ్యూసర్ దిల్‌రాజు కెమెరా



స్విచ్చాన్ చేశారు. ఈ కార్యక్రమానికి మైత్రీ మూవీ మేకర్స్ రవిశంకర్, యూవీ క్రియేషన్స్ వంశీ దామోదరప్రసాద్, నందినీరెడ్డి, రాధామోహన్, కార్తీకర్ వర్మ, సుబ్బు, నిర్మాత రవీందర్‌రెడ్డి, కోన వెంకట్, నీరజ కోన తదితరులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా నిర్మాత బివిఎస్ఎన్‌ప్రసాద్ మాట్లాడారు.. భాస్కర్ డైరెక్షన్‌లో సిద్ధ జొన్నలగడ్డతో మా బ్యానర్‌తో సినిమా చేయటం ఎంతో హ్యాపీగా ఉందన్నారు. అన్నివర్గాలప్రేక్షకులను మెప్పించేలా సినిమా ఉంటుందన్నారు. హీరోయిన్ సహా ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో తెలియజేస్తామన్నారు.




# 'గాండీవధారి అర్జున'లో మంచి యాక్షన్, ఎమోషన్స్

మెగాప్రిన్స్ వరుణతేజ్ హీరోగా నటిస్తున్న యాక్షన్ ఎమోషనల్ థ్రిల్లర్ 'గాండీవధారి అర్జున'.. స్టైలిష్ మేకర్ ప్రవీణ్‌సత్తారు దర్శ కత్వం వహిస్తున్నారు. సాక్షి వైద్య హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు 25న భారీరేంజ్‌లో విడుదల చేస్తున్నారు.. గురువారం ఈసినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు..వరుణ్‌తేజ్ మాట్లాడుతూ, గాండీవ దారి అర్జున ట్రైలర్ అందరికీ నచ్చేలా ఉంటుందన్నారు. ప్రవీణ్ సత్తారు ఫోన్‌చేసి కథ చెప్పినపుడు

### ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌లో 'మెగాప్రిన్స్' వరుణ్‌తేజ్

బాగా నచ్చేసిందనానరు. 2023లో జరిగిన ఓ ప్రాబ్లమ్ గురించి సినిమా తీస్తున్నపుడు ఓ నటుడిగా అలాంటి సినిమా చేయటం నా బాధ్యతగా అన్పించిం దన్నారు. అందుకే ఈ కథను ఓకే చేశానని అన్నారు. సినిమా ట్రైలర్ చూసి యాక్షన్ మాత్రమే ఉంటుందని అనుకోవద్దని, దానికి మించి సినిమాలో చాలానే ఉన్నాయన్నారు.. మంచి ఎమోషన్స్ ఉంటాయన్నారు. దేశానికి వచ్చే సమస్య ఏంటనేది చూపించామని అన్నారు. ఆగస్టు 25న ఈచిత్రం థియేటర్లలో రిలీజ్ అవుతుందని అన్నారు. సినిమా అందరికీ నచ్చేలా ఉంటుం దన్నారు. ఎక్కువ భాగం విదేశాల్లో షూటింగ్ చేశామని, కథ డిమాండ్ మేరకు అలా చేయాల్సి వచ్చిందన్నారు. పూర్తిభిన్నమైన కథతో చేస్తున్న సినిమా అన్నారు.



నిర్మాత ప్రసాద్ మాట్లా డుతూ, ఈసినిమాలో మంచి సోషల్ మెసేజ్ ఉంటుందన్నారు. యూరప్, అమెరికాలో షూటింగ్ చేశామన్నారు. సినిమా చాలా బాగా వచ్చిందన్నారు. ప్రేక్షకులందరికీ నచ్చుతుందని అన్నారు. వరుణ్‌తేజ్‌తో మేం చేసిన తొలి సినిమా తొలిప్రేమ మంచి హిట్ అయ్యిందని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు ప్రవీణ్ సత్తారు, నటుడు నరైన్, హీరో




న్యూ ఫొటోషూట్ ప్రియాప్రకాష్ వారియర్

# 'మిస్టర్ ప్రెగ్నెంట్' నైజాం హక్కులు మైత్రీ మూవీస్‌కు

సోహైల్ రియన్, రూపా కొడనాయర్ జంటగా నటిస్తున్న మిస్టర్ ప్రెగ్నెంట్ సినిమా అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈనె 18న రిలీజ్‌కు రెడీ అవు తోంది. ప్రముఖ పంపిణీ సంస్థ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ ద్వారా ఈసినిమా నైజాంలో విడుదల కాబోతోంది. ఈసినిమా నైజాం హక్కులను మంచి రేట్‌కు మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ సొంతం చేసుకుంది. ఇలాంటి ఫేమస్ సంస్థ ద్వారా తమ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుండటం మిస్టర్ ప్రెగ్నెంట్ టీమ్‌లో సంతోషాన్ని కల్గిస్తోంది.. మైక్ మూవీస్ బ్యానర్‌లో అప్పిరెడ్డి, రవీందర్‌రెడ్డి సజ్జల, వెంకట్ అన్నపరెడ్డి నిర్మిస్తున్న ఈచిత్రాన్నినూతన దర్శకుడు శ్రీనివాస్ వింజనం పాటి రూపొందిస్తున్నారు. ఇటీవల కింగ్ నాగార్జున చేతులమీదుగా రిలీజ్ చేసిన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వస్తోంది.. పర్ఫెక్ట్ రిలీజ్‌తో అన్ని సెంటర్స్ ఆడియెన్స్‌కు రీచ్ కాబోతోందీ చిత్రం.



# 'సీతా కళ్యాణ వైభోగమే'

సుమన్, గరీమ చౌహాన్ హీరో హీరోయన్లుగా పరిచయం అవుతున్న సినిమా సీతా కళ్యాణ వైభోగమే.. డ్రీమ్ గేట్ ప్రొడక్షన్స్ పతాకంపై సతీష్ పరమవేద దర్శకత్వంలో రాచాల యుగంధర్ నిర్మిస్తున్నారు. ప్రముఖ నిర్మాత దిల్‌రాజు క్లాప్ ఇచ్చిన ఈసినిమాను భారీ యాక్షన్ ఎపిసోడ్స్‌తోపాటు మంచి ఫ్యామిలీ ఎమోషన్స్ తో తెరకెక్కిస్తున్నారు. టైటిల్‌లో పాజిటివ్ వైబ్రేషన్స్ ఉన్నాయి.. ఇటీవలే గోవాలో ప్రముఖ కొరియోగ్రాఫర్ భాను మాస్టర్ నేతృత్వంలో దాదాపు 250 మంది డ్యాన్సరలతో ఒక పాటనుచిత్రీకరించారు. చక్కటి ఫ్యామిలీ ఫిల్మ్‌గా తెలంగాణ వైభవానికి అద్దంపట్టేలా ప్రొడ్యూసర్ రాచాల యుగంధర్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈసినిమా చివరి షెడ్యూల్ పోచంపల్లి పరిసర ప్రాంతాల్లో మొదలైంది.. నల్లమల అటవీ ప్రాంతంలో ప్రముఖ ఫైట్‌మాస్టర్ డ్రాగన్ నేతృత్వంలో 100 మంది ఫైటర్లతో భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. శరవేగంగా షూటింగ్ జరుగుతోంది. ఈసినిమా దసరాకు రిలీజ్ చేస్తున్నట్టు యూనిట్ పేర్కొంది.




# గోపీచంద్‌తో 'భీమా' భామలు వీరే!

టాలీవుడ్ హీరో గోపీచంద్, కన్నడ దర్శకుడు ఎ.హర్షతో యాక్షన్‌డ్రామా 'భీమా' కోసం చేతు లు కలిపారు. ముఖ్యమైన చిత్రీకరణ దశను పూర్తిచేసిన తర్వాత ఈచిత్రం మళ్లీప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ప్రముఖ బ్యానర్ శ్రీసత్య సాయి ఆర్ట్స్‌పై కెకె రాధామోహన్ ఈ చిత్రాన్నినప్రతి ష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. గోపీచంద్ పుట్టినరోజు సందర్భంగా ఇదివరకే ఈచిత్రం టైటిల్ లుక్‌ను విడుదల చేశారు. గోపీచంద్ పోలీస్‌గా రగ్గడ్ లుక్‌లో కన్పించారు. తాజాగా మేకర్స్ గురువారం హీరోయిన్స్‌ను అనౌన్స్ చేశారు. గోపీచంద్‌కు జోడీగా ప్రియ భవానీశంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. సినిమాలో హీరోయిన్స్ ఇద్దరికీ సమానమైన ప్రాధాన్యత ఉంటుంది. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈసినిమా





షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. కుటుంబ భావోద్వేగ్వఆలు, ఇతర అంశాలతో కూడిన భారీయాక్షన్ ఎంటర్‌టైనర్‌గా భీమా రూపొందు తున్న ఈచిత్రంలో అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు


# 10 మిలియన్ వ్యూస్



టాలీవుడ్ యంగ్ హీరో విజయ్ దేవరకొండ, స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రల్లో నటించి చిత్రం ఖుషి. దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్నారు. రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. ఈచిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను తాజాగా మేకర్స్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. తెలుగుతోపాటు భారతీయప్రధాన భాషల్లో రిలీజ్ చేశారు. ఈట్రైలర్‌కు ఆడియెన్స్ నుంచి మంచి స్పందన వస్తోంది. తెలుగులో ట్రైలర్ 10 మిలి యన్స్‌కు పైగా వ్యూస్‌ను సొంతం చేసుకుంది.. ప్రస్తుతం యూ ట్యూబ్‌లో టాప్‌లో ట్రెండ్ అవుతోంది.. జాయరామ్, సచిన్ ఖేదేఖర్, మురళిశర్మ, లక్ష్మీ, ఆలీ, రోహిణి, వెన్నెల కిశోర్, రాహుల్ రామకృష్ణ, శ్రీకాంత్ అయ్యంగార్ నటిస్తున్నారు. హేషం అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నారు. ఈఏడాది సెప్టెంబర్ 1న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల

# పవర్‌ఫుల్ యాక్షన్ .. 'కింగ్ ఆఫ్ కోతా'

దుల్కర్ సల్మాన్, ఐశ్వర్య లక్ష్మి ప్రధానపాత్రల్లో నటించిన కోలీవుడ్ చిత్రం 'కింగ్ ఆఫ్ కోతా'.. ఈ ఓనం సందర్భంగా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధంగా ఉంది.. అభిలాష్ జోషి దర్శకత్వం వహించారు. థియేట్రికల్ ట్రైలర్‌ను గురువారం ఆవిష్కరించారు. ట్రైలర్ పవర్‌ఫుల్‌గా సాగింది.. అనేక యాక్షన్ సన్నివేశాలతో రూపొందించారు. సినిమాపై ప్రేక్షకుల్లో ఉత్కంఠను రేకెత్తించేలా ట్రైలర్‌ను



కట్ చేశారు. బ్యాగ్రౌండ్ స్కోర్, కచ్చితమైన యాక్షన్ కట్‌ల కలియిక ట్రైలర్‌పై అంచనాలను పెంచేసింది.. దుల్కర్ సల్మాన్ ఫ్యాన్స్‌కు ఇది పెద్ద ట్రీట్ గా నిలవనుంది.. దుల్కర్, ఐశ్వర్యలక్ష్మితో పాటు కింగ్ ఆఫ్ కోతాలో చెంటన్ వినోద్, షబీర్ , నైలా ఉష, షమ్మీ తిలకన్, శాంతికృష్ణ, ప్రసన్న, గోకుల్ సురేష్, అనిఖా సురేంద్రన్, శరణ్ శక్తి తదితరులు నటిస్తున్నారు. జీస్టూడియోస్ సహకారంతో వేఫేరర్‌ఫిల్మ్స్ ఈసినిమాను నిర్మిస్తోంది.. దీనికి రెహమాన్,జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు.

## ప్రాణం పోయేవరకు ప్రజాసేవకు అంకితమౌతా : ఎమ్మెల్యే డాక్టరు బెందాళం అశోక్

కవిటి,ఆగస్టు10ప్రభాతవార్త



ప్రాణం పోయేవరకు ప్రజాసేవకు అంకితమౌతానంటూ ఇచ్ఛాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టరు బెందాళం అశోక్ అన్నారు.ఈమేరకు గురువారంనాడు ఎమ్మెల్యే డాక్టరు బెందాళం అశోక్ 40వ జన్మదిన వేడుకలు కవిటిపంచాయితీ రామయ్యపుట్టుగ గ్రామములో ఘనంగా ఎంతో హట్టహాసం ప్రజలు నిర్వహించారు.ఈ సందర్భముగా కవిటి, కంచిలి, ఇచ్ఛాపురం,సోంపేటమండలాలతోపాటు ఇచ్ఛాపురం మున్సిపాలిటీకి సంబంధించి వేలాదిమంది అబిమానులు ఎమ్మెల్యే డాక్టరు బెందాళం అశోక్‌కు కేకులు కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భముగా ఎమ్మెల్యే డాక్టరు బెందాళం అశోక్ మాట్లాడుతూ నాపై అబిమానంతోఉన్న లక్షలాదిమంది ప్రజలకు ఎల్లవేలలా అండగా నిలుస్తానని తెలుగుదేశంపార్టీకి అదినాయకత్వానికి కంకణ బద్దుడనై ఉంటానని అన్నారు.ఈ సందర్భముగా ఇచ్ఛాపురం నియోజకవర్గం యాదవ కుల నాయకులు 40ఏళ్ళువచ్చాయంటూ 40కిలోల కేక్‌కట్ చేసి ఎమ్మెల్యే అశోక్‌కు మిఠాయి తినిపించిన సంఘటన వందలాదిమంది అబిమానులు కరతాల ధ్వనుల మధ్య ఎమ్మెల్యే అశోక్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక మాజీ జెడ్‌పిటిసిలు బెందాళం రమేష్,పొందల క్రిష్ణారావు,ఇచ్ఛాపురం మాజీ ఎంపిపి దక్కత డిల్లీరావు,కంచిలికి చెందిన తెలుగుదేశం నేత సంతోష్‌పట్నాయక్ అలానే వందలాదిమంది అబిమానులు జన్మదిన వేడుకుల్లో పాల్గొని ఎమ్మెల్యే అశోక్‌కు ఆశ్వీరదించారు.అలానే కవిటి శ్రీచింతామణి దేవాస్థనంలో ప్రత్యేక అభిమాని శ్రీను ఎమ్మెల్యే అశోక్ జన్మదినం సందర్బముగా వేలామందికి బోజన సౌకర్యాలు కలిగించడం విశేషం.

## నాభూమి-నాదేశం అందరి సొత్తు : ఎంఎల్‌సి నర్తు రామారావు

కవిటి,ఆగస్టు10ప్రభాతవార్త



నాభూమి-నా దేశం అందరి సొత్తు అంటూ ఎంఎల్‌సి నర్తు రామారావు పిలుపునిచ్చారు.ఈమేరకు గురువారం లండారిపుట్టుగ గ్రామములో నాభూమి-నాదేశం ప్రభుత్వ కార్యక్రమము ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భముగా పలువురు నేతలు భూమిలోగల మట్టిని చేతులద్వారి సేకరించి ప్రమాణ స్వీకారం చేసారు.గల్లీనుంచి డిల్లీవరకు మట్టిని సేకరించి నాభూమి-నాదేశం అంటూ నినాదాలుతో ముందుకు పోదాం అంటూ పేర్కొన్నారు.అనంతరం పర్యావరణ పరిరక్షనం మనందిరి బాధ్యత అంటూ మొక్కలు నాటే కార్యక్రమము ఎంఎల్‌సి నర్తు రామారావు చేతులమీదుగా మొక్కలు నాటే కార్యక్రమము చేపట్టారు.ఈ కార్యక్రమములో ఎంపిపి కడియా పద్మప్రకాష్,ఎంపిడిఓ సి సూర్యనారాయణ,ఎన్ఆర్‌జిసి సిబ్బంది అలానే పలువురు గ్రామపెద్దలు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రజల్లో భక్తిభావం పెరగాలి

గార, ఆగస్టు 10 ప్రభాతవార్త

ప్రజల్లో భావంపెరగాలని ఎంపిపి గొండు రఘురాం అన్నారు. గురువారం బూరవల్లి అంబళ్లవలస పంచాయతీలో నాభూమి నాదేశం కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు త్యాగంచేసిన వారికి నివాళులు అర్పించారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ ముళ్లకాసులమ్మ నారాయణమూర్తి, ఉపాధిహామీ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.

## మానసిక ఉల్లాసం కోసం క్రీడలు : ఎంఈఓలు చిన్నవాడు, అర్జునుడు

సంతబొమ్మాళి, ఆగస్టు 10 ప్రభాతవార్త



క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతా యని ఎంఈఓలు జె.చిన్నవాడు. డి.అర్జునుడులు అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను గురువారం పరిశీలించారు. ఎంఈఓలు వెళ్లే సమయంలో పాఠశాల విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహిస్తుండగా మండల విద్యాశాఖ అధికారులు స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశలో క్రీడల్లో ఎక్కువగా పాల్గొనడం వలన విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అదే విధంగా పాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు స్వయంగా ఆల్ బెండజోల్ మాత్రలను మింగించారు. తదుపరి పాఠశాల రికార్డులను తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అంగూరు రామారావు, ఉపాధ్యాయులు, లఖినన వెంకటరమణ, సనపల నరసింహమూర్తి, స్టాఫ్ సెక్రటరీ కానూరు అనందరావు,శిరసాన హరిప్రసాద్, ముద్దాడ సిమ్మన్న, భవాని, రోజారమణి, మయూరి, ఎల్.వి.రమణ, పావని పాల్గొన్నారు.

## నిండు నూర్లేళ్ల సాహసం కథానికం ప్రారంభం

ఎచ్చెర్ల, ఆగస్టు 10 ప్రభాతవార్త

ఓ సైనికుని జీవితంలో ఊహించని మలుపులతో సాగు కథ నిండు నూర్లేళ్ల సావాసం ఆగస్టు 14 నుంచి సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 7 గంటలకు జీ తెలుగులో ప్రారంభం కానున్నదని మీడియా ప్రతినిధి తెలిపారు. అద్భుతమైన తారాగణం, ఆసక్తికరమైన కథాంశంతో తెరకెక్కుతున్న నిండు నూర్లేళ్ళ సావాసం తప్పకుండా ప్రేక్షకుల అద్భుతమైన అనుభూతిని కలిగిస్తుందని తల్లిదండ్రుల వలె భాగస్వామిని కోల్పోవడం వల్ల ఎదుర్కొనే బాధ, బాధ్యతలు, అవధులులేని తల్లిప్రేమ వంటి భావోద్వేగ అంశాలతో అల్లుకున్న ఈ కథ తప్పకుండా ప్రేక్షకుల హృదయాలను హత్తుకుంటుందన్నారు.

## డీజీపురం హైస్కూల్లో నులిపురుగుల నిర్మూలనా దినోత్సవం

సంతబొమ్మాళి, ఆగస్టు 10 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవంలో భాగంగా విద్యార్థులతో నులిపురుగుల నిర్మూలనా దినోత్సవంలో భాగంగా విద్యార్థులతో నులిపురుగుల నిర్మూలన మాత్రలు మింగించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దండుగోపాలపురం వైద్యులు డాక్టర్ అజయ్‌కుమార్, డాక్టర్ సుధీర్, సుబ్రహ్మణ్యం, ఈఓ ప్రసాదరావు వారి బృందం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దండుగోపాలపురం సందర్శించి విద్యార్థులతో సమావేశమై నులిపురుగులు ఎలా ఏర్పడుతాయి, వాటి వలన కలుగుతున్న అనారోగ్య సమస్యలను వివరించారు. నులిపురుగులను నివారించడానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవం కార్యక్రమాన్ని చేపట్టిందని డాక్టర్ అజయ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా 356 మంది విద్యార్థులతో మాత్రలను నమిలించి మింగించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు పంగ తిరుపతిరావు, ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీనారాయణ, ఆదిశేషరెడ్డి, లక్ష్మి నాగేశ్వరరావు, పార్వతి, ఉమా, రాము, చిన్నారావు, మురళీధరరాజు, విజయలక్ష్మి, రవికుమార్, మార్కండేయులు, సీఆర్‌పి గిరి, రోజా, దయాసాగర్, ఎఎన్ఎం కళ్యాణి, ఆశా కార్యకర్తలు, హేమలత, రాజేశ్వరి పాల్గొన్నారు.

## పంగజగ్గుపేటలో నాభూమి-నాదేశం

సంతబొమ్మాళి, ఆగస్టు 10 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం గోవిందపురం పంచాయతీ పరిధిలో గల పంగజగ్గుపేట గ్రామంలో గురువారం నాభూమి-నాదేశం, నేలతల్లికి నమస్కారం-వీరులకు వందనం కార్యక్రమంను నిర్వహించారు. సర్పంచ్ రెయ్యి రామిరెడ్డి అధ్యక్షతన దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసి అమరులైన వీర సైనికులకు గుర్తుగా జ్ఞాపకార్ధం స్థూపం ఏర్పాటు చేశారు. అలాగే జాతీయ జెండాకు వందనం చేసి ప్రతిజ్ఞ చేయించారు. స్మృతివనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఎంపిడిఓ ప్రేమలీల, మాజీ సర్పంచ్ మండపాక నర్సింగరావు, ఈసీ మునీంద్ర, పంచాయతీ కార్యదర్శి సనపల ఢిల్లేశ్వరరావు, వార్డు సభ్యులు, పనపాన తులసమ్మ, యడ్ల పెంటయ్య, వై.ఆదినారాయణ, కంబాల వీరన్న, సచివాలయం, ఉపాధి సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టొయోటా రుమియన్‌ను విడుదల చేసిన టొయోటా కిర్లోస్కర్ మోటార్

బలగ, ఆగస్టు 10 ప్రభాతవార్త

టయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) సరికొత్త టొయోటా రూమియన్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఇది ఆకర్షణీయమైన ప్రీమియం కొత్త ఫ్యామిలీ కార్ అని, సాటిలేని స్థలం, అద్భుతమైన ఇంధన సామర్థ్యంతో గొప్పగా చెప్పుకునే కొత్త కాంపాక్ట్ ఎంపీవీగా నిలుస్తుందని టికెఎం బ్రాంచ్ మేనేజర్ తెలిపారు. ఇప్పటికే భారతీయ ఎంపివి విభాగంలో ముందంజలో ఉన్న ఈ సెవెన్ సీటర్ ఆవిష్కరణ మార్కెట్‌లో టయోటా ఉనికిని మరింత పెంచుతుందని భావిస్తున్నామన్నారు.

## అమరుల త్యాగాలను స్మరిద్దాం

ఆమదాలవలస, ఆగస్టు 10 ప్రభాతవార్త



భారతదేశ స్వాతంత్ర్యం కోసం అమరులైన త్యాగమూర్తులను స్మరించుకోవడం మనందరి బాధ్యతని వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. మండలంలో తొలగాం, కలివరం, గ్రామాల్లో నా మట్టి నాదేశం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాల్లో మొక్కలు నాటి నేలతల్లికి నమస్కరించి స్వాతంత్ర్య వీరులకు వందనం సమర్పించారు. అనంతరం మట్టి పట్టుకుని ప్రతిజ్ఞ చేశారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం వలన పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎస్.వాసుదేవరావు, ఎపిఓ ఎస్.లక్ష్మినరసమ్మ, ఈసీ రాము, మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, పార్టీ నాయకులు తమ్మినేని వేణు,బండి రాజులు, ఉపాధిహామీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆల్మజీపేటలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ఆమదాలవలస, ఆగస్టు 10 ప్రభాతవార్త



సరుబుజ్జిలిమండలం ఆల్మజీపేట గ్రామంలో ఆర్‌బిఐ ఆదేశాల మేరకు యూనియన్‌బ్యాంక్ సౌజన్యంతో ఎస్‌ఎస్‌టి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమంలో సైబర్ మోసాలు కొరకు టోల్‌ఫ్రీ 1930, రిజర్వ్ బ్యాంక్ ఇంటిగ్రేటెడ్ అంబడ్స్‌మెన్ టోల్‌ఫ్రీ 14448 ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశాఖ గ్రామీణ బ్యాంకు మేనేజర్ కె.మధు, ఎపిఎం పి.కమల, సిసి కె.రోజాలత, మహిళా పోలీస్, జి.బాలమణి, గ్రామస్తులు పాల్గొన్నారు. ఆమదాలవలస సిఎఫ్‌ఎల్ సిబ్బంది సిహెచ్ వెంకటేష్ (చిన్నూ), రామారావు నిర్వహించారు.

## ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా వైద్యశిబిరం

ఇచ్ఛాపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త



ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ జన్మదినం సందర్భంగా పట్టణ తెలుగు యువత ఆధ్వర్యంలో బస్టాండ్‌లో వైద్య శిబిరం నిర్వహించారు. మెడికవర్ హాస్పిటల్ సౌజన్యం తో నిర్వహించిన శిబిరంలో 221 మంది వైద్యసేవలు వినియోగించుకున్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగారక్తదాన శిబిరం నిర్వహించారు. 48 మంది రక్తదానం చేశారు. కాళ్ల జయదేవ్‌యాదవ్, జన్నెల సంతోష్ కుమార్, సాలిన జగదీష్, పైల నారాయణరావు, ఆశి లీలారాణి, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ నిధులు వెంటనే విడుదల చేయాలి

ఇచ్ఛాపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త



పంచాయిలకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను వెంటనే విడుదల చేయాలని భారతీయ జనతాపార్టీ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ బుద్దాల నిర్మలారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో జరుగుతున్న ధర్నాలో పాల్గొన్నారు. కిషోర్ యాదవ్, ఆశి సత్యం, కృష్ణవేణి, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

ఇచ్ఛాపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త



నేషనల్ డీవార్మింగ్ డే సందర్భంగా నులిపురుగు నివారణ మాత్రలను పంపిణీ చేశారు. శాంతినికేతన్ స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి స్కూల్ విద్యార్థులకు ఈ మాత్రలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శాంతకుమారి, రామలక్ష్మి, కేసీపూరి, సురేఖ, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు. జ్ఞానభారతి సీనియర్ సెకండరీ స్కూల్‌లో ప్రీకేజీ నుంచి 12వ తరగతి వరకు గల 922 మంది విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు. సెక్రటరీ జోహార్‌ఖాన్ ఆధ్వర్యంలో శోభారాణి, సంతోష్‌బెహరా వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ రమణమూర్తి పాల్గొన్నారు.

## అభిమానులు సేవాధృక్పదం అలవర్చుకోవాలి

ఇచ్ఛాపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త



సినీనటుల అభిమానులు సేవాధృక్పదాన్ని అలవర్చుకోవాలని మహాలక్ష్మి నర్సింగ్‌హోం వైద్యులు డాక్టర్ ఉలాల శేషుయాదవ్ అన్నారు. సినీనటులు మహేష్‌బాబు జన్మదినం సందర్భంగా ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుక నిర్వహించారు. ఈకార్యక్రమంలో జగన్ పండిట్, మణికంఠ, చింతామణి ఆచారి,రమేష్ ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రోయిన్‌లపై సమగ్ర నివేదిక అందజేయండి

ఇచ్ఛాపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త



మండలంలో గల బాహుదానదిపై ఉన్న 11 ఓపెన్‌హెడ్ ఛానెళ్లు గ్రోయిన్లపై సమగ్ర నివేదిక అందజేయాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మాజీ ఎమ్మెల్యేపిరియా సాయిరాజ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి గ్రోయిన్‌ల దుస్థితి తీసుకెళ్లడంతో జలవనరుల శాఖ అధికారులు పరిస్థితులు క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు పర్యటించారు. 11 గ్రోయిన్‌లతో పాటు ఈదుపురం, లొద్దపుట్టి ఎత్తిపోతల పథకాలను పరిశీలించారు. హరిపురం, రత్తకన్న, బెల్లుపడ, భిర్లంగి, శాసనాం, కేశుపురం, డొంకూరు, బూర్జపాడు, ఈదుపురం, లొద్దపుట్టి గ్రోయిన్లను పరిశీలించారు. సూపరింటెండెంట్ ఇంజనీర్ సుధాకరరావు, డిప్యూటీ ఈఈ రమణ,ఎఇ ఎంఎస్‌పాణిగ్రాహి, ఎంపీపీ బోర పుష్ప, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, బాకి లక్ష్మినారాయణ, సంతోష్‌కుమార్ మండలో, వర్క్ ఇన్‌స్పెక్టర్ వరహాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 50వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సోంపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 50వ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా 50వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సోంపేట మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం మామిడిపల్లి కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 27 మంది ఉపాధ్యాయులు పాల్గొని జిల్లా సహాధ్యక్షులు లండ బాబూరావు పతాకావిష్కరణ చేసి, ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పతాక గీతం (ఎగరవేయ్ ఎర్రని జెండా)ను ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా సహాధ్యక్షులు లండ బాబూరావు మాట్లాడుతూ ఈ ఫెడరేషన్ ఆవిర్భావం, నాటి నుంచి సంఘ పోరాట మార్గం, ఉద్యమ పంథా, సాధించిన విజయాలు, ఉపాధ్యాయ లోకానికి అందించిన సౌకర్యాలు, సేవలు గురించి ప్రస్తావించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సంఘ అధ్యక్షులు దొరబాబు, గౌరవ అధ్యక్షులు శ్రీనివాసరావు, సహాధ్యక్షులు రమేష్, కార్యదర్శి గురునాథ్, కోశాధికారి ఈశ్వరరావు, ప్రకాష్, హేమచంద్ర, తేజేశ్వరరావు, తవుడు, రవి, నాగేశ్వరరావు, లోకనాథం, త్రినాధరావు, గోవిందరావు, చంద్రశేఖర్, శాంతికుమార్, భీమారావు, ప్రసాద్, సుశీల, లక్ష్మి, రాజేశ్వరి, హేమలత, స్వప్న, సీనియర్ కార్యకర్తలు పాల్గొని సంఘంతో తమకు ఉన్న అనుభవాలను పంచుకున్నారు.

## ట్యూషన్ ఫీజుల్లో 50శాతం రాయితీ ప్రకటించిన ఎంఎల్ఆర్ కళాశాల డైరెక్టర్


నరసన్నపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త



నరసన్నపేటలోని స్థానిక ఎంఎల్ఆర్ నాయుడు డిగ్రీ కళాశాలలో జరిగిన 19వ వార్షికోత్సవం సందర్భంగా డిగ్రీ విద్యార్థులకు ట్యూషన్ ఫీజుల్లో రాయితీ ఇవ్వడం జరుగుతుందని డైరెక్టర్ ముద్దాడ బాల భూపాలనాయుడు తెలిపారు. ఆయన మాట్లాడుతూ స్థానిక డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఫీజుల్లో భాగంగా కేవలం 50శాతం ఫీజులు మాత్రమే తీసుకోవడం జరుగుతుందని దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. అలాగే విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి, నైపుణ్యాభివృద్ధికి పలు కార్యక్రమాలు ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తులో స్థిరపడేందుకు స్వల్ప ఫీజులతోనే కళాశాల నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## గట్లపై వేసే మొక్కల ఆదాయం ద్వారా భర్తీ చేయ్యొచ్చు!

రేగిడి, ఆగస్టు 10 ప్రభాతవార్త



మండలం ఉంగరాడ గ్రామంలో రైతు గుళివిందల సూర్యనారాయణ 6 ఎకరాల పొలంలో స్థానిక మండల వ్యవసాయ శాఖ అధికారి జి.మురళీకృష్ణ ఆధ్వర్యంలో మాస్టర్ ట్రైనర్ కిరణ్‌కుమార్ డ్రమ్‌సీడర్ ద్వారా కంపాక్ట్ బ్లాక్ వేసి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఓ మురళీకృష్ణ, మాస్టర్ ట్రైనర్ కిరణ్‌కుమార్‌లు మాట్లాడుతూ ఈ పద్ధతిలో వేసుకోవడం వలన రైతులకు నాట్లు వేయడానికి ఒక ఎకరాకు సుమారుగా 7వేలు రూపాయలు వరకు తగ్గించుకోవచ్చని అన్నారు. అలాగే చీడపీడల ఉద్రిక్తతను తగ్గించవచ్చని, అదే కాకుండా గట్లును శుభ్రం చేసి వాటిపైన బొప్పాయి, అరటి, మునగ, కంది, ఇతర కూరగాయలు పెట్టడం ద్వారా ప్రధాన పంటకి అయ్యే ఖర్చును గట్లపై వేసే మొక్కల ఆదాయం ద్వారా భర్తీ చేయవచ్చని తెలిపారు. ఈపద్ధతిలో వేసుకోవడం వలన దిగుబడి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఓ మురళీకృష్ణతో పాటు ఎన్ఎఫ్ఎ రేఖ, మాస్టర్ ట్రైనర్ కిరణ్‌కుమార్, రెడ్డీస్ పాడీస్ సిఎఫ్ శరత్, యూనిట్ ఇన్‌చార్జ్ పార్వతమ్మ, ఎల్‌సిఆర్‌పి రవికుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 500 మందికి అన్నప్రసాద వితరణ

కోటబొమ్మాళి, ఆగస్టు 10 ప్రభాతవార్త



కోటబొమ్మాళిలో వేంచేసియున్న కొత్తమ్మతల్లి ఆలయంలో పలువురి దాతల సహకారంతో గురువారం 500 మందికి అన్నప్రసాదం వితరణ జరిగిందని ఆలయ కార్యనిర్వహణాధికారి వాకచర్ల రాధాకృష్ణ తెలిపారు. వీరంతా గ్రామంలోని భక్తులతో పాటు వివిధ గ్రామాల నుంచి అమ్మవారికి దర్శించుకునేందుకు వచ్చిన వారన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years

## భవిష్యత్తుకు గ్యారెంటీ నాదే

### తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు

వీరఘట్టం, ఆగస్టు 10 ప్రభాతవార్త



రాష్ట్రంలో ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ నాదేనని ఎవరూ భయపడక్కర్లేదని తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అన్నారు. గురువారం పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం నుంచి వీరఘట్టం మీదుగా శ్రీకాకుళం జిల్లాకు వెళ్తుండగా వీరఘట్టం అంబేద్కర్ సెంటర్‌లో చేయి ఊపి ముందుకు సాగగా మాట్లాడాలి, మాట్లాడాలి అంటూ అక్కడకు చేరుకున్న ప్రజలు నినాదాలు చేశారు. అప్పటికే అక్కడకు విచ్చేసిన జనాలను చూసి ఉత్సాహంతో వాహనం పైకెక్కి కాసేపాగి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. యువత, మహిళలే నా సర్వస్వమని, వారికి బంగారు భవిష్యత్తును అందించే బాధ్యత తనదేనని అన్నారు. యువతకు 20లక్షల ఉద్యోగాలు, దీపం పథకం కింద ప్రతీ కుటుంబానికి ఉచితంగా 3 గ్యాస్ సిలెండర్లు, తల్లికి వందనం కింద ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి సంవత్సరానికి 15000 రూపాయలు వంతున తెలుగుదేశం పార్టీ అందిస్తుందన్నారు. వైకాపా పాలనలో విద్యుత్ చార్జీలు పెరిగాయా లేదా అంటూ ప్రజల్ని అడగ్గా పెరిగాయి, పెరిగాయి అంటూ గట్టిగా వినిపించారు. అలాగే ఆర్టీసీ చార్జీలు విపరీతంగా పెంచేశారని ఆయన గుర్తు చేశారు. నాణ్యత లేని మద్యం అమ్ముతున్నారా లేదా వాటిధరలను కూడా పెంచారా లేదా అంటూ చెబుతుండగా అవును అవును అంటూ ప్రజలు బిగ్గరగా అరుస్తూ సమాధానాలు ఇచ్చారు. రహదారుల పరిస్థితి చూస్తే పరమ అధ్వాన్నంగా ఉన్నాయని ఇంత నీచమైన ప్రభుత్వాన్ని తానెప్పుడూ చూడలేదన్నారు. ఇసుక ధరలు పెంచేయడంతో పాటు చెత్తపై కూడా పన్ను వేసే చెత్త ప్రభుత్వం అని సైకో పోవాలి..సైకిల్ రావాలంటూ నినాదాలు చేశారు. చంద్రబాబు రాకతో పోటెత్తిన వీరఘట్టం తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు గురువారం రాకతో వీరఘట్టం పోటెత్తింది. మహిళలు, యువత, రైతులు పెద్దఎత్తున తరలి రావడంతో అంబేద్కర్ కూడలి అంతా జనాలతో నిండిపోయింది. చంద్రబాబునాయుడు పర్యటన ఉందన్న సంగతి తెలుసుకుని ప్రజలు చంద్రబాబునాయుడు చూసేందుకు ఎగబడ్డారు. ప్రస్తుతం వ్యవసాయ పనులు ముమ్మరంగా ఉన్నప్పటికీ పెద్దఎత్తున జనాలు రావడంతో తెలుగుదేశం కార్యకర్తలలో నూతన ఉత్తేజం వచ్చినట్లయ్యింది. చంద్రబాబునాయుడు ప్రసంగించినంత వరకు ప్రజలు హర్షధ్వానాలతో మద్దతు తెలిపారు. జనాల ఉత్సాహాన్ని చూసి మరింత రెట్టింపు ఆనందంతో ముందుకు సాగారు.

## వంశధార రిజర్వాయర్‌ను పరిశీలించిన మాజీ సిఎం చంద్రబాబునాయుడు

హిరమండలం, ఆగస్టు 10 ప్రభాతవార్త



టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గురువారం మధ్యాహ్నం 3 గంటలకు హిరమండలం న్యూబ్యారేజ్ సెంటర్ వద్ద వంశధార జలాశయంను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ సిఎం చంద్రబాబునాయుడుకు టీడీపీనాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఎల్ఎన్‌పేట మండలం బొర్రంపేట జంక్షన్ నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు చంద్రబాబుకు ఘన స్వాగతం పలుకుతూ జై తెలుగుదేశం జై చంద్రబాబు అంటూ నినాదాలు చేస్తూ హిరమండలం జలాశయం వరకు రోడ్‌షో సాగింది. వంశధార జలాశయం మ్యాప్‌ను పరిశీలించారు. 19 టిఎంసిల నీటి సామర్థ్యంను హై లెవల్ కెనాల్ ద్వారా సాగు నీరు ఎన్ని వేల ఎకరాలకు వెళ్తుంది, ప్రధాన కుడి ఎడమల ద్వారా సాగునీరు ఎంత వెళ్తుంది తదితర విషయాలు వంశధార అధికారులు ద్వారా తెలుసుకున్నారు. రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు కింజరాపు అచెన్నాయుడు, ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు, జిల్లా టీడీపీ అధ్యక్షులు కూన రవికుమార్, కలమట వెంకటరమణమూర్తి, జెడ్పీటీసీ పోగిరి బుచ్చిబాబు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరులో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సభకు పోటెత్తిన జనసంద్రం

**కొత్తూరు సభలో రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధిపై సవాల్ విసిరిన చంద్రబాబు**

**-రాష్ట్రషాభివృద్ధి జరగాలంటే సైకో పోవాలి-సైకిల్ రావాలంటూ ప్రజలకు చంద్రబాబు పిలుపు -యువత, మహిళల అభివృద్ధి లక్ష్యంగా సాగిన చంద్రబాబు ప్రసంగం**


కొత్తూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త



కొత్తూరు మండల కేంద్రంలోని నాలుగు రోడ్లు కూడలిలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు బహిరంగ సభకు గురువారం పాతపట్నం నియోజకవర్గం నలుమూలల నుంచి జనం పోటెత్తారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సభను ఉద్దేశించి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకుంటూ గతంలో ఎన్నిసార్లు కొత్తూరు వంటి మారుమూల మండలాలన్ని సందరిర్శంచానో అడిగి తెలుసుకున్నారు. వంశధార ప్రాజెక్టు అభివృద్ధి పూర్తిగా కుంటు పడిందపోయిందంటూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సాగునీటి ప్రాజక్టుల పరిస్థితి దయనీయ స్థితిలో ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తిగా ఆగిపోవడానికి పూర్తి బాధ్యత మన సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డే అన్నారు. తెలుగుదేశం పార్టీ హయాలంలో సాగునీటి ప్రాజెక్టులు కోసం ఐదేళ్లలో ఎంత ఖర్చు పెట్టాం ప్రస్తుతం వైకాపా ప్రభుత్వం నాలుగున్నరేళ్లుగా ఎంత ఖర్చు పెట్టిందో సభా ముఖంగా వైకాపా ముఖ్యమంత్రితో జగన్‌రెడ్డితో పాటు మంత్రులకు సవాల్ విసిరారు. అలాగే అన్ని రంగాల్లో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పన మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు లేక పక్కదారిపడుతున్నారని గుర్తు చేశారు. అధికారం కోసం ఎన్నికల సమయంలో అనేక వాగ్దానాలు పలికిన పనికిమాలిన సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎక్కడ నీ జాబ్ క్యాలెండర్, ఎంత మందికి ఉద్యోగ అవకాశాలు ఇచ్చావు, ప్రజలకు ప్రజాక్షేత్రంలో సమాధానం చెప్పాలంటూ సవాళ్లు విసిరారు. ఏం సైకో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి రాష్ట్రానికి ఎన్ని పరిశ్రమలు తెచ్చావు, ఎంత మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించావో చెప్పాలంటూ చంద్రబాబు డిమాండ్ చేశారు. రైతులకు సాగునీరు అందించడంలో విఫలం డ్వాక్రా మహిళలకు నైపుణ్య శిక్షణలు అందించడంలో వైఫల్యం అంటూ తీవ్ర స్థాయిలో ఆయన మండిపడ్డారు. నిత్యావసర సరుకుల ధరల నియంత్రణ, పెట్రోల్ ధరలు, గ్యాస్ ధరలు పెంచడం అంటూ రాష్ట్ర ప్రజలపై బాదుడే బాదుడు అంటూ ప్రజలను ఉత్తేజపరుస్తూ ఆయన ప్రసంగం సాగడం విశేషం. అయ్యా సైకో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఇక చాలు ఈ అవనీతి పాలన ఇక రాష్ట్రంలో వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలన అంటే ఏమిటో నీకు చూపిస్తామంటూ ముఖ్యమంత్రిపై వ్యంగ్యంగా ఆయన చమత్కరించారు. చంద్రబాబు ప్రసంగం ముఖ్యంగా యువత మహిళల అభివృద్ధే ధ్యేయంగా సాగింది. వైకాపా ప్రభుత్వంపై మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విమర్శలు గుప్పిస్తున్న ప్రతిసారి సభకు హాజరైన జనం చప్పట్లతో హోరెత్తించారు. వీటితో పాటు రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం ఖాయమంటూ రాష్ట్రాభివృద్ధి కోసం అన్ని రంగాల అభివృద్ధి తెదేపా పార్టీ చేపట్టనున్న భవిష్యత్తు ప్రణాళిక గురించి ప్రజలకు ఆయన వివరించారు. చంద్రబాబు ఆధ్యంతం యువత కేరింతలతో సాగడం శుపరిణామంగా రాజకీయ విశ్లేషకులు చెబుతుండడం విశేషమనే చెప్పాలి. అంతకంటే ముందు పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ శ్రీకాకుళం ఎంపి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, దేవినేని ఉమా, కింజరాపు అచ్చెన్నాయుడులు తమ మాటలతో వైకాపా ప్రభుత్వంపై చేసిన ప్రసంగం ఆకర్షించి సభను ఉత్తేజపరిచాయి. కార్యక్రమానికి నియోజకవర్గ నలుమూలల నుంచి వచ్చిన జనంతో కొత్తూరు నాలుగు రోడ్లు జనసంద్రంగా మారిందని చెప్పడంలో అతిశయోక్తి లేదనే చెప్పవచ్చు.

## ప్రజల్లో దేశభక్తిని నింపాలి

కోటబొమ్మాళి, ఆగస్టు 10 ప్రభాతవార్త



ప్రజల్లో దేశభక్తిని నింపడంతో పాటు పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా మాతృభూమికి నివాళి అర్పించి నేలతల్లికి అంకితం చేద్దామని మండలం దంత పంచాయతీ సర్పంచ్ గొండు చాందిని మురళి అన్నారు. ఆమె గురువారం గ్రామానికి చెందిన అమృత్ సరోవర్ పెద్ద కోనేరు గట్టుపై నాభూమి నాదేశం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు అయిన సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా పంచాయతీలోని మట్టిని సేకరించి దేశ కేంద్రానికి పంపించడం జరుగుతుందన్నారు. ప్రతిజ్ఞ, అమరవీరులకు గౌరవ వందనం, జాతీయ పతాకావిష్కరణ, మొక్కలు నాటే కార్యక్రమం వసుదావందనం, భారత ప్రధాని, రాష్ట్రపతి, ముఖ్యమంత్రి సందేశాలతో కూడిన శిలాఫలకం ఆవిష్కరణ, అమరవీరుల త్యాగాలు గుర్తించడం ఐదు రకాల కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం చెరువు గట్టుపై మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ జెఇ జి.హరిప్రసాద్, ఎంపియుపి ప్రధానోపాధ్యాలు గుండు నారాయణరావు, ఉపాధ్యాయులు,సాంకేతిక సహాయకుడు గోపాలకృష్ణ, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు, క్షేత్రసహాయకుడు, గ్రామపెద్దలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

11-8Pg10:Layout 1 1/1/02 7:40 AM Page 1



# రిటైర్ అయినా విదేశీ లీగ్‌లు వద్దంటే ఎలా?

## కూలింగ్ ఆఫ్ పీరియడ్‌పై రాబిన్ ఉతప్ప గుస్సా



**న్యూఢిల్లీ:** క్రికెటర్లు రిటైర్ అయ్యాక కూడా విదేశీ లీగ్‌ల్లో ఆడకూడదన్న బిసిసిఐ నిబంధన ఎంతమాత్రం సమంజసం కాదని మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప వ్యాఖ్యానించాడు. ఈ నిబంధన అమలుకు వస్తే ఇపుడిపుడే రిటైర్ అవుతున్న క్రికెటర్లు చాలా నష్టపోతారన్నాడు. కూలింగ్ ఆఫ్ పీరియడ్ అన్నది రిటైర్డ్‌క్రికెటర్లకు తీవ్ర అసౌకర్యమని ఇది చాలా అన్యాయమని తెలిపాడు. భారత రిటైర్డ్‌క్రికెటర్లకు బిసిసిఐతో ఎలాంటి కాంట్రాక్టు ఉండదని, ప్రపంచ వ్యాప్తంగాజరిగే ఏ లీగ్‌లో అయినా పాల్గొనే హక్కువ ఆరికి ఉంటుందని ఈ విషయంలో బిసిసిఐ కఠినంగా వ్యవహరించిందనే అనుకుంటున్నట్లు తెలిపాడు. ఈ అంశంలో బిసిసిఐ ఆటగాళ్లకు స్వేఛ్ఛనిస్తుందనే భావిస్తున్నట్లు చెప్పాడు.

ఐపిఎల్‌మినహా ప్రపంచ వ్యాప్తంగాజరిగే వివిధ లీగ్‌ల్లో పాల్గొనేందుకు బిసిసిఐతో ఒప్పందం ఉన్న భారత క్రికెటర్లకు అనుమతి లేదు. విదేశీ లీగ్‌ల్లో పాల్గొనేందుకు ఉన్ముక్త్‌చంద్‌లాంటిక్రికెటర్లు బిసిసిఐతో తెగతెంపులు చేసుకున్నారు. ప్రస్తుతం బిసిసిఐతో సంబంధంలేని మాజీలు ఊతప్ప, పఠాన్‌సోదరులు, శ్రీశాంత్, పార్థీవ్‌పటేల్, స్టువర్ట్‌బిన్ని వంటివారు పలు విదేశీ లీగ్‌ల్లో ఆడుతున్నారు. ఇపుడు బిసిసిఐ ఈవిషయంలోనూ కఠినంగా ఉండాలని భావిస్తోంది. విదేశీ లీగ్‌ల్లో పాల్గొంటేఐపిఎల్‌కు ఉన్న క్రేజ్‌పడిపోతుందని భావిసెట్టంది. రిటైర్డ్ ఆటగాళ్లను విదేశీ లీగ్‌ల్లో పాల్గొనకుండా ఆంక్షలు ప్రవేశపెట్టాలనియోచిస్తోంది. కూలింగ్ ఆఫ్ పీరియడ్‌పై స్పందించిన ఊతప్ప అంతర్జాతీయ క్రికెట్‌తోపాటు ఐపిఎల్‌కు కూడా రిటైర్మెంట్‌ప్రకటించాడు. ఊతప్ప ఇటీవల ముగిసిన జింబాబ్వే టి10 లీగ్‌లోనూ, అంతకుముందు యుఎఇలో జరిగిన ఇంటర్నేషనల్ టి20 లీగ్‌లోనూ పాల్గొన్నాడు.

# టీమ్‌ప్రక్షాళనకు వెటోరీ కసరత్తులు



**ముంబయి:** ఐపిఎల్ 2023 సీజన్‌లో దారుణంగా విఫలం అయిన సన్‌రైజర్స్ టీమ్ మొత్తంప్రక్షాళన చేస్తోంది. హెడ్‌కోచ్ డానియల్ వెటోరీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే బలహీనతలు, బలాలపై ఫోకస్‌పెంచాడు. తనకు అనుకూలమైన సిబ్బందిని రాబట్టేందుకు సిద్ధం అయ్యాడు. బౌలింగ్‌కోచ్ డేల్ స్టెయిన్, ఫీల్డింగ్‌కోచ్ హేమంగ్ బదాని స్పిన్‌కోచ్ ముత్తయ్య మురళీధరణ్‌లను తప్పించేందుకు సైతం ఆలోచనచేసాడు. తనకు అసిస్టెంట్‌కోచ్‌లుగా న్యూజిలాండ్‌కు చెందిన మాజీ ఆటగాళ్లతోపాటు ఇతరఫ్రాంచైజీలతో తనతోకలిసి పనిచేసినవారికి ప్రాధాన్యం ఇస్తున్నాడు. బౌలింగ్ విభాగం బలోపేతంచేసేందుకు కసరత్తులు చేస్తున్నాడు. ప్రస్తుత జట్టులోని ఆటగాళ్ల ఫామ్, రికార్డులు, అనుభవం పరిశీలిస్తున్నాడు. జట్టుకు భారం అయిన ఆటగాళ్ల జాబితా సిద్ధంచేసాడు. ఈ అంచనాల్లోనే హ్యారీబ్రూక్, ఫజలక్ ఫరూకీ, అకీల హోస్సెన్, గ్లేన్‌ఫిలిప్స్, మార్కో జాన్సెన్‌లకు గుడ్‌బై చెప్పేప్రయత్నంచేస్తున్నాడు. అలాగే మయాంక్ అగర్వాల్‌ను పక్కనపెట్టాలని భావించినా దేశవాళీ క్రికెట్‌లోరాణిస్తుండటంపై ప్రస్తుతం ఇంకా తుదినిర్ణయం తీసుకోలేదు. హ్యారీబ్రూక్‌కు అంతభారీ మొత్తం వెచ్చించాల్సిన అవసరం లేదని భావిస్తున్నాడు.



# ఎవ్వరైనాసరే ఫిట్‌నెస్ నిరూపించుకోవాల్సిందే

## -కెప్టెన్ రోహిత్‌శర్మ

**న్యూఢిల్లీ:** గాయాలతర్వాతభారత జట్టులోకి రీ ఎంట్రీ ఇవ్వాలంటే ఫిట్‌నెస్‌నిరూపించుకోవాల్సిందేనని టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ తెలిపాడు. తనతోపాటు ఎంత పెద్ద ఆటగాడైయి ఫిట్‌నెస్ టెస్ట్ క్లియర్‌చేయడంతోపాటు ఫామ్‌కూడా చూపించాలన్నాడు. గాయాలతో గత నాలుగునెలలుగా జట్టుకు దూరం అయిన టీమిండియా స్టార్ బ్యాటర్లకు కెఎల్‌రాహుల్, శ్రేయస్ అయ్యర్ ఎ న్సీయేలో శిక్షణ పొందుతున్న సంగతి తెలిసిందే. జట్టులోకి వచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఆసియాకప్ 2023, వన్డేప్రపంచకప్ 2023 నేపథ్యంలో వీరిద్దరిరాక కీలకంగామారింది. రాహుల్‌శ్రేయస్ అయ్యర్ ఇంకా ఫిట్‌కాలేదనే వార్తలున్నాయి. ఈ ఇద్దరూ ఆసియాకప్‌కు దూరంఅయ్యే ఛాన్స్ ఉంది. ఈ ఇద్దరి ఫిట్‌నెస్‌పైనా రోహిత్‌శర్మ స్పందించాడు. ముంబయిలో ఒకఫుట్‌బాల్ ఈవెంట్‌లోమాట్లాడుతూ టీమిండియా ఎంపికపై ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. ఎవరికి కూడా నేరుగా జట్టులోకి వచ్చే ఆస్కారం లేదని, నాతో సహా జట్టులో చోటుకోసం అందరూ కష్టపడాల్సిందేనని, ఎరవైనా ఫిట్‌నెస్ నిరూపించుకుని ఫామ్ అందుకుంటేనే జట్టులోకి వస్తారన్నారు. వన్డే ప్రపంచకప్ ముందు వెస్టిండీస్‌తోమూడు వన్డేల సిరీస్ ఆసియాకప్ మాకు సన్నాహకం గా ఉపకరిస్తుందన్నారు. కుర్రాళ్ల సత్తాను పరీక్షించేందుకు విండిసఖ్ సిరీస్ ఉపయోగించుకున్నామని, ఆసియా కప్‌లోనూ అదే చేస్తామని గత నాలుగునెలలుగా శ్రేయస్ అయ్యర్ కెఎల్‌రాహుల్ ఆడలేదన్నాడు. సర్జరీ తర్వాత కఠినంగా ఉంటుందని, ఇద్దరు ఎలా రెస్పాండ్ అవుతారన్న అంశంపై తుదినిర్ణయం తీసుకుంటామని, కొద్దిరోజుల్లోనే సెలక్షన్ మీటింగ్ జరుగుతుందని, అయ్యర్‌రాహుల్ రీఎంట్రీపై చర్చిస్తామని రోహిత్ చెప్పాడు. నేరుగా ఎవ్వరూ జట్టులోకి రాలేదరని, పోరాటంచేయాల్సిందేనని, టాపార్డర్ అయినా లోయర్ ఆర్డర్ అయినా కష్టపడితేనే చోటు లభిస్తుందన్నాడు. ప్రపంచకప్‌కు ముందు ఆసియాకప్‌ను వాడుకుంటామన్నాడు.

# ధోనీ బ్యాట్‌కు రూ.83 లక్షల ధర!



**ముంబయి:** 2011 వన్డే ప్రపంచకప్ ఫైనల్‌లో ధోనీ ఆడిన ఇన్నింగ్స్ ఎవ్వరూ మరిచిపోరని, ఆతడు కొట్టిన విన్నింగ్ షాట్ ఇప్పటికే కళ్లముందు కదలాడుతూనే ఉంటుందని, 28 ఏళ్ల తర్వాత ఎంఎస్‌ధోనీ తనఅత్యద్భుత షాట్‌తో ప్రపంచకప్‌ను సాధించామని, ఛాంపియన్స్‌ట్రోఫీని సాధించామనిరవిశాస్త్రి వ్యాఖ్యానంచేసాడు. దిపార్టీ బిగిన్స్ ఇన డ్రెస్సింగ్‌రూమ్ అంటూ రవిశాస్త్రిచెప్పిన వ్యాఖ్యానం ఇప్పటికిమారు మోగుతూనే ఉంటుంది. ఆమ్యాచ్‌లో ధోనీ ఉపయోగించిన బ్యాట్ ఇపుడు టాక్ ఆఫ్‌ది క్రికెట్‌టౌన్‌గా నిలిచింది. లండన్‌లోని ఓ ఛారిటీ ఈవెంట్‌లోధోనీ బ్యాట్‌ను వేలం వేస్తే అక్షరాల 83 లక్షలుపలికింది. ఆర్కేగ్లోబల్ షేర్స్ అండ్ సెక్యూరిటీస్ లిమిటెండ్ ఇండియా కంపెనీ అత్యంతభారీ ధర చెల్లించి ధోనీ బ్యాట్‌ను సొంతంచేసుకుంది. అయితే ఈ వేలంద్వారా వచ్చిన సొమ్మును ధోనీ సతీమణి సాక్షి ఆధ్వర్యంలోనడిచే సాక్షిఫౌఐండేషన్ ఖర్చుచేస్తుంది. 83 లక్షలుపలికిన ఈ బ్యాట్‌ప్రపంచంలోనే అత్యమంత ఖరీదైన బ్యాట్‌గా నిలిచిపోయింది. 38 ఏళ్ల తర్వాత భారత నిరీక్షణను తెరదించిన ఆబ్యాట్‌కు ఆమాత్రం ధర రావాల్సిందే. సాక్షిఫౌంవడేషన్ భారత్‌లో అనేక సేవా కార్యక్రమాలుచేపడుతోంది. అనాథపిల్లలకు అండగా నిలుస్తోంది.

# ఈడెన్ గార్డెన్స్‌లో అగ్నిప్రమాదం

**కోల్‌కత్తా:** దేశంలోనిప్రముఖ అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడే క్రికెట్ స్టేడియం ఈడెన్‌గార్డెన్స్‌లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. 2023 ప్రపంచకప్‌కోసం మరమ్మతుపనులుచేస్తుండగా రాత్రి అగ్నిప్రమాదంజరిగింది. డ్రెస్సింగ్‌రూమ్‌లో మంటలు చెలరేగాయి. గమనించిన సిబ్బంది వెంటనే ఫైర్ విభాగానికిసమాచారం ఇచ్చారు. దీనితో వారు రెండు ఫైర్ ఇంజన్లతో రంగంలోకి దిగి మంటలను ఆర్పివేసారు. విద్యుత్తుపరికరాల్లో సమస్య కారణంగా ఈఘటన చోటుచేసుకుందని అనుమానం. ప్రమాదంజరిగిన చోట ఎలాంటి సిసికెమేరాలు లేవు. డ్రెస్సింగ్ రూమ్‌లోని పాల్‌సీలింగ్‌లో ఈమంటలు వ్యాపించాయి. క్రికెటర్లు సాధారణంగా తమ సామగ్రిని భద్రపరుచుకోడానికి ఈ గదినివాడతారు. అగ్నిప్రమాదంజరిగిన వార్త తెలియగానే క్రికెట్ అసోసియేషన్ బెంగాల్ జాయింట్ సెక్రటరీ దేబ్రత్‌దాస్ మైదానానికి వచ్చారు. స్వల్పనష్టంతో బయటపడినట్లు సిబ్బందిచెపుతున్నారు. ఆటగాళ్ల సామగ్రి కొంత కాలిపోయిందని తెలిసింది. మరో రెండునెలల్లోప్రపంచకప్ ఉండగా ఈప్రమాదంపై విమర్శలు వస్తున్నాయి. మైదానంలో ఫైర్‌సేఫ్టీ అంతగా లేదని చెపుతున్నారు. మరోవైపు ఆటగాళ్లకోసం ఇక్కడమరో కొత్తడ్రెస్సింగ్‌రూమ్ నిర్మాణం కూడా శరవేగంగా జరుగుతోంది. అగ్నిప్రమాదంపై దర్యాప్తుప్రారంభించారు. సెప్టెంబరు 15నాటికి మరమ్మతులు పూర్తిచేసేలక్ష్యంతో ఉండగా ఈ ప్రమాదం జరగడంపై కమిటీ తీవ్ర అసంతృప్తితో ఉంది.



# ఫ్లోరిడాకు చేరుకున్న టీమిండియా

## రెండు టి20 మ్యాచ్‌లు అక్కడే


**ట్రినిడాడ్:** వెస్టిండీస్ టీమిండియాలమధ్య జరిగే రెండు టి20ల మ్యాచ్‌లు అమెరికాలోని ఫ్లోరిడాలో జరుగనున్నందున రెండుజట్లు అక్కడకు చేరుకున్నాయి. ఇప్పటికే టీమిండియా జట్టు మొత్తం ఫ్లోరిడాకు చేరింది. ఆటగాళ్లు వెస్టిండీస్‌నుంచి బయలుదేరి ఫ్లోరిడాలోని మియామి ఎయిర్‌పోర్టుకు చేరుకున్న విడియో ఇపుడు సోషల్‌మీడియాలో బిసిసిఐ షేర్‌చేసింది. ఈనెల 12,13 తేదీల్లో నాలుగు, ఐదు టి20 మ్యాచ్‌లను నిర్వహిస్తారు. భారత్ గతంలో కూడా ఫ్లోరిడాలో మ్యాచ్‌లు ఆడింది. మొత్తం ఆరు మ్యాచ్‌లు ఆడగా అన్నీ విండీస్‌తోనే జరిగాయి. 2016లో జరిగిన తొలి మ్యాచ్‌లో మాత్రమే టీమిండియా ఓటమి పాలయింద.ఇ మిగిలిన ఐదు మ్యాచ్‌ల్లో ఒకటి రద్దుకాగా నాలుగింటిలో భారత్ విజయం సాధించింద.ఇ ఇటీవల అమెరికాలోనిర్వహించిన మేజర్‌లీగ్‌క్రికెట్‌టోర్నీకి ప్రజలనుంచి మంచి ఆదరణ లభించింది. దీనితో భారత్ విండీస్ మ్యాచ్‌లకు కూడా అభిమానులు పోటెత్తే ఛాన్స్ ఉంది. ఇక టి20పరంగాచూస్తే తొలి రెండు టి20ల్లో ఓటమి పాలయిన టీమిండియా మూడో టి20లో విజయం సాధించి సిరీస్‌పై ఆశలు సజీవంచేసుకుంది. మిగిలిన రెండు టి20ల్లో నెగ్గితే సిరీస్‌భారత్ పరమవుతుంది. ఇప్పటికే 2-1 ఆధిక్యంలో ఉన్న విండీస్ మిగిలిన రెండుమ్యాచ్‌ల్లో భారత్‌కు సవాలు విసురుతోంది.

# చైనాకు వరుస షాక్‌లు!





**చైనా, ఆగస్టు 10:** ప్రపంచ కర్మాగారంగా పేరొందిన చైనా పేరు ప్రఖ్యాతులు, ఆర్థిక స్థితిగతులు మసకబారుతున్నాయి. కొవిడ్ సంక్షోభం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోగా, దేశీయ సమస్యలు కూడా డ్రాగన్ కంట్రీని వేధిస్తున్నాయి. దేశవ్యాప్తంగా డిమాండ్ బలహీనపడడంతో ప్రతి ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొంటోంది. ఇటీవల బ్రోకరేజ్ సంస్థ మోర్గాన్ స్టాన్లీ కూడా చైనా రేటింగ్‌ను తగ్గించడం విశేషం. 2021 తర్వాత చైనాలో మరోసారి కన్స్యూమర్, ప్రొడ్యూసర్ ప్రైసెస్ రెండూ క్షీణించాయి. ప్రపంచంలోని రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో ఇలా డిమాండ్ బలహీనపడడం ద్రవ్యోల్బణానికి సంకేతమని భావిస్తున్నారు. ప్రొడ్యూసర్ ప్రైస్ ఇండెక్స్ 4.1 శాతం మేర పడిపోతుందని ఆర్థికవేత్తలు అంచనా వేశారు. అయితే వాటిని తలకిందులు చేస్తూ 4.4శాతం మేర పడిపోయాయి. నేషనల్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ (ఎన్‌బిఎస్) ప్రకారం గతేడాది ఇదే కాలంతో పోలిస్తే జులైలో కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ 0.3శాతం పడిపోయింది. బ్లూమ్‌బెర్గ్ 0.4శాతం మేర క్షీణతను అంచనా వేసినప్పటికీ, దేశీయంగా వ్యయం మందగించడంతో దాని ప్రభావం కొవిడ్ అనంతర ఆర్థిక పునరుద్ధరణపై పడినట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. గత నెలలో బీజింగ్ ఎగుమతులు 3యేళ్లతో పోలిస్తే మెరుపు వేగంతో పడిపోయాయని ఎన్‌బిఎస్ డేటా హెచ్చరించింది. వినియోగదారులు స్పెండింగ్ ఎబిలిటీ తగ్గడంతో వరుసగా తొమ్మిదో నెల కూడా దిగుమతులు తగ్గాయి. డిమాండ్ పడిపోవడంతో కంపెనీలు ఉత్పత్తిని, ఆయా వస్తువుల రేట్లను తగ్గించాల్సి వస్తోంది. ఇది కాస్తా ఉద్యోగుల తొలగింపు, నియామకాలు స్తంభించడానికి కారణమవుతోంది.

# రెపోరేట్లు యధాతథం: ఆర్‌బిఐ



**ముంబై, ఆగస్టు 10:** విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగానే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కీలక రేట్లను యధాతథంగా కొనసాగించింది. మంగళవారం ప్రారంభమైన పరపతి విధాన కమిటీ సమావేశ నిర్ణయాలను ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం ప్రకటించారు. రెపోరేటును 6.5శాతం వద్ద కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ఎంఎస్ఎఫ్, బ్యాంకు రేటు కూడా 6.75శాతం వద్ద స్థిరంగా ఉన్నాయి. గత జూన్ సమావేశంలోనూ రెపో రేటును ఎలాంటి మార్పు చేయకుండా 6.5శాతంగా కొనసాగించారు. వడ్డీరేట్లను యధాతథంగా ఉంచడం వరుసగా ఇది మూడోసారి. అంతకుముందు ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేందుకు 2022 మే నుంచి వరుసగా ఆరు దఫాల్లో రెపోరేటును 250 బేసిస్ పాయింట్ల మేర ఆర్‌బిఐ పెంచింది. ఈ సందర్భంగా గవర్నర్ శక్తికాంత దాస్ మాట్లాడుతూ వడ్డీ రేట్లను యధాతథంగా ఉంచాలని ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు తెలిపారు. సర్దుబాటు విధాన వైఖరి ఉపసంహారణను కొనసాగించాలని పరపతి విధాన కమిటీ నిర్ణయించినట్లు శక్తికాంత దాస్ తెలిపారు. ద్రవ్యోల్బణంపై ఎంపిసి దృష్టిసారించిందని, అయితే ప్రస్తుతం ద్రవ్యోల్బణం ఆర్‌బిఐ లక్ష్యిత పరిధి అయిన 4 శాతం ఎగువనే ఉందని తెలిపారు. కీలక రేట్లపై నిర్ణయాన్ని తీసుకునేందుకు రిటైల్ ద్రవ్యోల్బణ గణాంకాలను ఆర్‌బిఐ పరిగణనలోకి తీసుకుంటుంది. జూన్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం కాస్త పెరిగి 4.81శాతంగా నమోదైంది. వాణిజ్య రంగంలో వనరుల ప్రవాహం గతేడాది రూ.5.7లక్షలకోట్లుగా ఉండగా, ఈ యేడాది అది రూ.7.5లక్షల కోట్లకు పెరిగిందని వెల్లడించారు. ద్రవ్యోల్బణం, భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, ప్రతికూల వాతావరణ పరిస్థితులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సవాళ్లుగా మారుతున్నాయని చెప్పారు. అయినప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే అయిదో అతిపెద్ద ఆర్థికశక్తిగా ఎదిగేందుకు వృద్ధిపథంలోనే పయనిస్తోందని ఆర్‌బిఐగవర్నర్ వెల్లడించారు. టమాటాలు, పప్పు ధాన్యాల ధరలు విపరీతంగా పెరగడంతో ఈ యేడాది రిటైల్ ద్రవ్యోల్బణ అంచనాలను ఆర్‌బిఐ సవరించింది. గతంలో ఈ అంచనాలు 5.1శాతంగా ఉండగా, ఇప్పుడు దాన్ని 5.4శాతానికి పెంచింది. ఈ యేడాది రెండో త్రైమాసికంలో ద్రవ్యోల్బణం 6.2శాతం, మూడో త్రైమాసికంలో 5.7శాతం, నాలుగో త్రైమాసికంలో 5.2శాతం ఉండనున్నట్లు అంచనా వేసింది.

# కంపెనీలు, ఇన్వెస్టర్లకు సెబి గుడ్‌న్యూస్



**ముంబై, ఆగస్టు 10:** మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి ఐపిఒ షేర్ల లిస్టింగ్‌కి సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్ ప్రక్రియ ముగిసిన తర్వాత కంపెనీల షేర్లను లిస్టింగ్ చేసే సమయాన్ని ప్రస్తుతం ఉన్న ఆరు రోజుల నుంచి మూడు రోజులకు తగ్గించింది. కొత్త లిస్టింగ్ టైమ్‌ఫ్రేమ్ సెప్టెంబర్ 1 లేదా ఆ తర్వాత వచ్చే అన్ని పబ్లిక్ ఇష్యూలకు అమలవుతుంది. అయితే అది స్వచ్ఛందంగా ఉంటుంది. అనంతరం డిసెంబరు 1 తర్వాత వచ్చే అన్ని ఇష్యూలకు తప్పనిసరి అని సెబి తన సర్క్యూలర్‌లో తెలిపింది. ఐపిఒ ముగిసిన తర్వాత మూడు రోజులకే లిస్ట్ కావడం ద్వారా కంపెనీలతో పాటు పెట్టుబడిదారులకూ ప్రయోజనం కలుగుతుందని సెబి అభిప్రాయపడింది. లిస్టింగ్ సమయాన్ని కుదించడం ద్వారా సమీకరించిన నిధులను కంపెనీలు తమ వ్యాపార అవసరాలకు వినియోగించే అవకాశం ఉంటుంది. అదే సమయంలో ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులపై షేర్లు, లిక్విడిటీ వీలైనంత త్వరగా పొందగలుగుతారని సెబి వివరించింది.

# యుపిఐ లైట్ చెల్లింపుల పరిమితి పెంపు




**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** డిజిటల్ చెల్లింపులు వేగంగా విస్తరిస్తున్న తరుణంలో భారత ఆర్థిక వ్యవస్థలో అందుకు అవసరమైన నిర్ణయాలను ప్రభుత్వం సకాలంలో తీసుకుంటోంది. ఈ క్రమంలో ఆఫ్‌లైన్ యుపిఐ లైట్ లావాదేవీ పరిమితిని రూ.200 నుంచి రూ.500కి పెంచాలని భారతీయ రిజర్వ్ బ్యాంకు నిర్ణయించింది. ఈ లావాదేవీలు పూర్తి చేయడానికి వినియోగదారులు ఎలాంఇట పాస్‌వర్డ్ లేదా పిన్ ఎంటర్ చేయాల్సిన అవసరం ఉండదు. మానిటరీ పాలసీ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు రిజర్వ్ బ్యాంకు గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి యుపిఐ లైట్ సదుపాయం అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. దీని కింద మీరు బ్యాంకు ద్వారా వెళ్లకుండా మాత్రమే వాలెట్ ఉపయోగించి చెల్లింపు చేయవచ్చు. దీనికోసం ముందుకు మీరు వాలెట్‌కు యాడ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఫోన్‌పే, ఏటిఎం వంటి ప్లాట్‌ఫారమ్‌లు ఈ సేవలను ప్రారంభించాయి. ఈ సౌకర్యం కింద యూజర్లు ప్రతి రోజు రూ.2వేల వరకు లావాదేవీలు చేయవచ్చు.

# 'ఈవీ' రంగంలోకి మైక్రోమ్యాక్స్!

**ముంబై, ఆగస్టు 10:** భారతీయ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ మైక్రోమ్యాక్స్ కొత్త వ్యాపారంలోకి అడుగుపెట్టనుంది. ఇటీవల అత్యంత వేగంగా పెరుగుతున్న ఎలక్ట్రిక్ వాహనాల తయారీలోకి వచ్చేందుకు కంపెనీ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు మైక్రోమ్యాక్స్ సహ వ్యవస్థాపకులు వికాస్‌జైన్, రాజేష్ అగర్వాల్, సుమీత్ కుమార్, 'మైక్రోమ్యాక్స్ మొబిలిటీ' పేరుతో కంపెనీని స్థాపించినట్లు రెగ్యులేటరీ ఫైలింగ్ ద్వారా సమాచారం. ఇప్పటికే కొత్త వ్యాపారం కోసం కంపెనీ గురుగావ్‌లోని తమ కార్యాలయంలో మార్పులు కూడా చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల స్మార్ట్‌ఫోన్ మార్కెట్లో 'ఇన్' బ్రాండ్‌తో రీ-ఎంట్రీ ఇచ్చిన మైక్రోమ్యాక్స్ మునుపటి స్థాయిలో వినియోగదారులను ఆకట్టుకోవడంలో విఫలమైంది. ఒకప్పుడు 2014 సమయంలో భారత స్మార్ట్‌ఫోన్ మార్కెట్లో అత్యంత ఆదరణ పొందిన మైక్రోమ్యాక్స్ ఆ తర్వాత చైనా స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ల కారణంగా వెనుకబడింది. వివో, షావోమీ, ఒప్పో లాంటి బ్రాండ్లు తక్కువ ధరలో స్మార్ట్ ఫోన్‌లను తీసుకు రావడంతో మైక్రోమ్యాక్స్ మార్కెట్లో నిలదొక్కుకోలేకపోయింది. ఈ నేపథ్యంలో స్మార్ట్‌ఫోన్‌మార్కెట్లో ఇప్పటికీ ఐదారు బ్రాండ్లతో పోటీ అధికంగాఉండడంతో ఈవీ విభాగంలోకి రావాలని భావిస్తోంది. ఇప్పటికే ఆపిల్ లాంటి గ్లోబల్ స్మార్ట్‌ఫోన్ దిగ్గజం ఈవీ విభాగంలోకి వచ్చే ప్రయత్నాలు చేస్తున్న విషయం విదితమే. దేశీయంగా ఓలా, ఏథర్, హీరో సహ పలు టూ-వీలర్ దిగ్గజాలు ఈవీ రంగంలో ఉన్నాయి. కాబట్టి భవిష్యత్తులో ఈ విభాగంలో గట్టిపోటీ ఉండనుంది. మైక్రోమ్యాక్స్ ఈవీ రంగంలోకి వచ్చే సమయం, వాహన మోడల్ లాంటి వివరాలను ఇంకా వెల్లడించాల్సి ఉంది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, ఆగస్టు 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం స్తబ్దుగా కదలాడిన సూచీలు, ఆర్‌బిఐ కీలక పరపతి విధాన సమీక్ష నిర్ణయాల అనంతరం మరింత నష్టాల్లోకి జారు కున్నాయి. కీలక వడ్డీరేట్ల జోలికిపోనప్పటికీ ద్రవ్యోల్బణఅంచనాలను సవరించింది. ఉదయం సెన్సెక్స్ 65,945.39 పాయింట్ల వద్దప్రారంభమై చివరికి 307.63 పాయింట్లు క్షీణించి 65,688.18 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 89.45 పాయింట్లు క్షీణించి 19,543.10 పాయింట్ల వద్ద నిలిచింది. ఏసియన్ పెయింట్స్, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఐటిసి, యాక్సిస్ బ్యాంకు, భారతీఎయిర్ టెల్ వంటి షేర్లుక్షీణించగా, ఇండస్ ఇండ్ బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టైటాన్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు పుంజుకున్నాయి. పవర్, మెటల్ షేర్ల మినహా అన్ని రంగాల షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. జీ ఎంటర్‌టైన్‌మెంట్- సోనీ ఇండియా విలీనానికి నేషనల్ కంపెనీలా ట్రిబ్యునల్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో జీ షేర్లు రాణించాయి. ఓ దశలో 18శాతం ర్యాలీతీసింది. చివరికి ఎన్ఎస్ఇలో 16.18 శాతం లాభంతో రూ.281.45 వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.17 వద్ద నిలిచది.

# వాణిజ్యం

## కనీస నిల్వల ఛార్జీలు రూ.21వేల కోట్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** ఖాతాల్లో కనీస బ్యాలెన్స్ ఉంచని వినియోగదారులపై బ్యాంకులు ఛార్జీలు విధిస్తాయి. దీంతో పాటు ఎటిఎం లావాదేవీ ఛార్జీలు, ఎస్సెమ్మెస్ ఛార్జీలు కూడా ఉంటాయి. ఇలా వసూలు చేసిన ఛార్జీల వివరాలను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ రాజ్యసభలో లిఖితపూర్వకంగా తెలిపింది. ప్రభుత్వ రంగ బ్యాంకులతో పాటు ఐదు ప్రధాన ప్రైవేట్ బ్యాంకులు కస్టమర్ల నుంచి వసూలుచేసిన సొమ్ము వివరాలను వెల్లడించింది. 2018 నుంచి ఇప్పటి వరకు రూ.35



వేల కోట్లకుపైగా ఛార్జీలు వసూలు చేసినట్లు అందులో తెలిపింది. ప్రభుత్వ బ్యాంకులతో పాటు యాక్సిస్‌బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, ఐడిబిఐ బ్యాంకుల నుంచి కనీస బ్యాలెన్స్ ఉంచని కారణంగా రూ.21వేల కోట్లు వసూలు చేసినట్లు ఆర్థిక శాఖ తెలిపింది. ఎటిఎం లావాదేవీల కోసం రూ.8వేల కోట్లు, ఎస్సెమ్మెస్ సేవలు అందిస్తున్నందుకు రూ.6వేల కోట్లు సేకరించినట్లు అందులో తెలిపింది. కొన్ని రకాల ఖాతాల్లో కనీస బ్యాలెన్స్ ఉంచకపోతే వాటిపై బ్యాంకులు ఛార్జీలు విధిస్తాయి. అయితే ఈ ఛార్జీలు ప్రాంతాల వారీగా మారుతుంటాయి. నెల వారీ సగటు బ్యాలెన్స్ మెట్రో నగరాల్లో రూ.3 వేల నుంచి రూ.10వేల వరకు ఉంటుంది. చిన్న నగరాల్లో రూ.2వేల నుంచి రూ.5వేల వరకు, గ్రామీణప్రాంతాల్లో రూ.500 నుంచి రూ.1000 వరకు ఉంటుంది. అయితే ఈ ఛార్జీలు బ్యాంకులను బట్టి మారుతూ ఉంటాయి. అయితే ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన కింద తెరిచిన ఖాతాల్లో, బేసిక్ సేవింగ్స్ బ్యాంకు డిపాజిట్ ఖాతాలో కనీస బ్యాలెన్స్ ఉంచాల్సిన అవసరం లేదు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.